అభినవసరస్వత్యనుబంధము.

గోదావరిజిల్లా పిఠాపురంతాలూకా మూలపేటకాఁపురముగాఁగల

రాయవరపు గవర్రాజుచేఁ బ్రణీతమగు

శుద్ధాంధ్రహరిశ్చంద్రచరిత్రము

గుంటూరుజిల్లా పల్నాడుతాలూకా జానపాడునామక

గ్రామవాస్తవ్యుఁడును నభినవసరస్వతీ పత్రికా

సంపాదకుఁడును నగు

జానపాటి పట్టాభిరామశాస్త్రిచేఁ

బరిశోధించి ప్రచురింపఁబడియె.

చంద్రికా ముద్రాక్షరశాల

గుంటూరు

1920

వెల 0—10—0

పీఠిక.

ఆర్యవర్యులారా!

నేను మనవిచేయు నీక్రిందివిన్నపమును సంపూర్తిగాఁ జిత్తగించుటకై ప్రార్థించుచున్నాఁడను. నేను బ్రహ్మశ్రీ శాంతి భద్రాద్రి రామశాస్త్రులవారి ప్రియశిష్యుఁడను. ఇదియ నాగ్రంథరచనకుంగల మనోబలము - నాకుఁ దదనంతరగురువులు శ్రీ వడ్డాది సుబ్బారాయఁడుగారు మున్నగు మఱికొందఱుం గలరు. వీరందఱి ప్రేమాతిశయమునుబట్టి యిప్పటికి దిగితినిగాని నేనొక పండితుండనుగాను. కవినిగాను. కాని మెట్రిక్యులేషను జదువుచున్నప్పటినుండియుఁ బద్యములు రచించుటయు వానిందిలకించిన మహాపండితులుకూడ నన్ను భూషించుచుంటయు నాకవిత్వమునకుఁ బ్రోత్సాహకములు కాఁజొచ్చెను. అయినను గొన్ని కారణములచేఁ గావింపఁబడిన మాతల్లిగారి శాసనమునుండి నేను గ్రంథరచనకుఁ గడంగక తప్పనిసరియయినప్పుడు చాటువులుమాత్రము రచించుచు వచ్చితిని. ఇట్లుండ నాకు మూడవకొమరితపుట్టి యైదేండ్లు పెరిఁగి పోయినది మొదలు పదిసంవత్సరములవఱకును స్త్రీపురుష సంతానములలో నెద్దియేని గలుగకుండుటయు నజ్ఞానప్రాపంచికాభిలాషలు తొలఁగకుండుటవలనను "నపుత్రస్యగతిర్నాస్తి"యను నార్యోక్తియందలి నమ్మకమువలనను సంతానమునకై దేవబ్రాహ్మణ గురుపూజాదులును దానధర్మంబులును దీర్ఘయాత్రలును నా శక్తివంచనలేకుండ నొనరించితి. సంతానప్రాప్తి కాలేదు. అగునను నమ్మకముకూడఁ దొలఁగియే తద్విచారములో నింటివద్దనే యుంటిని. ఒకసంవత్సరము గడచినది. నాకోరికలు నభఃకుసుమములు కాఁజొచ్చినవి. ఇట్లుండఁ బ్రమాదిసంవత్సర ఫాల్గుణ శుక్లద్వితీయ నా కమితానందకర దివసమయ్యెను. ఆనాఁడు రాత్రి నేను గాఢనిద్రలోనుండఁగా నెవరో యొకమహానుభావుఁడు నన్నుఁదట్టి మేల్కొలిపెను. స్వప్నములోనె జాగ్రదవస్థం జెందితిని.

నన్నుఁగని చిన్ననాఁటినుండియు నతిప్రేమతోఁ బెనిచిన నాతండ్రిగా రపుడు నాప్రక్కలోఁ గూర్చుండియుండిరి. నిజముగా నపుడు నాకు జాగ్రత్తగలిగెనో స్వప్నమో వ్రాయుట కిప్పటికిని నా కేమియుఁ దోఁచుటలేదు. మరణించిన పదునాలుగు వత్సరములకు మరల మజ్జనక దర్శనమగుట నా కెట్టియానందమును గలుగఁజేయునో చదువరులే యూహింప భారకులు. అప్పుడు నాతండ్రిగారికి వందనములాచరించి బిగ్గ గౌఁగలించుకొంటిని. ఆయనయు "నచ్చతెనుఁగున హరిశ్చంద్రోపాఖ్యానము వ్రాయు"మనియు "నీకు సంపూర్ణాయుశ్శ్రీముఖీవిశేషుండగు నొక కుమారుఁడు జన్మించు"ననియు "నిది నిజమని కెటిగించినచో నీయుద్యమమునకు కాటంకముఁ బొసఁగింపఁ"దనియు "నేతద్గ్రంథమును మదంకితముగా నొనర్పు"మనియుఁ సెలవిచ్చి యదృశ్యుఁడయ్యె.

తత్క్షణమ మేల్కాంచి పితృసందర్శన ముదితస్వాంతుండనయి తిథివారనక్షత్రాదులయందలి మంచిచెడ్డల విచారింపక యాయన యాజ్ఞాప్రకార మట్టిగ్రంథరచనాసమర్థత నాయందుఁ గలదా లేదా యనియు యోజింపక వెంటనేదగ్గరనుండు ప్టాండునుదీసి దీపము వెలిగించి తత్సాహాయ్యంబున నిపాత్తమునఁగల ప్రథమాశ్వాసమునందలి మాతండ్రిగారి కంకితముగా నొనర్పఁబడిన "సిరిని గడించి" యనుపద్యము నతిసుకరముగా నాలోచనయుఁ దప్పులును లేకుండ నదివఱకు పఠించిన పద్యమును వ్రాసినట్లు వ్రాసితిని గాని యప్పటికి నాకుఁ బ్రాపంచికవ్యక్తి పూర్తిగాఁ గలుగుటచేఁ గల నిజమగునాయనియుఁ దల్లిగా రిందుల కొప్పుకొందురో లేదో యనియు నిదివఱ కేదేని యొకగ్రంథము వ్రాసియుండమింజేసి మిశ్రకవిత్వముఁ జెప్పుటయె యభ్యాసముగా నుండినదే నిప్పుడు శుద్ధాంధ్రమునఁనొకప్రబంధము వ్రాయఁ గలుగుదునా యనియు యోజించుచును శక్త్యశక్తతలఁజూచుకొనమికిఁ జింతించుచును నిద్రింపఁబోతిని. కాని నాకారాత్రి నిదురపట్ట లేదు. తెల్లవాఱినది. నేను గవిత్వముఁజెప్పుటకు నెంతమాత్రము



శుద్ధాంధ్రహరిశ్చంద్రచరిత్రము.

ప్రథమాశ్వాసము.

చ॥ సిరిగడిఁయించి తండ్రియనుచెల్వన వేల్పయి యొగిఁ బ్రొద్దుచూ
ల్పురుఁడయి రాయవర్పుకొలపుం బెనుసంద్రపుఁ జందమామమై
గరుసును వెన్నునింగొలుచుకజ్జము సత్తెము వీడకుండఁగాఁ
బరఁగిన వీరరాఘవుఁడు ప్రాపయి ప్రోవుతనన్ను నిచ్చలున్ ॥

ఉ॥ పుట్టువు పెంపు మిత్తి గల ముజ్జగముల్ దనలోననుంచి మేల్
మెట్టుచు మేనిదాల్పులకు మేరలొసంగుచుఁ గన్నతల్లియై
యిట్టటులెంచరాని నెన రెంతయుఁ బూనిన వెంకమాంబ యి
క్కట్టులనెల్లఁ బోనడిచి కావుత సత్తిగొనాలమిన్నన౯ ॥ 2

మ॥ వరుస౯ మాటల గిల్కుల౯ గెలుపుల౯ వాసింగనంగూర్చు చ
బ్బురమానత్తుల కన్న మేనులను నింపుల్ గుల్కఁగాఁ దాల్చి దే
వరయై క్రాలెడి సిందువెల్గు పలుకుల్ బల్సిగ్గు మేల్పత్తువల్
తిరమౌనట్టుల నన్ను నేలుతఁ గడింది౯ నిచ్చలుం బాపుచు౯ ॥ 3

ఉ॥ మానిసు లేనిఁ దొడ్డొలుత మానకకొల్తురు ముజ్జగంబులం
దేనికమోపు చేత నెవఁ డెంతయుఁ గ్రాలెకు గట్టుపట్టి యె
వ్వానిని ముద్దుపెట్టుకొని పాయని ప్రేముడిఁ జూపుచుండు నెం
తేనియుఁ గజ్జపుం జెరుపు లేలు నెవం డతనిం దలంచెద౯ ॥ 4

మ॥ కడలి౯ దాటినమేటి రక్కసుల ప్రక్కల్ప్రేయు మేలీటి నె
క్కుడుక౯ వేలుపుసామి సాటి సుడివాల్గొన్నట్టి జేజేలరా
యడుగుందమ్ములదేటిఁ గీసుగమి డయ్య౯ వేల్పునూడ్లున్న చీ
టి డొంగర్దేర్పెడి సూటి గాలికొడుకు౯ డిల్పాటునన్ వేడెద౯ ॥ 5

ఉ। చిన్నతనంబునం గయితఁ జెప్పెడి నేర్పు నొసంగి విద్దెలం
దన్నిట మిన్నవౌదువని యాదట మీఱఁగ నానతిచ్చి న౯

సీ॥ పలుమొగంబులఁ దొలిపలుకుల నాల్గింటి
    సొరసు దప్పక చెప్పు బిరుదువాఁడు
పాటలుఁ బద్దెముల్ పరఁగువిద్దెలు రెండు
    పాలింపఁగలయింతి నేలువాఁడు
పలువుగా నొడలిదాల్పులమూఁకఁ బుట్టించి
    నొసళులవ్రాఁతల నొసఁగువాఁడు
తెలి వినుదిమ్మరి తేజిపై మసలుచుఁ
    దమ్మిగద్దెను గొల్వుదాల్చువాఁడు
బమ్మ తెఱగంటులకుఁ బెద్ద తమ్మిచూలి
తాత తగవులజడదారితండ్రి నల్వ
నిక్కువపుజగముఁ జేసెడు నేర్పుకాఁడు
పుట్టు తనయంతఁ గలిగి జెట్టి పుట్టు॥ 18

క॥ అట్టినలువ మజ్జగములఁ
బుట్టింపఁగ నొదవిరవుడు మొగము బుజములన్
గట్టడఁగఁ దొడల నడుగుల
బెట్టుమగలు పాఱ్లు ఱేండ్లు బేరులు కాఁపుల్॥ 19

క॥ ఆనాల్గుమేనిదాల్పుల। లోనెంతయుఁ బాఱ్లు వేల్పులుగఁ బలుకుబడిన్
బూనిరి, గౌతముఁడందులఁ। గానాయుసికిప్పట్టఁ బెద్దగా నసముగనేన్॥ 20

సీ॥ దోసాలతిట్టులఁ దొలఁగించుసీర్వ్యాసి
    వెలయువాఁకె జగాన నిలిపె నెవఁడు
సొగసుదియనుమరుల్ చూఱఁబుచ్చియుఁ దప్పఁ
    జేయునాలిసి రాయిఁ జేసె నెవఁడు
వెన్ను నేడవపుట్టు మన్ననవడసిన
    బంటుతల్లిని గన్నవాఁడెవండు
తనకుఁ బుట్టిరొ లేదొ యని పట్టి దుగనేటఁ
    ద్రోసి కోఁతులుగాఁగఁ జేసె నెవఁడు

అట్టిజడదారి గౌతమా ననుఁగూర్కొలము
బంతిలో రాయనరపను వంగడంబు
డంబుగనుగొని సిగి కడ్డంకిలేక
తొడరు బిరుదానుగలును మంత్రులు వెలయ॥ 21

శా॥ అందులనుప్పెఁ బ్రెగ్గడయు నత్తిబాడిలవింటు వెన్న నే
నిం దగఁ దేర్చు మాగసిం దెగడందగు మేనిగున్నయు
బ్బొందఁగ కీర్తిఁజూపఁ గవి తైలపాటులు సున్న సుబ్బరా
వందులనిగాలం దిగమునాదినకీర్తిగన్న మేటియై॥ 22

సీ॥ బాసలెన్నియొపల్క బ్రాయగజనావను
బలునేర్పుగలిగిన బల్లిదుండు
పగఅనందఅ ననిఁ బరిమార్చు కైనుప
పోడిమియొలకఁగిన నాడెకాఁడు
కలనైనఁ బెరబోంట్లఁ గన్నవారిఁగనఁచు
లాఁతిపైఁడియటన్నఁ జేతఁగొనఁడు
పేదలకిడుటన్న లేదు కేలునకునా
మ్రొగతాళికైన బొంకెఱుఁగఁడెపుడు
పలికలకెల్ల మేలెంచఁ బాలఁగూర్చు
ప్రెగ్గడలలోన మిక్కిలి పేరుపడసి
అందఱకు నోటితో నాల్కయట్ల కలసి
మెలసి యాసుబ్బరాయండు చెలఁగుచుండు॥ 23

సీ॥ మువ్వేల్పుమిన్నల పుట్టులకెక్కయా
బమ్మతానైన నేర్పరియనంగ
ప్రొద్దుచూలీరీతిఁ బుట్టొందెనోయనఁ
బిచ్చిగాండ్రందఱుఁ బేర్మిఁబొగడ
తాతవ్రాఁతకు లోటుదగుఁగాని యితని య
కర్రముఁ గాదవ పేదరికమనఁగ

ఓరుపు మగరూపునొందెనో యని చూప
అలరెల్ల సంతసంబొలుకుచుండ
తేజు నేమంబు నిక్కంబు తెగువ మంచి
యడకువయు నొక్క మేనివై యడరెననఁగఁ
గీరితిని సుబ్బరాయండు పేరువడసె
మానిసియె వేలుపతఁడు జగానఁగాని 24

ఆ॥ అట్టిసుబ్బరాయఁడనుఁగుగాఁ జేపట్టె। శంబమనెడిముద్దుచానవోర్తు
ఆమె నేలకూన నైనగుబ్బలిపట్టి। నైనమెచ్చనట్టియున్న గరిత॥ 25

కం॥ వల్లూరిపేరుగలపుర। ట్టిల్లును మెట్టినయసంపుటిల్లును వాసిఁ
డిల్లపడకుండసిరులఁ। బెల్లుగ శంబమ్మమనిపి పేరునుగాంచెఁ॥ 26

సీ॥ మగనిసామేన నిల్పుగోసంబు లేకున్నఁ
జలిగట్టుచూలామె సవతువచ్చు
ఇంటింటఁ బెఱవారి నెనయుట లేకున్నఁ
బుడమిచూలామెకుఁబురుడువచ్చు
బాసలలోఁ బలుపాట్లఁబొందకయున్న
బామ్మచేడియ యామెఁబోలవచ్చు
మేనులేనట్టిపెన్మిటఁ బొందకుండిన
మరునిముద్దియ యామెమాద్రివచ్చు
ననుచుఁ దనసాటిపువుబోఁడు లనుకొనంగ
నవ్వుమొగమును జన్నారిపువ్వుమేను
మంచిగోనములు పజల మన్నించునేర్పు
గలిగి శంబమ యలరె లగ్గులు చెలంగ॥ 27

కం॥ ఆసుబ్బరాయశంబమ। లీసిసుమంతైన లేనియిరుకొమరులబల్
వాసిగఁబడసిరి కొంటెలు। వేసర సంజీవరాయవీత్రాఘవులఁ॥ 28

తే॥ వరుసలేమిని నొకరంగువ రుగామి
బంతితేరులరాపట్ల పసను దెగడి

కన్న దొక్కటిచూట నిక్కంబుగాఁగఁ
గ్రాలె సంజీవవీర రాఘవుల జంట॥ 29

కం॥ గొనముల మేనుల గుర్తుల
నచువుగలుగువారె,యైన నొఁ బుట్టువు వే
అని కఱ్ఱినలుపువేల్పుల
తనివిగొనరు రెంకులేనితనమున వారల్॥ 30

ఆ॥ కన్న వానిఁగోడఁ గయ్యమాడకయున్న
నిరువు రొక్కమాటుపొరయకున్నఁ
బుడమికొమిరెపట్లు పురుడగు సంజీవ
రాయునకును వీర రాఘవునకు॥ 31

సీ॥ అన్న మాటకు మాఱులని పగనొందిన
మగపదికంటి సైదోడు నెన్ని
కొలముకట్టడ మానుకొని కన్న వానిన
దూఱుహొంబువ్వచూల్దారి నేఱి
పాటఁబాడుచు బత్తిబరఁగిన ట్లాడెడి
కయ్యంపుఁదనుబోతుఁ గాసిఁజేసి
నేమంబుదిగనాడి నీచురాలినపొందు
కావిగోచులసామి కలిమినులిమి
పలుకుదిరమును నేమంబు తెలివి గరుసు
గలిగి చెలిమియుఁ గూర్మియుఁ జెలువమొఱపుఁ
జెలఁగఁ గ్రాలుదు రెపుడు సంజీవరాయ
వీరరాఘవమంతురుల్ బీరమునను 32

కం॥ ఆయిద్దఱిలోఁ బెద్దయి
యేయెడ సంజీవరాయఁ డేపుమిగిలె,న
బ్బా!యితఁ డెంతటిబలుగనుఁ
డో యని పజలెల్లఁబొగడ నోపికగనియై 33

సీ॥ వ్రాసెనా వెయికలాల్ వరలు చెల్వొన వ్రాయు
నక్కరంబులు ముత్తియములఁబోల
చదివెనా పసివాఁడు నయితము తెలిసికొ
నంగ వక్కాణ మెఱుంగఁజేయు
పల్కెనా రచ్చలో బవిరా!యునంగ మేల్
పొత్తాలదోరణి పొత్తుపఱచు
కాంచెనా చూపఱుల్ గట్టివాఁడితఁడంచు
నెంచ నాయముపుఁజూపు నెనయఁజేయు
మూలపేటను వెలసిన యూలగాప
రిని జగన్నాథుఁ గొల్చు కోరికదలర్చ
నెదకుఁ జెరచూపులేని యింపొదవఁగూర్చి
యడరెసంజీవరాయ పెగ్గడనతండు॥ 34

కం॥ సంజీవరాయఁడల సిరి
కిం జతగ వరమ్మయానఁగఁ గెరలు సుఖదమి
న్నం జేపట్టెను మఱపను
సంజయిరులగములఁగలఁచు చంగావు నెలుఁగుల్॥ 35

కం॥ ఆయన కాపెకుఁ బుట్టిరి
నాయముచే వాసి కెక్కు నమ్మిన వారిన్
జేయూఁతనిచ్చి మనుపఁగ
వాయి చెడనివారు సుగుణ పరునగు కొడుకుల్॥ 36

తే॥ జగములో సుబ్బరావన సాంబమూర్తి
యనఁగ హనుమంతరావన నలరిరి సుగు
ణొప్పువారన గొనముల మెప్పువారు
ననఁగఁ బెంపుచుగనుచు మేలెనయఁగలిగి॥

కం॥ ఆముగురఁబెద్దవాఁడై సామిది కూర్నింగిలీషుచదువునగనియై
బామెవరిసాఁకకుండఁగ నోమఁబజలసుబ్బరాయఁడొప్పగుపేరన్॥ 4

ఆ॥ ఇట్టికోలము పెంపునెనయుచు సంజీవరాయఁడొప్పె. వీరరాఘవుండు
గాలిపట్టివంటి గట్టిసత్తుగలాఁడు। నెమ్మదైనవాఁడు నేర్పుకాఁడు॥ 39

సీ॥ సత్తుచే వేలుపుంబత్తిచే నెక్కుడౌ వలపుమోపరిసంతు వంటివాఁడు
ఈవిచేనాయుంపుఁ దావిచేఁ బుట్టుచల్వాలజోతిజతచూలువంటివాఁడు
నీటుచే బీరంపుఁ బాటుచేనూర్నొజ్జ ల్పాకుదాల్పరి పట్టివంటివాఁడు
రూపుచేవిద్దెలమేపుచే రాకాసి పగవానికొమరునివంటివాఁడు
అసముచేతను దాలిమి మిసిమిచేత
వలపురాసూనుకై సేతవంటివాఁడు
వీరరాఘవుఁబొగడంగ వేయినోళ్లు
గలుగవలెఁగాని లాతులకలవియగునె॥ 40

చ॥ పడఁతినిజంపకున్న నొకప్రాతవిలుం దెగనేసి బీరముల్
నుడువకయున్న నుక్కడిగి నుంకులసేఁతలఁ గానకేగి త
మ్ముఁడుఁ దనుఁ గూడి కోఁతిచెలుము ల్పొనరింపకయున్న సాటితే
కడరెడువీరరాఘవునకు బ్బవికూఁతురుసామి యీడగునె॥ 41

సీ॥ మెప్పుల కుబ్బక మిసుకక లేవగల్
పేదవారికి నీరుసాదము నిడు
అలయికఁ జెందక చెలులకై వసిఁజూచి
లాతివారికిసైత మూఁతనొసఁగు
బందులఁ జెలికాండ్ర బాపన్లఁ దోడుకుల
వేల్పుల నొకరీతి వెలయఁగాంచు
జతగాండ్ర కదనైన జంకొకింతయు లేక
యుసురులనైన నీనుజ్జగించు
తబము సెడి పుట్టువుఁబొంది తనరెఁగాని
మానిసియె వీరరాఘవసమంతిరి యన
మంచిగొనములఁ గిరితికెంచె సాటి
లేరు పుడమిని నేలాటివారసంగ॥ 42

సీ॥ ఎకసక్కెమునఁ జౌడుబుకుచోటనైన వి
త్తుంపఁ బడదె వీని యొఱపుచేత
అబ్రమే యేయింటనైన లేవడిపోవ
నితనియాకుగు లున్నని సతము
కడగంట్లవరికైన నడఁగకయుండునే
యితనిచూపులగమి యొనసెనేని
విందునేసెడిచోట్ల నొందునేయిక్కట్టు
లితనిపెద్దఱికంబు నెసఁగెనేని
తగవు తెచ్చెనేఁ దీరక రగులుకొనునె
యితని యెఱుకనుబడెనేని, యెల్ల వెఱలుఁ
బాయకుండునె యితనిపే ర్వాకొనంగ
ననుచుఁ బజ వీరరాఘవు నెనసి పొగడు॥ 43

క॥ అత్తెఱఁగువీరరాఘవుఁ
డిత్తిగజగములను బెద్దయిల్లాలై తా
నెత్తినది పెంఁడిగాదను
బత్తిఁగొలుచు వెంకమయను పడఁతిఁగయికొనెన్ 44

సీ॥ వీరువారని యెగ్గువెదకక యడిగిన
కసర కిచ్చెడిది వెంకమ్మతల్లి
పసిపిల్లలకు నావుపాలువోయఁగ నింటి
కల్మినెంచనిది వెంకమ్మతల్లి
ఇరుగువారికి నాయమిడుచోటఁ దనకస్తిఁ
గనకయుండునది వెంకమ్మతల్లి
పెరసంతుఁ దనసంతుఁ బేరపులేకయమన్చు
కఱదగల్గినది వెంకమ్మతల్లి
సగలకైమగసి వగలఁ దగులనీని
కఱతలను వన్నెగలది వెంకమ్మతల్లి

నిసువులకు మంచిగొనములు నేర్పుచుండు
కలికితనమును గలది వెంకమ్మతల్లి॥ 45

సీ॥ పుట్టుట మెట్టు చెప్పఁ దిప్పలే బూది
దాల్చువినవుఁదిండిఁ దగులుకొనియె
నిటుజోరైనఁ జెన్నిటిజోరా నల్ల
వానిపేరెద నెక్క - నానుకొనియె
కనిన వానిన కట్టుకొని పలునోళ్ళలోఁ
బడు వెలవెలపాటు విడువకుండె
కడనుండి వెలయాలుఁగల్గి నిర్వెల్లఁజూ
చుచునుండు మబ్బురాతు చనవొందె
ననుచు మలపట్టి బువిపట్టి నంచరాతు
వెల్లగారురవృత్తుల యువిదలఁ దెగడి
వెగటు పైచేఁత పెరవాతఁదెగుట కడను
మెలఁగుటయు లేక వెంకమ్మ చెలఁగుచుండు॥ 46

తే॥ బువిని వెంకమవీరరాఘవులు గనిరి
వెలఁదులిరుఫురనన్నునుఁ గలుప ముగురు
చిఱుతలను, రాముఁడును లక్ష్మి చెలులపేళ్లు
గవరరాజన నాపేరు గ్రాలుచుండు॥ 47

సీ॥ చదువులపత్తి యొజ్జలయందుఁగలబత్తి
చిన్నదైనను గైత సెప్పువాఁడ
పేదలకడసేవి పెద్దలగనుకేవి
సున్నయైనను జేరుగన్న వాఁడ
బాటలఁగలనేర్పు పాటలఁగలయోర్పు
లేమియైనను గంతులేయువాఁడ
పనులపైఁగలపేర్మి బందులపైఁగూర్మి
లేకున్నఁదలయెత్తి ప్రాఁకువాఁడ

కానఁ బెద్దలు విద్దెలఁబూనుమగలు
గబ్బపుఁగూర్పరులుఁ దప్పఁగలిగఁ జేసి
దిద్ది మన్నింపవేఁడు దీసుద్దిదప్ప
వారినన గౌరిరాజనుపేరు వాఁడు॥ 48

క॥ నాతండ్రి నాఁడుగలలో నేతీరునఁ గైతసెప్ప నేమించెను నే
నాతీరున నేకబ్బపు। బ్రాఁతఁ దొరకొంటి వీరరాఘవుపేరన్॥ 49

షష్ఠ్యంతములు

క॥ అటువంటివీరరాఘవ
దిటవరిగని కెఱ్ఱుడైన తేజునఁ బ్రొద్దున్
జిటిలించుమేలిమగనికిఁ
గొటికలతిగ గొట్టుజెట్టిఁ గొలిచెడిదొరకున్॥ 50

క॥ వెన్నునిపై బత్తినిబెర। బన్నంబులసాయపడెడిపాటున సత్తిన్
జన్నియపత్తిరినెత్తిని। బొన్నుపడఁగ్రాలుచుండు పోటుమగనికిన్॥

క॥ బంగారుమ్రుచ్చిలుట మొద। లుంగలదోసంబులైదులోటొందంగా
సంగాతికాండ్రవెతలుఁ బు। పంగానిత్తెంబు మెలఁగుపడవాలునకున్॥

క॥ ముక్కంటి కొలువుసేఁతల। బక్కలగ్రుడ్డులను గుంట్లవనటలనేర్చ
న్దిక్కంచుఁబజలపొగడిక।జిక్కిన కీరితిగలట్టి జెట్టులగనికిన్॥ 53

క॥ ఊరూరఁ బేరుగాంచిన
వారల (లో మొదటి) యుంకెవానికి నన్నున్
గారాముఁ బెనిచిన కని
కారపుమదిగలుగు ప్రెగడగమి దిటవరికిన్॥ 54

క॥ ఉసురుల కగచాట్లొదవెడి
మసలుటలుడిగించి మంచిమానిసియై యిం
పెసఁగఁగ దబ్బరకూటువు
దెస నడదం ద్రిప్పి తిరుగు దిట్టలధణికిన్॥ 55

వ॥ నిత్యంబు హత్తుచుండు లగ్గు లగ్గలముగఁ జెలంగుచుండ నా
యొసగ్బంబూనిన హరిశ్చంద్రునికతకుఁ బ్రోవయెట్టిదనిన, 56

• కథాప్రారంభము •

మ॥ సిరిచూలాల్మదిరి జోగిపిండ్ల కిరవై జేజేల మేల్బెట్లుశోఁ
బురుడో బ్రమాకుల గూళ్లువెట్టు గతీదాల్పుల్ వేల్ రోదల్ సేయన
బ్బురమై యొంటరిజంట గోండోరుల చెల్మిల్ గోరఁ బూల్బండ్లచేఁ
దిరమై నేలను దైవ్యతం నడవి సుద్దీ గొప్పదై క్రాలెడిన్॥ 57

సీ॥ ఆకుల నీళుల నడవిదుంపలమొరఁ
దనిసి జన్నెలోన (ర్చిదరు) తబసులు
తబసులు వేల్పుపాదంబీక నీర్మేత
వలనుఁబోకుండఁ బిట్టలు మెకాలు
పిట్టల మెకములఁ బెరవో జోగివో యెంచి
త్రుంచఁజూతురు కోనచెంచువారు
చెంచువారిని బెంచుచెలులని యేగితో
ట్రిల్లుఁ బెంపుడు (వో) నెమళ్లు లేళ్లు
నెమ్మిలేళ్ల (ందు)నెఱపు నేస్తమ్ముఁబులులు
పులుల చిఱుతలతో నాడఁబోవుఁ బసులు
పసులుద్రావఁగ మేల్నిటిబస కొలఁకులు
కొలఁకు లంచలఁ దమ్ములఁ జెలఁగుచుండు॥ 58

క॥ ఆకొలఁకులు క్రుంకులకై
వీఁకఁగఁజనుదెంచు తబసివెలఁదుల చనుల్గ్
బ్రాఁకొన్న పసపునిగ్గుల
జోకఁ గలకఁబాఱునీటఁ జొప్పడి యలరున్॥ 59

తే॥ అట్టికొలనులలోపల నన్ని దెసలఁ
బసిఁడిమెట్టులు గట్లపైవరలు చిన్ని
గుబురుబ్రమాంకులు నీటిపై గొసబు కల్వ

గములు తామరపూ లల్లఁ గ్రాలునొకట॥ 60

తే॥ దానియొడ్డున గుబురై కడానిబోసి
చిగురుజొంపములను విందుచేసికూయు
చలరు కోవెల చిల్క మొదలు పులుఁగుల
తావరంబైన యొక్క క్రొమ్మావి దనరు॥ 61

క॥ అమ్మావినీడ జముకొను
కుమ్మలికముదోఁచు నడవియునికినగలఁడోఁ
దమ్ములునలుగురుఁ జెలియుఁ ది
రమ్మగు జడదాల్పుఁ గొలువఁ గ్రాలెడిరచ్చన్॥ 62

ఉ॥ ఉన్నడ నాల్గుప్రాజదువు లూటగ వా వెలిరాఁగ వేఁడివె
ల్గున్నగు మేనితే జలరఁ గొండలనూను మొదల్గ బాసవాల్
మిన్నలరచ్చ నెన్నఁబడి మిన్నిక వేల్పునొప్పు జోగిఱేఁ
డన్నిటఁ బెద్దవాఁడు కొలలన్నిటినేర్చెడినత్తువాఁ డాగిఁ ॥ 63

సీ॥ బూదిరేకలుమూను మొగమున నొప్పార
ముక్కంటికంటిపై ర్లకు, నఁదగ
చిగురులా గెజ్జనా జిగిజడల్ బరువూనఁ
గైయూఁత మూఁనుగుకఱ్ఱగాఁగ
నేమంపుఁబులితోలు నెఱికడానముగాఁగ
తెల్లుటుంగ్రాలఁగ్రాల్ వ్రేళ్లతోడ
అచ్చమాపటికగుళ్లమరు చేపేరుతోఁ
దెలినిగ్గులీను జందెంబుతోడ
గొలలఁబోగొట్టు నేటినీర్గలుగు జడిపి
తోడ నగ్గించు కొలువర్లతోడఁ దాల్మి
కనికరపుఁగల్మిచూ పొప్పఁగా మృకండు
కొడుకు జముమాలివంకికి వెడలివచ్చె॥ 64

క॥ వచ్చుటయుజోగికెదురుగ। నచ్చటిజముపట్టి తమ్ములందఱుఁదోడ

న్వాచ్ఛేయ నేఁగి తబసిఁ గ్రిచ్చుఱఁగొని తెచ్చి బత్తిగ యిమ్మోమ్ములతోన్
మ॥ అడుగుందమ్ముల మబ్బుపూఁ గడిగి యొయ్యార్ నెత్తులం దాల్చియొ
క్కఁడు గొన్సెందఁగఁ గద్దెపై నునిచి "నా కున్ నేఁడు మీరాకచే
నిడుమల్ వోయెను బండెఁ గోరికలు మాయిల్ సేమముంబొందె నె
ట్టిఁడు మాయంతటివున్నముం గనెడివాఁ డేయంచు నగ్గించుచున్
చ॥ "కాలగమితమ్మ్రచాల్ కడలికూనవు తేజున వేడి వేల్పవు
మ్మ్రలికవు దూది తెప్పలకు మంటవు గొప్పతబంబు చేతఁ బెం
పులుగనినాఁడ వక్కటికవుం గని వత్తిగ వేల్పులెల్ల నీ
మలయుటఁ గల్గ సాఁకఁబడు మానిసి వే బలునెల్ప వెన్నఁగాన్। 67
తే॥ అడవి నెలవర్లగుంపులయందుఁ గాత
యట్టిపెద్దవు నీవుగా కగు నవంతు
మీరలుం గనివార లెవ్వారుగలరు
జగములిగలో మృకండుజోగిగనిపట్టి!॥ 68
క॥ కానందొల్లిబుఁ విడిచి, యేనెట్టుగొ యట్టులడవి కేగి పిదప మేల్
పూసినజేఁడుండినన। వ్వానికతన్ వినఁగఁ జెప్పఁడక్కటికముతోన్॥" 69
క॥ అనియిట్లడిగిన గుదెదా
ల్పునిబిడ్డం గాంచి తబసిపులి యిట్లని యోర్
గనికరముఁజూసి "తేడా!
విను నీయడుగుటకు జాబువెట్టఁగ నెలమిన్ 70
క॥ వినుపించెద నొకకత ని
న్నెనసిన సందియము వోవ నెలమి నెలకొనన్
దనివిని విను" మని చెప్పఁగఁ
బనిగొనియెను గానయుసికెపట్టి మగఁ డిట్టుల్॥ 71

• అయోధ్యాపురవర్ణనము ॥

సీ॥ పంటలన్నిటికిఁ గుమ్కపట్లైన కాల్వల
నింపారుసరయూనా నేలుగలిగి

మిన్నంటు తెలిఁగంట్ల మేడలపసనెన్ను
నెత్తైనకోటల యింపుగలిగి
మున్నీరు లిట వీట మూఁడివేయఁబడియెనా
లోఁతౌ నగడ్త యొఱ్ఱుటలుగలిగి
చక్కనిరోదఁ జేయు తక్క దాల్పులు డాఁగ
డంబు చెల్లున్న తోఁటలునుగలిగి
పుడమివిరిఁబోఁడి కొక వింతతొడవనంగ
కలిమిచెలి కాపురము సేయు నెలవనంగ
మంచిమానిసిదిటువుల మంచెయనఁగ
వెలయు సాకేతమను పెద్దవీ డొకండు 72

సీ॥ నిలువుగన్నులుగల్గి నీటియీవర్లపై
నెక్కు రాజేల్రోప్పలి యేపునెంచి
కదుపరానట్టి రొక్కముల పాఁతులుగల
డాకదేలికవీటి జోక నెన్ని
ఎప్పుడుఁ బనిఁజేయు చెటకేగఁ బేర్లేని
తాతయే లెడిప్రోలిఁ దగవుఁ బెట్టి
మొదలుతుదియు లేక మొదుటఁగన్పడనిసం
తున్న నల్పయ్యప్రో ల్చెన్ను నెన్ని
చూడసొగసైన మేల్కట్ల సొబగుగలిగి
తరుగు లేనట్టి రోయీవి దనరియుండి
పేరుగలిగినదంటల బారుగలిగి
అచ్చపుం బుట్టువులచేత వలరెపీడు 73

సీ॥ రతనాలలోఁగిళ్లు రాణించునంగళ్లు
గొనబైనవాకిళ్లు గొప్పగుళ్లు
నీటిజంత్రపుఁజాళ్లు నెఱిచల్వపందిళ్లు
కసవుగల్గినబీళ్లు మిసిమిరాళ్లు

తీపైనమేల్పళ్ళు తిరుగుపెంపుడులేళ్ళు
కుంచినాడు నెమళ్లు గుంచిసిళ్లు
నాయంబుగలవ్రాళ్లు నాడెమైనరుమాళ్లు
బత్తుతౌతిరుముళ్లు పసిడిగిళ్లు
కొల్వులనుమించుపెరుమాళ్లు గొనబుపేళ్లు
వంకరలులేనితిరుగుళ్లు పాఱునేళ్లు
బెనసివిలువెన్నకనుకూళ్లు బెట్టువిల్లు
బాళితావులనీనెజ్జళ్లు ప్రోలిమేళ్లు॥ 74

సీ॥ నీటైనకోటల మేటిపూఁదోఁటల
బోటులపాటల గోటువెట్టు
బీరంపుదిట్టలఁ గారంపుఁజెట్టుల
సీరంపుఁబట్టుల సౌరువెట్టు
అనువైనతావులఁ దనివైనయావుల
గొనబైనచేవల గూడువట్టు
తీరైనతమ్ముల సౌరైనకొమ్మల
జారైనయమ్ముల గేరునట్టు
నట్టువలపట్టు మంచిగోనాలఁబుట్టు
గట్టిజెట్టులకొట్టు దొంగలకురట్టు
గుట్టుకోకొట్టు కట్టడిచెట్టలొట్టు
నెట్టులకుమెట్టు ప్రోలుహొంబట్టువెట్టు॥ 75

సీ॥ పరువులు వెరవులు పజలయందుననుంచి
మలక లల్మటలు తీఁగెలకు నలమి
పొడుగులు బెడఁగులు ప్రోలివాడలఁ జేర్చి
తొణుకుటల్ గలగుటల్ దొరువుల నిడి
నిక్కులు టక్కులు నెలరాతులకు నింపి
లేములు వంకరల్ లేమల కిడి

ఏపులఁ బ్రాపులు నెలమి బ్రమాకులఁ జొన్ని
జంకులఁ గొంకులు డొంకల కిడి
విసురు లుబ్బులు నెళ్లికుఁ బొసఁగఁ జేసి
కొలలు దూఁగుట లల బేరములకు నింపి
నీటు గోటులు వెలబోంట్ల పాటు సేసి
నలువ తన నేర్పుమైఁ బ్రోలి వెలయఁ జేసె। 76

చ॥ వెలిచెలిఁగూడి ప్రాఁజదువు వెన్కకు ముందున కెచ్చుతగ్గులన్
బలుకుచు నీటిపుట్టువుని బ్రాపున మిన్కగడించి బోడిచా
ల్నెలవగురచ్చ మెప్పుగొని నేరుపుకాఁడన జేగురించు మో
ములుగల తాతనా నలువమొక్కల మెన్నరు ప్రోలిబాపనుల్॥ 77

సీ॥ పాల్గొంగనేస్తి యుర్వ్యేపులఁ జేవగ
లాఁడు పేర్గల పేడివాఁ డొకండు
గొడ్డలిమోయుచు నడ్డైన బిగిదప్పి
కాననెలవరి పేర్పొనె నొకఁడు
బడుగువాఁ డేటిపుట్టు డిగ రాపస కేలు
వట్టికోన్ దెసపట్టుఁ బట్టెనొకఁడు
ఉడుకుచూపరి సాయ మొరులీయ ననిసేసె
గాలిదిండులజోడుకాఁ డొకండు
అనుచు వెన్నునిచెలి నగఁగొడ్డలిదాల్పు
నేటిచిఱుత విసపుఁగూటివానిఁ
దెగడి తేజఁ జేవ దిటవుఁ దోడొందమి
గలిగి ప్రోలితేండ్లు గ్రాలుచుండ్రు

ఉ॥ పేరుకు బేరుఁ డీయకయ వెచ్చము సేయక పెక్కురొక్కముల్
గూరిచి పాతియుంచెనఁట కూల్పనె, నేస్తికిఁ గూడుగుడ్డ నీ
నేరనివాఁడు, డాకడనె నిల్చును నాఁగను లిబ్బిగాయనిన్
దూఱుచు నీటిబేరు లిడుదు ర్పజ గోరినవాని నిచ్చలున్।

శా॥ తోడుంగాలున వెన్ను నెద్దడిని పైదోడొండు ముక్కంటిపై
నాడంగల్గియుఁ గ్రుంక ముత్తులిడుతావై పైరువెట్టఁగ మా
తోడ్తో నింకను లోటుపాటగునె యెందున్ మాకునం జెక్కడా
పాడింబంటల నుండు రొప్పులగు కుప్పల్ ప్రోలికాపుంగముల్॥

ఉ॥ అంటనివేల్పుతోడ సరిదైన మగంటిమిఁ బోరి వెన్క మో
మూట నెఱుంగనట్టి బలియుల్ నుడివోవని బీరమున్న బల్
దంటలు సామిపన్పుఁ దలఁదాల్చెడిమేటులు మొగ్గరంబు ల
న్నింటి నెఱుంగుజాణలయి నిక్కుచునుందురు బంట్లు ప్రోలిలోన్॥

చ॥ కలుముల గొప్పనేమములఁ గ్రాలెడిచూలుల నిత్తె మొప్పలౌ
కులుకుల మేలిచెయ్వులను గూరిమినింపుచు ముద్దులీను పా
టల నిలువేల్పకొల్పుల దిటంబగు సత్తెము తాల్మి గూడు ప
ల్కులఁ దగియుందు రెంతొ తళుకుల్ వలెపీటను గేస్తురాండ్రొగిన్

సీ॥ తాలిమి మేలిమిఁ దూలించు నెన్నడల్
జానైన క్రొత్తావులీను సోర్లు
మేలు నేలుమిటారి వాలువాల్చూపులు
సింగారముంగూర్చెడంగుహార్లు
వెన్నెలపొన్నారి చెన్నెన్నునవ్వులు
కచ్చులసడలించు హెచ్చువగలు
కూరిమియింపారు తీరైన పల్కులు
పెంపైనదిట్టంపుఁ బెన్ హొయళ్లు
కలిగి కులుకుల జిలిబిలిపలుకులొలుకు
విలువచెలువుల నెలకొను వలపుసొలపు
లలరుకలుముల జెలులయింపులు వెలుంగ
వెలయుఁ బ్రోలిని రోపడంతుల గుమురులు

సీ॥ బోటిరో! యిచ్చను బూబంతులమ్ముదే
పైఁడికొండ లవి చేపట్టఁదరమె

వెలఁదిగో! ఇదుదు నా పెనుపందుకొననిమ్ము
బంగారుతీఁగెదా పండు వెలది
అవ్విరిబోటినా కంపెదే కొనెదను
మిసిమికాసున్న నమ్మికనరాదు
నీకోరు వెలఁగూర్తు నీకయిదండిమ్ము
నమ్ము మవ్వానిదాన నెంఱలిదుదు
కొమ్మ! ముద్దుపొగడ నేనుగోర విలునే
పొగడనన నిచ్చుటే లేదు తగినవిలువ
అనుచు వలపులపలుకుల నతివలు బొజుఁ
గులకు మార్వల్కి పూలమ్ముకొందురి వీట 84

ఉ॥ గాలిది క్రిందుమీఁదెపుడుఁ గానకపాఱెదు నగ్గితోడు పైఁ
గ్రాలఁగ నేగు నేదెసయుఁ గాంచక మూలనె నక్కి గంతుచుఁ
బ్రాలును జింక వేవెలుఁగువారువము ల్గన లెక్క కేడగుఁ
జాలునటంచు వాని నగఁజాలియుఁ ద్రిమ్మరు వీటిగుఱ్ఱముల్ 85

ఉ॥ ఏదెసకైనఁ గేల్మొగిచి యొక్కఁడనో యొకమూల డాఁగి సోం
పేది తమంతఁ ద్రిమ్మరెడి పేరిమివీడియు నేలబర్వు పై
నూఁదఁగనొప్పు నేనికల యొప్పిదముం బెనుగట్ల యున్కియుఁ
గాదని పోలియేనుఁగులు గ్రాలును నింగికిఁ బొంగి వేనవేల్ 86

ఉ॥ గంధపుఁగొండఁబుట్టి యటఁ గమ్మని తావుల మూటగట్టి పెం
పొందెడి పాలవెల్లి చలువ వ్రాఁతగ సోరణగండ్లఁబట్టి లో
నం దిగి బోంట్ల పయ్యెదల నట్టులఁగొట్టి బెడంగు గుబ్బదో
యిం దగు చల్వవెట్టి సొలయించును జేడెల వీటితెమ్మరల్ 87

క॥ అట్టిగొనబైనసౌరుల పుట్టుకయై క్రాలునట్టి ప్రోలికి దొరయై.
చెట్టలకట్టడిఁ గొట్టిన దిట్టలు కడలేనియశము దిటవుఁగలారుఁ 88

సీ॥ రేయుం బగ ల్లేనిమాయిని వెల్లడి
నేత్రపొ ద్దుసురుమూక కెసఁగుచుండు

చెట్టతెగుళ్లన్ని నెట్టిన మా(యును)
నెవనికి జోహార్ల నెఱఁగుచుండ
ఒక్కొక్కటిబండికల్లొనరిన సతతేజి
తేరెక్కి జగములఁ బాఱు నెవఁడు
తమ్మిపుట్టినవు వెన్నుఁ డమ్మికసామి యే
వేల్పునం దిమిశిరి పొల్పుమీఱ
అట్టి యొజ్జని వేలుపు జెట్టికొలము
నందుఁబుట్టిన మేల్మిగల్ కందులేని
వారు బువివేల్పుకొల్పుల వరలి తేజు
సిగియును గల్గినట్టిశ్రేం గ్లెసఁగుచుందు) 89

క॥ అటువంటివారిలోపల
దిటముచెలఁగు నిక్కమైన తేజుగలిగి బల్
దిటవరి త్రిశంకుఁడనుపే
రిటిజేనికొమరుఁడలరె హరిశ్చంద్రుఁడనన్

క॥ ఆనేలఱేఁడుగొనము ల మానికమైకల్ల పలుకుమానికమై దా
ల్పానతిగడచినఁదప్పని నానాఁడులజాటఁబంచినగరులఁజొన్పెన్

క॥ నిక్కమె జగములుపుట్టఁగ
చక్కఁగఁ బెంపంగఁ జదుపఁ జాలున నెడి ప
ల్కొక్కటి ప్రామినుక్కలగమి
నెక్కుడరుచునమ్మి దానినే వెలయించెన్॥ '92

సీ॥ గరువంబుఁ దురితంబుఁ బరుసంబు జొలిసీక
పెరడంబుఁ దిరిపంబు దరికిఁ జేర్చి
అనిఁ జీలఁగనుజాలు పెనువాలు నెనయించి
తనడాలువిను ప్రోలి మొనగఁ జేసి
గొనబారు తనసౌరుఁ గనఁగోరు పజఁదన్ని
తనవారి మొనవారి మునఁగఁ బెనిచి

నాయంబు సాయంబు రేయుంబవలుఁబెంచి
    ఆయంబు గాయంబు నరసిమెుఱసి
నిత్తెమును సత్తెమునెయొత్తి హత్తనొత్తి
ఎద్దడులసద్దు నెద్దెస బిద్దఁజేసి
ఎక్కుడగు నిక్కములలెక్క స్రుక్కఁజేసి
చాలఁగూర్మి హరిశ్చంద్రుఁ డేలెనేల॥ 93

సీ॥ విద్దెలవెలయించి సుద్దులఁగలిగించి
    బిద్దెలనలయించి ప్రేమఁజూపె
వేల్పులగలిపించి యల్పులఁదొలఁగించి
    పొల్పులఁగులికించి పూన్కి నెగడె
బత్తుల దరిఁజేర్చి సత్తులఁ బురిగూర్చి
    మత్తులఁ బరిమార్చి మంచిగాంచె
ముచ్చులఁ జొరనీక హెచ్చర్లఁగొనఁబోక
    గచ్చులవెఱలేక క్రాలియుండె
రాగతనమును మోసంపు డాఁగుతనము
మొద్దుతనమును జెయ్యాల రద్దుతనము
ఉబ్బుతనమును బెద్దల రుబ్బుతనము
ప్రోలిలో లేకయుండంగ నేలెనతఁడు॥ 94

సీ॥ వ్రాఁతల వ్రేఁతలఁ జేఁతల మ్రేఁతల నేర్పైనవారుగా నెగడఁజేసి
పాటలనాటలఁ బాటులరాటులనింపైనవారుగా నెనయఁజూచి
విద్దెలసుద్దులఁబద్దులహద్దులనాణెంపువారుగానూనఁజేసి
పోరులఁ బేరులఁ దేరులసౌరుల హెచ్చైనవారుగానిచ్చమనిపి
పజలనెల్లరఁ దన సంతుపగిదిఁజూచి
పేర్మి పరువము మురిపెము పెనగొనంగ
బీతుఁగల్లయు నొంబెత్తు పేర్లుమఱచి
చాలఁగూర్మి హరిశ్చంద్రుఁడేలె నేల॥ 95

సీ॥ గుఱిదప్పకయ కార్లఁ గురియుచుండును వాన
పంటలేటను రెండు పరఁగుచుండు
పడమటిగాడ్పు లెప్పటికైనఁ గనరావు
వెలసి తెమ్మెర లెప్పుడు వీచుచుండు
నాలుగుకాఱుల నేలచూలులఁ బండ్లుఁ
బూలు నిత్తెముఁ గోయఁ బొంగుచుండు
పాడిహెచ్చింతని పలికిచెప్పఁగరాదు
కఱవనుమాటయే కఱవుగాంచె
అతనియేల్బడి నెన్నంగనౌనె యొరుల
కెన్నియో నాల్కలును మోము లున్నఁగాని
యనఁగఁగీర్తిఁ గనియె లె నతఁడు ఱేఁడె
బువి హరిశ్చంద్రుఁడనెడి వేల్పుదొరగాక

సీ॥ నాలుగుసంద్రాల నడిమియేలిక తెల్ల
రతనాలకానుకల్ రాణనొసఁగ
పలునాళ్లఁ బడివచ్చు తొలివిద్దెచదువరు
లాసతో ముత్తెంపుసేసలిడగ
కైతకూర్పరులు చక్కనిపద్దెపుంబ్రోవు
మగరాలతోఁబ్రొదిఁ దగనొసంగ
ఇదిమంచి చేయఁగా నెంతయు లగ్గని
మంతురు లేవేళ మలసికొలువ
వేలుపణిపాళ్లు వేగరుల్ చాలఁగొల్వ
నేలవేల్పులు దీవనల్ నెఱపుచుండ
తెల్లయేనుఁగుగల్గిన దిట్టవ్రాలె
నా హరిశ్చంద్రుఁడనెడి రాయండు వెలయు॥

సీ॥ ఒరులకెప్పుడు లగ్గు లొదవించునేకాని
మఱచి చీమలనైన గ్రమ్మగనీఁడు

వలనైనపెరచాన బసిఁడిఁ గాంచఁడుకాని
పగదెసనెల్లప్డుఁ దగిలిచూచు
చెడుకాఱుమాటకుఁ జెవియొగ్గఁడేకాని
మొఱ్ఱలనాలింప మఱియుచుండు
వెడఁగుకొంచెపుదార్ల వెడలఁజూడఁడుకాని
నిక్కంపుఁద్రోవల జక్కనేగు

వెన్నుఁడే సిరిఁ, గల్మికి వేయిగంటి
సొరున మరుండు, తేజునఁ జాయమగఁడు
ప్రొద్దుచూలిగిఁ, బాడి విన్రొప్పిలియొజ్జ
ఆహరిశ్చంద్రుఁ బొగడంగనౌనె పుడమి॥ 98

చ॥ మొఱమొఱమేనియొప్పరులు మోటరిపెద్దలు పాలుమాలి పో
ర్వాఱవరు పైకి లోనికిని గ్రిందికి మోరలుచాతు రున్నచోఁ
బెరలకునీరు కల్బొరుసుపెన్నెఱదాల్పులు వారలేల యం
చఱిముఱి వారిపిడి బువియన్ను త్రిశంకునిపట్టిఁ గైకొనెఁ॥ 99

సీ॥ వేసాలుపదివేయఁ జేసాచియొరువేడ
మాయుపుట్టముఁదాల్ప మరగఁడేని
మూన్నాళ్లఁ బగపట్టి పెన్నల్పుజగజెట్టి
మున్నమ్మగనుబట్టి తన్నఁడేని
దొంగకోడియు నిల్వొరంగుచూపులచెల్వ
నంగ నచ్చరరచ్చఁ బొంగఁడేని
నీటిపుట్టువుపుట్టి సాటిడాలునునెట్టి
పాటిమిన్కులఁ బట్టి చాటఁడేని

పెరుగుదొంగయు బూచులదొరయు వెల్ల
మావురౌతును విన్బాటఁబోవువాఁడు
తేకువను గీఱతిని గల్మిఁ దేజుచేత
నగును బురుడు హరిశ్చంద్రుఁడ నెడిదొరకు॥ 100

కం॥ అపుడమిదాల్పుమిన్నకు
నోపిక సేయుననొప్పి యువిదలఁ గన్నా
కై పరఁగు చంద్రమతియను
నాపె యొకతె యాలికూఁచు నలరెనుమిగులన్॥ 101

సీ॥ ఒరులకెన్నడుబాము లోదవకుండఁగనాఁడు
నాఁడులకింపుగా నడుపుఁబాడి
పాడిపంటలచేతఁ బజలమన్పఁగఁజాలు
చాలుఁదానిడి పార్లఁచాలు నేలు
ఏలుబడినిగల్గు గోలలఁ బ్రేమించు
మించువేల్పులఁగొల్చు మేలిపూల
పూలఁజాలగనిచ్చు నేలచూలులఁబెంచు
పెంచుచుండునెమళ్లఁ బెనఁగియాడు
ఆడువా(ండ్రందు) గొప్పవా నసముచేత
చేతలెల్లనుమంచివై చెలఁగినిక్క
నిక్కమే తనమగనికినిగ్గుఁబెంప
పెంపడరెఁ జంద్రమతియను వెలఁదిమిన్న॥ 102

సీ॥ తగవైనమాటల సొగసైనపాటల
నగుమోముతేటల నలువచెలువ
ఉసురులపై నెమ్మిఁ దొసఁగులఁబోఁజిమ్మి
యొసఁగుటలోఁ దమ్మినుండుకల్కి
గెలుపులవెరవీయఁ గొలఁదులసడిసేయ
కలఁకలువడిఁద్రోయ గట్టుపట్టి
దడమైనకల్మల నుడివ్రానితాల్మల
మడిమానుచెల్మల మలపగచెలి
నాఁగ జిలిబిలిపలుకులు నాయమైన
సిరులు గరువంపుగెలుపులు చెలువు పొలుపు

గలిగి బంధువు లలరఁ జక్కనగుతోర్వ
గలది చంద్రమతియనెడి కలువకంటి॥ 103

సీ॥ తనకున్న కొలఁదిఁ బేదల కిచ్చునేకాని
మొరులనెప్పుడుదూఱి యోర్పువిడదు
కాఁపురంబుల గోట్లు గని మాన్పునేకాని
వ్రేలునఁజూప దేగోలనైన
ఊడిగంబులు సేయు నువిదలుండినఁగాని
తనసొంతపనుల బద్ధకముగనదు
మంచిబుద్ధులనేటి పెంచఁజూచునెకాని
చెడుచెయ్వులకు నేరిఁ జేరనీదు
చేతిపను లెన్నొరకములు సేయనేర్చి
విద్దెలందున మిక్కిలి వేడ్కగలిగి
కాఁకయనునది లేకనిక్కంబునమ్మి
మనెను జంద్రమతియనెడి మగువమిన్న॥ 104

సీ॥ చూచెనా చల్లనౌ సొబగులువీతెంచ
కుందునెమ్మదిగాసి డిందుపఱచు
పల్కెనా మొరుబోంట్ల యల్కవోఁ దరిఁబట్టి
మాటలనేర్పుమై తేటలీను
నడచెనా యలుకుదు వోడఁచూపకయప్రాఁకు
నుసుఱుల కిక్కట్టు పొసఁగకుండ
చేసెనా వేల్పుకై సేఁతలే బత్తియు
ముత్తియు ననువొంద మూటఁగట్టు
వినిన మున్నెన్నికను గనుగొనిన గరిత
కతలు సత మెదఁదగుల నిక్కంపుఁదెఱఁగు
గాంచు, మంచిగోనంబు లీకరణి మేను
దాల్చెననఁ జంద్రమతియను తలిరుఁబోఁడి॥ 105

సీ॥ అందంబులకునున్న చందంబులను వెన్న
పొందునింపుచునుండు పొలఁతిమిన్న
బన్నంబులను దేర్చు జన్నంబులొడఁగూర్చు
పున్నెంబు నెఱవేర్చు బోటిగున్న
నేరాలవడిఁదన్ని గారాలనిడి చిన్ని
మారాల తెగలన్ని మాటుచాన
ఇబ్బందులడఁగించి సిబ్బంది వెఱఁ ద్రుంచి
యుబ్బొందుటలుడించి యొప్పు చేడె
వన్నియలగున్న మావి హొంబట్టుతావి
దాల్చెనను మేనితీవి పెందలఁపుటీవి
నోదవుగానములదీవి డాలూరుబావి
యనఁగఁ జంద్రమతియనెడి యన్ను దనరు॥ 106

కం॥ అన్నఁ బోఁడికి రాయల మిన్న హరిశ్చంద్రునకును మిసిమిగలాఁడై
చిన్నారిగున్న యొప్పుల పొన్నారియొకండు కొడుకు పుట్టెంగడిమిన్
కర॥ పుట్టుగడె మొదలు పకతుర
చెట్టల పేర్వొనినయంత జేవురురంగున్
నెట్టన మొగమునఁ గలిగెడు
నట్టివలన లోహితాస్యుఁడందురు వానిన్ 109

సీ॥ ఆలోహితాస్యుఁడౌ నల వలరాయండు
సొగసునఁ గనరాని మగఁటిమిపస
ఆలోహితాస్యుఁడే నల వేడివేలుపు
చాయఁగూడుట నాళ్లజానుగనుట
ఆలోహితాస్యుఁడౌ నల వేల్పుదొరచూలు
విప్పుగన్నులఁ గల్మి వెలసియుంట
ఆలోహితాస్యుఁడౌ నల లిబ్బిదొరపట్టి
గ్రాలుసామ్ములజిగిఁ గడనునికిని

గోముగలవాఁడు చక్కనిమోమువాఁడు
ఆముగలవాఁడు హొయలున నలరువాఁడు
నేమముగలాఁడు జగముల నోముఁగలఁడు
లోహితాస్యుండునాఁగఁ జెల్వుగలవాఁడు॥ 109

సీ॥ చిన్నప్పుడే విద్దెలన్నింట గడిదేఱి
ఱొజ్జలకడ లొంగి యుండువాఁడు
అందపుమిన్నయౌనని పేరువడి లాతి
హొన్నుబోటులఁ జూడకుండువాఁడు
అనుఁగుకాండ్రకు నెప్డు చనవరియైయుండి
యెఱుఁగనట్టుల రచ్చ నెసఁగువాఁడు
ముద్దుమాటల తేటల మురువువాఁడు
గద్దరింపులు లేనట్టి గట్టివాఁడు
కల్ల పసివాఁడు నెఱుఁగని పిల్లవాఁడు
లోహితాస్యుండునాఁగఁ జెల్వుగలవాఁడు॥ 110

క॥ వారికిఁ బ్రెగడలలోపల
పేరుగలిగి తెలివితేట పెంపున జగిచే
నోరుపునఁ గూర్మి నందఱ
గేరెడి యొకదిట్ట సత్యకీర్తియనంగన్॥ 111

క॥ మంతిరియైయెసఁగెనుగా। సింతైనను వంతలేనిచెలువునఁబజలన్
సంతసమువొందఁజేయుచు। మంతనములకాటపట్టు మానికమనఁగన్॥

సీ॥ పంటబడినిగల్గు పొలములుసతమేగు
నచ్చటిలోటుపాట్లరయుచుండు
పంటలకై నీటివనరు లెన్నొయొనర్చి
పన్నులదండడిఁ బల్కకుండు
బీదల నెంతేని బేర్మిమైగని పెంచి
విద్దెలబాటల నెలయఁజేయు

బహులెన్నొ సెంచి యెద్దడుల స్రుక్కఁగఁ జేయు
లంచాలమారులఁ గొంచెపఱచు
జూదమును దొంగతనమును జూఱఁబుచ్చి
తగవు నాయంబు పున్నెంబు తగులఁ జేసి
లంజతనమును డొంకునల్లరిని మాన్పి
అడరె నాసత్యకీర్తి ప్రెగ్గడ సతంబు॥ 113

క॥ అట్టి ప్రెగడనుడిసడిచే పట్టియుసుఖుతాల్పుగమిని బాడిగ నేలన్
దిట్టహరిశ్చంద్రుఁడునా జెట్టిబువిం ద్రోచుచున్న చెన్నగు తఱిలోన్॥

సీ॥ మబ్బులపై నెక్కి గుబ్బలిగమిఁ ద్రొక్కి
నిబ్బరింపులనిక్కి నెగడువాఁడు
రాకాసిగమిఁబట్టి చీకాకుపడఁగొట్టి
డాకైనవాల్పట్టు డంబువాఁడు
అచ్చర మేల్రచ్చి మెచ్చునాటలహెచ్చు
ముచ్చటింపులనిచ్చు మురియువాఁడు
ఈవిమ్రాకు పెనంగి చేవఁజూపఁగడంగి
చాపుసీనిద్రమింగి జరుగువాఁడు
మొదటిదెసవాఁడు మిన్ ప్రోలిఁ బ్రోచువాఁడు
వేయికన్నులుగలవాఁడు వేల్పుఱేఁడు
నిక్కువీనుల తేజిపై నెక్కువాఁడు
బడలిచూపుల మొక్కఁలీ డొక్కనాఁడు॥ 115

సీ॥ హాయులుప్పై మెయినిండి బయట మిన్కులునింపు
వలెవాటుదుప్పటి పైఁజెలంగ
మగరాలజిగిచాలు మంచివెన్నెలడాలు
నెఱపుబొమిడికంబు నెత్తిమెఱయ
బలుతావు లెలయించు వాడనిపూదండ
లోఱపుమై మెడనిండ నొప్పియుండ

ముజ్జగంబుల నేలు మురిపెంబుదో తెంచు
తళ్కుచువాలు కైఁ దళదళమన
ఈన్రులిడు మానికెపుగద్దె నెనసి యగ్గ
జముఁడు సోకుసు బడమటిచక్కి ఱేఁడు
గాలి జక్కులదొర తిగకంట్లు గొలువ
గ్రాలి వేగంటి పేరోలగంబు సేసె॥ 116

వ॥ అప్పు డింతింతనరాని సంతసంబునఁ బెచ్చుపెరిఁగి యచ్చ రమచ్చెకంటు లొయ్యారంపుటాటల నెయ్యంపుఁ దియ్యదనంబు లియ్యఁ, దమ్మిచూలుపుట్టువు నెమ్మిగదుర సతమ్మును ముమ్మరంబుగ వీనులలరఁ దేనెలొలుకు జానైనపాటల నాటించి వీణెయమీటుచుండ, జిలిబిలితళుకులొలుకు పలుకువాలు కులుకులాడుల మొలకనవ్వుల తేటలతో నాటలాడు వింజామరల చేవిసరునఁ దావులీను తెమ్మెర మొత్తముచేఁ జెదరీచెదరక కదిసీకదియక యటునిటుకదలుచుండు ముంగురులంగని తేఁటిదాటులని చూపఱులు తేపతేపకు సందియంబునొందుచుండ, బాసనాలిట్ట లాసతో దోసిలులొగ్గి కైవారంబులు సేయ, జాగుసేయక వేగరు లాఁగువా గుబ్బతిల్ల ముజ్జగంబులంగల సుద్దుల నొద్దిక వెల్లడింపుచుండ, గానంబులఁ దనివిమైఁ గొనియాడుచుఁ బణిహారులబారులు చేరువం జేరంజని తీరైనపేరులం జేరుచుండ, బుట్టపుట్టువు ప్రొద్దువంగడపుటొజ్జ జగంబునేస్తి వెన్నునారవపుట్టునప్ప నెలఁగన్నాఁడు కటివేలుపు గడవమేనినంజదుమారంబునకల్ సూపుఁ బాసినచేడె పెన్మిటి మొదలు జడదాల్పుల పిండులు బలిసికొలువఁ బేరోలగంబునఁ దబసితలకట్టులంగాంచి జేజేలరాయం డిట్టులనియె,

క॥ జడదారులార! వినుఁడొయ్యడలక మీరెఱుగనట్టి యేలిక మొత్తం
బడరదుగావున నేనీ యెడమిమ్మొకటడుగుచుంటి నెంతయుఁ బేర్మిన్॥

క॥ తిగజగముల నిక్కపునుడి
నెగడ వెనుక నిప్పుడున్న నేలదొరలలో

బొంగడికనుగన్న యాతఁడు
తగునే తెలియంగఁ బల్కఁదగునే కడిమిన్ ॥ 119

క॥ అట్టిఁడు దిట్టఁడు గలిగిన
నెట్టన మీయెదల దిటవు నెలకొలిపియుఁ గు
ల్కొట్టిపడఁ జెప్పు డందఱు
కట్టఁగ హెచ్చరికఁ బెంచి గజిబిజిలే (కే)॥ 190

తే॥ అనుచు జేజేలసామి యిట్లానతీయ
వినియు విననట్లు జడదార్లు వెనుకముందు
నొకరి (నొక్కరు)గన్గొనుచుండి యేమి
చెప్ప వారాక తబ్బిబ్బుఁజెంది రంత॥ 121

సీ॥ పైకి మోమెత్తి పెన్బయలుచూచెడివారు
క్రిందిమోమున నేల గీయువారు
ఏమింక ఁపక రచ్చ నిటునటుఁగనువారు
కనుసన్న నొరుదెస గాంచువారు
డిఱక పూసలపేరు లొఁగి ద్రిప్పుకొనువారు
గోరులుమీటుచు గొణుగువారు
తలలనాడించు చుత్తలపాటుపడువారు
నోఱపుమై నొడులుగఱచువారు
వాఁడువాఁడని గుసగుసలాడువారు
ఆడువార్బలె రిత్తలై యాడఁగువారు
అడుగువారిని గసరి పొమ్మనెడివారు
నాఁగఁ దపసులగమి మూఁగి పోగుగట్టె॥ 122

సీ॥ ఎదొ చెప్పఁగా లేచి యదిగాదనుచు నంది
యంబంది కూర్చుండు నాతఁడొకఁడు
కొండొకదొర నెఱుంగుదుఁగాని యతనియం
దునఁ దప్పితఁడువట్టె ననునొకండు

ఇందఱుండఁగ నీవె యెంతయుఁ బెద్దవే
యని మందలించు నొక్కని నొకండు
వేగంటికి జవాబు నీఁగ లే రెవరని
యుందు రేమోయని కుందునొకఁడు
జడలుసవరించి వెట్టినా సడలునొకఁడు
బుడిపినీటను గెలికెడి బోడయొకఁడు
కడవసము మాటికిని గప్పు వెడఁగొకండు
నాఁగ జడదార్లు సుషీవళ్ళచేఁ గలఁగిరి॥ 123

ఉ॥ పెద్దవునీవు చెప్పుమని వెన్నున నొక్కని గోకు నొక్కరుం
డద్దిర! యాతఁడుండ నను నారడిపెట్టకుమంచు నొక్కరుం
డద్దెసఁజూపుఁ గన్సయిగ నాతఁడుతేఁనులకొజ్జగానఁ దా
నొద్దియొ చెప్పునంచొకఁడు సిట్టులజోగులు తల్లడిల్లుచున్॥ 124

సీ॥ ఏదొ చెప్పకయున్న నెందుకీరనునొకం
డడియాస యిది గేలి యనునొకండు
చెప్పినఁ దప్పైనఁ జెఱుపేమియనునొకం
డనినచో నగుబాటు యనునొకండు
ఏల లేచితివేదొ ప్రేలకుమనునొకం
డద్దులేదందుకం చనునొకండు
గోచితిన్నగఁ బెట్టి కూర్చుండుమనునొకం
(డాగుమో యెడ్డెయంచ)నునొకండు
ఇటుల వేలుపుదొరకు జాబీయ లేక
అందఱన్ని తెలుంగుల నరయుచున్న
కాననెలవర్ల వేగంటిఁ గాంచి ప్రొద్దు
కొలపుటొజ్జ వసిష్ఠుండు దెలివిబమ్మ॥ 125

క॥ పరఁగు దిగతఱులయెఱుకను
బురుడెవ్వఁడులేని జోగిపులుల మొదటివాఁ
డరవాయిలేక వేలుపు
దొరయడిగినదానిఁగూర్చి తొడఁగి యిట్లనున్ ॥ 126

మ॥ "వినుమా తొర్రెససామి! యేలుదొరలం బేరెక్కి నాయంబు పెం
పున నిక్కంబె సతంబు వల్కుటను వేల్పుల్ సైత మెన్నంగ నా
గొనముల్ గల్గుటఁ దేజుచే ననముచేఁ గొక్కెక్కుదంటయ్యనాఁ
జను తేజుంగలరాయఁడొక్కఁడు హరిశ్చంద్రుండునా నొప్పెడిన్॥

క॥ నడిమిజగమేలు చుండును
గడుసరి పగపాలిమిత్తి కలువపగతువం
గడమునకు మానికంబై
యడరుఁ బజలపాలి వేల్పుటావని పొగడన్॥ 128

క॥ నెనరుగలవాఁడు నేలం। తను నేలినతేండ్ల మొదటితాపుగలాఁడే
పునరాపగతుదిజన్నము। నొనరించిన మేటిదరియనోమెడు నేరిన్॥ 129

క॥ బల్లిదుఁడు ప్రితినగొప్పది
చల్లనిచూపులుగలాఁడు సటసటయనుపా
టిల్లి పలుకు చెలి యాతని
కల్లలెఱుఁగనట్టివాఁయిఁ గాఁపురముండున్॥ 130

క॥ పున్నెపుజన్నెలఁ జేయఁగఁ
దిన్ననయినవారిఁబ్రోవఁ దిరుగుడెడలిపో
వన్నిక్కము బలుకుటలో
నెన్న హరిశ్చంద్రుఁడొకఁడె యెసఁగును బుడమిన్"॥ 131

తే॥ అనుచునిటు ప్రొద్దుకొలపుటొజ్జడఁగానె
కాలఁద్రొక్కినపామునాఁ గనలి గాధి
పట్టి యుఱుముకు మార్మ్రోత వెట్టు సింగ
మట్లఱచి యిట్టులనె రచ్చనంద ఱడల॥ 132

క॥ " జే జేలకొలువులలో వెఱ్ఱివోఁ జిమ్మియునిట్లుపలుకఁ బోలు నెసిరుల్
రాజులునిత్తముబొంకులు జాజారులఁ బెద్దలన్న పల్కులువితలే॥ 133

శా॥ పాలు న్నేయియుఁ బంచదార పోల సాపాటొప్ప మత్తిల్లి యే
వేళం గ్రిందునుమీఁదుగానక పజల్ వేగించుదయ్యాలు నా
గేలింబల్కుచు బొంట్లపొత్తుల కెదల్ గిల్కాల్పి బల్ జబ్బులన్
జాలింబొంటెడిజేఁడు లేడ నిజముల్ వాకుఱ్ఱిచ్చుటేడల్ బలే॥ 134

ఉ॥ ఏలిక లేడ నిక్కముల వేడ ననందగునొక్కొ కాదొ యల్
జోలినిఁబిడి నికెదియు జొక్యము లేనిదె ముందువచ్చు క
జ్జాల నెగుళ్ల నెంచకిటు రాఁదగునే మునుముందుపల్కఁగన్
వేలుపుసామికొల్వునను వేదురులే కను వీరలందఱున్॥ 135

ఉ॥ ఈజడదార్ల లోనఁ గడు నెక్కుఁడు వాఁడవొ సిగ్గు లేదొ యా
రాజునకొజ్జవౌట నిటు ప్రిల్లదముల్ పలుకంగఁ జొచ్చితో
గాజులు లేవె కొన్కనిడఁగా నిట నీదగుపల్కు వీరికిన్
మోజగుఁగాక నాకెపుడు మోటుసుమీ తనివొందుమింతతోన్॥

ఉ॥ ఏలరె తేండ్లు మున్ బుడమి నెందఱునో ననుఁబోటి యీజడల్
దాలుపులెల్లఁ దగ్గిచ్చరె పదంపడి నేఁటికి నివొకండ వి
వ్వేలుపురచ్చ నొక్కరుని వీఱిడివై కొనియాడు దట్టిని
గోలయిఁ కేల, చాలు నెటకోచని చెప్పము నీదుడంబముల్"॥ 137

క॥ అని విశ్వామిత్రుండు పొ
రను బల్కిన వానికాఁక రగులుకొనంగాఁ
బెనుపగతలఁపున నిట్లనెఁ
గనలి పొద్దుకొలపుట్టొజ్జ కసిదీరంగన్॥ 138

శా॥ చాలుం జూపకుమింక నిచ్చటను విశ్వామిత్ర! సీడాబు మిన్
చూలింబుట్టిన జెట్టివద్దనొకొ గంతుల్ వెట్టఁగాఁ జూతు నా
మోలిన్ డంబులు సిరుసాగునె బలే! ముక్కంటికీడౌ దొరన్
వేలాకోలముఁ జేయు దేకసలులావే యొర్వఁగాఁ జాలవే॥ 139

చ॥ గరుడికిఁ బిచ్చుకల్ పురుడుగాంచునె ? నిక్కమెఱన్నమైన యీ
దొరసరిదెత్తుముక్కిడుల, దోసముసూ, తొలినుండు రాచపిఁ
గరువము నేటికింగలదె ? కాంచవొ నాదగుసత్తుమున్ను నీ
యగదముడిగ్గుమింక నిటనందఱిచేఁ దలవంపు లయ్యెడిఁ॥ 140
ఉ॥ కుక్క(లుకూయ) జంగమయగొప్పయడంగునె"నిన్నుఁబోలు బల్
ముక్కిడిమొండు దూఱఁ బసపోవునేతేనికి, నీదునోర్వమిఁ
గక్కిఱిగాని పండు చెడుకాయయనం గొనువాఁడుగుడ్డియే
యక్కసిజోగి! మిన్నకయ యీదొర దూఱుటనీకు బాతియే"॥141
కం॥ నాపుడువిశ్వామిత్రుం డేవగలుగునట్టిపలుకులెసఁగఁగఁగన్నుల్
జేవురిలనిట్లుపలికెను "నో విఁ దిమ్మరికొలంపుఁబాజ్ఞా! మొండీ!
శా॥ ఓరీబోడి! యిటేలవాగుదు, తరంబో నీకు నన్నెంచ, నీ
పేరుఁ నీవను తేనిసా రెఱుఁగనో, వీరెల్లఁ గ్రొవ్వారలో
యీరెల్లుంబడెనోరు మూయు మలపింకేలా కనల్ పుట్ట నా
కేగా! వేల్పులుమున్వ రీవు నొకలెక్కా మ్రిగ్గిపో రే వెసఁ॥ 143
ఉ॥ వింజమునెట్టెనొక్కఁ డదె వేల్పుదొరఁ మొయిఁ గన్నులుండఁ ది
ట్టెం జిగి నొండు ప్రామినుకుఁతీగెలఁ బాఁకఁగఁ జేసెనొండు లో
యంజను కన్నుకన్నుఱచె నత్తిగకంటికొకండు వీరలి
ట్లుండఁగ నాదరిఁ మొఱుగు దొక్కనిఁబోలుదె ప్రేలెదేలకో॥ 144
ఉ॥ పెద్దవు తెల్వికాఁడవొకొ వీరికి నేమిటనెక్కుడీవు నిఁ
దిద్దినవాఁడెవండు, కడుఁదెంపునఁబోరెడు ముజ్జగంబులం
దెద్దడి నిక్కముల్ పలుకు లెప్పు డెటఁ విన లేదుపోర నీ
వెద్దియొపల్క నొప్పుదునె యిచ్చటిరచ్చఁగలార లొప్పినఁ॥ 145
తే॥ ఒకటఁ దాఁబట్టుచెవులపిల్లికినిమూఁడు
కాళులనునట్లు తానున్న ప్రోలెవేల్పు
వీడు తావలచిన నంగవెలఁదె యచ్చ
రనెడురీతిని నీవిట్టులనఁగ లెస్సె"॥ 146

కం॥ అనుటయు విశ్వామిత్రుని
గనుగొని రోసంబు హెచ్చఁగను గైకొని యి
ట్లనుఁ బొద్దుకొలపుటొజ్జ యె
దనుగలపట్టింపు హెచ్చఁ దనుఁ గలు చలమున్॥ 147
మ॥ "తనుదానెంచుట యొడ్లదూఱుటయు బల్త ప్పైన సుం తీడ నం
దును నీ నా పెనుసత్తు కల్పగయున్ గుండప్పయూవాఁడు పం
పినపాముం దగవర్లు సాకిరులు నైనిల్వంగఁ దీ ర్పెడిబ
మ్మ, నినుం బల్కఁగఁబంపి రే యడఁచి రే మాటాడ నీకేటికిన్॥ 148
కం॥ ఈబలురచ్చనడుగఁబడి। జాబిచ్చితిదానినీకుసలుపదియేలా
గూబకుఁబగలువగైన। ట్లీబరియాలపురువట్టులేలయఱతువె॥ 149
కం॥ చాలవిరియువెన్నెల నెల
దాలుపు వేగంటియేస్గు డంబమడంచన్
జాలినకీరితిగలిగిన
నేలయొడయుఁ డతనినెన్న నేరమె యిచటన్॥ 150
ఉ॥ దిట్టరి లోనిమార్తుర నెదిర్చిననేర్పరి నాయ మెప్పుడున్
మట్టఁడు కల్లలాడఁడు గొనంబుల మేలిమి యొడ్లమేలిమిన్
మట్టిగనెంచువాఁ డతనిమాదిరియేలికలున్న వారె యి
ప్పట్టున వానిదూఱుటలు ప్రాతియె మిన్నకయుండనేరవే॥ 151
కం॥ కలనైన మఱచియైనను
దలఁకియయినఁ గేలినైనఁ దడఁబడియైనన్
బళిర! హరిశ్చంద్రుఁడు గ
ల్లలువలుకునె యేల కాఱులన్ నుడువుదువె॥ 152
కం॥ తల్లులు పెరమగువలు చెలు
లెల్లరు, నిక్కంబెజన్నె, యీసుకిరుకపా
టిల్లి యతని పొగడిక యిటఁ।
జెల్లదె, నీ కేమికీడు చేకురెఁ జెప్పుమా॥ 153

క॥ ఈవరుసను నే నొక్కటి యీ నక్కటియీనుఁ జెంది యే రాండ్రివలెన్
గావున పుష్పములందిన । లా వేమిటి? నానుపల్కులన్ వినుకడఁకన్॥

శా॥ మున్నిర్లించినఁ జక్కటైపడినన్ ముక్కంటికిన్ బోటమిన్
గొన్నన్ కేదారపాత్రగా తిగ్గటుల గొండురాగొందినన్ నీటిచూ
లెన్నం జల్లనైన మన్నువడినన్ నివొంతి గాటించినన్
జన్మించెదూలిన వేళనైనను హరిశ్చంద్రుండు బొంకాడునే"॥ 155

సీ॥ సంయమాంగాంతవేళ యు చక్కఁ బ్రోగ
కాలపుంగొంజ యమాంగఁ జేగలుకవాడు
కన్నులను సప్పుగాలుకంగఁ గసివాసంగు
జముఁడునా గానకొంచు కనసాగె సిట్లు॥ 156

క॥ "శివ!నపలుకుల జే జేరాయఁ మజోగిగమలుఁ జలగిరిచాలన్॥
నారాపిషి నొంగతి వ! యూ! రాపనమొంతయలసు నెన్నదిగాన్

క॥ ఆదారి సిక్కపుఁగ సీమయు
సినావాచటఫు నటుఁగ నెప్పుగలెగ సి
వేదాడెసఁ గోదాంపసి
యోఁజలుపఁగ నీమువచ్చి సింపిను కడఁకన్॥ 158

ఉ॥ సంతసముఁగట్టి బింమును బాపి నెగుప్పను బొందఁ జేసి యొ
ప్పింతయు లేక కాసఁబడి యొగయు నాలిని బట్టిఁ గాయఁ గొం
డంతలు పోచి చంద్రసాలి యమ వసామిసు బొంకఁ జేతు నే
మంతువ చెప్పు వన్నిడను, నట్టేచేయకయున్న నిల్వమి॥

క॥ ఇచ్చట జరిగిన చింతయు
నచ్చుగ నివతని ముందల నాకిదిటని పెం
పెచ్చుగఁ జేసిన నాతని
కిచ్చిటికను బొంకఁ జేతు నే మోదవన్నా"॥ 160

క॥ అని విశ్వామిత్రుం డా వ
ల్కిన నపుడు వసిష్ఠుఁడసియెం గేరుచు, " నేనా

కని దిటముఁ జేయ నేటికి
తను నల్వయొనర్చె వాని బొంకనిదొరగా॥ 161
తే॥ పూవుపుట్టినతోడనే తావిపుట్టు
మానికముపుట్ట జిగిదానితోనె పుట్టు
వేడి యగ్గికిఁ జలి నీటి కేడఁగలిగె
నతఁడుపుట్టఁగ నిజపుఁబల్కుపుడుపుట్టె॥ 162
క॥ ఎంతయొ యాతని ద్రచ్చియు
సుంతయుబొంకాడనట్టి చొప్పెఱుఁగక నే
నింతచొఱవ నెదురుకొనఁగ
గంత కనులఁగట్టికొనెడి గడివేదుఱు నే॥ 163
మ॥ వనటంబొందఁగఁ జేసి తాల్మినుడిపోవన్ గాఁజియల్ వెట్టి నీ
వును నీ బోలెడి వేలుజోగులును వేల్పుల్గూడి పంతంబు గై
కొనినన్ నిక్కముపల్కునాతఁడనుచో గొంకేమియున్ లేదు నేఁ
జనగట్టున్ విడనాడి యొక్కెడ హరిశ్చంద్రుండు బొంకాడినన్॥ 164
ఉ॥ బాపలకున్న నేమములఁ బాసియు జందెము ద్రెంచివైచి పై
నోపని కంపుపూఁతనిడి యోగుగఁ జూపఱు లీవు నవ్వ నా
దాపున కేరురా వెఱవ దక్కినపుందెసవట్టిపోదు నా
యేపుదొలంగ గాడిదెపయింబడి మోమున నల్పుబూసియున్ "॥
ఉ॥ పొద్దుకొలంపుటొజ్జటులఁ బోడిమి నొట్టును బెట్టిపల్కఁగా
గ్రద్దన లేచి " పందెమిదె రచ్చఁగలారలు సాకిరుల్ చుఁడీ
సుద్దులు వేయునేల పెరచొప్పులుగావు వినుం " డటంచు విన్
బ్రద్దలుగాఁగ నార్చి కడునాడిమి గాధికొమారుఁ డిట్లనున్॥ 166
తే॥ " వాసిఁబడఁద్రోసి తాల్మి వోఁజేసి నాదు
కాఁకయనునగ్గి కాతని గట్టెఁజేసి
కట్టుదప్పించి నొప్పించి తిట్టి మొట్టి
కనలి యాతని బొంకింతుఁ, గానినాఁడు॥ 167

మ॥ ఇగపుంగొండను సత్తిసామికయి నే నెన్నేండ్లో నీ ర్వెన్నుచూ
లగుతింఢింబొనరించినట్టి తబమం దాసత్తిసామిచ్చి మే
ల్మిగ రెండేడులవేలయేండ్లు బువినేలింతుం బయిన్ మిన్నుల్రో
ల్మగఁడుండంగలగద్దెసాముపయి నేలం జేతుఁ బెక్కేండ్లిటన్"॥ 168

క॥ ఇటులా ఖరుపురుజ్జొగులు
పెటపెటమని పండ్లుకొఱికి వేడిమి నుల్లో
క్కుటనొకరికొకరు నుడువుచు
నటసింగములొక్కొ పులులొ యన నార్పుతన్॥ 169

మ॥ దెసలం గారులు ల్రమ్మొగ్గ నేల దిరిగెం దేజున్ వడింబాసెఁ బొ్రి
ద్దుసురుల్ దప్పెను నేలమోపరులు హద్దుల్ దప్పె సంద్రింబు లా
కసమత్తాడెను వా్రిలె రిక్కలడలంగావిచెఁ బెన్గాలి వె
క్కసమొందెం దెరగంటిమూక పలునిక్కట్లబ్బె నబ్రంబుగన్॥170

క॥ గడగడవడఁకుచునప్పుడ
యొడలిం గనులున్న మేటి యొప్పిదమును గో
ల్పడి వెఱఁగందుచుఁ గుందుచు
బెడిదపు టడలొదవ పడిచెఁ బేరోలగమున్॥ 171

సీ॥ ఒకరుపోయినత్రోవ నొకరుపట్టక కొల్వు
విడిచిపోయెడి పెద్దపెద్దవారు
జడలుజీరాడ ల్రముక్కుడులునా మిన్ జూపు
దగులఁగా నేగెడి తబిసివారు
చూడ్కి క్రిందనిగిడ్చి సొంపేది నద్దెసల్
వేదురులైపోవు వేగువారు
ఏనెల బురకాలు వేయకేమెడఁబెట్టి
పటపదమనియేగు పాటవారు
కత్తి నోటవేయక యె పోవు గరిడివారు
గజ్జవిప్పకె చను నాటకత్తెబారు

మచ్చమాసినవడి నేగురచ్చవారు
నిటులఁ జేరోలగంబు పెంపేదిపఱచె॥ 192

సీ॥ ఎట్టిచేటొదవునో యే వేల్పులోమాని
సులొకస్థితి నెందుని కలఁగువారు
మొఱలురా తుండి యిమ్మెయినూరకుంట త
ప్పని కుందునెదతోడ నరుగువారు
అతఁడనఁ గాల్గ్రివ్వ నకట జగమునేస్థి
తఁబుచుగానని వెగ్గలించువారు
పొద్దుకొలంపుఁగా జడ్డిరా గిల్లిక
య్యము దెచ్చెననిదూఱి యడలువారు
కొలువులోనుండిపోవుచు గొణుగువారు
గొణుగువారిని నీకేమియనెడివారు
ననిన మఱియెటువచ్చునో యనెడువారు
నగుచునిటు చెల్లచెదరయ్యె నచటిరచ్చ॥ 193

సీ॥ తేఁడిట్టులడుగంగఁ గూడ దడిగెనేని
యుఱకుంట మేలను చుండువారు
తప్పొయొప్పొయనఁ దరియక పలుపోక
లలవాటుబాపల కనెడివారు
ఆజడదార్ల్రిద్ర్వ రదెరీతిఁబోరుచోఁ
గొత్తేమిలేదనుకొనెడివారు
అరయహరిశ్చంద్రుఁడనుతేని కిఁకమీఁద
చెడుగొమంచియొయని యడలువారు
నిక్కమనుమాటనేలపైనె యనువారు
ఉండకుంశిన బువి కుర్రింగదోయనువారు
అరయఁ దరమానె దానియాననెడివారు
ఇట్లొకరికొక రనుచుఁ గొల్వెల్లఁబాసె॥ 194

ఉ॥ అంతం గోఁకిలగుంపు పాడుటకు నేర్పందంగ రాచిల్కబా
రెంతో యబ్రపుఁ బల్కులన్నియుఁ జెప్పె నేర్పె నిగుళ్ళొందికన్
వింతన్నింపఁగఁ బోతుపెంటికవ లోలిన్ మర్లచేఁ గ్రుమ్మరన్
బొంత న్నామనిసూపెఁ దీవెలను సొంపుల్ గ్రాలు కేళ్ళానుచున్॥
ఉ॥ ఆమనివచ్చెనింకఁ గలియంగను సాదియటంచు మర్లచే
నేమి యెఱుంగనట్టి కవలెల్లను గుంపుగనాలకించున
ట్లా మరునానతిన్ మిగుల నబ్రముగాఁగను జాటఁజొచ్చెనా
గోమగు కోఁకిలల్ గొదలఁ గోయనిచేసె నిగుళ్ళమెక్కుచున్॥
మ॥ మరుకై వారములెల్లెడన్ సలుపుఁడిమ్మాడ్కిన్ మిముల్ నోము తా
కురు కోర్కెల్ నెలయించుఁ గౌఁగిళుల మీకొమ్మల్ సుమాళింప నీ
తఱివోవన్ బెడబాటులబ్బునను వింతం దెల్పునోనా విసన్
బరువై తేనియలొల్కఁ గూయుఁ జిలుకల్ బోర్బార్లుగానామనిన్॥
చం॥ చలివడి వెన్కఁబట్టెఁ జొరసాగను వేఁడిమి పొంచి యామనిన్
నిలుకడమానె రే లునికి నెక్కొని సిక్కెఁ బగళ్ళు రాలఁగా
నెలకొనెఁ బండుటాకులొగి నిబ్బరపాటు చిప్పుల్లుదాల్చె ని
ట్టులెకద యొక్కఁ డెత్తువడఁ డోకున నింకొకఁ డేపుఁజెందెడిన్॥
ఉ॥ పొంగినబాఘులన్ మొఱులుపూవు పదంపడి యింకిపోవ ద
ప్పింగొని రేఁబవల్ దిరుగు పేరడవింగల కార్మొకాలు ద్రా
వం గనుపట్టెఁ బెక్కులుగ వట్టి దగాలగు నెండమాపులే
చొంగ పయింపడి మేలిమిగఁ దొట్రిలఁజేసినరీతి నత్తఱిన్॥ 199
సీ॥ గందపుంబూఁత లగ్గలికంబులై మించె
పీవనల్ పట్టులవిడువవయ్యె
చల్వపందిరు లెల్లచాయల మెండయ్యె
క్రొత్తముస్తాబులఁ గొమ్మలలరె
తీయనిపానకాల్ తెమ్మని యెద లార్చె
మొదటిపంటలచవుల్ మురుపులయ్యె

మరునివెచ్చెలి క్రొమ్మొగ్గ లురవయ్యె నంతట
గ్రుడ్డుచూలులరొదల్ గొనబులయ్యె
మరులు దలచయ్యె వేడ్కదిమ్మరులకెల్ల
తెమ్మెరలు వీచె నుసులులు తెమ్మెరనియె
తమ్ములలరారె మరుని క్రొత్తమ్ములనఁగ
ఆమనిఁ బజోప్పతఱిని గన్నామనఁగను॥ 200

ఉ॥ తీవెలకేలులం బెనఁగి తీయనిపూఁజొన మోవిపానకం
బావలనిచ్చి పూమొగడలన్ చనుదోయిని బట్టనొప్పి క్రొ
మ్మావిచిగుళ్ల సెజ్జనిడి మాటికి నత్తఱిఁ బండుటాకు లం
గా వదలించి వేడ్క మరునంటుని నామనిలచ్చి కూడెడున్॥ 201

కం॥ అడవిసిరిచేడెఁ గూడఁగ
గడఁగి చిలుకరాతు నేస్తి కఱదేవర య
య్యెడఁ గానుకనిడిన కెంపుల
తొడవులనా నామనిఁ దగెఁ దొలికెంజిగురుల్॥ 202

ఉ॥ సన్ననివల్వలుం బుఱుపుఁ జేలును జల్లనిపండ్లతిండ్లు పూ
వన్నెలపాన్పు లన్నువలపాటలు వెన్నెలయాట లెప్డుఁ బై
బున్నిదురించుకోర్కులు మిఠారులకౌఁగిళు లెల్లచోఁ బజన్
వెన్నడఁజొచ్చి నింపులయి వేమఱు నామనివచ్చు నంతలోన్॥ 203

సీ॥ వేగుపోకన యేటికేగి మున్కలనిడె
డి ముసలిగమిపాలిటి చలిమంట
కప్ప దుప్పట్లు లేకను జలిఁ గాసిల్లు
పేదలపాలింటి పెద్దసాలు
వేఁకిచే నఱకుచే వేగువారల మున్న
వేల్పువెజ్జులునింపు వేడిమందు
అన్నింటి వడఁకించి యడలుచే నొప్పించి
వేపించుచలిపాలి వేగుఁజుక్క

నేలచూళ్లి గురుదాల్పఁ బెన్నిటివసతి
బోజుగుగ జిబిజిగములకుఁ బుట్టినిల్లు
చలువపన్నీరుదాల్ప నచ్చంపుకారు
ఆమని చెలంగె నుసులబారాముదాల్ప॥ 204

తే॥ పూఁదటి యుపర్లకెంతో యింపుదియె యైన
జాజులకు దెరువర్లకుఁ దేజదోఱఁగ
వెన్నెల యదెంత యింపుగా వెలయుచున్న
తమ్ములకుఁ జక్కవలకు వంతనిడుఁగాదె 205

తే॥ వెలయు న య్యామనితఱిని వెన్నుఁడు నెల
పేరిటేఁ డొక్కజన్నంబుఁ బేర్మిఁ జేసి
నేలవేల్పుల రతనాల నాలఁ జాల
తనిపి పేరిమిఁ బేరెక్కి తనరుచుండె॥ 206

తే॥ అట్టితఱి మంచిదని తన యాదినెంచి
టక్కులకుఁ బట్టునొమ్మైన రవళికాఁడు
గాధికొమరుండు నెత్తొందు గడఁగి యొకట
ఎడముగా నేగి తలపోయఁదొడఁగె నిట్లు॥ 207

క॥ తలఁచినకర్జము నెగ్గెడి
వలనిది, యిపు డేను జేనివద్దకుఁ జని పా
త్తలరించి దీవనలనిడి
బలుజన్నముఁ జేయు నెపముఁ బైనిడిలిబ్బిన్॥ 208

తే॥ మిక్కుటంబుగ వేడి యమ్మోటిఁ జలము
నూని వేగించి పైకంబు లేనియదను
నెఱిఁగి పెడకంతఁ బెట్టి బొంకింతుననుచు
నెమ్మదిని దిట్టతనమును నెగడఁ జేసి॥ 209

క॥ విడిముడిమిక్కిలియూరెడి
మడుఁగు గెలువరాని ప్రోలు మాతు హరిశ్చం

ద్రుఁడునా రాయని వీటికి
జడదారులనిన్ను యేఁగి చయ్యన డాసెన్ 210
ఆ॥ డాసి రాచనగగు డగ్గఱి పెన్రచ్చ
నడరు చంద్రమతియు నెడుపొలంతి
వారను గనుడు నతఁ డెదుర్కొని కేల్మోడ్చి
యడలుబత్తి నిగుడ నడుగులొత్తి॥ 211
క॥ అనువగుసింగపుగద్దియ
నునిచి యతని యడుగుదోయి నొగివ్రాలియు బల్
కనికరమున నతఁడిడు దీ
వనలఁ దవిలినొంది యిట్లుపలికెఁ గులుకుతోన్॥ 212
మ॥ కొలవాల్కనల కాఁకుచిచ్చు నిను నేఁ గొండాడఁగా నేర్తునే
నలువన్ దూఱిన తేజుచే నుసుఱుల న్గల్గించి మార్బమ్మువై
వెలుగొందీ విటరాఁగ నాయునికి యొప్పెన్ మిన్నయై పండెఁ గో
ర్కులు నాయిల్ మడిదాల్చె నల్లురను బేరుం బొందితిన్ నేఁటితోన్
క॥ నేఁజేయు జన్న మిపుడుక
దా జగముఁనసమునొందెఁ దబిసిపుఁలీ! నీ
యీజగి యిటఁగ్రాలుట ము
న్నె జన్నియుఁ జేసితినొక యీవిటురాఁగన్॥ 214
క॥ అనవుడు రాయనిఁ గని జో
గి నుడివె "మైదాల్చు వేల్పుగిడ్డివి నిన్నున్
జనునే యొరునకుఁబోల్పఁగ
విను మల్లియ నుల్లిఁబోల్చు వేదురుగలఁడే॥ 215
తే॥ వేల్పుమ్రానును నొక కట్టె వేడినట్లు
పైఁడిమలపఁన్న చిన్నమీఁబలికినట్లు
పుడుకుపసి నొకగుమ్మ పాలడిగినట్లు
చిన్నయీవిని నిన్ గోరఁ జేరినాఁడ॥ 216

ఉ॥ లేనెలదాల్పు వేడ్కకయి లెస్సగ జన్న మొకండుసేయఁగాఁ
బూనితి, దానికొ పయికమున్ నినుఁ గోరఁగనుంటి నింతనన్
ఏనుఁగుపైకినెక్కి యొకఁ డెంతయు నిక్కుచు గోట మానికం
బానిక మీట నేడ నది యాఁగునొ యంతగ రాసిగావలెన్"॥ 217

చ॥ అనవుడు తేఁడు "మీరడిగినంతయు లిచ్చి గొనుం డొసంగెదన్
దనివిని, నాదుపుట్టగును నాడెము మీకిడ"నా ప్రదేలికన్
గని "బలె! యెంతవాఁ డితని గాటపుటీవికి మెచ్చనచ్చ మే"
లని తలయూఁచి యెద్ది విస మంగుట బెల్లము వెట్టి వింతగాన్॥218

శా॥ నీసత్తెట్టిదొ యెంచఁగోరి ఘుటులట్టింగాని నిన్ బోలు మా
యాసల్ గూర్చెడి యీ(గికాంద్రులర)నేలా మాకు రొక్కంబు లె
ష్టో సుం తక్కఁబగల్గ వత్తునిది యప్పంబోలె నీయింటనే
పీసం బైనను జిందుసేయకయ నీవే దాచి యుంచన్ వలెన్॥ 219

క॥ అక్కఁబగల్గుడుఁ జెప్పెదఁ।దక్కిడిచే నీయవేని తప్పుసుమీ యా
ముక్కంటి యానమేలగు। నిక్కడనుండంగఁ జెల్ల దే"నని యేగెన్॥

క॥ చనుటయు నొడయం డద్దిర
నను రొక్కము వేడి యేమొ నావద్దనె య
ప్పనియుసిచి చనియె నిప్పుడ
గొన మేలొ లేనితటిని గోరునొ యేమో॥ 221

తే॥ తగనిరోసంబుఁ జలమును దాల్చినట్టి
అంతుతుదియగ్గి యీతఁడే యలిగెనేని
జగము లీరేడు చిటికలో సమసిపోవు
ముగురువేల్పు లితని ముంగల బొమ్మలుకడ"॥ 222

క॥ అని నెమ్మదిఁ దలపోయుచుఁ
దనకున్ ముంజెట్టికీడు దలపడకుండన్
మినుసికదేవర నెన్నుచు
వనట నొడయఁ డేలుబడినెపంబున మఱచెన్॥ 223

తే॥ అంత నక్కడఁ దాటోటుహరొంతకాఁడు
గాధికొమరుండు తనలోనఁ గడఁగి కడఁగి
మోస మొక్కఁడు సేయఁగ మోము నింగి
కెత్తి తలపోసి చయ్యన నిచ్చగించి 224

క॥ క్రొత్తవి క్రొవ్విన వింపువి
మొత్తుముఁ జేయునవి బీతువొందించెడివిన్
సత్తుగలపి యగు టక్కరి
జిత్తు మెకపుఁగమిని బుట్టజేసెం గడిమిన్॥ 225

మ॥ ఇటుపుట్టించిన గబ్బికొండు మెకముల్ హెచ్చిల్లి మొక్కుమ్మడిన్
కటువుల్ నద్దెసలందుఁ జొన్ని తెగసాగం జొచ్చి మేల్ పంటలన్
దిటవారా పెంపుకు చెట్లఁ దోపులను బ్రుంగించంగఁ జొచ్చెం దమం
తట రేయుంబవ లొక్కమాద్రి బువినంతన్ హాయిగాఁ బాయుచున్

సీ॥ వరిచేలఁబడి పొట్ట లురవుగా రామేసి
కాతెనుపోతు లొక్కవకఁదిరుగు
మందలఁబడి యాల మఱఁచి కాంద్రుమటంచు
గడిపులు లూళ్ళ సికార్లుచేయు
కొమ్ములఁ దొండాలఁ గూల్చి బార్లుగ మత్తు
టేన్గు లంతటఁ గేక నేగుచుండు
కసవుదుంపల మెక్కి కసినిక్కఁబసిబిళ్ళ
దున్ని యొక్కెడఁ బందిగున్న లరుగు
అడుగు వాల్పిట్టల నడంచి యరుగునక్క
తెల్లెడలనంటి తోఁటల నేర్చు దుప్పు
లిటుల దొరయూ హరిశ్చంద్రు నేలుబడిని
జెలఁగి క్రుక్కిడి మెకములు బలసి కలఁచె॥ 227

క॥ అమ్మెకముల బాములకొక్కుమ్మడిఁ బజ లెల్ల మొఱ్ఱొకు రొయ్యాయని వై
శమ్మహరిశ్చంద్రుండను। నమ్మానిసి సామిఁ జేరియనఁ దొడఁగిరిటుల్॥

ఉ॥ "ఓదొర! నీదు నేలుబడి నుంటిమి నెమ్మదిఁ గూడుగుడ్డయున్
లేదన కేడ సంతసములే గలుగన్, గడిమ్రుచ్చు లెన్నొకాం
డ్రెదెస మందునైనఁ గనుపించరు, వెఱ్ఱులు కుంట్లు గ్రుడ్డులున్
వేగురు లెప్పలేరు, సిరి వేలును లచ్చలు నుండు నెల్లెడన్॥ 229

ఉ॥ పంటయుఁ బాడి మెండు, కఱవా యెటువంటిదొ మేమెఱుంగ, మ
న్నింటికి లోటు లేదు, తగ వెన్నఁడుఁ గానము, జూదరుల్ పగల్
కొట్టులు లేరు నేమములు కొల్లలు, పండువు లన్ని వేళలన్
అంటులు లేవు కల్కమున కైనను, జేడియ లెల్లఁ గ్రొత్తనుల్॥ 230

కం॥ చెలికాండ్రు నన్నదమ్ములుఁ
బాలఁతుంబు బిడ్డలును జెలులు మొదలగు సిరి సి
చ్చలు నెండకన్నె ఱుంగక
బలుకూరిమినుంటి మింతవఱ కొడయండా! 231

ఉ॥ ఇట్టులనుండ నేఁటి కిది యేమొకొ కొడుమొకాలప్రాప్తి లె
ప్పట్టున లెక్కలేక కనుపట్టుచు మమ్ములఁ బెట్టుచున్నయి
క్కట్టులఁ జెప్ప లే, మదియుఁగాకయుఁ దోఁటలఁ బైరులం గటా!
పెట్టిరొ లేదొ నాఁగ బమపెట్టఁగఁ జేసెను నేలమట్టమున్॥

సీ॥ మా యాలమంద లేచాయనో చెప్పఁగా
లే మెమ్ముగుర్తులు లేకయున్న
మా యనంటులతోఁట లేయెడనున్నవొ
చెప్పఁజాలము నొప్పచెలకగనక
పెట్టుబ ళ్లెన్నైనఁ బెట్టితిమయ్య పై
గ్లింకఁ గోయుట కెట నేమి లేవు
రేటు హెచ్చునకొప్పి నాటించితిమిదొడ్ల
పాదుల యానవాల్పట్టలేము
పెంచుకోళుల నెమళులఁ బీఁచమణఁచె
మెట్టపంటల నన్నింటి మట్టిఁగలిపి

అఁటుమామిడితోఁటలు మంటఁగలిసె
పసులు మేసెడిబీళ్లు నిప్పచ్చరంబె॥ 233
సీ॥ బోలెఁడుసెలవయ్యెఁ బూఁదోఁటలకుమాకు
మొక్క యొక్కటి లేదు, నిక్కమయ్య
కొబ్బరితోఁట లెక్కుడుగాసె నీసాలు
నను గాని యొకకాయ తినఁగలేదు
బొండుకాకుల వేడచుండినచ్చెనో బక్క
పసులపాలిఁటి జముబంటులయ్యె
మాయూర బడిపిల్లకాయల మడియించెఁ
బులులచేరాట మబ్బురము సామి !
చెఱకుదోఁటలఁ దోఁకేండ్లు చెఱచివైచె
కొమ్ముపందులు పల్లెల దుమ్ముసేసె
ఇండ్ల పైకప్పులను గోఁతు లెగురఁజిమ్మె
ఇట్టికడగండ్లఁబడి యోర్చు టెట్టులయ్య
తే॥ కాఁపురము సేయలే మొక్కగడియ యైన
మెకములనుజంపి మముఁబ్రోవ మెలఁగవేని
కొటికలనుబాసి పల్నాళ్ళఁగూర్చిపోఁగ
వలయు మాయందు నెనరుంచవయ్య సామి! "॥ 235
చ॥ అని ప్రజ విన్నవింప నెద నక్కటికంబొదవంగ రాయఁడి
ట్లను " వెఱఁగందనేల, చనుఁ డుండదుఁ జెడ్డమెకాలబారి యిం
కెనయదుమిమ్ము, పేరెదల (నెంతయుఁ) గేలులనింపిపంపుఁడుఁ, డేఁ
జని యొద వేఁట(లాడుచు) వెసన్ మిముఁ నేర్చుమెకాలఁ దున్మఁగన్ "
తే॥ అనుచుఁ బజ నెల్ల నూరార్చి యనిపె, నంత
నాలురెండోడళుల్ గలయట్టిమేటి
కట్టివేలుపువలకన్ను కడలివెన్న
జంట యెట్టని వేలుపుసామి ప్రొద్దు॥

చ॥ కలువలనూఁడు తమ్మిచెలికాఁడు పగల్ గలిగించువాఁడుమి
న్కులగమివీడు జక్కవల కుందెడఁ బాపు దునీడు మేటివే
ల్పులుముగురందుఁగూడు నెలపొంతపుజోడు డలవేవెలుంగు ప్రసుం
కుడుమల కేఁగఁగాఁ దొడఁగెఁ గొద్దిగ వేఁడిమి మించులీనఁగాన్॥ 238

చ॥ పడమటినాఁడు వేస్కచెలి వాపిని జంగుబాజుంగుతోడఁ బొం
దడరెడి వేడ్కఁ బ్రొద్దుమగఁ డయ్యెదిగానకయుండ నడ్డుగా
గడుసుదనానఁ గావిబురకానిడెనా నెఱుపైసలంగుఁగోఁ
వోడరెనుసంజవేళఁ బజ గొందరతోఁ బనులన్ ముగించఁగాన్॥ 239

సీ॥ అల చందుబాజుఁగుపొం దగునని పడమటి
చెలిదాల్చు నెఱ్ఱని చీరయనఁగ
ప్రొద్దుదారికి నడ్డుఁబోవు సోఁకులబారు
లెడలించఁ బడు కావిమొడళులనఁగ
మరుఁడు వేడుకకాండ్రఁ దఱియును సని గెల్వఁ
గిలించు నెఱుపుజెండాలనంగ
నెలదేవరను వేలుపులు గొల్వనుంచిన
మిన్నేటి కెందమ్మిమేటులనఁగ

గీ॥ క్రుంకుమెట్టను బందులగత్తు లలర
సారుగను మఱ్ఱిచెట్టుల బారులనఁగ
పూలతోనుండు మంకెననేలపుట్టు
లనఁగఁ గెంజాయలను సంజ గానబుఁగాంచె॥ 240

తే॥ విన్ను పేరోలగంబున వెఱపులేక
(తఱియనెడి) దుస్ససేనుఁడు తాల్మిమాని
పడమటిదెసను ద్రోవదిఁబట్టి యొలుచు
కావికోకలప్రోవునాఁ గ్రాలెసంజ॥ 241

చ॥ తఱియనుదొంగ మేనిపయిఁదాల్చిన నల్లనివల్వ యాలకా
పరికొడు కందళిం గెలువఁబట్టిన పెన్సురె మిన్కప్రోవు తా

మరగమి రేవెలుంగునఁ బర్మన్ దనయంత నెప్పటి యంతటన్
విరిసిన పెద్దయీసుపొగ పెంపనఁ జీఁకటి ప్రాఁకె నంతటన్॥ 242

ఉ॥ తమ్ములు మోడ్చి మోములు జతల్ విడి జక్కవలెల్ల గల్వపూల్
ప్రమ్మెను గూండ్లఁ బుల్గగమి వ్రాలెను మందలఁ జేరె నాలబా
ర్లమ్మెయిఁ దమ్మిచాల్నడుమ నాఁటుడుగుల్గలయీఁగ లానఁ గా
న మ్మెకముల్ తమంతటఁ జనంగఁ దొడంగెను మేఁత కత్తఱిన్॥ 243

సీ॥ కన్నులుగానక కడగండ్లఁబడు బడు .
గులపాలి యినుపసంకెల యనంగ
తమ్ములఁబడిపోవఁ దరముగామిని గుండి
సడలు తేంట్లకుఁ జెఱసాలయనఁగ
కవఁబాసి క్రాఁగు జక్కవపిట్టల కెడంద
వలవంతనిడు దీవినెలవనంగ
సొగసునుదిగనాడి నొగిలి మోడుచు తమ్మి
విరి కుత్తుకలనంటు నురియనంగ
దొంగలకు బొజుఁగులకును దొడ్డవసతి
శొగలగమిగేస్తురాలికి మగనిరాక
గండుటడవిమెకాలకుఁ బండుగతఱి
యనఁగ సిరులను రేయి నే యరుగుదెంచె॥ 244

సీ॥ చదలుపళ్లెమున నచ్చరమూక నెలఁ గొల్వఁ
బోసిన తెలివ్రాని పూవులనఁగ
తఱియనునంగడి నెఱచి విస్సెహారి
నింపిన ముత్తెంపు గుంపులనఁగ
రేయికాఁ పొగి నింగిరేవడి దున్నంగ
సారిదిఁజల్లిన మొక్కజొన్నలనఁగ
నెలతేఁడు రా రేయినెలఁత తోడులువట్టు
తేజైన కప్రంపుదివ్వెలనఁగ

జగమనెడివన్నెలాడి తాఁ జదలుకొప్పు
పైనిదాల్చిన మల్లెపూబంతులనఁగ
పాలవెల్లి యలలనుండి పైకిఁజిమ్ము
తుంపురులనంగఁ జుక్కలు తోఁచె బయల॥ 245

సీ॥ తొలిదెసచెలి ప్రొద్దుదొరవచ్చునని సౌరు
దిద్దఁ బట్టిన నిల్వుటద్దమనఁగ
తఱితొట్టె జగముకూఁతురిమ్రోల రేచాన
పైఁగట్టు రతనాలబంతియనఁగ
వెన్నెలపుల్గులన్ వ్రేబోంట్లు విన్వెన్న
నొద్దలాగెడి వెన్నముద్దయనఁగ
కడళులన్నిట్టితొయ్యలు లాడఁ గట్టిన
తేజో మెఱుపుసత్తు దివ్వెయనఁగ
తొడరి వెన్నుఁడు నెలపేరి పుడమిదాల్పు
నసమనఁగ నిండుమిన్నుల నలరి చెలఁగి
కలువలకు నేస్తి జక్కవపులుఁగుకస్తి
తూర్పుటాసను రేవెల్గు దోఁచెనపుడు॥ 246

ఉ॥ చల్లగ నీగికాండ్రిర యసంబనఁ దెల్లనితేట లీనుచున్
బెల్లుగ నంతటన్ విరిసి వెన్నెల గాయఁదొడంగెఁ దేఁటిబా
రల్లియ గట్టిగా దిగిచి యత్తఱి డెందముచూలి యేచి పూ
విల్లునుబట్టి పక్కవల పీచమడంచెను దూపులై దిటన్॥ 247

ఉ॥ చిందఱవందలై కడలిచిచ్చుని జక్కవ లాసలంటె, బల్
సందుల గొందులం దొదుగసాఁగిరి నెత్తులునోర్లు మోదుకొం
చందుకు నిందుకుం జెడితిమంచును దొంగలు నున్పకాండ్రు, మేల్
విందున్నుబొందె నత్తఱిని వెన్నెలపిట్టలు గొంతుబంటిగాన్॥ 248

తే॥ చలివెలుఁగువెల్గుసుర్లకుఁ గులుకునింపు
నదియెమైనను గొందఱు కయ్యెనగడు

కయిత యింపులుగూర్చెడిదయినఁ జెడ్డ
కబ్బపుం గూర్పరుల కదిగాదె వెగటు
క॥ వెన్నుఁడు నెలపేరిటిరా । జన్నాఁడునఁ జేయునొప్పునన్ని చెయుపులన్
గ్రన్నన నొనరిచి నెమ్మదిఁ । బన్నుం డెనునంచ దూదిపాన్పున నెలమిన్
చ॥ కోలఁకులఁ గ్రుంకులాడుతఱి కొంకక లేఁడని పార్ల జేండ్ల మే
ల్కొలిపెడివేళ మీఁకనుచుఁ గూర్కెడి రాపణిహార్ల నాలఁ గ్రే
పులఁ గలుపంగ సాది యిఁకఁ బొండని బేర్లఁ బొలాలకేగు కా
ర్కులుకని కాఁపులం బిలిచెఁ గొక్కొరొకోయని కోళ్లు లంతటన్॥
చ॥ వెలవెలఁబాఱె చుక్క, లొదవెన్ వెత వెన్నెలపిట్ట కల్వపిం
డులకును, రేవెలుంగుజిగి డుంకెను, దివ్వెల తేజు తగ్గెఁ, బు
ల్గులు వెలయించె బల్రొదల, గుబ్బలపై వలెవాట్లు సర్గుచున్
వెలఁదులు పాన్పులన్ డిగిరి వేకువజామున, వీచెఁ దెమ్మెరల్॥ 252
క॥ పెరనాఁటనున్న పెన్నిటి । దరికొనసంతసముపొందు తమ్మికొలపు బి
త్తరిమొగముపోలెఁ దొలిదెసఁ । బెరిమమునుగల తేటదాల్చె వేకువ రాఁగన్॥
సీ॥ జేజేలరాయనిచేడె నున్నుదుటను
బెట్టిన కుంకుమబొట్టనంగ
మరునిగెలుపుదెల్పు తఱికంబముందు వె
ల్గుచునుండు బంగరుకుండయనఁగ
తొలిదెసచెలి మున్న యొలిచి డాఁచియునుంచు
పలు నగల్గల లక్కబరిణెయనఁగ
వేకువచెలి ప్రొద్దువిటకానిఁ గూడఁ గొ
ప్పునను దాల్చు గులాబిపూవనంగ
గీ॥ నూఁకుజక్కవపిట్టల నోముపంట
తామరలగమికి నడిమంతరపుఁగలిమి
అలరుకలువలపాలిటి యుగ్గగుండు
గాములకుసామి తూర్పునఁ గానుపించె॥ 254

చ॥ కెసలకుఁ దేటవచ్చె, నెలదేఁటులు జుమ్మని తమ్మిగిములన్
మసలఁగఁజొచ్చెఁ, జెట్లపయి మంచు కరంగి పడంగసాఁగె వె
క్కసపడి చీఁకటుల్ పారలి కన్నులగార్చెడి నీటిబొట్లనన్
బసవనిగొతుగంటు పసఁబాసిచనెన్ విలు డించి యత్తఱిన్॥ 255

చ॥ ఎరలకుఁ బుల్గుచాల్పులఱచె, నేగెను గొండబెలాలఁబట్టి కా
నరపుమెకాలు, ఘూఁదొఁకఁగె నను వెమ్మది ఖాటసార్లబా
ర్లొరగను జందమామతఱి కూశిన యుద్దపురిక్కనాఁగఁ, గా
వుకుమని కాకులార్చెఁ గెలువల్ గను గకిరి మింట వెల్గఁగాన్" ॥

వ॥ అసినవిని గొంతి పెద్దకొడు కటమీఁదికతయంతయు నెఱిఁగిం
పుమనుటయు. 257

చ॥ ఇకుతిగసూడులం జదిమి కేమనఁగు నేలినవాని మునె
తిరముగ నెడ్డతమ్మినిడి శేటగుకీరితి నాసలంతటన్
బఱపి రవంతయుం జెడని నాయుమునొ జగమంతు వెల్గె వం
కరలనుదీర్చి బంగుగులఁగాచినదిట్టఁడ! మంచికట్టడా!॥ 258

క॥ సిరిమగనియంజదమ్ములఁ దిరిగికొలుఁగుకల్లులొడలుదిగనాడినబి
త్తరిపై స్విటివంగడమునఁ బొరసినదఁశ! మంచిపేరువొందినదిట్టా!॥

మాలిని॥ నెనరునఁగనువాఁడా! నేరముల్చిచ్చుఱేఁడా!
పెనఁకువగమిసూడా! పేదచాల్పాలిసిడా!
మినుకునమరుసిడా! మేఘలంగూర్చుప్రోడా!
అనిగెలుచుమసిడా! యంతటం బేర్గలాడా! 260

గద్య॥ ఇది శ్రీమజ్జగదంబాకరుణాకటాక్షసంపాదితకవితావృత్తసంజనిత
గద్యపద్యాత్మికసత్ప్రబంధసంసేవిత శ్రీజగన్నాథపాదాలం
కృత మనఃపద్మ శ్రీమద్గౌతమసగోత్రపవిత్ర రాయవరవం
శకలశార్ణవసంపూర్ణతారాకళత్ర వీరరాఘవపుత్ర వెంక
మాంబాగర్భశుక్తిస్వాతీశంబరసూత్ర శ్రీజగన్నాథ
శతకాదిశుద్ధాంధ్ర రచనాబంధురచరిత్ర గౌరి
రాజనామప్రణీతంబైన శుద్ధాంధ్రహరిశ్చం
ద్రచరిత్రంబునం బ్రథమాశ్వాసము.



ద్వితీయాశ్వాసము.

చ॥ సిరియురమందు వెల్గుదొర చెందిన డెందపుఁదమ్మిలోఁ దనం
తరువు నెఱింగి గ్రాలుచు సహంబును వేల్పులు నేలవేల్పులున్
మురిసెడిచేతలం జెలఁగ మూలలడాఁగఁటఁ జూలఁబుచ్చు పో
టరియసముం గలాఁడ! కపటక్రూరి గుంపుల నెట్టుదిట్టఁడా! ॥ 1

వ॥ ఆలకింపు మగ్గొంతి పెద్దకొడుకున కక్కావిగోచులసామి యిట్లని చెప్పం దొడంగె, నట్లు పచ్చగుఱ్ఱాలవజీరుండు మొదటియాసపైఁ దేజు నల్గడల నలముఁ గ్రాలుటయు. 2

క॥ వెన్నునిసరియగురాయలు। మిన్నుహరిశ్చంద్రుఁ డంత మేల్కాంచి తగుహా
ళిన్ని రామట మొదలుగ। బన్ననివి మొనర్చి సందెవార్చి పిదపన్ ॥ 3

క॥ వేటకుఁ బోవ్వటపీటన్। జాటింపించంగ బాట్లు సరగున విండ్లున్
ఈటెలు కోలలు చేకొని। పోటుగులును వేటకాండ్రు పొలిచిరి వేగన్

ఉ॥ బొబ్బలిగండఁడున్ సలుగుపోటును జింకలజిక్క గండుమో
డుబ్బలిడీకుఁ జగ్రడకొలఁ దూళమురబ్బియుఁ జందుమిండ నా
గొబ్బలి నాఁగ బేర్లుగల కుక్కల వేలకొలంది గొంతులన్
బ్రబ్బినగోఁబ్బలం బొదివిప్పుచుఁ దెచ్చిరి వేటకాండ్రిగన్ ॥ 5

ఉ॥ వాలుమొగంబులుం బొమగుపంట్లను సాఁగుడుకోఱ లెంతయున్
వాలగు వాఁడిగో ళ్లురఁగుపిక్కలు పెద్ద(వెడంద)లున్నవై
నేలను గాళ్లఁ ద్రవ్వుచును సింగికి మోరలుచాచి యార్చుచున్
జాలగ బీతుఁ గోఁపఁ బెనుజాగిలముల్ నడిఁజూపె వేటకై॥ 6

ఉ॥ జుంజుగుజుట్టులున్ వెకలిచూపులు నెక్కుడుమేను లేవగిం
పంజనుకంపుగుడ్డలును మూఁడినమోములుఁ బెద్దగుబ్బులఁ బె
ద్దంజలుఁ బూసపేర్లు నెఱుపా గడిబొట్టులుఁ గల్గి బోయ లే
గెం జొర వేటకాండ్రిమని గగ్గలుగాఁగ బడాయిగొట్టుచున్॥ 7

వ॥ గసులును బోనులుం జిగురుగండెలు దీమములుం బుహాకులున్
వసులును గొర్రెలుం జెరలు వల్లెలు నొడుసికత్తెల్లు డొంకెనల్
పసగల చూర్లు జంగుడును బల్లెము లీటెలు విండ్లు గోలలున్
వెసఁగొని వేఁటకాండ్రు కడువేడుకఁ వేఁటకు వచ్చి రత్తఱిన్॥ 8

సీ॥ ఉసురులంతోడుత నొడిసిపట్టియు దెస్పు
మయ్య బెబ్బులినైన నరచిటికను
ఇరునాలుగంజల కిరు మొకంబులఁ బట్టి
యాటగాఁ జంపెదమయ్య మేము
సింగంబునైనను జెవిఁబట్టికొని లాగి
పిల్లిలాగునఁ జంకఁ బెట్టఁగలము
కొమ్ముటేనికనైన నప్పులాటకుఁ బలెఁ
దొండము పైకొని త్రొయ్యగలము
గీ॥ కడిమితోఁ గాఱుబెట్టెలఁ గదియఁ బట్టి
బందములఁ దెచ్చి పాళ్లియుబంట్ల మేము
చెలఁగి మా వేఁట నేర్పు చూచెదపు గాక
తేఁడ! నేఁడని వేఁటకాండ్రాడిరపుడు॥ 9

ఉ॥ గట్టిగ లాఁగులం బొదివి కట్టిన పచ్చని కాసె కోకలున్
బెట్టిద మౌనిజార్లపయిఁ బెట్టిన మేల్పటకాలు నల్లనై
నట్టి పసందుకోటు లెఱుపైన షవాలులు జుట్టుపాగలున్
బెట్టినజోదులేగి రొగి వేఁటకుఁ గేళ్ళఁ గటార్లు గ్రాలఁగన్॥ 10

మ॥ ఇటులా బంటులు బోయలున్ గదల తేఁ ఉపారి వేఁటాడున
ప్పటిమై సొమ్ములు దాల్చి వాడిగల బల్ వాల్ పూని పైఁగ్రాలుదు
ప్పటితళ్కుల్ దెసలందుఁ బర్వఁగొడుకుర్ వాల్గంటియున్ మంతురుల్
అటఁ బేరెక్కిన వేఁటకాండ్రు విలుకాండ్రోసత్తిమై నేగఁగాన్॥11

ఉ॥ పోకడ గాలి తేజులను బోలిన మాపులఁ బూన్చి పైని క
న్నాకగు వేల్పుమావతుని నాడెము నెంచెడివాఁడు తోలఁగా

డాకడసామి యెక్కుడుబెడంగునడంచెడి తేజిపైని తోఁ
డేకట వేఁటయాండెఱుఁడి యోగఁద్రోడంగ బయళ్ళఁ గానలన్॥ 12

చ॥ అరదముత్రోలునట్టి దణియుండలి సేరుపుచూచి సంతసం
బారయఁగ లిబ్బిసామికడ కోసప్పఁ దనుపంగఁబంచి తా
నరసెను జెట్లఁ గ్రిక్కిఱిసి యంతటఁ జీమలుగూడఁ గాఱు సం
దరుదగు నింజపేరడవి నబ్రపు మేటిమెకాల మోసలన్॥ 13

చ॥ చిలుక(సొరాలు పాటలుగఁ)జెల్వగుపూఁజొన కేగు తేఁటిమూ
కలరొద(యందపాసుతిగఁ)గొజ్జలచప్పుడు నుబ్బెలుంగు నె
మ్ములగమి(సద్దు మేళముగఁ)బొల్పగు కోయిలకాండ్రు గన్
వెడవిలునేస్తి గానపిరిఁ బెండిలియాడెడి నిచ్చమచ్చటన్॥ 14

మ॥ కడుబీతుంగలిగించు జెబ్బులులు సింగంబుల్ వడిం గ్రొవ్విన
ట్టడవింబాఱెడికాఱుటెనుగులు పెద్దానెల్గులుం బందు లె
ల్లెడలం గొమ్ములనింపి వేవెలుఁగు తళ్కుం దేనిరాసిక చ్చో
ప్పుడుబల్ మ్రాఁకులు తీవెచాలిసుము వైనన్ రాలకున్నట్టిచోన్ 15

చ॥ మెకములయున్కిపట్టులను మెండుగఁ ద్రిమ్మరుచోట్లఁ గాంచి మ
చ్చికలను బోనులన్ వసిగఁ జెంతలఁ(జేరఁగఁ)జేసి యుర్లప
న్నకముల నంతటన్ నెఱపి నమ్మిసదీమములొడ్డ నానతి
చ్చి కడమవైపులన్ వలలఁ జిక్కములం బఱపించి తోఁడటన్॥ 16

క॥ విలుకాండ్రు వేఁటకాండ్రన్ బలుపురఁబలుచోట్లనుంచి పాఱెడిమెకపుం
గెలనులకడ్డముగాఁ గుక్కలనదలఁగఁ జేసి వేఁటకసిదీరంగన్

మ॥ విలుమోపెట్టుకడంకతో గొనయమున్ వే కూర్చి సంద్రింపుఁబే
రులివింబోలెడి నాదు పుట్టఁగ లకో ట్లూనించి యకాకానలో
పలఁ గా ఱించు మెకాలగుంపులను గుప్పల్గాఁగఁజానేసె ను
త్తలపాటుంబడిపిట్టలెల్లఁ బరుగెత్తన్ సాఁగ తోఁ డమ్మొయిన్॥ 18

కం॥ తేనివలనఁ బడు మెకముల మేనులఁబడిపొదలు నేత్రమేఁగినయేరుల్
కానఁగల మలలవెంబడిగానేగడి యెఱుపువాఁగుగమినాఁజెలఁగెన్॥

ఉ॥ పిమ్మట సేనియానతిని బెక్కురుబోయలు వేటకాండ్రు నో
క్కుమ్మడిఁ గుక్కలం బఱపి కొండలయట్లుగఁ గార్మొకాల మొ
త్తమ్ములఁ జంపి ప్రోవులిడి తద్దయు వ్రేటులఁ జానివాని వా
టమ్మగు నిమ్ములం గని సటల్ మఱి యంజలగుర్తు లెంచుచున్॥

క॥ వాయెలు గొందుల సందుల
లోయలఁ బొదరిండ్ల గవుల లోదూరిన బల్
రాయిడిమెకముల గెడపిరి
బోయలు వెఱలేక యీటెపోటులతోడన్॥

చ॥ సికంగవిడంగ బంటులును జెంచులు వేచోరఁ బాఱి యుర్లలోఁ
జికమకలందు పెన్వలలఁ జిక్కిన పిట్టలఁ బట్టి డేగలన్
నికరములైనదీసుముల నెట్టనఁ బో వదలించి కానలో
నిఁక నొకడైన లేదనగ నేర్చిరి పుల్గులఁ గార్మొకంబులన్॥

ఆ॥ ఇటుల నడవియెల్ల నీడాడనక పాఱ
దూరి పొంచి యొంచి తొట్రువెట్టి
యుసుఱుగములఁ జంపి యొడళులఁ బ్రోగులు
వెట్టి వేటకాండ్రు వేడ్క మీఱ॥

మ॥ దొరకున్ సంతసమొప్పఁ గానుకలుగాఁ దోరంపు జవ్వాజి ము
మ్మరమౌ పున్గును జింకపొక్కిలియు గంపల్గాఁగ సల్గేన్గు మై
పొరలందీసిన ముత్తియంబులును గొమ్ముల్లేడితోళ్ళెప్పుక
చ్చోరముల్ బెబ్బులిగోళ్లు మేల్పికిరికుచ్చుల్ పుప్పొడుల్ దెచ్చినన్॥

క॥ అన్నిటి నెనరునఁ గొని రా
మిన్న హరిశ్చంద్రుఁడెలమి మీఱఁగ వారిన్
అన్నువకిడి పసదనముల
మన్నన బంటులకొసంగి మంతిరిఁగనుచున్॥ 25

శా॥ "ఏమీ పెగ్గడ! వేటమైకమున దవ్వొంతేని యేతెంచినా
మే, మేల్దీనను మాకొకం డగునుజుమ్మీ, యానికంజూడు, నెం

జై మావంగడ మెల్లడి ద్దుజడ దా ల్పచొప్పట నేయుండుఁగా
దే, మే మాయనఁ జూడకున్కి పొరగాదే, పోల్చుమా గుర్తులన్॥
చ॥ కనుమదె వేల్పుమూకతలకట్టులనుంచఁగ నొప్పు తమ్మిచా
లున సత మాడు తుమ్మెదలలో వెలినాడు చెలంగ గాలిచే
తను బయికేగు పేరలల డాఁగురుమూఁతలనాడు నంచచాల్
వెనుకకుముందురా మునుక వెట్టఁగ మేలగు మిన్నుజక్కురన్ 27
ఉ॥ అల్లవె యాకసంబుకడ కంటిన ప్రాఁకులు వాఁకగట్టునన్
బెల్లుగనున్న వాడ కనుపించెడిఁ జూడుముఁ జన్నుపుంగొగల్
నల్లనిమబ్బులట్లు, యట నల్వొనఁగా జడదార్లలోనఁ బెం
పుల్లస మొప్పు మాకొలపుటొజ్జ తబంబును జేయుచుండెడిన్॥ 28
క॥ ఆ మేటితబిసిఁగాంచక। మే మేగినఁదప్పుగాదె, మేలగు నే” నా
నామంతిరి యానన తేఁ। డాములకు వారితో డనరిగి యెదురుగాన్॥ 29

మహాస్రగ్ధర.

అటఁగాంచెన్ రాజు నేమంబలరఁగననయం బాడిలో జేసికంటెన్
దిట మొప్పంగొల్చు చెప్పుం దెరలెడి పులితోల్ తేటగాఁ బైవెలుంగన్
దుటుమై వ్రేలాడు జోగుద్రొడగుజడలతోఁ దోరమై పూసమేల్పే
ర్లిటులట్టుల్ కేల వెల్గ న్నిరుదెసఁ జదువ న్రెన్నఁగం గాల్వశిష్యున్
చ॥ కనుగొని పేర్మి పెంపలరఁగాఁదనదా తలకట్టునందుఁ దా
పిన బలుగప్పురాల్గముల పేరిఁటి తేఁటులు జోగియుగ్గుజం
టనిమెడి తమ్ములం బొదివి యానఁగ మేనిని నేలమోపి కే
ళ్ళను మొగిడించి మ్రొక్కుటయు “లగ్గగునీ” కని జోగి యిట్లనున్॥
చ॥ “మది చెడియింత వేఁటఁగలమక్కువఁ ద్రిమ్మర తేండ్ల కేరికిన్
బదిలముగాదు, నీదు చెలిపట్టులతోఁ గడు వేడిగాడుపుల్
గదిసెడి వేళలం దడవి గండు మెకంబులపుట్టినింటిలోఁ
జెదరక పాఱుచుంట పెనుచెట్టచుమీ, తెలివేది చూడుమీ॥ 32

క॥ ఏడొత్తడములవదలియు
నేడు తెలుఁగు లేఖబడుల నీకోలులచొ
ప్పేడఁజెడకుండ నేర్పిన
నేడువెలవులరసి ఱేఁడు లేలుట లగ్గా॥ 33

తే॥ గొప్పవంగడమునఁబుట్టి కొలపుఁగట్టు
బాట్ల మఱచుట లెస్స యొాపఁతినకాఁడ!
పాడిదప్పకనడచుట బాగుసూవె
యేలికలకెల్ల, వారికే యొసఁక మెసఁగు॥ 34

క॥ ఇప్పుడైన జాగుసేయక
య పనినివిని యరుగు ప్రోలికై తొరతో, నా
దుపలుకువిను, మఱచియు బెడి
దపు విశ్వామిత్రుకానఁ దఱియకు మింకన్॥ 35

క॥ ఆతఁడు తిక్కడు నిక్క, మ
మాతనికాఁకకు జగంబు లడలును, జడదా
ల్పై తులువయనఁగఁ బేర్పడె
నాతనితో సాటిచెనఁటి యగుపడఁడు చుమీ॥ 36

ఆ॥ పెరలతప్పువెదకుఁ బెద్దలపై వాడుఁ
తనకుఁదోఁపఁదొరులమనవివినఁడు
చెదరి వాని పేరి చెట్టునీడకునైనఁ
జేరి సేదఁదీర్పఁ జిక్కుసుమ్ము॥ 37

క॥ అనియిట్లు చెప్పిపంపినఁ
దనలో నంతయును దెలిసి తనయడవికి ఱే
నినిరపింప చెడి తెలఁగదఁ
గని విశ్వామిత్రుఁడపుడు కడు నబ్రముగాన్ 38

క॥ తక్కిడిమొకంబునొందును
జక్కనిదై మూచువారిజట్టికిఁగొను పెం

పెక్కు నెలలోని లేడిని
దక్కవలచునట్టిదానిఁ దాఁ బుట్టించెన్॥ 39

వ॥ అదియును, 40

ఉ॥ బంగరునేలుమేనుపయిఁ బ్రాఁకిన ముత్తెపుసొరుచాలులో
ప్పంగను గప్పురాలనఁగ బాగగుకన్నులు నవ్వుమోరపై
రంగిడు కెంపువీనులు హొరంగగు కొమ్ములు గ్రోల మానికా
లంగుదలిర్చు డెక్కలను నాతనిముందట నిల్చెనంతటన్॥ 41

ఆ॥ దానిసొగుఁజూచి తబిసి సంబరమొంది
"అల త్రిశంకుపట్టియైన నేల
తేని నాదుకానలోనికి నీదగు
నేర్పుమెయిని దెచ్చి నిలుపు" మనుడు॥ 42

క॥ తనమొడలిసొరు లయ్యెడ
వినిగల యుసుఱులకు నిండువేడుక లీయం
గను గదలి తేనిచూడ్కికిఁ
జనవు నెనరు పంతఁ జూపు చక్కని నిలిచెన్॥ 43

చ॥ నిలిచినదానిఁగాంచి దొర నివ్వెఱఁగందుచు "నార! యింత ము
ద్దొలికెడిపైడియిఱ్ఱి గలదొక్కొ, పయింబడి దీనిఁ జంప కే
నలయఁగఁద్రిప్పిపట్టుకొని యాడుటకిచ్చెదఁగాక వింతగా
నెలమిని నాదుపట్టి, కనియిట్ల నెఁ దేర్న డపించువానితోన్॥ 44

మ॥ అదిగో బంగరులేడి, కన్గొనుము, నేనద్దానిఁ బట్టంగ నె
మ్మదిలోఁగోరితిఁ, దేరు వేనడపు, లెమ్మా,, నాఁగఁ దేర్గోలువాఁ
డదనంబొ వడిఁ గూడఁగా నరద మాయాచోటులన్ లేడివె
న్కదరిన్ గాడ్పునుబోలువార్వముల వీఁకం దోలి పోనిచ్చినన్॥ 45

క॥ సొరుగలదానివెంబడి యాగాయలమిన్న డాయనరుగుటయునుమా
ర్దారులఁ బెట్టియుఁ దక్కిడి మీఱఁగ నా లేడి మెల్ల మెల్లగనపుడున్

శా॥ కట్టుందప్పినగాలిలేడియొకొ జోరన్ నేలపై కేగి యి
ట్టట్టుల్ దిర్గిమ్మరుచుందులోమెకమొ యొయ్యారంబుగా సత్రిచన్
బట్టంబోయెడివేళ సాకుగానివీకం బాణుముక్కంటి కేల్
పట్టంబాసినయట్టిరోయన నటన్ బల్ప్రేకలం బోవుచున్॥ 47

ఉ॥ జెంగునదాటుచుం బొదలచెంతలఁడాగుచు మెల్లమెల్లగా
వంగుచు రోఁజుచుం బసరుఁ బ్రక్కఁ బైపయి మేయుచుం దలం
గ్రుంగఁగఁ జేసి శాఖలను గోఁకుచుఁ బూఁబొదరిండ్లఁ దూరుచున్
రంగుగఁ దోఁక ద్రిప్పుచును రాపడుకొమ్ముల మేనిరాయుచున్॥ 48

క॥ ఒకచోట నిలువఁబడుచును
నొకచోఁ బాఱుచును దొరకనొప్పన దరియై
యెకిమీనిపైకి గంతుచు
నొకవడి బెదరిపడు చిట్టు లోడయునిఁ గలఁచెన్॥ 49

క॥ ఈరహింగ ఱేని ద్రిప్పియుఁ
దొరపునలసటనుడించి తొలఁగిదుముకుచున్
బాఱియు విశ్వామిత్రుని
పేరడవిన్ దాఁగుకొనఁగ వెడలెడిదానిన్॥ 50

క॥ కనిపెట్టి విసికి యాయి
ఱ్ఱేని దుదముట్టించనెంచి ఱేఁచినకాఁకన్
బెనుగోల విల్లు వే కొని
గొనయముసవరించి ఱేఁడు కొట్టుటయు వడిన్॥ 51

ఆ॥ ఏటుదప్పి లేడి యెగిరి ఱివ్వనఁదూరి
పాఱె గాధికొమరుపజ్జఁ జేరి
కానఁబడకయుండె, దానికై వెఱ్ఱినాఁ
డిరిగియలసియున్న దొరయునపుడు॥ 52

క॥ అగడైనయెండఁ దిరుగుట
దగఁగొని కడుఁజల్లనైనతావునఁ గలసీ

ఱగనుంగొన నెమకుచు నరు
గఁగ నటముందటను వింతగాఁగన నింపై॥ 53

ఉ॥ మావ్రులు టేకుమ్రాఁకులును మద్దులు మఱ్ఱులు వేల్పుపొన్నలున్
రావులు చండ్రలున్ వెలగమ్రానులు చీఁకటిచెట్లు మేళ్ళు ప్రో
గై విరఁబాఱుబూరుగులు నందపుఁ గందపుఁజెట్లుజువ్వలున్
జేవదలిర్చు నా జగమునెచ్చెలికానను గాంచెఁ బేర్మితోన్ 54

తే॥ ఊగి మ్రాఁకులఁబోలుచె ట్లింతొ వెడలు
పైన పూదీవెపందిరు లలరుచుండె
నౌర! యీకోనసొగ సెన్న నౌనె యేరి
కనుచు ఱేఁ డందుఁజొరఁబడి యరుగుచుండె॥ 55

చ॥ తబిసులజన్నపుంబొగల దట్టపు నల్లని పట్టుగొడ్గుగాఁ
గ బయలఁజూచి మేలనుచు గాటముఁగా గోఱువంకచిల్కచాల్
కబురులలోనఁ బ్రామినుకుగాదలుపల్కుచుఁ బిన్నవారి త
ప్పుబడిన(పల్కుబళ్ళ దగుపాటిగ) దిద్దుటకబ్రమొందుచున్॥ 56

సీ॥ తల్లులఁబాసి గాసిల్లు లేయిఱ్ఱుల
కీనినపులులు పాలిడుటఁగాంచి
నెమ్మిగుంపులమీఁద నిమ్ముగాఁబడి వేడ్క
గాడుపుతీం డ్రాటలాడఁజూచి
ఏనుంగుకూనలు పూని సింగాలతో
మేలమాడెడి వింతమెట్టునరసి
ఎలుకలతోఁగూడి చెలువుగాఁదిరిగెడి
బావురుపిల్లుల విసిగని

గీ॥ వెలుఁగు (సంతస) మొక్కటఁబొంసి యెదను
ద్రిప్పఁగా గాధికొమరునిదియగు నడవిఁ
జల్లనగు నేలచూలులచాళ్ళ గుబురు
లోని కటులేగి మక్కువ లోఁ గొనంగ॥ 5

చ॥ విరిసినతమ్మిపూఁదుటుము వీఁగగ నాడెడి యంచజక్కవల్
పరుగిడఁగాదనర్చు పరువంబగు తేంట్ల నదల్చి మున్గు బి
త్తరిగమిచన్గవం బసపుదాల్చిన తీయనిసీరుగల్గి బం
గరుపలుమెట్లఁ గ్రాల్కొలనుగన్గొని వేడుక లుప్పతిల్లఁగాఁ॥ 58

క॥ గరితయుఁ గొడుకును దానును
నరదముడిగి దానిదరిని నాఁగి మొయిలిపూ
సరిపడఁగఁ దాఁవి నెమ్మది
పుఁకొన నొకమావిక్రింద బూసెజ్జపయిఁ॥ 59

తే॥ వెలఁదిచక్కనితొడలను తలగడఁగను
జేసి చేయూఁది తలఁ జేర్చి చిఱుచెమటలు
దొలఁగఁ బెగ్గడ వీవనతోడ విసరు
చల్లగాలికి నెద సంతసిల్లి యపుడు॥ 60

క॥ చెలువగు పలురకముఁ పు
వ్వుల తేనెం దాఁవఁ దిరుగఁబోఁవు పొగడు తే
టులయలికిడి ద్రిట్టంబొ
నెలదోఁట యిదేతబిసిదొ యెఱుగఁగఁ వలయుఁ॥ 61

క॥ అనిపలుకుచుండుదొరఁ దరి
కొని యాకులఁ బూలఁ బండ్లఁ గోయఁగ నటకే
గిన జోగికొడుకొకండి
ట్లనెఁ దెలియఁగగాధికొమరునడవియిదనుచుఁ॥ 62

చ॥ అనియిటు తెల్పు నేలమగఁ డగ్గలమౌ వగనొంది యక్కటా
(కనుగొన)మోస,మీడఁ దిగకంటిమెది,క్కెక గాధిపట్టికాఁ
కనుబడకుండ నెట్లొ చనఁగావలెఁ,దక్కిసఁగీడునిక్క, మె
య్యానువున దీనిదాటుదుమొ యాదికిఁదోఁప(దిఁ కేమి సేయుదుఁ)॥ 63

క॥ బంగరుమెకమెక్కడ,నా సంగడుదవ్వనక పట్టఁజనుటెక్కడ,నీ
జంగియడవియెక్కడ,నిక ముంగలనేమౌనొ,కీడుపోఁదెరువెదియో॥

క॥ క్రొత్తనలువయున నెగడిన
యత్తబిసులమేలుబంతియగు నాయొజ్జా
సత్తినిమున్ని డెనాతని
"బొత్తిగ మఱచియును నిటకుఁబోవల"నుచుఁ 65

క॥ తనదరిఁ దడఁపు నివలుఁదగ
దని నాకును బుద్ధిసెప్పి యనిపిననేలా
గున లేడినెపమునను దె
చ్చెనో, నొసటఁగేఁతఁ బెఱుపఁజెల్లు నెవరికిన్ 66

ఆ॥ ఏమిఁ దోఁపకున్న, దేమొనరింతము
ఎటకుఁబోద, మేది యిప్పుడు వెరవు
వేఁటకేగినట్టిపాటున మనకిప్పు
డొత్తడమ్ము లొదవనున్నవొక్కొ॥ 67

తే॥ ఒజ్జ, మన మేలుగోరుచు నుండువాఁడు
జోగిగమిపుట్టుచల్వలజోతి, యతని
మాట గుఱిదప్పు నావంటిమడ్డివాఁడు
జగములోపల నొగులుట సందియంబె॥ 68

శా॥ ఆజడదారికన్నుగనయం దొక్కయించుక మ్రొత్తనాటినన్
దేజుద్దొలంగుఁ బ్రొబ్బెలుకుటెంకికి జాబిలికిం, గలంగి ము
న్నెజవదాటునసంద్రములు, నేలకు జల్లలరాలుఁ జుక్కచాల్
బా జురలంగఁ గుందుపురు బమ్మయు వెన్నుఁడు బేసికంటియున్॥

తే॥ తమ్మిపగదాలుపరి గరువమ్మునైన
నడఁచఁగలజోగి, యతని కేననఁగ నెంత
విసముమెక్కెడివానికి వేపచేదు
కడలిదాటెడివానికిఁ గాల్వ లెక్క॥ 70

ఉ॥ చెల్లనివేఁడివెల్గు వెఱ,జమ్మడిమిన్కులు నాల్కలెప్పుడున్
దల్లనిమంచిగందములచల్వ లెదల్ జడదారిబార్లకున్

కల్లలుగావు, కూర్మిగలుగం బెనుబీదను వేయిగంటిఁగా
నొల్లమిరాఁగ వేల్పుతోర నొక్కటఁ బేదఁగఁ జేతు రింతలోఁ॥ 71

అని యిట్లు వ్యాలంబోలె నూఁగుచున్న డెందంబుతో నుత్తల పాటునొందు పుడమిదాలుపు బోడఁగాంచి కడుంగడు బెడగగు నెడ దంగల తెలివి పొందుపడ సత్యకీర్తియను ప్రెగ్గడలమిన్న మెల్లమెల్లన నిట్లని విన్నవింపం దొడఁగె.

ఉ॥ ఓతొగసూడువంగడపు టుబ్బినసంద్రపుచేవెలుంగ! యి
ట్లాతురపాటు నొందఁదగునా? జగిఁ బాయుట రాచవాడియే
బీతుదొలంగిపోవ, నిలువేల్పులఁగొల్వుము, నిల్పుబీరముఁ
నతఁడెఁ గీడుమేల్లు సరియే మొయిదాల్పులపిండుకంతకుఁ॥ 73

మ॥ అయినన్ నీవు హరింగుదిట్టపను న్యాయం బెపుగాపాడున
ట్టి యెదంగల్గినవాఁడవై పెరల వేఁడింజూపకే ప్రోచుచుం
డి యసం బెక్కుడుగాంచి నిక్కువ మొకండే నేమముంగాఁగ నా
రయుచుఁ లాతులసొమ్ము గన్గొనవె, కూరా నీకుఁ గీడెట్లగుఁ॥74

చ॥ అదియునుగాక జోగులన నందఱ నొక్కటిగాఁగఁ జూచుచుఁ
బొదలినదాసితోఁ దనివిఁ బొందుచుఁ గానల నుబ్బు నీసు ప్రసు
క్కుదనము లేక దుంపలును గూరలు నాకులు నీళ్లు గాలి దిం
చుఁ దబముఁ జేయువారెకద, సూడెటు లబ్బును మీకువారికిఁ॥ 75

ఉ॥ ఇంతియగాదు నామనవి యింకొకటిఁ విను, వేయిగంటిచే
వింతగ నీదుతండ్రి వినుపీటిని బాయుటఁగాంచి వానికై
యెంతయు వేల్పుప్రో లొకటియేర్పడఁ జేసిన మేటిజోగి కొం
డంతలు మీపయిఁ నెనరునాపినవాఁ డెటునీకుఁ గంటగుఁ॥ 76

క॥ ఒకవేళ నీదుగాముల
తకరరుచేఁ బగయెమైనఁ దప్పక మున్నుం
దొక మేలు నీకుఁ దా నిం
పకమానఁడు వెతలు లగ్గుపాట్లకుఁ గాదే॥ 77

క॥ కావున విశ్వామిత్రుని
పై వాదులుమాని యలపువాయఁగ నిదురన్
బోవుటకర్జము వెతలను
తీవరపుంగాననేర్చు తెలివియొరగలిన్ ”॥ 78

చ॥ అనవుడు సామి బల్కు తుకమందుచు మంతిరిబుద్ధిలో యెదన్
గొని యిలువేల్పులం గొలిచి కొంతొకసేపటఁ బవ్వళించి ది
గ్గనగనరాని పాడుకలఁ గాంచి కలంగినడెంద మిప్పు హా
యని మరపిల్లగాఁ దొడఁగె నచ్చటివారలు లేచి తొట్రిలన్ ॥ 79

తే॥ ఒడలువడకఁగఁ గన్నీరు జడిగఁగాల
నొగి దిసల వెట్టినాఁ గాంచు మగనిపీపు
కేళ్ళకడియాలనాదెంతొ కెరల దట్టి
చంద్రమతి చక్క నిమురుచు సంతసమున॥ 80

క॥ జగిమేల్ మగరాల్ దాపిన
నగయొక్కటిదీసి మగని నలకువ వోవన్
దిగదుడిచిపైచి యెండక
నుఁగుతాయెతుఁగట్టి బూది నుసుటనిడి వెసన్॥ 81

శా॥ “ఏమీ యేలిక! యిట్టు లెగ్గడలతేదే? నేడిదేమబ్బె నో
సామీ! దిట్టవు చేవకాఁడవు, కడుం జాగంబు నాయం బసం
బోమంజాలియు నేనుసంద్రములచుట్టొప్పైన నేలేలు నీ
వీమాడ్కిన్ బమువొందమేలె? యిఁకఁ దెల్పన్ బీరమున్ మానుమా”

ఆ॥ అనెడునాలిఁ గాంచి “యక్కటా! యన వినఁ
గాని చెడ్డకలను గంటిదాని
మొదలుదొట్టి కడకుఁ బొల్లులేకుండఁ జె
ప్పుదును వినుముకడఁక పొదలఁ జెలియ! 83

మ॥ రతనాల్దాపిన మేటిగద్దెఁ జెలువారన్ రచ్చ నేఁ గొల్వునే
యుతలిన్ బాపఁడొకండు కావి కనులం దొప్పారఁగావచ్చి నా

దు తలంబట్టియుఁ గ్రిందకీడ్చి పలు కస్తుల్ వెట్టి ప్రోల్వెళ్ళఁగొ
ట్టి తురకన్ జేసిఁగఁ జేసెనాఁగఁ గలగంటిన్ దుర్గరాపేర్మి చేన్ ". 84

తే॥ అనినుడువఁ జంద్రమతివిని యడలు నులుకు
లొకట వేఁగింపఁ బైఁదోపకుండ వాని
నడఁచి దిటవూని మాటనేర్పలవడంగ
మగనితోనని ట్లునెమ్మదిగ నపుడు॥ 85

క॥ ఇంతటికొంచెపుదానికి
వంతంబడి డెందమందు వగవఁగనేలా
ఇంతకుఁ గలతేఁటఁ గెంతయొ
వింతగమీకిపుడు విన్నవింతును వినుఁడీ॥ 86

మ॥ అలుకన్ వచ్చినవాఁడె గాధికొమరుండా, నిన్ను మేల్గద్దెపైఁ
దొలఁగంజేయుట నీటఁబాపుటయుఁ, గస్తుల్ వెట్టుటల్ వానిచే
య్యులచే నయ్యెడికొందలంబులు. విసంబుందిన్న జేజేని య
గ్గలపుంబ్రేముడి నీకు నేలుబడి నిక్కంబబ్బెడిన్ వెండియున్ ". 87

క॥ అనియిట్లుచంద్రమతిదన
యనుఁగుమగని కలకు మంచియనువగునైనం
బును విన్నవించి నెమ్మది
ని నొగులుచున్నంత గాధ నిసుఁగును నచటన్॥ 88

మ॥ కినుకన్ హెచ్చఁగఁజేసి మంచివెర వొక్కింతన్ మదింగాంచి మో
జును బల్టక్కును సోయగంబుహొయలుం జూపర్ల డెందాలలోఁ
గొను సొంపుంగల చేడెలన్ బెడఁగుతళ్కుం బెళ్కులన్ గోటమీ
టిన పూఁబోడులఁ జాలుమాలెతలజోడున్ వేగఁ బుట్టించినన్॥ 89

ఉ॥ అవ్విరిబోంట్లు నెన్నడ లొయారము చక్కని వాలుచూపులున్
మవ్వపుమేను లందముగ మాటికి నిక్కెడి చన్నుదోయి సొ
ర్లువ్విళు లూరఁజేయు నెద లొప్పిదమౌ జడదాల్చి కైనా
నెవ్వరికచ్చలుండు నొకో యేరితరంబగు నొక్కచెప్పఁగాన్॥ 90

క॥ అన్నుల మిన్నుల నెన్నఁడ । లన్నువ కోటుపడఁగం దెనంచలకాళుల్
చెన్నగు తిన్నని యేనుఁగు । గున్నలడవిలోన మాటుకొని గాసిల్లున్

చ॥ చెలువల కన్నుదోయి సరిఁ జెందెడికోరిక లేళ్లు మీలు ని
మ్ముల బలుకాన నీట నెలఁ బువ్విలుతున్ గలదాట్ల త్రుళ్లుటల్
దోలఁగఁగఁగొల్చిపోవమి బెదుఱు గ్రెఱగన్నులతోడఁ బాఱు నొ
ట్టులఁగలవ్రాఁత వేఱయిన టక్కరిమొక్కులు సల్లచేర్చునే॥ 92

చ॥ నలుపున గొప్ప నాది మఱి సాదని తేఁటులు మబ్బులోలి వా
దులఁబడి బల్ దబంబులను దూకొని చేడెల ముంగురుల్ నెఱుల్
చెలువునఁబుట్టి చుట్టుకొని చిక్కెను బాఱులఁ బెంపుఁ జెందె నీ
వులుగలవారె హెచ్చు పొలుపుం గనుచుండుట నిక్కమేకదా॥

ఉ॥ అన్నుల కన్నులెఱ్ఱవు విడియాకు లొసంగెడి గండుమీలకున్
నెన్నడుముల్ గనంబడమి నేరము లెంచును వింటి తేజుకున్
మున్నుగఁ గాలుద్రిప్ప నల పూవులబంతులతోడ గుబ్బలి
ట్లన్నిటి యీసు జెప్పి తగ వాడును బల్కులు చిల్కచాలుతోన్॥ 94

సీ॥ జిగినేలు పలుచాలు మగఱాల నగఁజాలు
కొప్పులడాల్ మబ్బుగుబురుఁదోలు
చెలువారు మైసారు లలరారుబంగారు
ముక్కులతీరు నూబూలఁ గేరు
కులుకొల్కు లలిపల్కు లెలచిల్కలకు నళ్కు
మోవులతళ్కు కెంపులకు బెళ్కు
కడుమించు నడ లెంచ గడియంచగమి నొంచు
నెఱినవ్వుల్ మంచివెన్నెలల నొంచు
హొయలుమీఁగాళ్లు తాఁబేళ్ల బయలఁ బెట్టు
ఇట్లు వెలిబొంట్లరూపు లిక్కట్లు పెరల
కిముటగనుగొని యొరుల గాసించు నెమ్మి
లేక నడుములు గలిగియు లేనివయ్యె॥ 95

క॥ చాలఁగఁ జేడెలనవ్వు లే
వేళల నంతటను వెల్లివిరియుటచేతన్
గేలఁగల యిరులమొత్తపు
బాళిమఱచి యుండు రచటపజ నిత్తెంబుల్॥ 96

ఆ॥ చెలుల చూడ్కితోట్లు చెలరేఁగి విటకాండ్రి
యెడఁదదమ్ములందుఁ బొడముకూర్మి
తేనెగ్రోవి కరలి తిరుగాడుచుండును
గ్రొవ్విబలసి నలువుగూపునొంది॥ 97

సీ॥ ఒకతఱి వెలిపాటునొందెడి మొయిళుల
తగఁ గేలఁ గనరాని తమ్మివిరుల
నీళ్ళలోఁ దబములు నెఱపెడిసంకుల
దవ్వున నునుపయి తనరుగట్ల
చెలరేఁగి యంతట మెలఁగు చీమలబార్ల
గిరగిరఁదిరుగుచుఁ గెరలు సుడుల
కానలఁదిరుగాడి గవిలోందుసింగాల
కలలోన బగవెఱ గన్నకాల
దూటుఁ గఱికొప్పు లెప్పుడుఁ దోఁచు మొగము
లొఱపుగొంతులు దరి దాల మెఱయుచనులు
పొదలి కదలని యూర్లు నెమ్మదుల బార్లు
బయటినడుములు గడినడల్ పడఁతులకుచు॥ 98

తే॥ గుట్టులకు దొలితలకట్లు గొనబుచనులు
చలువలకు దొరినుడిగుళ్లు కులుకుజడలు
నాతులకు నాకుకొమ్ములు నలువుబొట్లు
తావులకు నీయలలనింపు తలిరుబోంట్లు॥ 99

క॥ ఆమెలనాగలు వీణెయ । వాయించెడినేర్పు పాటవల నెన్నఁగనా
నే? యెరికిఁ బాపతెగల । రాయనికొనొక్కొ తెలియ రాదనవరలెన్

క॥ మాలెతలను లోటొక్కటి। యే లేకుండినను వారి కీడెందుఁ గనం
గా లేము సరిగ నా వే। యేల తబసులెల్లఁ బెన్గరే చేపట్టన్॥ 101

తే॥ అల్లి జగముల లోఁగొను నందమనెడి
కడలి కెరటాల జంటనాఁ గ్రాలినేరు
పనెడి పంజరమునను జూపల్లిఁ జిల్క
లట్లవై చెడి బోంట్ల కిట్లనియె జోగి॥ 102

చ॥ "కడఁగి వినుండు నాపలుకు కన్నియలార! త్రిశంకుపట్టియా
నోడయఁడు వచ్చె నాయడవిఁ గొయ్యన వానిని గాంచిపాటలన్
బెడఁగగు నాటలన్ మదికి వేడ్కలుప్పుట్టఁగ జేసిఁ యాయఁగా
బడనివికోరి బొంకరిఁగ వానిఁ గలంచియు రండు నేర్పునన్॥ 103

క॥ అనుటయు మాలెత లాతని
పని విని జోహార్లొనర్చి వడి దీవనలన్
గొని నడచిరి జగముల గెలు
వను వలగాయందు వడలు వా లమ్ములన్॥ 104

సీ॥ ఒడళులఁ దాల్చి యొయ్యొడలను ద్రిమ్మరు
పుత్తడిరతనాల బొమ్మలనఁగ
జగముల గెల్వఁగాఁ జనినపెన్మిటికి జా
బందిచ్చు మరుచేడె యంచలనఁగ
పుడమికి డిగియు నట్టడవుల దిరుగాడు
వెల్లయేనిక కాఱుపిల్లలనఁగ
నల్లని మొయిలులోనను బుట్టుకవలేక
మెలఁగు సింగారంపు మెఱుపులనఁగ
జిగి మొగంబులఁ జిన్నారి నగవులలర
పలుకుపలుకులఁ దేనియ లొలుకుచుండ
వలపుచూపుల కప్పుడాల్ బయలఁగ్రమ్మ
ఇంపుగులికెడి హొయలుతో నింతులేగి॥ 105

క॥ వాసి పయికిఁ గనఁబడిచెడి
మోస మొలుక తేని గాంచి మ్రొక్కి యతనిదౌ
వాసికిఁ దేజున కెడఁదల
ఆస లరిదినింప నిట్టులనిరి వెరపుతోన్॥ 106
ఉ॥ మేలులునీకు వేల్పులు మొదుగనిత్తురుగాత! నినుజో
డేలిక లెందు నుండిరను లున్నడుఁ గాంచి వినంగ లేము, నీ
యాలియుఁ గందు మంత్రియు నందఱు లెంకలు మంచివారు, మీ
బాలి కొకింత మాపయిని బ్రన్నన రానిము నూనతిన్ దొరా 107
చ॥ గెలుతువు మబ్బురౌతు సిరిఁ, గేడుసు వేలుపుమ్రాఁకు నీవిచేఁ
జెలఁగుదు తేజునందు నెయి చేతులజోదన, సందమందుఁ బూ
విలుతునికంటె నెక్కుడని వింటను నిన్గనవచ్చినార, మ
గ్గలమగుకూర్మి మీఱ మిముఁ గంటిమి కన్నులపండువౌనటుల్॥ 108
క॥ తొలి మే మొనర్చు నేమం
బుల పంటఁగ మిమ్ము గాంచి పొందితిమయ్యా!
పలుపుట్టులొంది కన్గొన
వలనుబడని కులుకు మీదు వగగలవారిన్॥ 109
ఆ॥ వీణెమీటిపాడ నాణెమించుక మాకుఁ
గలదు నెలవొసంగవలయు, నసుడు
మదికి సంతసంబుగదురగ నియ్యకోల్
దెలుపుతేని యెదను దెలిసి యపుడు॥ 110
క॥ వీణెల బైసణ లెడలన్
గా నొనరిచి నునుపుట్టగాఁ జెలఁగులచే
జానగుకాయల దుడిచి బి
రానం బాలిండ్లఁ జేర్చి రాణ చెలంగన్॥ 111
శా॥ తానాలం బవడంపుమెట్ల చెలువొందన్ నిల్పి తంతుల్ సుతుల్
జానొనట్టుల గోటమీటుచు సుఖుల్ జారించి చేకట్ల యిం

పౌ నా దప్పటితాళమ ట్లనుపుఁజేయం దగ్గు నఱ్ఱెచ్చు బ్రమోఁ
తానర్ ముప్పదిరెండుపాటలును బాఁగా వాని చుట్టంబులున్॥ 112

ఉ॥ పాటకులెల్ల మెచ్చఁ బలుపాటలనేరుపుమీఱఁ బాడి ర
చ్చోటను తేనికీరితిని జొప్పడు మేలిపొగడ్తలన్నియున్
గూటమిఁజేసి దానినఁ జిగుళ్ళనుదాలిచె మోఁక్ళ రాఁక్ళ ల
ప్పాటఁ గరంగఁజొచ్చె, వినవచ్చిరి పిల్లలుఁ బాములుం బసుల్॥ 113

మ॥ అటు బల్ వేడ్కలు ముప్పిరింగొనఁగ నెయ్యంబొందఁగాఁ బాడున
ప్పటి మేల్పాటల యాలతిం గులుకుదోఁపన్ తేఁడు ముత్తెంపుఁజే
ర్లటమున్ బోయలచేతఁదేఁబడిన పెంపౌతాపులున్ విల్వమి
క్కుటమా క్రొన్నగలెన్ని కాన్కలుగ నాగోసంగి ప్రోయాళ్లకున్॥

క॥ ఇచ్చి సెలవిచ్చి పొండన
నచ్చెనఁటి నెలంత లెంగొ యరిదిగ నగి తా
రిచ్చిన పేరులు నగలును
నచ్చపు,బడలికమి యొండ నాటుగఁ దగలన్॥ !15

క॥ కావునఁగనికరమున మీకీవలెననియున్న మాకు నిం డొడయండా
నీవెపుడుఁదాల్చు గొడుగున్ మా వేడిమిఁబోవఁ దాల్చి మఱలుదు
(ము నడిన్॥

త॥ అనుచు వెలివాడచేడియ లడుగ తేఁడు
వారిపైఁ గిన్కవొడమఁగావరమెమీకు
కండ్లుకొవ్వెనె గొడు గడుగంగరాదు
కానికోరిక యిది యీఁగరానిది కద॥ 117

క॥ ఏనాఁ డెవ్వరు నిట్టులఁ గానియడుగుటలను గోరఁగా లేదే,యిం
తేనియుబీతునుదప్పను లేని వెలితి కొలపువెలఁదు లే? యేమందున్॥

తే॥ అడుగువారికి నిడువేళఁ బుడమిదొర లౌ
సంగరానివి గొడుగు వింజామరములు
వీనిదక్కఁగ నేమైన వేడికొనుఁడు
అరపులేకయ యొసఁగెద,మనఁగ నపుడు 119

ఉ॥ సంతసమొందిమాలెతలు "జాణఁడ! యెండనుబుట్టు కొండలం
బంతయు మేము చల్లనివి యౌనుటఁ బోవునుగాని మేనుమా
లింతయుఁ గూర్మిలేక మమునేర్చెడి, నోర్వము, మీదు కౌఁగిలిన్
సుంతయొసంగి కూటముల సోలఁగఁ జేయుము మమ్ముఁ గూరిమిన్"
చ॥ అనుటయుఱేఁడు కేళ్ళఁ జెవు లప్పుడ మూఁతలు వేసి శోలుదా
ల్పును గొనియాడి రోసమునుఁగొందుచు "లేమలు వేడవచ్చినా
రని మిము నూరకున్న నిటు రావడితా గుడుమైక మెక్కఁ జె
ల్లని నుడులాడఁజొచ్చెద రలంతిగ సందియమొందు దక్కయున్॥
క॥ చూడఁగ ముట్టఁగఁ దగ దెటు
కూడును మాకౌఁగిలీయఁ, గొలమున కనువై
పోడిమియుండును, నిక్కము
మీఁడాబులు వేఱుతోఁచె, మిరలే దకటా! 122
తే॥ కనుగొనఁగ నడుగవచ్చిన కడకొలంపు
తెఱవలట్టులలేరు, సందియమువుట్టె
నన్ను మోసంబులోముంచు పన్నుగడను
దరికిఁజేరిన టక్కుబిత్తరులునాఁగ॥ 123
క॥ కావున మీరింతవఱకు
కావించినతప్పులెల్లఁ గాచితి నిటుపై
నేవేని నేరముల్ గల
చో వెస మీనాలుకలను జరితోఁగోతున్" 124
చ॥ అనవుడు మాలెతల్ వెఱపునందక కొంకక యుబ్బు నిక్కుపా
టును గరువంబుఁ జొప్పడఁ గడుం బెడఁగొప్పఁగ తేనిచెంతకున్
జని పువువిల్తుబారిఁ బడఁజాలనిమాదిరిఁ గంటిచూడ్కులన్
గొనకొని తెల్పుచుం గవయఁగోరుచు వెఱ్ఱులునా మెలంగుచున్॥
మ॥ నవుచున్ ముంగురులొత్తుకేళ్ళవలనన్ రా సన్నలం జేయుచున్
బువులంగోయుచుఁ బాఱువైచినటు లప్పూవుల్ ఱేనిపైఁ ద్రోయుచున్

గవయంగోరినయట్లు కేళులెడలంగాఁ జూచుచున్ ముట్టుచున్
జెవులం గమ్మలుదిద్దినట్లు పయిఁటల్ జీలార్చుచున్ వింతగాన్॥ 126

చ॥ వలుఁదచనుంగవల్ పయికి బాగుగఁ గన్పడఁజేసి పై చెఱం
గుల వలెవాట్లుసర్దుచును గొంకక డగ్గఱి ఱేఁడు వారి ని
మ్ములఁగోసినట్టులన్ బయల ముద్దులు వెట్టుచుఁ బ్రోడలట్ల ప
ల్కుల సదలించుచున్ వలపుగుమ్మురుచున్న తెఱంగు దెల్పుచున్॥

తే॥ పుడమియేలికఁగన్గొని గడుసుదనము
మిగుల "గోసంగులను గూర్మిమీఱఁ దమకుఁ
దామెవలచినబోంట్లఁ బొందక నెపాల
వెదకి రోయుట మగల కొప్పిదమె తగునె॥ 128

శా॥ కానం జిల్కవజీరు బారిఁబడి యింకం దాల్మివొందంగ లే
మాన న్నింతుము, నీదుకౌఁగిటను మ మ్మంకించి మార్ముద్దులీ
వే ని న్నమ్మినవారి దూఱుట యసంబే? నిన్నుఁ బైకూటమిన్
మేనిం జొక్కఁగఁ జేయుజాణలముచుమిమ్మ నమ్మమీ మమ్ములన్॥

చ॥ చనవునోసంగుదేని యిదె సాఁది, యదే కడుదట్టమైన నీ
డను గల పువ్వుచప్పర, మొడంబడి మమ్ముల నీదుకౌఁగిటన్
బెనఁగుము, నీదువాతెఱను బెంపడుతేనెను గ్రోలనిమ్ము, కా
దనకుము, జాగుసేయకుము, కాఁకనుజూపకుమయ్య మాపయిన్॥

శా॥ పోఁచల్గా విరిచెండ్లఁగాంచు బలుతావుల్ నింపు మాచన్గవల్
నీచేపట్టులఁ జిక్కనేని మరుమన్నీఁడన్న మాకొక్క లె
క్కే? చానెంచెడివాని కైదువులు వ్రాలే? మీకు నాయంబె? మ
మ్మేచన్, నీయెడబాటుమాకు నిఁకఁ జావే, దాని నీవొప్పదే॥ 131

క॥ మరుబారియగ్గిలోఁబడి
మరుపనికై మఱుఁగు నీదు మఱదండ్రిము, మ
మ్మొరులవలెఁగనకు, దోసపు
తెరువునఁ బోఁబోకు, మమ్ముఁ దేర్చుముకూర్మిన్॥ 132

ఉ॥ కల్లలుపల్కవంచు నిడ గామిడినా విని గొడ్డు నడ్డగా
నొల్లక కోరుకొందు మఱియొక్కటియంటివి, తెల్పినాము మా
యుల్లములోనియేఁకట నటొప్పనిచో నినుఁ బొల్లువానిఁగా
నెల్లరు నేముఁ బల్కెద, మిదే చెడుకీరితి, దీన లచ్చివోన్ ॥ 133

క॥ కాన మము నీదు కనికర
మూనఁగఁ జేపట్టి కావు మోదొర" యనుచున్
చే నొడిసిపట్టవచ్చెడి
యానెలఁతలతీరుగాంచి యదనపుఁగాఁకన్ ॥ 134

వ॥ ఆపలేక వినుప్రోలిసామి కీడగు నన్నెలతేఁడు కాలఁద్రొక్కిన పా
మునాఁ గనలి జేగురించిన కన్నుగవవెంబడి నిప్పులొలుక నమ్మాలె
తయిగురుబోడుల పేరడంపనెంచి కొండలగొంగతో జతయగు తన
చందువాలు కేలఁగీలించి యాకల్వకంటుల డగ్గఱుటయుఁ బెగ్గడ
మిన్నయగుసత్యకీర్తి నేలచాలుపు నేటునకడ్డుపడిచేయివట్టుకొనిముం
దంజవేయకుండ నాపి చల్లనిపల్కులమెల్లమెల్లగఁ జేనితో నిట్లనియె॥

మ॥ తగునే యిట్టుల రాచపాడి దొలఁగం దప్పొప్పులం గాంచకే
వెగటౌ నక్కసివోట బొంట్లయెడనా బీరంబు ? ప్రోయాండ్రఁ జం
పఁగరాదంచు నెఱుంగవే, కినుకఁ జొన్వన్ గండులై లాతిఱేం
డ్లగు గంట్లొందినఁగాక లేనియెడ నూరా పేర రాసింగమా॥ 136

తే॥ పిచ్చుకలపైని చందువాల్ వేయునట్లు
సాము నేరిచి ముదుసలిఁ జంపినట్లు
మఱి యనఁటులు నేనుంగు విఱిచినట్లు
బొంట్లపై నీదుబీరంపుఁ బోకడ దొర!॥ 137

ఉ॥ రోసముమాని నామనవి రోయక కోరెడువారు వీరిపై
నీసుదొలంగఁజేసి మనని, మ్మటుసేయమి నీకు వచ్చెడిన్
దోసా" మటంచు నెమ్మదిగుదుర్పడఁ దాలిమియంకుసంబునే
నేసియు సామియెన్ను మరలించెను మంతిరి తెల్వితేటలన్ ॥ 13

క॥ ఏమ్మాటఁ గమ్మనిపలుకులు
గుమ్మరఁగా నోర్పునిగుడ గొనములగనియా
తమ్ములపగమదిపేరిటి
కొమ్మ మగనిఁగాంచి యిట్లు గొనకొని నుడువన్॥ 139

ఉ॥ "ఎన్నడు నేనివింటిమె పయిండిమెకంబులు నేలనుండున
చు, న్నెఱియాస లేడిఁబడి స్రుక్కుచు నిట్టుల గాధిపట్టికా
న న్నిల నేల, యీతబిసి నట్టుల మాలెత లింతయందమా
కన్నియ లుంట పాడె, యిటు కానివి కోరుదురొక్కొ యుండినన్॥

కం॥ ఇదియెల్ల నెంచిచూచిన
మది కబ్రముగాదె తెలివిమాసిసిగమికిన్
తుది విశ్వామిత్రునిచే
నొదవినపసిగాక యిట్టులున్నె వింతల్॥ 141

తే॥ ఒనర మనకులంపుటాజ్ఞ యప్పుడు మన
కెఱుఁగఁ జేసినట్టి యెఱుకకిపుడు
దారకాణగ నిది దట్టిననుచునుండ
సరగ మాలెతలు నచటను విడిచి॥ 142

ఉ॥ వాడినమోములుం గొనబువాసిన మేనులుఁ జిక్కులొంది ము
ఖ్ఖాడినకొప్పులుం బగుళులొందిన వాతెఱలుం బిఱుందులన్
వీడినచీరలుం జఱిఁగి పీలికలౌ చనుమఱ్ఱు లుర్లి వ్రే
లాడినపేర్లుఁ గండ్లతడినానిన పైటలు నీరెలుంగులున్॥ 143

ఉ॥ నివ్వెఱచూపులున్ వడఁకు నెన్నడలున్ దురపిల్లుపల్కులున్
నివ్వటిలంగ నా జగమునేస్త్రిని డగ్గఱి "జోగసింగమా!
రవ్వయొనర్చి మొత్తె మము రాయలమిన్న త్రిశంకుపట్టి యిం
కెవ్వరితోడఁ జెప్పఁగల, మీవిటఁగా కొరు ప్రాపు లే,, దనన్॥ 144

శా॥ "ఏమీ మిమ్ములఁ జేఁదు కిన్కమొయి పెల్లిక్కట్ల నొందిచి పైఁ
గా ముద్దారఁగఁ బెంచుమి మ్మడఁచెనే? కానిండు, వాఁడింక మి

ద్దై మాడంబసుఁ జెండిసాని యగకనె గొప్పనా కాఁకచే
నా మంటంబలె దానినె ట్లతఁడు పాయుగ నేర్చునో చూచెదన్,,

కం॥ అని ముప్వీడులసోకుల
దునిమిన మిత్తిపగనాఁగ దుగకనుకొం
దున నెత్తురంగుఁ జిల్కి
చిన కినుకను ముజ్జగములు చిందఱగన్ ॥ 146

తే॥ పరికి పేరుల చెలప్పెఁ బాఱ
జడలు విడియాడ లాతంబు ... గాఁ
అచటిదరి జడదార్లెల్ల నడలు...
పండ్లుగొఱుకుచు నారిపల్యా... ॥ 147

చ॥ వడిఁజనుదెంచు జోగిపులి ... మోకాలసాము క
న్నడ నడలొందు గోరువలె ... మున ... చేఁ
బడు మననేల నేఁడనుచు పరుగిరుచుం జలితో నెరంగన
పైడమడుగత్తి తన్నె దోర కెప్పుడుఁ గాల్ తలకట్టు ... గాన్॥

ఉ॥ తన్నిన నొప్పికోర్చి "కడుఁ దప్పిదముం బొనరించినాఁడ,నన్
దన్నుట మానికాలగమిదాపిన నా తలకట్టు రాఁగుడిన్
ఎన్నికనొప్పు మీయడుగు లెంతెగఁగందెనొ నొచ్చెనంచు తేఁ
దున్నెడ జోగియుంజలను నొత్తుచు నిట్లనెఁ గిన్కపుట్టఁగాన్॥ 149

శా॥ "ఏరా రాచకొలంపుఁజెట్ట! బువి లేదే తేండ్లు, వేఁటాడఁగాఁ
బోరే? చెడ్డమొకాలఁ బొనడఁచరే? పోఁ గానలున్ లేవె? నా
సొరా తోఁటఁ గలంచియున్ మెకములం జానేసి నా కూఁతులో
మ్యాగుల్ నిన్ గొనియాడరా నడఁచి తేరా? వారిబల్కాకఁతోన్॥

కం॥ అదు గొక్కటి యననేటికి
మొదలంతయు నాకు నొచ్చె నొగి మోమోటం
బుడిగి యిట నీవొనర్చిన
చిడిముడిపాటులను వేఱ చెప్పఁగనేలా॥ 151

ఆ॥ చెంపకాయగొట్టి (చేతులుజోడించి)
కావు మెఱుఁగ ననెడి కటిపిపు
మెకపుగొంతుకొని నఱకుచు వేలుపునెన్ను
కటిక నీవు నొకటిగాదె యరయ 152

చం॥ పుడమినిగల్గు నేలికలఁ బ్రోచెడి వేదులసామివోట దం
దడివడ మమ్ముదొట్టిజడదాల్పులపట్టులఁ బాదుసేయనే
చెదుగ! యిఁకేదిపాడియన, సిగ్గను నీకొరగాములెల్ల, నె
వ్వఁడుదగు నీకు నొజ్జయయి, వాఁడిసి బాములొనర్ప నేర్పనే॥ 153

ఆ॥ అమ్మఁజెప్పటొకటి యన్నడిదొక్కటి
తులువ! నీదు కతను దెలిసినాము
పైనిబాలు విసము లోనఁ గలుగు కుండ
నీదువాయి, నమ్మరాదు నిన్ను॥ 154

చం॥ మునుపటితేండ్లు కానలకుఁ బోవరె మేకలతోడ వేటకై
యొనరిచిరే యిటుల్ తబిసులుం జెడిచోట్లకుఁ గీడుసేఁతలన్
ఎనసితి వీవొకండ విపు డిచ్చట జోగులపొద్దుచూలిగా
మనితివి చాలు నీబ్రతుకు, మామొదలందరినేర్పు నగ్గిసూ॥ 155

కం॥ మాయునికి లేడివెంబడి
నేయఁగడఁగి దానిఁ దఱుము చేలర రా నీ
నాయెలదోఁటకు, నీకిది
నాయమె? దొంగవలె నొరుల నట్టు చొరంగన్॥ 156

మ॥ పువులందాల్చుచు మాఁకులన్ విఱుచుచుంబుప్పొళ్ళమట్టాడుచున్
జవులన్ మేలగుపండ్లఁ గోయుచును నచ్చం జెట్లులంబట్టి యూ
చి వడిం బుల్గులఁ దోలుచున్ మెకములం జెండాడుచున్ నీరు క
ల్కవడం జెర్వులఁ ద్రచ్చు నీదుచెదుటెంకల్ సేయు పాటొప్పునే॥
మ॥ మరగం గూరిమి నేను బెంచుకొనుకొమ్మల్ వీరు గోసంగి బి
త్తరిమిన్నుల్, నినుగొప్పవాఁడవని నేస్తంబొంద రా నచ్చినన్

సిరి సేఁగావలె, లేక పొందనవలెం, జీ చెట్టు! నీకట్లు కే
ళ్ళరలేక మోదఁగ వారి, నేరముల వేమో చెప్పఁగాఁ గల్గదే॥ 158

తే॥ ఏలుబడిమస్తు దెచ్చె ని న్నింతవట్టు
కాకయుండిన మాబోంట్లఁ గనవె, నీదు
కంఠ్ల క్రొవ్వడఁగింతు నిక్కము, జగాల
నేర్చు తుదియగ్గియన నాకు నెగడు నలుక॥ 159

కం॥ తెలుపు నలు పెఱుపుమేనులు
గలిగిన జేజేలు నిన్నుఁ గావఁదొడఁగినన్॥
తులువా! నీవెటడాఁగిన
కలనీపొగరడఁచు నాదుకాఁక కడంకన్॥ 160

వ॥ అని యదరు న క్కావిగోఁచులసామి కినుకనదరి యాతని కనుఁగొనలంబడు మిణుగురులం దనకండ్లు మిఱుమిట్లుగ్రమ్మఁ జేతలుదక్కి బొమ్మగానిలువంబడియున్న య న్నేలదాల్పుడెందంబునం బొందియున్న కుందువాపందలంచి చేగావకుంజని ప్రెగ్గడరతనంబగు సత్యకీర్తి యిట్లని విన్నవింపందొడంగె.

చ॥ ఒడయఁడ! యేలయిట్లు వగనొందెదు శేల్పుఁడే, బాములొందున
ప్పుడెకద పాళిఁజూపవలె, బోడకి రోసముదగ్గున ట్లొడం
బడు మనచేఁతయింత, తగువా యని వానిఁ బెటులుండె నట్లగాఁ
బడుఁ, దఱిగాంచి త్రిమ్మరుట బాగని నీకును జెప్పఁ బెద్దనే॥ 162

ఆ॥ కడలిఁబుట్టినట్టి కడిఁదివిసముకన్న
వెగటువాఁడిగలది పినికనుక
ముగురువేల్పు లొకట పుట్టలకు నొడుగుదు
రితనికలుకవాడమ నీవు లక్క॥ 163

తే॥ దుడుసునను జిన్న మెక్కుడుతోఁచు నితనిఁ
దొగలచెలిదాల్పుపేరుతోఁ దూచెనేని
త్రాసుసిబ్బుల నితనిని దబిసిపెరల
నుంచ నీతనిదెస మొగ్గుచుండు వాసి॥ 164

చ॥ అలిగిన ముజ్జగాలు వొడియా, నెనరుంచిన వెండిగద్దెడిఁ
బలియురవల్ల నట్టి తెగవాఁడిగలాఁడని పేరువొందె సి
తఁడు,తడవేల,యాతని మొదంగలకోఁక దీర్చి వేడఁగా
వలయును, లగ్గులొందెదవు, వద్దనఁబోకుము, కొమ్ము నానుడిఁ"॥

మ॥ అనుడుఁ మంతిరిదొడ్డబుది సెదలో నాస త్తిమైఁబూని తె
ల్వెని బీరంబును దాల్చి జోగిఁగని యువ్విళ్లూరు మేల్బత్తిఁ గే
ళ్ళనుజోడించి యొకింత నేల నొడలెల్లఁ దాక జోహా ర్లొన
ర్చి నను గావుము, తప్పులెన్నకుము, కూర్మన్నింపు జోగియిఁకన్॥

ఆ॥ నీదుకాఁక కెదిరి నిల్వంగ నే నెంత
వాఁడ వేల్పులెల్ల వడఁకుదురన
ఎఱుక లేనినాకు నేడుగడయుఁ బ్రాపు
నివకాని వేఱుత్రోవ లేదు. 167

క॥ కొడుకులు దప్పులొనర్చిన
మొడఁ దండ్రులతాల్మి పాడియేకద యొచటఁ
చెడుకొడుకులుండరు కొలది కె
బెడిదపుటలుగత్తమేల? విను నామనవిఁ॥ 168

తే॥ బమయు మఱపును పనో ంచిన్ని చె, దాన
చేయరానట్టితప్పులఁ జేసి గాఁడ
వానినన్నంటి లోనెంచవ కు మీకు
వరవుఁడను బత్తుఁడను బ ంటి గాఁడ. 169

శా॥ మీపంతంబను బుల్గురంపానికి నే మిఁచూపిఁడిఁజోదునై
పాపుందూలితి, నింక నీ కుసా బంగారుదువ్వల్వదా
ల్పెపై నాపయిఁ బండని పస్కడ వోని, పట్లుగాకున్న నే
నోపంజాలను, గాళ్ళపైఁబడితి, న న్నోసామి కాపాడుమా॥ 170

క॥ పూనుకొని ప్రీపుగోరిన
వానిం బగనైనఁ బ్రోవవలెననియును గా
దే? నుడివెడిఁ దొలిజదువులు
ఏనివాఁడ, నను నెట్టులేలెదో తబిసీ!॥ 171

క॥ నిను నెమ్మది నమ్మితి నిం
కను నీయానతియె నాదుకల్మి, ననుం బా
లనుముంతో నీటముంతువో
పెనిచితి, తిన విసమొ పంతో పెట్టుము జోగీ!॥ 172

మ॥ అనుచున్ వేడుచు జోగికాళ్లపయిఁ బ్రోయాల్ బిట్టఁడుం బానుదూ
లినతెందంబులతోడ వ్రాలుటయు నట్లే కొంతసే పూరకుం
డి నెనర్చూనుచు లేవనెత్తి కడకంటన్ జేఁడు మేటైననాఁ
డని యగ్గించుచు నిట్లనెం దబిసిమిన్నా తేనితో నెమ్మిగాన్॥ 173

తే॥ నివొనర్చినదోసంబు నిన్నెతట్టు
తబిసివాఁడను, బేరల్క తగదు నాకు
విన్నవోయిన నీమోము తెన్నుఁజూడ
నెనరు నాకొదవెను లెమ్ము నిన్నుఁగాతు॥ 174

ఆ॥ గొప్పతేఁడవగుటఁ దప్పులమన్నించి
కాచినాఁడ నిన్ను గారవమున
ఇంకనైన నిన్ను నెద్దిచేయఁగఁబంతు
దానిఁజేయవలయుఁ దగదు నాక॥ 175

చ॥ "ఒడయఁడ! నాకొమారితలు నొప్పులకుప్పలు, నిటుకత్తెలున్
బెడఁగుహొయల్గలారు, పలువిద్దెలు నేర్చినజాణలట్టి యీ
వెలఁదుల నీకొసంగెదను, పెరిని బెండిలియాడి యిచ్చనై"
వెడవిలుకాని తుళ్లిపడు పెంకితనమ్మడఁగించు నేర్పునన్॥ 176

క॥ నానుడులఁ ద్రోసివేయక
ఈ నెలఁతల కేలువట్టిదేనియు నెమ్మై

పూను విరిపేర్లు వాడమి
కేనే పూచీ యనంగ నీక నడ లేలా॥ 177

క॥ నీదు సిలుకడను దెలియఁగ
ఈదారిం దొ్రిక్కితినని యెంచకు నిక్కం
బేఁదెల్పునట్లు చేయుట
నాదెసఁ గఱుబత్తితోడ నడచుటయు చుమీ" 178

క॥ అనియిటులఁబల్కు జడదా
ల్పునుడువు లలుగులునుబోలెఁ బొనుచుచుఁ జెప్పఁగ
జన వెల్లదనము మేనిని
బెనఁగొనఁ దల్లడిలు చెదరు బీతు దొరకొనఁగ॥ 179

తే॥ కల్లజడదాల్పితఁడు, టక్కుకడలి నన్ను
ముంచి నొప్పించ కిటనుండి పోవసీఁడు
నేనుగన్నట్టి చెడుకల నిజముగాక
పొల్లువోవునె, తప్పునె బొమ్మవ్రాఁత॥ 180

తే॥ అనుకొనుచుఁ దబిసిఁగని యిట్లనియె ఱేఁడు
"రాచపాడిని దిగనాడి సీచురాండ్ర
ముట్టఁగూడనివారల నెట్టులిట్టి
మాలెతలఁ బెండ్లియాడు (దు, మంచిదె యిది)॥ 181

క॥ ఎఱుఁగవె నాయము లెల్లను
మఱపకుఁడని నేఁటిసరికి మాబోటులకుఁ
గఱపెదరు మీరకాదే
అరనిముసములోన నిట్టులాడుటచనునే" 182

సీ॥ అనవుడు నేలదాల్పుని నల్కతోఁజూచి
జోగియిట్లనుఁ గనుల్ జేగురింప
"బిడ్డయే యేల్బడి వెనుక ఱేఁడులకని
వ్రాసినుక్కలాఁడు నవ్వాటవినమె

అటుల పేఁదులు బిత్తనందుట నిక్కంబు
గాన నాయానతిం బూనినీవు
ఇప్పుడిబ్బొమ్మల నెలదీఁగబోడుల
కేల్వట్టి సుఖములఁ గెరల మేలు
ముజ్జగంబుల నేలెడి మురువుగాదె
వీరిఁ గూడి పెనఁగుట వెఱపదేల
పెరజగంబున సుకమును బెఱుఁగుననియొ
యిచటి రాబడి నెల్లను యొడ్డగలఁడె॥ 183

కం॥ సుకమును బొందు టెఱుఁగవు
అక తెగులగునసనెడి వెఱను రాకొట్టుదె వం
టకమారగించ, నాపలు
కొకొకటి ప్రామిన్కటంచు నొప్పుము జేఁడా!॥ 184

తే॥ మిసిమిపూఁబందిరుల హొన్ను మేడలందు
ఈ చెలుల మగకూటమి నెనయుదేని
బొందితో వేల్పువీటను బొదలనిన్ను
బుత్తు నీతండ్రివలె నాదు సత్తెఱుఁగుము॥ 185

మ॥ అనినం జోగికి రాయఁడిట్లనియె, "నయ్యా! నాదు రావంగడం
బునఁ గట్టడిమాని మా లెతలతోఁ బొందంగ నేనొల్ల, నొ
ల్లను గోసంగులకూటమింగలుగు చెల్వంబైన వీణ ప్రోలియు
న్కని, నామేనినిగాని మేల్బడినిగాని యిత్తు నిమ్మన్నచోఁ॥" 186

చ॥ అనుటయు జోగి "మేల్బళిర! యాడినమాటను దప్పరాదు, నీ
వనినటు లీడ నేలుబడినంత యొసంగుము, పిడు సాకుచే
యను బజకొల్లఁ జాటుటకు నంపుము లెంకల; నీదు వేలి య
చ్చునుగల ముద్దుటుంగరము చొక్కపుగుర్తుగనిమ్ము వారికిన్॥" 18

క॥ అని తపసిఁ గాంచి దొర యి
ట్లను, "సేకిసు దానికంటె నసమున్నదె? మిం
చినదంబముఁ జేసి వెల్గఁగ
గినుకన్, బన్నుగ పంయునఁగఁ గరళితిగాదే॥ 188

క॥ మీకిప్పు డిడిన దియ్యాంతయు
చేకొని దాచుకొను నిల్వసిరిగాదే? న
న్నాకీలితి ముజ్జగముల
జోకగుక న్నాకుఁ జేయు జోడీడులలోన్॥ 189

తే॥ ఏల మొన్నటిదాక మీ కేలినట్టి
నేలయిది గాదె? మీకీయ నేనెవండ
కొనుఁడు కర్మిమ్మరఁ గొనఁగ మీకుఁ గలదని
ఏలుబడినెల్ల నింక మీ కెవ్వరన్న॥ 190

తే॥ నాదుమాటలఁగలయట్టి నమ్మకంబు
గాంచ మీ రిట్టులందురు గాని కల్ల
సుకముగల యేలుబడిని గోరుకొను వారె"
యనిన దొరఁగాంచి జోగి యిట్లనెఁ గినుకను॥ 191

ఉ॥ "నవ్వులుగావు. జిహ్వలిఁక నా మొకుటం గొనసాగిపోవు, నా
క్రువ్వఁడు కల్లపల్కులనుకొందురు నిన్ను నెఱుఁగనట్టివా
రెవ్వరు నీయెడ న్నిజము, లిచ్చెదనంచన లేదు నాఁగన
న్నివ్వరి బొంట్లలోఁ జనెద నింటికి బొంకరివంచుఁ జాటుచున్॥ 192

తే॥ పాప్రస్తు మేలిమికోలమునఁబుట్టి నిజమె
కట్టడిగలట్టి నీవ బొంకరివిమైన
అంతె(చాలును)నిన్నేమి యనఁగఁబోను
టక్కుటెక్కుగ నేదొ మాటయనుమయ్య!" 193

తే॥ అనుచు నెట్టులైన తేనిఁ గల్గాడు వానిఁ
గాఁగఁ జేసెడితలఁపున వాగునుండు
జోగివాలక మంతయుఁ జూచుచున్న
చంద్రమతి మగనిం జోనిట్లు సరగ ననియె॥ 194

క॥ జడదారి పన్నియుం చె
క్కుడువలచిక్కులను దగుల కొంటిమి, తరమే
విడిపించుకొనఁగ, నిఁక నె
క్కుడికల్ములు, మాట బొంకు గాక నిలువుఁడే॥ 195

క॥ ఏమైనను సరియే నీ
నీ మిడిమిడిబుడిపిదాలు పెంచినయట్లల్
గామియ (మంచిదికావున
యీమదిలోఁ దలఁపుమయ్య యితఁ డడిగినటుల్॥) 196

క॥ సిరిపోయినఁ జిన్నతనము
సరిపజలోఁ గల్గినను బజారున మన మం
తరువు సెడ నమ్ముఁబడినన్॥
దొర! యింకేమైనను వలదుచుమీ బొంకన్॥ 197

ఉ॥ జన్నియ లేమొనర్చినను జన్నములెన్నియొ చేయుచుండినన్
కన్నెలు నేలలున్ మొదలుగాఁగల యీవుల నిచ్చుచున్న నా
కొన్న యసుర్గ మేపినను గ్రోలఁ గొలంకులు నూయి జెర్వు లె
న్నెన్నియొ నింపినం గలుగునే యొక నిక్కముగూర్చు పున్నెముల్ 198

ఆ॥ ఇదియుఁగాక వింటె యేనాఁటు నెవ్వరైన
నంతపుడమి నేలినట్టి దొరలు
ముల్లుకొనను మోప ముసరునంతటి నేల
యైనఁ గొనుచుఁ బోయిరనఁగ తేఁడ!

కం॥ ఉండవు ముజ్జగము, లుసు
ర్లుండవు, కనఁబడున దెద్దియును నుండదు, మీ

రుండరు, నేనుండను, మఱి
యుండుదు రొకయున, మెఱుంగ వ్రో, మఱచితి వ్రో! 200

తే॥ ఇది మొఱంగియ కాదె మున్నిచ్చె బొట్టు
వెన్ను నకు సోకుదారమొకం డెన్నికగను
తిగయుడుగు తేగ మదాన నొగులుగ నెనె
అన్ని యూపుల నేలీవి మిన్నగాదె॥ 201

కం॥ తగువాఁడు దొరకకుంగిన
నగ డీరాద వెడిమాట యారడి ఫ్రొవర్
బాగ కుఁగనొప్పుచు నీకిఁ
దగిన పుడమి వేల్పు మిన్న దక్కెం జుమ్మా॥ 202

కం॥ ఇచ్చెదనని యాకుంగిన
నచ్చినటిని జముని లెంక లడ్డుగనక యే
తెచ్చియు నాల్కను గోయుదు
రిచ్చననుచుఁ గాదె యందు రెల్లరు పెద్దల్॥ 203

కం॥ కావున దోసము వచ్చెడి
త్రోవఁ జనక వేల్పు పెద్దంతో నీడగు నీ
కావివలువ దాల్పన
వే వేడిన వెల్ల నిజము వీడక జేఁడా! 204

చ॥ అని తన కొప్పున ట్లనెడి యాలిని గన్గొని "సూర! దీనిప
ల్కెనయును గాదె పాపమునకు టెలికమై' యిటువంటి గేస్తురాం
డ్రొనరిన వాని పుట్టుగద 'మొప్పిదమాను' మగండు ఫ్రొయిన
ట్లనువగు లేమ వేలు పెకదా" యని చేడియ చెన్ను నెన్నుచుఁ॥ 205

క॥ ఎదలోఁ గులుకుచు నతఁ "డి
చ్చెదఁ గొను వేల్పులకు నేల జేజేలకు ను
న్నదిదప్పఁ గడమ పుడమిని
ఇదెయని గోసిఁటను జోగి కిడె మొయిలు విరిఁ॥ 206

సీ॥ అపు డీవి బ్రాహ్మణులయలరులతో వాస
కురిసెను, వేల్పు ప్రోగుడులు సెలఁగ
మంచిగంధపుఁజెట్ల మించుతావులసిను
తెమ్మెర యంతటఁ గ్రమ్మవిసె
అచ్చరవిరిబోఁడు లలయక సొలయక
యాడిరి పాడిరి యబ్బముగను
బ్రొద్దుకోలపుటొజ్జపొందును గెల్పు వి
శ్వామిత్రుఁ డోడునాఁ బలికెఁజదలు॥

అంత గాథగా మరుఁ జూపెనితేగంబు
తాల్మి బీర మొప్పుదలను నెంచి
దీవనలనుసింపి తేజు నల్వ్వెపులఁ
గ్రోలఁ దనదు కోనకుం జనియెను" 207

క॥ అనవిని గొంతికొమారుం
డెనసిన సంతసముతో డొసిఁ కినుముందుకతో
విన నెడఁద వేడ్కగలిగిం
చెను, వీనులకఅవుదీరఁ జెప్పు"మనుటయుకా ॥ 208

క॥ నిత్తెము వెన్నునిఁపైగల
బత్తిని దెలివొంది మఱపుపాటు సడలఁగా
జిత్తులమారులగుంపుల
పొత్తువిడిచి నెగడుచుండు పోటరిమిన్నా! 209

మ॥ తనకుం గల్గినయంత పేదగమి వొందం జేయు చొప్పొప్ప తే
దన కెప్డుం బెరసొమ్ము పెన్విసపు దయ్యంబట్టులం గాంచుచుకా
గనరుం బొంగను జెడ్డపల్కులను బోఁగాఁ బాడియుం బంటయుకా
బొనరంగా నిలువేలుపౌ హనుమ యింపుల్ మెచ్చు మేల్ ప్రెగ్గడా!


స్రగ్విణి

నిక్కెంపుం దేజుచే నిల్కడం గొంచుమున్
పెక్కురంగాంచినం బెన్నైన గ్లింపుమున్
దక్కితిన్ సేకనం దప్పులన్ గాచుచున్
నిక్కమే నేమమై నెట్టు బల్ దిట్టరా ! 211

గద్యః

ఇది శ్రీమజ్జగదంబా కరుణాకటాక్ష సంపాదిత సత్కవితాప్రకట
సంజనిత గద్యపద్యాత్మిక సత్కృప్రా సంసేవిత శ్రీజగ
న్నాథ పాదాలంకృతమనః షట్పద శ్రీమద్గౌతమ సగోత్ర
పవిత్ర రాయవరవంశకలశార్ణవ సంపూర్ణతారా
కళత్ర వీరరాఘవపుత్ర వెంకమాంబాగర్భ
శుక్తిస్వాతీ శంబరసూతి శ్రీజగన్నాథకవి
కాది శుద్ధాంధ్రరచనాబంధురచరిత్రి
గౌరిరాజ నామప్రసిద్ధితంబైనశుద్ధాం
ధ్ర హరిశ్చంద్ర చరిత్రంబునందు

ద్వితీయాశ్వాసము.



శ్రీరస్తు.

శ్రీ శుద్ధాంధ్ర హరిశ్చంద్ర చరిత్రము.

తృతీయాశ్వాసము.

క॥ సిరిగల్గి తాల్మి నొప్పుచుఁ బెరవారల వలఁజూపు లేక పేర్మియు ననమున్
దొరకొని సుకైయ్యాలఁ జేయుచుఁ బాయని హిమాంశువయ్యా! బాగుగ నాకున్!

క॥ ఆలింపుము జముకొడుకున
కోలిన్ మాన్య(సుఁడంత నని)ప్పుపలుకులన్
మాలుగు వానఁగఁ దెలివిం
దేలఁగ సిటుసియె వెడఁద లిర(మాయుయుంటన్)॥ 2

క॥ ఆరూపున దొరనెమ్మ్చుఁ
గోరుచు గాధికొడుకు కింటికిం జనియెను, నో
యారికె వగచుచుఁ బోలిం
జేరియు గళితనమూనాని చెలువున నుండెన్॥ 3

తే॥ గీ॥ అంత మఱునాఁడు తిగవేళలం దొసర్చి
నేమములఁదీర్చి కొలువన్ను నగడు పాఁగి
ఱేని నింకిరిఁజేయు నేద్దేని వెరపు
వెదకుచు నయోధ్యనాఁబ్రోలు వేగవచ్చి॥ 4

తే॥ గీ॥ వచ్చి ఱేనిని గాంచి దీవనలొసంగి
రాయఁ డడలును దడయు నేర్పడఁగఁగ
డిగ్గ యెదురేగి పుడమికి మ్రొగ్గియొరఁగి
పొంబనఁట్టెస్లి నక్కదమ్ములను గడిగి॥ 5

క॥ అడుగులఁ గడిగిన నీరుల
వడిఁ దన తలపైని దాల్చి బంగరువలునన్
మడిచి పయిఁగప్పు దుప్పటి
నిడి సింగపుగద్దెపై నునిచి పేర్మిమొఱన్॥ 6

క॥ ప్రిగడలఁ బెద్దల బంట్లన్
దగుపజ గావించియు జడదారికి నేలం
తఁ గడిగి యిచ్చిన నాఁటి తె
ఱఁగు నంతయుఁ దెలియఁజేసి యట్టువొరంగన్॥ 7

తే॥ గీ॥ "మీఁకు నేలకుఁ బజ కేకినాఁడు నేఁటి
నుంచి యోగిగాని, కానుజుఁడి నేను
ఇతనియడుగులఁ గొలిచి పెంపెసయు బత్తి
మసలుఁ డితనిసన్ని నమ్మరి మీరు॥ 8

క॥ కొడుకును నాలియు నేనిపు
డడపుల కేగుదాము, నాదు నానతిగా సీ
జడదాల్పుపాలుకుఁ గైకొని
నడచుకొనుఁడు మాఱుంత్రి వనన్ దగదుచుఁడీ॥" 9

చ॥ అనవుడు నేఁపు గాంచి పజలందఱు సామికి మ్రొక్కి యేడ్చి "యి
ట్లనఁదగునే? వినుండు, తపు యక్కటికంబునఁ గల్ల లేని పా
డిని గుతుకంబు నొందుచును జిలక కస్తులు లేక తల్లిమా
టునమను బిడ్డలట్టుల నిటుల్గనుచుంటిమి బల్సుకంబులన్॥ 10

ఉ॥ నేఁడిది యేల? మాపగుని నెయ్యమువీడితి, చంటిపిల్లగుం
పోఁడను బెట్టి సంద్రమున నూబిని దోసినయట్లు సింగపుం
దాడికి నేడిచేఁగల నదల్చిన యట్టుల పీని వేఁడిచే
మాడఁగ మమ్మొనర్చె, దిది మంచిదె! యేమనువార మక్కటా!॥ 11

మ॥ తబమో జోగమొ జన్నమో జడలచేతం గ్రాలుటో పస్తులం
దు బతంబో నెలిబూది దాల్చుచును మంతుల్ వల్కుటో కొండలన్
గుబురో కానలనుంటొ బిచ్చమెపుడున్ గొంటో యటు లౌక యి
ట్లు వికారుల్ బువినేలఁజూచు టిది యేలో యబ్రముల్ పుట్టెడిన్॥ 12

మత్తకోకిల॥ ఆమటల్కగలాఁడు నేలగ నాటితేటిన వాఁడు గా
ధోము నేలుపుసున్న, కానలయున్కి-ప, ట్టితఁ డెట్లుమా

నేమము ల్విడువ గ్రమంగొన నేర్చు, నతని యూడిగం
బేము సేయఁగ లేము; వచ్చెద, మెప్పు మీఁదనుండఁగాన్‌॥ 13

క॥ అను పజంగనుగొని తేఁడి
ట్లను, "నిజడదారివాసి యస మెఱుఁగికి మీ
రనుచున్నా, రీతఁడు దా
తను వెన్నుని సత్తిపుగనిఁ దలఁదన్నుఁ బసన్‌॥ 14

తే॥ గీ॥ కఱఁగి గొప్ప తాబాన బాగారుకొండ
బలిమినడఁచెడి రారుసి బమ్మురుసిగఁ
గాఁ తె, నతనిఁ బోటిగాఁగలారె?
జడలదాలుపు లేరైన గొడసయోఁ?॥ 15

క॥ నేఁజెప్పిన నొప్పునమీరిజోగిని(గొల్వనలయు నేకా) నిఱుఁకన్‌
బాజోటులు నప్పకుఁడని గోజుచుఁబజను లీడింపగోఁతఁదొలంగన్‌॥

మ॥ పిదపన్‌ జోగికి మొక్కి "యీపజలు రాపిళ్ళొందకుండంగ నో
మొదలోఁ బిల్లలు నోలెఁజూచుకొని మీ రీనేల నేలుండు పో
మొదనాయాలియుఁగంచు రానడవి కేని" ప్లిన్నఁ జిన్నన్న లోఁ
బొదలన్‌ జోగులమిన్న లేనిగని యింపుల్‌ గుల్కఁగా నిట్లనున్‌॥ 17

చ॥ "ఒడయఁడనైన నేఁ గొనఁగనొప్పునగల్‌ పెనుగానుండఁబో
మొడి తమకేల యిం"డనుచు సింగియు జంగును నింకు లేక వా
రొండఖిలఁ బాల్చుసొమ్ములను నొల్చియు నన్నిటఁ బెతఁబెట్టి "యిం
కడప్పుల కేగుఁడీ" యనుచు నానతియిచ్చిన నప్పు బాల్మొరన్‌॥ 18

క॥ కట్టినవల్వలు దక్క మ
ఱెట్టివి గొనకుండ నడపికే గడిదొరఁ దా
నట్టె "నిలు" మంచుఁ గేలులు
వట్టి యొడిసి కిన్క ఱెట్టివడ నిట్లను లనన్‌॥ 19

మ॥ "వెనుకన్‌ జన్నము సేయనిన్నడుగ లిచ్చన్‌ నింపితే, యప్పు దా
నిని నీ కప్పగనిచ్చి దాచికొనియుంటిన్‌ గాదె? నీ వద్దియీ
కననున్‌ మోసము సేయుదే? మఱచితే? కాదందువే? నేలవే

ల్పునిసొమ్మగ్గియకాదె? ఋత్విగాదులయప్పుల్ దీర్చకుండుటొప్పునే॥ 20

తే॥ ఏలిక! పుడమి జేజేనికీయఁబడిన
గడ్డిపోచైనఁ బెన్బాముగాఁదలంచి
చేకొనని వాఁడు వేల్పురో పాలుఁగూడఁ
ద్రొకొనినవాఁడు బిడ్డలగాసికొండు॥ 21

క॥ తెలియమినైనను బహుల
కలిమిఁగొనినవాఁడు జముని గడెలంకలఁ బె
ట్లలఁబడి మఱుమఱలాఁడును
దెలియక విసదారిఁద్రొక్కఁ దెగఁ గఱచుఁగదా!॥ 22

క॥ పెనుదోసములై దింటన్।విను పెరసొమ్ముగొనకు నాసపెద్దది బలుదా
ర్లనునైనమిడెదునదో।యనిమానిసి మైదుఁజేసిన ద్రోచుష్టా॥ 23

ఉ॥ పరువునసించు, దోసమిడుఁ, బల్కులఁ దొట్రువడంగఁజేయు, నె
వ్వారిఁగన సిగ్గునింపుఁ దగువర్గకుఁజుట్టుడుగంతులాట, యొ
ప్పారికముఁగోఁచు దాఱుఁబలు బాముల పెట్టిగా, యున్నదంతవో
వెరవరయంగనప్పు! యాచింపఁగఁజూడమినప్పు! రాయఁడా!॥ 24

క॥ కావున నాయుష్ప్రియక
పోవఁగరా, దట్టులైనఁ బోనిత్తునె కో!
నావ్రఁడు జనదాలుపుపుని
చేవకుఁ దక్కనకు నడల్చుటింక సగిచుచుర్॥ 25

శా॥ రాయండిట్లను, "జోగిమిన్న! నసుఁ గేరన్ మేలె! నేలంతమీ
కే యిచ్చేకద యిచ్చితిన్, నగలు మీకే కొంటిరే! రిత్తచే
దోయిం బోయెడి నాకు నేమియున నుందో లేదో మీ కాకలిం
పే, యెట్లైనను నేనొనర్చునది తప్పే! సైచుఁడీ నేరముల్॥ 26

చ॥ మినుసికవేల్పుతోఁ సరిగ మిమ్మెడనమ్మియు నాకునున్నదం
తను దమకిచ్చి మీయడుగుఁదమ్ములఁగొల్చుచుఁబోవనెంచితిన్
గనికరముంచి యింకయినఁ గాదన కిట్టుల నన్ను బంపుమీ
కనలున నప్పొకండు మెడఁగట్టకు మొక్కెద జోగిసింగమా!॥" 27

క॥ రాయుండిట్లన నాఁకలి
రాయిడి నిల్వఁగను పులితరంబున గాలిన్
సాయముగాంచిన యగ్గి
న్నేయివడినయట్లు కినుక నెగసెఁ దపసియున్॥ 28

క॥ కని దారకిట్లను "నీవి
చ్చిన విడెముడి లేదనంగఁ జెల్లునె! నీకుం
బును జరుపుదేని నావి
చ్చిన నాసఁగుము పిదపఁ గొమ్ము పెరపల్కేలా!॥ 29

తే॥ గీ॥ నాకు నీవీయవలసిన పైకమునకుఁ
గాను నీ యేలుబడినిచ్చితే? నుసుపుము
ఎపుడుఁ గల్లలనాడవే యుప్పు లేల
బొంకఁగడఁగుదు నీ కేమిపుట్టె మునిఁగె॥ 30

ఉ॥ ఇచ్చెడివారి కాళ్లఁబడి యిచ్చకముల్పచరించి వస్త్రతో
నిచ్చెదమంచుఁ గొని కొనుదు రెల్లరుఁ బైకము, నప్పునిమ్మనన్
వచ్చునురోస, మచ్చెనఁటివారలనేస్తముఁ గట్టిపోకొరా! నీ
విచ్చిననాఁడె నీకపన యోనది దాచుట నీవెఱుంగవో?॥ 31

తే॥ గీ॥ అప్పునెగవేయు నీల్ కొనునప్పైకనుట
నీకెకా చెందటకో పుట్టి నెగడుగోనకొ
యీయలేకున్న నియలేదె యటన్నఁ
జాలుఁ బోదును గన్నరుజాడ్చు చెటకా!॥ 32

ఉ॥ చిన్నదిజన్న మొక్కటిని జేసెద లిబ్బినొసంగుమంచు నే
నన్నపు డీవు లేదనినయప్పుడ వేఁడొకబిచ్చమెత్తనే
జన్నినిబల్కితే యపుడు సాగని గొప్పలుసెప్పనేల నా
జన్నపుమూరుతం బుడుపజాలను దగ్గరె నేమి సేతునో॥ 33

శా॥ ఈలాగింతలు సేయనెంతె, యది నాఁడే చెప్ప వేఁడొక్కచో
నేలాగో బ్రతిమాలి లిబ్బిఁ గొననే, యీవొక్కఁడే ప్రాపొకో!
ఏలన్ బోర్లలులు లేకయున్న బికిరం బెత్తంగ లేకుండునే

చాలుంజాలును, నాదురొక్కమిడ కంజకా దాటఁగానీనుజూ "॥ 34
చ॥ అని జడదారి పేరలుక నాడినదంతయుఁ గాంచి మోసపు
య్యో నితఁడు కాఁకఁ బెద్ద, యిఁక నేమనినం గడగంట్లువచ్చు లో
టను దలఁదూర్చి రోఁకటిదిటంబగుపోటుకు జంకనేల, ముం
డ్లనుదగులొందువల్వ వడి లాఁగ చినుంగునటంచు రాయఁడున్ ॥ 35
మ॥ "జడదాల్పా! పయికంబుఁ గూర్చి యిడునాసల్లేమి నట్లుంటి, నా
యెడలం గారవముంచు, మిత్తు నెలలో నెల్లని మీయప్పు, రే
ఘొడయం డెల్లని వేల్పు సాకిగులు గానుం, దీనిచో నన్ను నా
పడఁతిన్ బిడ్డని నమ్మి చేకొనుఁడు మీ పైకంబు నీగడ్వలోన్ "॥36
చ॥ అని దొర వల్క "వల్లె" యని యాతనివీడ్కొని యేగి జోగి చ
య్యన నెకిమీనిఁ జేరి యిటు "లాగుఁడు, నేనొక మేలు సెప్పెదన్
వినుఁ డీఁకమీఁద మీగడెన మెచ్చము సేయుదురేమొ బువ్వకం
చును, వెఱవుట్టై, నట్లయినచో నెటులీఁదగు నాకు రొక్కమున్॥
చ॥ అనుచును మోసకాఁడు కడు నల్కగలాఁడును జెడ్డచేతలం
దనువగువాఁడు నోట్లు వెలినందఁగఁ ద్రిమ్మరువాఁడు కస్తినొం
దినతతికైన దూఱ వెనుదీయనివాఁడును దాను నమ్మియుం
చిన కొలువర్లలో మొదటిజత్తులమారియునైన సిగ్గడున్॥ 38
క॥ పేరు నక్షత్రకుఁడని పేరంబడునట్టివాని చెవిలో నెదియో
యేరువినకుండనూదియు। నేరుపుమై వాని వెన్ను నిముఱుచుఁ బలుకున్
సీ॥ "ఈఱేనితో నేగి యింతలంతలు సేసి
వాని దారిని బలుపాట్లఁ బెట్టి
తాలిమిఁ దూలించి మేలు సేసినయట్లు
పూసి మోసంబుల ముంచివైచి
కోరిల సాపడ నేమిగొందురో దాని వా
రికిఁ జెందకుండ బారిగమిసింపి
అలసినవారి మిన్నక త్రిప్పి కసరి యె
దుక్కడుబీతు నెదల కెక్కనటుచేసి

తే॥గీ॥ వారి గడన యొకింతైనఁ బాడుగాక
నెలకు మనలిన్ని చిక్కినట్టుల నొనర్చి
కడిమి నోఁజన్ని నాయంబు నెఱలఁజేసి
తేని నీమొజ్జయప్పను దీర్చినట్లు॥ 40

మ॥ ఇదిగా కోరిమి నింకనొక్కపని నీవెట్లైనిబల్ నేర్పుమై
దుదకుం జేసిన నేదుమే ల్పొసఁతుచే, [illegible] కాలింపు చె
ప్పెద నీరీతిన్ కడగింప్లఁబెట్టి కడునొప్పిన్ నింపి బొంకించినన్
ఆదిరా! నాదగునోముపంట, మఱినా కద్దాన నాపోకరా"॥ 41

మ॥ అనుచున్ గట్టడిసేసి కేనిఁగని "యయ్యా! పిని మీవెంటఁదో
డ్కొనిపోఁ, డెప్పట నెంతమీఱిడిన దక్కన్నిందుగానాకు, పి
నిని నన్ బోలెను జూచుకొండు, పెరకంటిన్ జూచినారంచు నే
వినినన్ మన్మనసున్నపై చెయిద మే విన్పింపఁగా నేటికిన్॥ 42

ఉ॥ బాము లెఱుంగఁడొక్కడొఱువట్టులఁ గూరు కెఱుంగఁ డింటిలో
గోమునఁ బెంచఁగాఁబడెడికుఱ్ఱఁడు, నా కొలువర్గమోన గా
రాముగలాఁడు, నాఁకటికి రాఁడిడియొంపకు ముంగ్లకోర్చి మీ
తో మసలంగ లేఁ, డెటులఁదోడ్కొనిపోదురొ పిని నియ్యెడన్॥ 43

మ॥ అని యా టక్కరి నప్పగించి "దొరమిన్నా? నిన్ను నాయేల్బడిన్
జని బిచ్చంబుఁగొనంగ నీను నిఁక నేచక్కిన్ గడింతో కదా!
మును నీపియఁగనొప్పి నట్టిపయికంబున్ బోకడల్ దెల్పు మా
క నెదన్ గూర్తువొ లేవొ నాయుపలుబ్రాగన్ మాటలింకేటికిన్॥

శా॥ ఏలా! యింతటివంతలంగుడువ, నీకే తోఁచనే, లేక పో
యాలో ప్రెగ్గడొ మొజ్జయో కఱపిరే, యాలించు నామాట, నీ
నేలం గ్రిమ్మఱి నీకు నిత్తుఁజుమి యా నిక్షేపగోసంగులన్
గేలంబట్టుము నాదుకూఁతులను నంకిళ్ళేల! జంకేటికిన్"॥ 45

చం॥ అనపుఁడు మొక్కి జోగిఁగని యాదొర యిట్లనె "నేల మీకు స
ప్పనమును జేయుచో విడిచిపల్కితి వేలుపుపార్లసొత్తు లా
యనుపున మీకునీఁబడు నదంతగడించెద, నప్పుఁదీర్చెదన్

కనికరముంచ కేలనను గాసిలఁజేయుదు రూరకింకిటన్ ॥ 46

క॥ నేనీవరవుఁడ నడ్డులు తేఁ విగల్పించఁబోక లెస్సగమున్నన్
బోనిమ్మనుగుందమ్ముల కేనరఁగెదమీఁదుకనుక కెంతటివాఁడన్ ॥ 47

క॥ అని గాథకొానురు నోడఁబా
టునఁ గానకు నేగఁబోడఁగఁ దొంకును జంకున్
గొానక దొరంగొన ముక్కం
టినిగొలుచుచుఁ దబిసికొానుకు నెట్టన రాఁగన్ ॥ 48

ఉ॥ జోగియు తేనిపట్టునకు నైవమునందుచు వానిరచ్చకున్ ॥
వేగిరమేగి నాయమునుపీడక యొల్బడినంత నేలఁగన్
సాగిన పెద్దప్రెగ్గడకు సన్తొఁపుఁగీర్తికి నొప్పగించి తా
నేగుచునుండె తేనివెను కెవ్వరుఁ గాననిరూపు తోడుతన్ ॥ 49

ఉ॥ పోవుచు వారిత్రోవలను గొట్టిన ముండ్లచెట్లజొంపముల్
ప్రోవులు సూదిరాళ్లగలపుట్టలు మిట్టలు గల్గఁజేయుచున్
వేవెలుఁగెండ దట్టముగు వేడిమిఁగాయఁగఁ గట్ట నర్చుచున్
ద్రావెడిసీళ్ళ బావులు మొదల్గలచోటుల నింకఁజేయుచున్ ॥ 50

చ॥ కడు వెఱఁగల్గఁజేసెడి మెకంబులఁ జాలఁగఁ బుట్టఁజేయుచున్
బడిలియు డస్సి యాఁకటిజవంబున సాఁడఁగొన్న పండ్లు చ
ప్పిడివియుఁ బుచ్చినట్టివియుఁ బెచ్చగు చేఁదుపిగా నొనర్చుచున్
చిడిముడిపాట్లనిష్టలనొందగ వారిని జేయుచున్నెడన్ ॥ 51

సీ॥ వాడినవిరిపేర్లు వదలి వేసవి జాల
పలుమార్లు మూఁపుపైఁ బడుచునుండఁ
పాదరింప్లలోఁదూరిపోవుచోఁ జనిఁగిన
పయ్యెఁద కొాన ముండ్లపాలుగాఁగ
గడిమొండవేఁడిమిఁ గ్రాగినమైదీఁగ
వాడిసొమ్మపుదక్కి వగలుచుండఁ
గాటుకకనుదోయిఁ గాఱుచెమ్మటనీటి
కాంద్బొట్లు బాలిండ్లఁ గప్పితడుప

తే॥ గీ॥ పిక్కవేడిమి నాజలం బొక్కలెక్క
కొమకుం జొకను నిమిడించి నడచి పులిసి
యుగిరి యటు గాయకోనట్టు తెగుమచ్చ
చంద్రమతిం గాంచి యేడు వచ్చవన్ని కుంగి॥ 52

సీ॥ "పినెన్యంజి చుట్టం పిలుసినసుగంధాల
సుక్కిక్క నేలని సోయుంగుంబోడి
కొప్పుస్సులంబొంగచే గొప్పసాలి క్కల
నాజలుంచంగ నీ యుసు మిన్న
చెంగుంగులానుం నోసులం జిలుగులంటులంతగా
సొంపుసిలాడి కల్వనోగకంటి
చేతిపైం బెనినచిల్కమూచుకొనంగం
తాళంచాలని చాన యేలుబంతి

తే॥ గీ॥ కొండలెక్కయుం బొండుకొండ గుంగిగుంగ
గొబ్బితాపుల నాజలు బొబ్బలెక్క
బిల్లవానిని జంకను బెట్టుకొనుచు
నడచుచున్నది కటకటా! నలువవ్రాత॥ 53

సీ॥ నల్లతేలుగాలతో గినంగింజెల్లు వేనలి
పిడి చిక్కులుపడి పిగుచుండె
నిండుపున్నమనాటి నెలంబోలు మోము దూ
పిల్లి యెట్టగంగంది పేర్మిం బాసె
గొబ్బిళ్లంచుమించిన నెమ్మనదీంగతా
మరసేస్తివేడిని మడంగిపోయె
యొరగల్వలకంటు నేపారునాజల
జంట పొక్కులువొక్క సడలిపోయెలె॥

ఆ॥ వె॥ దొండపండుకంటె మొండైనరంగునం
జెలంగుమోవి నొగిలి జెన్నుదఱంగె

నకట! పూవుఁబోఁడి యడలంగవలసె నా
వలన నెన్ని పాట్లు వచ్చెనొకొ!" 54

మ॥ అనుచున్ నెమ్మదిలోఁ గలంగి చెలి డాయన్ జేరి చేయూఁత నై
కొసఁగా నిచ్చియు నూఱడించి కొడుకున్ గొంచుఁ జేగలేవఁగను వే
కొసతా మూపున వాని నుంచుకొనియున్ గొంపోవుచున్నంత న
ట్లనె నక్షత్రకుఁ డెంతయో యలసిన ట్లారాటమున్ దెల్పుచున్॥ 55

మ॥ "నడువంజాలను నింక నొక్కయడుగైనన్ రాయఁడా! డస్సితిన్
దడఁబుట్టెన్ దగఁబుట్టె నాల్క యిగిరెన్ దట్టంబుగాఁ జెమ్మటల్
వొడమెన్ గాళులు లాఁగసాగె నడుగుల్ పొక్కెన్ ననున్ సేదదీ
ర్చెడిచెట్లో పూకొలంకుచాయలకు వే చేర్చంగఁ గొంపోవుఁడీ॥ 56

కం॥ నాయుసురులు పోకుండఁగఁ
జేయుతలఁపు గలదయేని చిటికెననాకున్
రాయఁడ! చల్లనినీటిని
నేయెడలం బైన వెదకి యీడకుఁ దెమ్మా"॥ 57

చ॥ అనవుడుఱేఁడు పాఱుఁగని "యక్కట! యీతఁ డికొక్కకయుంజమై
సను నడువంగ లేననుచు నట్టడవిన్ బడె నేమిసేతు నీ
రనొ పసికొట్టనో దరియరాకయె మోసము వచ్చె, నేలయీ
తనిఁ దలఁబర్వఁగా మనకుఁ దాఁగొలిపెన్ జడదా లుపయ్యయో॥

కం॥ ఈతొరితఁపువడగేనుగు నోతప్పునె బమ్మవ్రాఁత, నోరెత్తిననిం
దేతప్పుజోగివట్టున యేతీరున వెతలకడలి నీఁదఁగలనొకో"

తే॥ గీ॥ అనుచు వగఁజెందుమగని కిట్లనియెఁ జంద్ర
మతి యొదను గుందు సందడిఁ మఱుఁగుపఱచి
నెమ్మి యుడఁకువ దోఁపఁగా నిమ్మళముగ
ముద్దులొలికెడి పలుకుల ముఱువుమీఱ॥ 60

ఉ॥ "నిక్కఁపుజన్నకాఁడ! యిటు నివ్వెఱఁగందుట లగ్గ! జోగిచూల్
మిక్కుటమైన వేఁడిఁబడి మేని నెఱుంగక వ్రాలె, వీని ని

చక్కని సేదఁదీర్పకయ జాగొనరించినఁ గీడుమూడుఁ, బ్రో
ద్దక్కట! క్రుంకుసాదియిది, యట్లయినం జెడు నెల్లకర్జముల్॥ 61

కం॥ జడదారికొడుకు బసెలెను
నడిపింపఁగరాదు, వానినలఁకువబాని
య్యెడ జంకక మనబుడుతని
విడిచియయిన నితనిఁబెనుపఁ బెంద్రోవయగున్"॥ 62

చ॥ పడఁతుక యిట్లుసెప్పవిని "వల్లెయటంచును నీరుమస్క న
ల్లడలను గానవాడలను గన్గొనుచున్న"డ నెప్డు తానివెం
బడి పెరికన్నులన్ బడక నచ్చుచునుండెడి గాధిపట్టి య
య్యెడయని కెట్లు బావులగునోయని యుల్లమునం దలంచుచున్॥

తే॥ గీ॥ వెరవొకండుఁ గాంచి పంటిపోటరియనంగ
మొదటివేలుపునొక్కనిం బుట్టఁజేసి
"హారిద్రుకుర్కెడిదాఁక నీవుడమిదాల్పు
గలఁచి తక్కిడి నిచటనె నిలిపి పిదప॥ 64

తే॥ గీ॥ ఎల్లబూచులయెకిమీని యల్లనంగ
వెలయు నామ్రుక్రిందను విడియఁజేయు
మతని సిరేయి, నట్టిన నలుకవొడమి
అల్ల బేతాళుఁ డిపార డుల్లఁజేయు॥ 65

కం॥ కడలింబుట్టినవిసమనఁ
బడు నాబేతాళుకాఁకఁ బఱతురు వేల్పుల్
బడుగగు నొక మానిసియన
గడచిలువకు గప్పపోల్కి గాదే! తలఁపన్"॥ 66

కం॥ అనియానతిసీయఁగఁ దొలి
వినుదిమ్మతి "మంచి"దనుచు వెసఁజని మోసం
బునుజిత్తు నొక్కటై మే
నిని దాల్చెనొనాఁగ మిగులసిక్క నెగడుచున్॥ 67

సీ॥ మూఁడు రేకల కొప్పు బూది నెమ్మేనను
నిడుపాటి జేగురుజడలు దలను
ముక్కంటికింపైన పేరోలె మసె గ్గక్కన [illegible]
[illegible] ప్రాసలదండ [illegible]
ఒప్పు కొల్లునఁ గూర్పు [illegible] గ్రొవ్వేళను
పాముచేపోగులకొలును పసిఁడి చెవుల
ముప్పిరిఁ గొని [illegible] మొలతాడు నడుమును
మే [illegible] జేజేలు మొలను

తే॥ గీ॥ [illegible]
దనదు [illegible] స్వంబు [illegible] చూపు
[illegible] మసలిత [illegible]
[illegible] బుగాను॥ 68

తే॥ గీ॥ ఎన్నికకెడబంబులో నరించు కిన్నెపైన
దారి కాపరి కోలుపైఁ గూరుచుండి
దరిని లాతంబు బుగ్గియుఁ దనరియుండ
కల్లతనముల నజమైనాఁడు సుమ్ము వసల॥ 69

ఉ॥ ఊసిన కన్ను గోరఁగని కొంచెపు నయాజపు దారియందు రా
యందు జోహారొనర్చి దరియంబుపైఁ గేలుమోడ్చి యిట్లనున్
మొంటగు నెంపవేఁడిమిని మేదెడ [illegible]ను సేదఁదేర్ప మీ
దం[illegible]కుఁ జేరితిన్ నెనరుదప్పి నొసంగుచుఁ బ్రోవఁగావలెన్॥ 70

ఉ॥ ఓజడదారి! విల్చుటకుఁ గొప్పని బల్పిడిదంపుఁ గానలం
దేఁబదొకింగఁ గ్రిమ్మరియుఁ ద్రిమ్మరి ముందొనరించినట్టి నా
[illegible] జిగిపున్నియంబునను నారసితిన్ మిము నొక్కసేరితిన్
నా జడిదోసముల్ దొలఁగె నల్గురిలోపల వన్నెకెక్కితిన్"॥ 71

చ॥ అనవుడుఁ గొంత సేపటికి నాతఁడు మెల్లనఁ గన్నువిప్పి [illegible]
నినిగని వేల్పు తెల్వి మెద నెక్కొనినట్లు కడంగఁ జేసి యి

ట్లనుఁ "గడు డస్సినాఁడ, నింటి నారసితిన్ బెఱుగంటిచూడ్కి చే
నిను మఱి నీకతన్ వినుము నిక్కముఁ దెల్పెద నున్నదంతయున్ ॥ 72

చ॥ పుడమినినంత నేలుచును బొంకుటయు లేని త్రిశంకుచూలు వా
నొడయుఁడు. వెల్లయేలికల యుక్కఁ జెవుఁ బిడుగు; నేల నా
క్కోఁ జడదారి కొక్కనికి నిచ్చియు జన్నముసేయ మున్నని
నోడఁబడినట్టి పైకమునకై పొలదిండి గదించుచుఁగ నాలిపట్టితోన్ ॥ 73

ఉ॥ ప్రోలినిబాసి కాసఁబడిపోవుచు నీ దెసనెంట బోగిచే
కూలికినంపఁగాఁబడిన కట్టని దప్పి సదీర్ప నీటకై
చాలఁగఁగోయుమన్ గనఁగఁజాలక వచ్చితిగాదె" నాఫుఁడున్
పలికి జోగివల్కు బకుఁ నెంతయు నక్కజమొంది మ్రొక్కుచున్ ॥ 74

క॥ "జడదారిస్వామి! నేసి
యడుగుందమ్ములనుగోల్చు చాఁగద నిచటన్
అడలిన జోగి కొవరాఁగుని
బడలి కడఁగిపోవునంతవరకీరెయిన్ ॥ 75

శా॥ ఈకాసంబడిరోయు పుత్రునికి నే నేఁజెచ్చునందాఁకనే
మ్మా! కస్తింబడు. డస్సినాఁడు మనుజుండున్నాడు పోనీ యేమౌనో, ప
ప్రాకుల్ వస్సును దూరఁబున ... మీరాబుద్ధిలో
జోకా నీఁడి ప్రోవుమయ్య ...! నీకుం బున్నెమా" 76

ఉ॥ నాఫుడు ... నిప్పు ... చాలఁగాఁగ ని
ల్లీ వెడగానలం దబిముసే పొనరించుచుచుండునట్టి మా
తావుల మాని సుఖ్ఖలున ... మాను డిందెడిన్
గావున నుండి రాఁగిచటఁ గన్నుల మేయి గనంగరాదుసూ॥ 77

శా॥ ఈనాబుద్ధినిగల్గ నిరు కొందునే! యోగ్యాత్ముఁ డీద్దానిచేఁ
బూనన్ దప్పినిబాపునట్టితనివిన్, ... సేఁజూపున
ట్లానం దియ్యనినీరు చాలఁగల ... బాయన్
బోనాఁ గొమ్మలు నూడఁబుం బెఱుఁగనే పూన్ మట్టిచెట్టొండటన్ ॥

చ॥ తడయకు కూఁతవేటుగల దవ్వననున్నది యొట్టులేని నీ
పడఁతిని గంకునిం దబిసిపట్టిని మెల్లఁగ దానినీడఁజొ
ప్పడవిడియింపు మట్లయినఁ బాయును మీఁదగ నేఁటిరేయి న
క్కడఁబడియుండుఁ" డంచనుచుఁ గన్పడకుండెనుజోగి గ్రన్ననన్
ఉ॥ అయ్యెడ మేఁతకై యరిగినట్టి పులుంగులు గ్రుడ్లులున్నగూ
ళ్ళయ్యనఁ జేరసాగెఁ, దన యొప్పగువంగడమందుఁబుట్టి తేఁ
డయ్యయొ! వంతలం గుడువనౌనని చూడఁగ లేకపోయెనాఁ
జయ్యనఁ గ్రుంకుచుట్ట దిగఁ జారెను బొద్దిగురొత్తు మిన్కులన్॥80
సీ॥ మబ్బులగమియుబ్బు మిక్కుటఁ జేసెడి చీఁక
టులు దెసలెల్ల నల్పులుగఁ జేసె
జదలంతఁ దామొద్దై చెదరి యంతట నిండు
చుక్కల మిఱుమిట్లు సూడనొప్పె
జక్కవల్ కవపీడి చక్కనిదొగ బారి
వలపుటగ్గినిబడి వందసాగె
బీఁకైన పాములు బెబ్బులుల్ మెఱియలుఁ
బొదరిండ్లఁ బడి పైకిఁ బోదొడంగె
తే॥ గీ॥ నీలపురుపులరొదలెల్ల చాలనిండె
గుడ్లగూబల కూఁత లెక్కుడుగఁ జెలఁగె
వెయ్యములు బమ్మరక్కసిదాట్లు వెడలె
నిరులచుట్టాలగములతో నిమిడె జగము॥ 81
తే॥ గీ॥ ఇటులఁబుయిలోట గల్గించు నిరులరేయి
టక్కుజడదారి సెప్పిన చక్కినున్న
మట్టిఁ గనుగొనఁ జంకఁ గొమారునునిచి
మూపుపై జోగికొడుకును మోచికొనుచు॥ 82
క॥ చేయూఁత నాలి కొసఁగుచు
రాయఁడు దనవాలుతేజు ప్రాకుడు త్రోవం

జేయఁగ మెల్లన నడచుచు
నాయడవిని జోప్రే చల్లనల్లన యెదుటన్॥ 83

సీ॥ తేఁటుదాటుల పాటరాటుచేఁ గూటమా
తమ్మిమొత్తమ్ముల కిమ్మనంగ
మీల తామేలుల చాలు చాలఁగఁ గల్గు
తీరైన నీరు కొటారనంగ
పెక్కుజక్కవ లొక్కచక్కి నెక్కొనినిక్క
మించు నంచలగమి మంచె యనఁగ
నల్లఁగల్వలమొల్ల మెల్లెడ నల్లుటఁ
బెల్లైనతావుల కిల్లనంగ
తే॥ గీ॥ నడవి యుసుఱులు బససేయు విడిది యనఁగఁ
జల్వలకు నాటపట్టైన సాలయనఁగ
సేదఁ దీర్చెడి నీడల పొఁదియనఁగ
నెలమిఁ గలుములు గలిగిన యిల్లనంగ॥ 84

మాలిని॥ తెల్లఁగబూచిన తమ్ములలో విరితేనెల నానెడిఁ తేటులనా
దెల్లెడఁ గొంగలు నంచలు జక్కవ లేగెడిత్రోవల చాలులబా
గ్లల్లిక బిల్లిక సల్లినతీవెల నాపిపెటిఁగిన చెట్లగు బు
ర్లల్లనఁగ్రాలెడి గట్టులు నగ్గడలందు వెలుంగు మడుంగుఁ గ
నెన్॥ 85

చ॥ కనుఁగొని దానిచేరువను గట్టున నందఱు నిల్పి లోనికిన్
జని కడుఁదేట నీరుఁగొని చయ్యన వారికిఁ గ్రోలనిచ్చి తా
నును నటఁ గాళులం గడిగి నూల్కొని సందెనువార్చిమబ్బు పూ
వును దమిదీరఁద్రావి దిటవున్ మది రెట్టిగఁదాల్చి యంతటన్॥ 86

తే॥ గీ॥ వారలందఱు నిదురించ, బరువు గలుగు
జోటు లెచ్చుటఁ దగునని చూచి చెంతఁ

బెక్కు-కొమ్మలచే నిండి పక్కి-గముల
రొదలచే నొప్పి విరివియై పొదలు చుండి॥ 87

చ॥ తఱచుగ బుస్సఁగొట్టు గడితాఁచుల తోఁచెత నప్పుడప్డు గ్రాల్
మెఱుఁగుడుపుర్వు లింపడరి సోక్కనఁడిరి మ్రాను గ్రుడ్లగూబకా
ఱపులఁ గోడె మేఁతగొన నాఁకటఁ బాఱెడి కోఁగిపుల్గుచా
లఱకలఁ బుల్గు గాలివడి నార్పఁగఁ గూడి యమాకు ద్రొప్పఁగన్॥ 88

తే॥ గీ॥ వేఁడిచలువఁ గనింపెడి వెలుఁగుఁదోయి
తళుక్కగమి జేరి కొనియాసి నడచు నల్లి
పగటి వేళల నైతము వెలుఁగుఁ గూర్చు
కడఁగి బేతాళమున్నట్టి గాంచి రేఁడు! 89

చ॥ కని చోటిప్పు డప్పడమి కానఁ బుక్కిఁ జనుదు వారిఁ జెప్ప వ
చ్చునిక నవ్వెల్లఁ గొన్నవలె నప్పుడయిన్ జడదాల్పుచూలు మే
నిని సలఁజేర్చి యత్తఱిని, నిస్తుగఁ బట్టిన బన్నిపంచఁ జే
సెను, తరువాతఁ జంద్రమతి చెంగున నీరును వేచి కుందుచున్॥

కం॥ కడునాఁకటఁ బడి కేల్ దల
గడగా నొనరించి బడలికను నిగుడించెన్
బుడమిదొర యాలిబుత్తెను
జడదాలుపుకొడుకుఁ గాంచి జాలి వొడముఁగాన్॥ 91

ఉ॥ ఈనినఁ బోఁడి మేనిపటు వెంతయు గ్రమ్మిన దుమ్ము చెమ్మటన్
గానఁగ నేల వ్రాలి యిటు నాకయి గాసిలుచున్న దక్కటా!
కూన యితండు, నూఁడిగఁపుఁ గొమ్మల పొత్తులఁ గూర్కువాఁడు నే
లానఁగ నత్తమిల్లె నఘరా! యిటులాయెనె నల్వచైదముల్॥ 92

తే॥ గీ॥ పాలకై తాయిమోచెడివానిఁ బోలె
నొజ్జకజ్జానకై బావులొందుచుండి
యకట! నక్షత్రకుం డెంతయలసిపండె
నితని వెతఁ గూడఁ జూడనయ్యెఁగద! నాకు॥ 93

క॥ వనటన్ నెమ్మదిఁ గుందుచుఁ
బెనుబడలిక నిదురవోవు వీరిని నిచటన్
మనుపవఱూచులచే
తను జెముగుమెకాలచేతఁ దప్పి బ్రతుకఁగాన్"॥ 94

చ॥ అని యెదనెంచి ఱేఁడు వెనకయ్యనుగన్న మునీని నెన్నుచున్
దన యుడిదంబుఁ గేలఁగొని తాల్మియు ధీరము మాపునొందెనాఁ
గను దగుజాగరంబు సలుఁగన్ నలువైపుల వారిఁ గాచుచుం
డెను దనకండ్లకున్నిదుర డిల్లఁగ దిట్టముదాల్చి యంతటన్॥ 95

క॥ నడిరే రా నామఱ్ఱిని
దడవులఁబడి విడిసియున్న దయ్యంబులఁ బెం
పడరెడి యూడల వెంబడి
బుడమికి బెడిదఁపుఁగొండల్లు వ్రాలుచ డిగి వెసన్॥ 96

మ॥ ఎదుటన్ గన్బడుతేనిఁ గాంచి "బళిరా! యిన్నాళ్లకున్ నేఁడుగా
నొదవెన్ మానిసిచియ్యకూడు మనకం చొండొండ్లుఁ రాఁబిల్చుచున్
బెదవుల్ మిన్నక చప్పరించుచును అంపిల్త్రిళ్లతో నార్చుచున్
గదియం జొచ్చిరి రాయనిం బొదివి మిన్గన్ వేడ్క లూటూరఁగాన్॥

చ॥ తెఱకున ఱేఁడు దయ్యముల దగ్గరనీయక పాఱఁద్రోలి యిం
తటి చెడుపోఁకులం జెముమ దానను నీరితి లేదటంచు న
చ్చటి పెనుగాలులం బొదవి జాన్గులు నాల్కలు ముక్కులెల్ల గో
యుటయును బూతము ల్బఱచి యొక్కమెయిం దమతేనిముందటన్॥

క॥ వెఱఁగునడ విన్నవించిన
నెఱుపు గనులకొనల నిగుడ "నేమీ! మీయం
దఱు కొక్కమానిసే యీ
తెఱఁగున నందంపు రేమి దెచ్చెనె! యకటా!॥ 9

చ॥ నఱకుదు వానిచట్టలను నంజుడిపంతయు మీకు మెక్కఁగాఁ
బఱపుదు వానినల్ల దగవాయఁగఁ ద్రాగుదు నన్నుఁజూడుఁడీ

బెఱుసుగల్గి వాఁడనని పేరును బొందినయట్టి నాదుమనం
దఱ నొక్కజట్టియున్నఁ గలఁదంబులిఁ గేకికిఁ బుర్వుగాఁడొకో!॥ 100

ఉ॥ ఎగ్గెతనానఁగాక యుగుస యొకమానిసి నాదుమట్టిసి
దగ్గము లేక గ్రొక్కి, సలుపు నైనను జేసి వడంగుసిపెకా
సగ్గగనున్న పెద్దపులి దక్కికిఁ బిల్లలఁ దేచి వచ్చిన
త్లొగ్గెము లేక నంబదంబుఁ యుఁక వానిసి బెల్లమట్టులన్॥ 101

మ॥ ఇటకుఁ వచ్చియు నిచ్చలుం దిరుగని యే యుటికైనన్ బలే!
యెటులీమానిసి నాదుమట్టిదరికై యేచెంచెనో, వాటలో
గిటఁ గుంద్జోరఁబాటినట్లగద, యీ కేరింతలన్ నాదుమనం
దటనాకొట్టుట, వాని నొక్క సగిఁ గ్రిందన్ ద్రింగెదన్ జూడుఁడీ॥

తే॥ గీ॥ అనుచుఁ బెల్లుగ నార్చి కిన్కనుగడంచి
దయ్యముల బూతముల ప్రోగు వట్టుమొగిను
బీతునిం పెడకేకలు వెట్టుచుండి
తనవెనుక వచ్చుచుండ బేతాళుఁడంత॥ 103

సీ॥ కుఱుచనై యెఱ్ఱనై కురులు గాలికిజోగి
వెఱఁగూర్చు మొగమున వ్రేఁగుచుండ
ముజ్జగంబుల నేర్చు మొయిలు నాఁ గన్నులు
విరబాఱుఁ గాఱు చిచ్చెల్ల విరజినంట
మలమలలాడు నిప్పులకంటి వేడి యూర్పు
గనుదోయి మంటలు గ్రమ్ముచుండ
ప్రేగుల నరములఁ బెనఁగి గ్రుచ్చఁగఁ బట్టె
పునుకదండలు బోరఁ బ్రోగువడఁగ

తే॥ గీ॥ నచ్చటచ్చట నిలఁబడి యానిసట్టి
నెత్రుబొట్టులు చిమ్మున నెలకొనంగ
వేల్పురాచురులను బోలు పెద్దకోఱ
లొప్ప రోసంబు రెట్టిగా నుప్పతిల్ల॥ 104

ఆ॥ వె॥ వాడిగలిగి జముని పామునకీడగు
వాలు గేలఁదాల్చి చాలఁ గదిసి
దోఁచు మొయిలు నాదమతోఁ గూడి మార్మ్రోఁత
వెట్టి ధాకఁ జేకవేసికొనుచు॥ 105

తే॥ గీ॥ గట్టిగా నెల్ల మోదినఁ గాలినాడు
క్రిందిజగమును వడఁకించు రీతినచ్చు
పోకుజోదని గాంచి బల [illegible]
లోకమొగిఁదాల్చి రాయులయుక్కడంగ॥ 106

క॥ నిగిడెను వగతురతలలను
చెగ్రవేయుటయందు నాటి తేజీనతనవా
లుఁగొనుచు జేతాళుని కెదు
రుగ నట నడిఁ గొంతద వ్వరుగు చిట్టనియోఁ॥ 107

క॥ "ఓరీ! పాటకి నిలునిలు
మూర్తబడాయి సాగునె నామొర్రలఁ
ఈ రేంతఁ నెబ్రబుకుదు
రేరా, నీబొట్లమాల్రి వేయు కునిమ్ము"॥ 108

క॥ అనపుడు జేతాళుఁడు [illegible]
ట్టిన కాఁకంగనులను గీడె కొట్టను సన్నాల్
గను వారికి జంకును బీ
తును బుట్టింపంగ నతని తోఁ బ్బట్టులను॥ 109

చ॥ "ఎవఁడవు పుస్తివు, నా కెదిరి యిట్టులఁబ్రబే లెదు జంకులేక, నా
ము విడిదిమట్టి లేడి పెనుదువ్విగపీఁ జొరఁబాఱినట్లు చే
రి వితగ నార్వ్యఁజొత్తు, బళి రే! విసదాలుపు కప్పుమిగ్రింగున
ట్లు వడిగ నిన్ను మ్రింగెద నేటుల్ బ్రజతెంచినఁ బోవనిత్తునే!॥ 110

ఉ॥ నాబసఁజేరి బంధుగులు నమ్మిన లెంకలు నేస్తులైన నా
యీబడవాలులందఱను నీకలంబులె చెండి పైగ నా

పైఁబడఁజొచ్చితే,బళిర ? పాయు మసుల్లను తెప్పపాటులోఁ
సిబరి ? నిన్ను నిన్నునుప నెంచెడువారినిగూడఁ దున్మెదన్॥ 111

క॥ నొట్టను గన్నుండిన యా
జట్టరి వేగన్నులున్న దేవర రానీ
ఒట్టు, నినువిడువఁ, గొట్టను,
బట్టి చిదిమి పేర్వుగములఁ బైఁదాల్తుఁజుమీ"॥ 112

మ॥ అనుచున్ మిన్ బగులంగ నార్చుచును వా లందందులం ద్రిప్పుచున్
గినుకన్ బైఁబడవచ్చు దయ్యఁపుదొరన్ గ్రేగంటిచూపెఁ గాంచి తాఁ,
డను,"నేనేడను, నీవదేడను గిఱ్ఱడించుటెపుడున్,బళే !
కనుగొంటేసను బీతుమానిసివలెన్,గాదట్లుపో పిట్టడ" 113

చ॥ అనవుడు దాని పైఁ గినుక నాతఁడు నేజ నొకండు వేయఁ దు
త్తునియలుగాఁగ దాని నడిత్రోవనె రాయఁడు సేసె,నంత మూఁ
కు నొకఁడు పీఁకి పోకుదొర కొట్టుటయున్ బువిదాల్చి దానిఁ ద్రే
టునఁబడకుండఁ దాటుచుఁ దటుక్కున నాతని కేలు దున్మెదున్॥

క॥ దానంగుందుచు రెండవ కేసూనియు వ్రాల్చు దాని కెలనఁబడుపుడున్
తానానాసోకుడు దొరఁబడి పోనడచెనురాజు,పాఱిపోయెనతండున్

తే॥ గీ॥ అట్టిమెడఁ బట్టువిడకయున్నట్టి గాధి
కొమరుఁ డలుకఁ దిరిశంకుని కొమరుఁబట్టి
నొవ్వఁజేయఁగ నెంచి విన్నునుడి వేరి
మొయిలు పెద్దల జడిపించుపుటయు నంత॥ 116

సీ॥ కటికచీఁకటినింపి గాటంబుగా మింట
విరబాఱు మబ్బుల తరతరములు
మఱుపను చీఁకటి మడియించు తెల్వినా
గ్రాలు మించులవాళ్ల కరకరములు
ఉసులులగుండియ లూడునట్లు గమోఁగు
నుఱుముల మొత్తాల పిఱుపిఱుములు

పుడమిఁ గ్రుంగఁగఁ జేయుసడిఁ బ్రోగుగాఁబడి
తెఱుఁగని వడగండ్లు యుఱుమఱుములు

తే॥ గీ॥ గాఁగ నంతట సిటిచే వేగముంచి
యేడుసంద్రంబు లొక్కటై యొసఁగననఁగ
జగములనునేర్పు తుదినాఁగఁ బెగడఁజేసి
వాన గుఱియంగజొచ్చె నప్పట్టునందు॥ 117

సీ॥ పెనుగాలిచేఁ జెట్లు వ్రేళ్లతోఁ డుతఁ బెల్ల
గిలఁబడ్డచప్పు డొక్కెడఁ జెలంగ
కొండలోయలనుండి కొండుబాఱుమెకాల
గీపెట్టుమోఁత యొక్కెడఁ జెలంగ
వలిమిఱిఁ జెట్లవెంబడివాలుపుల్గుల
బెసిదఁపుఁగూఁత లొక్కెడఁ జెలంగ
ఊళ్లలోఁగోనఁబాఱు నేళ్లగట్లిఱుచు
వడిఁబడ్డయులికు డొక్కెడఁ జెలంగ॥

తే॥ గీ॥ "యిట్లు జడివాన గుఱియుట యేటికొక్క
బమ్మగుర్లను పనఁటులు వగుల" ననుచు
నడలు చేర్పడి చెంచుబోయల తుటుముల
వెడలుచున్నట్టిమ్రోఁగు డొక్కెడఁ జెలంగ॥ 118

ఉ॥ అత్తఱి తేఁడు వానను గుసంజక కోరిచి తేజు బీరమున్
సత్తెము పాడి సాయమయి సత్తువ నెమ్మది హెచ్చఁజేయఁగా
నుత్తలపాటుమాని యెద సూకువతోఁ బులిఁతోలుదాలుపున్
సత్తిమిటారిపెన్మిటిసి జక్కరవిల్తునిగొంగ నెన్నుచున్॥ 119

క॥ పెనుజడిఁ దడిసి వడఁకుఁ జెలి
యను గందున్ జోగికొమరు నరసి వగచి కూ
ర్మిని వారిపైని మఱుగిడు
కొని యూఱడిలంగఁబల్కు కూర్చుండుతఱిన్॥ 120

ఆ॥ వె గాథకొంపుకు తేనికడిమికిఁ దాలిమి
కేదను వెఱఁగుఁజెంది యెలమినొంది
"ఔర! యీతఁ డెంతబీరంపునుస్సిఁడు
వీనిబోలువారు పెఱఁగలరె?। 121

క॥ వెనుదగిలి యేను దక్కిఁ జ
నోనరించెడివెతల నొప్పినొందఁజాలం, జే
ను నరుంధతి చెలువునితోఁ
నబెఁగితి వితగాను బిసబీర నాలుఁగనిః ॥ 122

ఉ॥ వేలుపురాయఁడుః దబిసి పెద్దలు విప్రగనుల్ గెలాంరలుః
గ్రాలిన మేటిరచ్చ వితగా నటునేల బడాయిఁగొల్లతిః
ఈలిగి చాలనాళ్ళగఁ గయించిన నాహితబంబు పోకరుః
వేళరుదెంచుచుంట గడివేదురు నెత్తి, సఁకేమినేయుదుః ॥ 123

చ॥ అసముదొలంగుఁ, బెగ్గడనయుంతయు లంతులపాలికేగఁగః
పసయనసున్న యహా, నోరఁగుపాట్లుకుంగనగుఁ, గొప్పఁబున్నెముల్
బసదనమిల్లెకూను, సరివారలటన్వ గుకంరజెవచ్చుఁ, బెం
పెసఁగెడిరచ్చ డంబముల నెవ్వఁడుగొల్లను వానికే బుధిః ॥ 124

తే॥ గీ॥ సత్తె, మిఁకఁ బ్రోగ్గుకాలఁపుఁడ్డి గెలుపొందు
బదియునాల్గుజగాల గొప్పయునమొదవ
నోటమే నాది" యని పుయిలోటపొంది
తనకుఁదా నొచ్చికొనుచుండెఁ దబిసి యంత॥ 125

సీ॥ కొంకొక్కరోకోయంచు కోళ్ళుగూయఁగసాగ
చొక్కంపుజిగి వేగుఁజుక్కవాడమొ
పులుఁగులదొరయన్న వెలుఁగు గన్పడఁజొచ్చె
గటిదాల్పుకూఁత లొక్కటఁ జెలంగ
గడియిర్లు గొందులఁబడి డాఁగఁగాఁజొచ్చె
ముత్తెంపునిగ్గు దూర్పుదెస దోఁచె

నెట్టఁగంబొడెనా నెసఁగె నాకసనుంత
తళతళనిమ్ము సంగ్రామలఁజూపె
తే॥ గీ॥ తొగలచెలువులు జోగినిస్సురఁగడంగె
తమ్మికొలఁకులు వెల్వె సంతసిలఁజొచ్చె
తేఁటులు విరికంచములఁజల్లిదినఁగసాగె
ప్రొద్దుపొడిచెను బజతెల్లఁ బొంగుచుండ॥ 126
చ॥ తొలిదెస మిన్ను మాణిక్యము తోఁచుటయుఁ బువిదాలు పచ్చటన్
దొలఁగి మహోత్క బన్గొలను తోఁపనె గన్గొని వారిఁ జేర్చి సం
దెలఁదగు కర్జములఁ సలిపి నేకువతోడుత బీతునింపు బల్
గొలఁకులు గానఁగం గఁదచి కొంకక కానము తోఁపున త్తఱిన్॥ 127
ఆ॥ వె॥ గాఢపట్టి యుగ్గఁ గప్పు తెల్లపు వేల్పు
పేర్మిఁ బిల్చి "వేల్పు పెద్దవీవు
నీరు గొంగకంటి పేరున మముఁగాల్చి
నట్టిపీకు నుసుఱులనఁగ నెంత! 128
క॥ ఇటువిను త్రిశంకుకొడుకగు
నిటువరి తొల్లి వలను నద్దరిగి యుడపిసం
తట నొక్క మాయ నుర్టల
తుటుములచే ముంచి పాఁసి దూఁగించవలెన్"॥ 129
చ॥ అనుటయు దాని కీయకొన్న యుంటని వేలుపు చెట్ల నెండి గా
లిని నొఱపించఁగాఁబడిన లేటల రాపిడనంకఁ బుట్టి కి్రిం
దనుబడి యొండి సొట్లవలె దాకొను చెత్తలపొత్తులందుగా
ప్పను చనుబాలఁ బెంచఁబడి యాతఁడు మెల్లనఁ బ్రాక నేర్చుచున్॥ 130
తే॥ గీ॥ ఒయ్యనొయ్యనఁ గొమ్మల నూఁతఁ జేసి
తప్పటడుగులనిడుచుఁ జెంతల మెలంగు
గడి మొకాలను చెలికాండ్ర గలసియాడఁ
దొడఁగి పదఁపడి పెరిగి గంతులిడ నేర్చి॥ 131

తే॥ గీ॥ కోఁతికొమ్మచ్చియాటలకు గడదేఱి
కోనద్రిమ్మరితనమునఁ గొంటెయుంచు
ఫుల్గులను పాఱుకుపుర్వుల పొడిచితినుచుఁ
గాఁకచేఁ గండ్లమంటలు గ్రాగుచుండ॥ 132

క॥ తేనెలత్రాగుడి సొంపై
మేని మఱచి ఱేఁడుమసలుమేరకు నడ్డం
బై నిలిచినఁ బలునాల్కల
వాని చెడుఁగు చెయిదములకు వంతూఱుచు వెసన్॥ 133

చ॥ "ఎరగలి పేర్చి నల్దెసల నేర్చుచున్నది, పైఁగ దానికిన్
కరువలి సాయమయ్యె, బ్రతుకన్ దెరవెద్దియొ గానరాదె బి
త్తరి? యిఁకనేమిసేయుదును, తప్పునె! వేలుపుపెద్దహాఱుతయె
త్తరి జడదారియప్పుడుగుఁ, దప్పక కాశికిఁబోవు టొప్పగున్॥ 134

మ॥ మనకుం దీనను జావుమూడు,,నని "కొమ్మా? లేదు జంకింతయున్
మనతోవచ్చిన జోగిపట్టిఁ బ్రదికింపన్ బోడికీయంగ నె
ప్పినడబ్బియక తర్లిపోక కొఱకున్ బెగ్గిల్లుచున్నానుగా
వున నేనెక్కడ నగ్గివేల్పునకు మున్ బోనంబునై పోయెదన్॥ 135

తే॥ గీ॥ అట్లయిన నాదు నంజుడే నారగించి
జంటమోముల జేవర సంతసిల్లి
మిమ్ము మన్పు,,ననుచు నెద మిత్తిమిత్తి
నెన్ను చగ్గికి ఱేఁ డెదురేగ దొడఁగె 136

ఉ॥ ఇట్లను చేగు పెన్మిటి కయింగయిఁ జేరిచి పట్టి దిట్టమై
యట్లనఁజెల్లునే యొడయఁడా? నిను నెప్పుడుఁ బాసియుండలే
దెట్ల యుసుర్లు నిల్పఁగలనింకటుగాఁవున నేనముందుజో
త్తెట్లుగ నప్పుడీయుఁ దమరందఱునిల్వుఁడు రెంట మేలగున్॥ 137

మ॥ ఇదిగా కొక్కట్టి విన్మ, చేడెకు మగండేచుమ్మును ర్లట్టిఁజే
తుడినొందన్ జెలిగూడఁ జచ్చినటు లెంతుర్గాదె! నీలేని నా

బ్రదుకింకేటికిఁ, గాన నగ్గిఁబడిపోవఁగ నున్న నాకానతి
మ్మెదురుంబల్కకు, మింత కొద్దిచనవీ నేనోఁచనే దేవరా!" 138

చ॥ అనవుడు నేలతేఁడు చెలి యాడినదంతయు నాలకించలే
క నొకటఁ గేళులం జెవులు గ్రిన్నన మూసియు "నక్కటక్క టి
ట్లనుటకుఁ దెంపుసేఁత దగునా? ననుఁ గుందఁగఁ జేయఁ బాడియే"
యని కనులందు నీరొలుక నట్టె మొగంబును వంచుకొంటయున్

మ॥ కని కేళు ల్మొగడించి చంద్రమతి నీకం జెంది "యో యేలికా!
కనుమా యద్దెసఁ గాఱుచిచ్చులమె, నింకన్ జాగు కావించినన్
మనమాటావలనుంచి జోగికొడుకున్ దక్కించి కాపాడలే
మనువున్ వీడకు, నేన యగ్గిఁజొర నయ్యా! యానతీవే వెసన్॥

క॥ ఇతనిన్ బ్రదికించుట మన
జతకు మొదటిచేఁత, చెడ దసం బటులైనన్
చతికిలఁబడి కుందకుఁ, డా
నతి నిడుఁడీ యగ్గివేల్పునకు నన్నియన్" 141

క॥ అని పలుమఱు వేఁడెడి చా
నను మరలింపంగలేక నానన్ దనమో
మును వంచి వగచుచుండు మ
గని మిన్నకయుంట సెలవుగాఁగొని కడఁకన్॥

చ॥ మగనికిఁ జుట్టుగాఁ దిరిగి మాటికిమాటికిఁ గేల్మోడ్చుచున్
సెగ కెదురెక్కిపోవు నెడఁ జేతులఁ గొంగునుబట్టి లాగుచున్
వగగొని "నీదువెంబడినె వచ్చెద నే" నని యేడ్చు నేర్పుమో
ముగల కొమారుఁ డాఱడిల మూపునఁ దట్టుచుఁ గౌఁగలించుచున్

క॥ "అన్నా! నీనాయనయఁట నున్నాఁడో తండ్రి! యతని యొద్ద నిలువుమీ
క్రన్నన నంటని వేలుపు నెన్ని యతనికనికరాన నింతన్ వత్తున్"

కం॥ అని తనకొడుకు కూఱడిలం
గను బ్రేముడితోడ నిలిపి కట్టినవల్వం

తను సవరించియు మగని నె
దనునిలిపియు వేల్పు మొగముఁదలఁచి యెఱఁగుచుఁ 145

సీ॥ జతమోముల దానీఁడ! సతనాల్కలు గలాఁడ!
దిగనాడ కన్నింటఁ దినెడువాఁడ!
కప్పుతేరువుజాడ! కఱకంరుకఱ్ఱోఁడ!
తిగరూపువాఁడ! గాలి గడి తోఁడ!
మొదటిగొందియపీడ! ముట్టఁగూడనిఱేఁడ!
అయిదురూపులతోఁడ నలరువాఁడ
నీటఁబుట్టినవాఁడ! నివురుగప్పు దనీఁడ!
తగరునెక్కెడివాఁడ పొగగలాఁడ!
వెల్గు నీమొగమునఁగాదె వేల్పులెల్ల
కైకొనుదు, రెల్లరిడునది గాన నాకు
నేన నీకారగింపుగా నేగితి, నను
నెలమి మన్నించి నాకోర్కెఁ లీయుమయ్య! 146

సీ॥ ఎల్లప్డు నామగండే వేలుపని యెద
నమ్మినగరిత నే నగుదునేని
అరయ హరిశ్చంద్రుఁడనుఱేఁడు సత్తెంబు
దప్పనియేలికై యొప్పునేని
ముందుగా నీజోగిబుడుతకుఁ జల్లని
వాఁడవై మెలగంగవలయుఁజుమ్ము
పిమ్మట నప్పులఁజిమ్మ సత్తెమునిల్ప
మగనిని బుడుతని మనుపవలయు”
ననుచు నెఱ్ఱనితామరయడవియందు
చొరఁబడెడి యంచనాఁగను జొరవ తెగువ
దిటము లొక్కట మేనొంది తెఱవయయ్యొ
ననఁగమంటలఁ జొరఁబాఱె నతివ మిన్న॥ 147

తే॥ అటులఁ జొరఁబడి మోదుగయడవినడిమి
రాచిలుకపిల్లనాఁగ నెఱ్ఱనగు సంజె
కాయననునొప్పు చందురేకయన నొప్పి
చంద్రమతిగ్రాలె వెఱఁ గందళొంద నపుడు॥ 148
తే॥ ఆమెయిల్లాలితనమున కలరి వేల్పు
దొరమొదలు తెఱగంటు లబ్బురమునొంది
కనికరంబను తేనెలఁ గార్చుచున్న
పూలవానగురిసి రవ్వేళ నంత॥ 149
తే॥ మంటలెల్లను రేఁగుటమానినిలువ
వేఁడియంతయుఁ జల్లనై వెలయుచుండ
పొగలు చదలంతఁబ్రాఁక విన్నుబట్టు విసరు
తలఁగఁ గార్చిచ్చుపోడిమి తగ్గిపోయె॥ 150
క॥ ఆరహిఁగ నడవియింగల
మూరకపో మేని తేట యుడుగకయుండన్
సౌరునఁ జెక్కు చెమర్పక
కూరిమిఁ జెలునగవుదోఁపఁ గొమ్మ దిటవుతోన్॥ 151
క॥ మునుపటికంటెం దేజన।మునుకొనియె తెంచికొడుకుముద్దాడుచుఁదా
పెనిమిటికిఁగేల్మోడ్చిన। ననబోఁడినిగాంచిఱేఁడునర్మిలితోడన్॥
కం॥ "ఓచెలి ! నీగరితతనము
త్రోచె నడవిచిచ్చుబారిఁ, దొడరెను లగ్గుల్
నీచేఁ గీరితి జగముల
రాచకొలంబునకు నొదవెఁ, గ్రాలుదు నేనున్ 152
కం॥ నాకుఁ జెడునసమువోవఁగ
సాకితి వీజోగికొమరుఁ జానరో ! యిఁకనే
నీకొమరుఁబ్రాపుచేఁ జొర
దేక నిజమునేలి యప్పుదీర్పఁ గలుగుదున్" 154

వ॥ అని చల్లనై తేనియలొలుకుపలుకుల నన్నేల తేఁడు తన ప్రోయాలిం బొగడుచుండె, నంత దానికై బిట్టువగచుచుండు విశ్వామిత్రుండు మిక్కుటంబగు నక్కజంబొందిముజ్జగంబులం బొలియించు దఱిఁబుట్టు సిరుచూలుంబలె మండు నయ్యోరగలిచే ప్రమగ్గింపంబడక యగ్గరితలమిన్న మగండును దానును బొల్లింటియట్లులఁ గడు సంతసంబునఁ గొఁసుకు ముద్దాడుచు జోగిచూఁలు నిమురుచు నెక్కుడు బెడంగున నున్నయది. ఔరా! యని మఱియు, 155

కం॥ ఈయుమ పెనుమంటలఁబడి। పాయదెయించుకయునన్నె, (బాపురె! యబ్రం!
బేయెడనిట్టివివింతలు। నాయెఱిఁగినయంతలోఁగనన్ విన లేదే॥

కం॥ నాతబముకంటెమిక్కిలి। మైతోఁచుచునుండెదీనియాలుడినికరం
బాతోఁగ చెలితళుక్కులుగా। వేతోయ్యలి మేల్గొనాలు వెతలయిదులకున్

తే॥ కానఁ బ్రొత్తడితనమునకంటెఁ జెలికి
హెచ్చుబత మొండుగన్నడ దెచటనైన
దాసిఁబూనినచేడె కద్దానవైన
జూక లేదంట కీమెయె సాకిరిగద 158

క॥ ఇఁక నెవ్వడున్న నీయే
లికఁ బొంకరిఁగాగఁ జెతు లేదు వెరవ్ర,నా
చికమక లీమగనాలి యు
ఊక చిటుకను దెప్రించు, నెల్లుపాప్రికుదునొక్కొ"॥ 159

మ॥ అనుచుం గుందుచుఁ గొంతసేపునకుఁదా నాసత్త్రిమైలేచి కా
ననిహూపొప్పఁగ గాధిపట్టి వడిగా నక్షత్రకుం జేరి వె
న్నున జూకొట్టుచు "నాదుకొల్వరుల నిన్నున్ మిన్నగా నెంచితిన్
విను నాపల్కిదె వీని బొంకరిగఁ గావింపంగఁ గా రిద్దెచూ॥ 160

శా॥ నీకుంగల్గిన మోసపుందిటము పోనీకుండ నెల్లేని నీ
వీకల్కిం దనపెన్మిటిన్ (గొలుచు ప్రేరిల్లాలి నీతేనితో

పీకం బాసి మెలంగునట్లుగను గావింపఁ వలెన్. దానిచే
నాకర్జంబగు" నంచుఁ జెప్పిచనెఁ గానన్ రాక, యాపిమ్మటన్॥ 161
క॥ లలిఁజంద్రమతిః గన్గొని। పలికెన్ నక్షత్రకుండు "పడఁతీ యెన్నన్
వలనగునే సీయీాలువు। వలనల్లాకు వేయిమోాములయ్యాకు నైనన్
క॥ ముప్వేల్పులయిల్లాండ్రున్। దప్పులఁ బేర్గొన్న జడలదాల్పుగరితలున్
నప్పులఁగావ్కొమ్మా! మవ్వపుని కాలిగోరు మాత్రము లెతలఁపన్
ఉ॥ ఈతఁడు తొల్లిపుట్టువున నెట్టితబంబులు సేసి కొల్చెనో
బూతపుతేని, నెన్ని చెఱువుల్ కొలకుల్ వెలయింపఁ జేసెనో
చేఁతల నెన్ని పున్నములు సేసెనో, నోముల నెన్ని నోఁచెనో
ఈతఁడి నిన్ను నాలిఁగ గడిఁ పఁగఁగల్గిన మేలు సేకుతన్॥ 164
క॥ అళుకిడు నెరగలి పెనుమం
టలఁబడి చాకుండఁ జేసి నన్ను మనుపుటన్
గలిగె నుసు తేడినపున్నెము
కలికిరో! సియప్పఁదీర్పఁగలనే, యయినన్ 165
తే॥ తిరిగి నాచేత నైనంత తెగువఁ జేసి
మాఱుమేల్నికుఁ జేయ నెమ్మదికిఁ దోఁచె
గాన నామాటఁ బెడచెవి నూనకీవు
వినుముపూఁబోఁడిమిన్న! నావిన్నపంబు 166
ఉ॥ ఏ నల గాధిపట్టికడ కేగి కడుం బ్రతిమాలి నేర్పుమై
వానిమెడందఁద్రిప్పి యొడఁబాటొనరించియు నీదునేల నె
ల్లనియు నీకొమారునకు నీయఁగఁ జేసెద, తేనితోఁ జనన్
మానెదవేని యూరకిటు నాతిరో! త్రిమ్మరనేల పీనితో 167
శా॥ నీనిం బాసుకయున్నచో నడవులం బెక్కాళ్ళఁ గ స్తింబడం
గానా, నానుడినాలకించి బ్రతుకంగాఁజూడు నీపట్టితో
నీ నేలేలుము, కానయగ్గినిపుడి ట్లుంకించినట్లార్పఁగా
నానెకొమ్మరో! జోగికిన్నానగు మెండగ్గిన్, నన్ నమ్ముమీ 268

తే॥ గాధిపట్టికి రేఁగు కాఁకయనఁ దుదిని
దెగడిజగములఁగాల్చుమిత్తియును నగ్గి
కంటితిగకను మంటయుంగాదె? దాని
కడలెదరు ఱెప్పలనువాల్పక తెఱగంట్లు 169

క॥ అదిగాకవినుము నేఁటికిఁ బదియేనై పోయె గడువుపల్కిననాఁడుల్
ఇదివరకొక పైసయుఁ జేరదె, యెట్టులనింకముందు రాయఁడు తెచ్చున్

చ॥ కదిసియు గాధిపట్టి పయికంబును దెమ్మసి కాఁకఁజూపినన్
మదిసెడి బొంకుటో నినుఁ గొమారుని నమ్ముటొ కాక చేయఁగా
నెదిగనరాదె, నానుడువులెల్లను నిక్కము, వీని నిప్పుడే
వదలిన రాయఁడౌ కొడుకువద్ద సుకంబుననుందు చానరో !"॥ 171

చ॥ అనియను జోగిపట్టినుడు లమ్ములపోట్లుగ వీనులందుఁ బా
ఱినఁ గడురోసి చంద్రమతి రెక్కొన నమ్మికనెన్ను చిట్లనున్
పెనిమిటి యీడనాడఁ జెలి పేర్మిసుకంబుల కాటపట్టు, వా
నినివిడి పొందులగ్గులవి నిక్కపుటెగ్గులు బోటిసంతుకున్॥ 172

ఉ॥ ఇచ్చలునింపుపెన్మిటిని నెవ్వతెపాయునొ దాని కెప్పుడున్
గ్రిచ్చులుచిచ్చు లోరెములు కారము లూరులుబారు లెల్లచో
ముచ్చెలులొచ్చు లూతములు బూతము లంగులుగొంగలన్నియున్
అచ్చములెల్లఁబొచ్చెములె యంచలు కొంచలుతప్పు లుక్కలౌ 173

క॥ జడదారికొడుక ! పెనిమిటి
నెడఁబాసినదానిమనికి యెడనెలగలరే
వడువునఁ దమ్ముల మొత్తము
లెడలినకొలననఁగఁ దాల్చు నీబరితనమున్ 174

తే॥ అడవిఁగాసిన వెన్నెలలట్లుగావె
పగలువేసిన దివిటీల వలెనుగావె
పాడిలేనట్టియేల్బడి పగిదిఁగావె
మగఁడులేనట్టి సుకములు మగువలకును 175

చ॥ పెనిమిటితోడికాఁటియలు వేలుపుఁబోలి సుకాలు, వానిఁబా
సినసుకముల్ తుదిన్ జమునిచేనగు బిద్దెలకంటె మెండు, గా
ఫున జడదారిపిన్న! సనుఁబ్రోచెడివాఁడు మగండు వేల్పు, వీ
నిని నెడఁబాయనేరఁ, జననే యిటు కూడనిసుద్దు లాడఁగన్ 176

ఆ॥ గాధిపట్టికినుక గలుగునగ్గినివార్ప
వానయానను మిత్తిపగతుకూర్మి
వానిటక్కుకడిశెపైఁ దేల్చునానయై
వేఁడికంటినెనరు వెలయు మాకు 177

క॥ వెడవిల్తునిగడి దేర్చిన
విడిముడిదొరనేస్తి కాచువేల్పులియుండన్
జడదాలుపుబిడ్డఁడ! మా
కిడుములు పండుగలు, కాన లెక్కడు మేదల్ 178

ఆ॥ ఇదియుఁగాక వేల్పుశేలికకంటెను దిట్టనాదుమగఁడు, తెలియు, వాని
బీరమెఱుఁగ లేక వితగాను వదరులు పల్కదేల వెఱ్ఱిబమ్మసారి

ఉ॥ నీవును నీదునోజ్జయును సిల్వుగనుల్ గలవారు మెచ్చఁగా
చేవయు సత్తెముం దిటముఁ జేడ్పడకుండఁగ మంచికీరితిన్
కావుమునాఁగఁబోరిచుచు జగంబును నామగఁడేలుఁ గ్రిమ్మరున్ ”
నావుడు నిక్కమంచు వినునాతుక మ్రోఁత సెలంగ నెల్లెడన్ 180

ఉ॥ అంతను రాయఁ“డింక నిట నాఁగఁగ రా దొక యామ డేగినన్
గాంతుము పుక్కడాల్పునకుఁ గాఁపురమై కొలలన్ని యేర్చు నే
తెంతయుఁ గ్రాలఁ బున్నములకిక్కయి లగ్గులునింపు కాశినా
నంతట వన్నెకెక్కి యసమందిన ప్రోలిని, దానిఁ జేరినన్ 181

ఆ॥ తబిసియప్పుఁదీర్పఁ దగినవెరవునొండు
గాంచవచ్చు” ననుచుఁ గదలి త్రేఁడు
పడఁతి కొడుకు జోగిపట్టులతోఁగూడి
తొరితముగను నడచు చరిగి యెదుట 182

సీ॥ గడికోలల్ దననిటఁ గడిగి వానిని రొంపి
గాఁదాల్చినట్టి వాఁక చెలి గ్రాల
నల్లని చెలిఁగూడి తెల్లనిమై వేల్పు
దొరసంతుఁ ళోడఁ గాఁపురము సేయ
తోలుదాలుపుతలఁ గ్రొలు క్రొన్నెలవెన్నె
లలచేత వెంగుఁ వాఁడలు సెలంగ
బింకపు మాఘవ్రతల వెలయు తామరపూవు
తావి దుమారమంతటను బర్వ
వెలయుప్రోలులలోఁడు సొంపులకుఁగూడు
మిన్నుఁగలకునట్టు వెనకయ్య యునికిపట్టు
నెవరుఁ బెంచెడిదాది పున్నెములప్రోది
కాశియనువీడు రాయఁడు కనులఁగాంచె 183

వ॥ అనిన నగ్గౌతికొడుకు "కట మీఁదికత నెఱింగింపు" మనుటయు.

తరల॥ మొఱలుపూవులఁ బుట్టుతేనల ముత్తెముల్గొని వెన్నునిం
బయలులోపలఁ గొల్చుచుండెడి బత్తిదాల్చిన దిట్టఁడా!
చెయువులం బెరవారికస్తులఁ జిమ్మ జూచెడి మానిసీ!
మొయిని బూసిన బూతి తేజున మీటు దోసపుఁజీకటీ! 135

మానిని. చూపఱు(ముత్తెము)మెచ్చెడి యెయిపొంపునుగల్గిన ప్రెగ్గడమి
న్నా! పలుగాకులఁ జిల్లరమూఁకల నమ్మని డెందపుఁదామరగు
న్నా! పోడిమాటల నెప్పుడుఁబల్కని నాడెపుఁగీరితిగల్గినయ
న్నా! పెరలం దనవారిఁగఁబ్రోచెడి నాయపునెమ్మిగలట్టిదొరా!

తోదకము.

కొంకక మేఘులఁ గూర్చెడివాఁడా! పొంకము బీరముఁ బూనిన దిట్టా!
బొంకులుపల్కని పోటరిమిన్నా! జంకనలేని పసందుగలాఁడా!

గద్య ఇది శ్రీ...రాయవర...గౌరిరాజనామ ప్రణీతంబైన శుద్ధాంధ్ర
హరిశ్చంద్ర చరిత్రంబునం దృతీయాశ్వాసము.



శుద్ధాంధ్ర హరిశ్చంద్ర చరిత్రము.

చతుర్థాశ్వాసము.

క॥ సిరిపెనిమిటికిం గొలుచుటలో
నెరబత్తిగలట్టిదిట్ట! నేసువుఁగోట్లా!
పురుషుగల దిట్టరీ! నే
ర్పరిగుబురులమగండ! నీరాఘవ పెగ్గడా 1

వ॥ వినుమగ్గాడ్పు కొమరునియున్నకు మార్కండేయుండను
తబిసికన్నా కిట్లనియె.

తే॥ ఆ హరిశ్చంద్రుఁడనెడి రాయుండు కొంత
నడికిఁ గొడుకు నెలఁతజోగిపట్లతోడ
పేర్మిసంతసములు రెండు పెనగొనంగ
కాశియనుపీడుఁగని దానిఁ గడిసియున్న 3

మ॥ కలకంబాసిన పెక్కులల్గలిగి వీకంబూసి జానొందు త
మ్ములపైవ్రాలెడి తేంట్లజుమ్మలర నెప్డుం రెండుగట్లన్ విరు
ల్గలతీవెల్గదలంగ జక్కవలమూఁకల్బాళి నంచల్మొద
ల్బలునీర్పుల్గులుగ్రాలు గంగయను వాఁకం గూర్మిమైఁ గన్గొనెన్ 4

చ॥ కడలియనుంగుబోటి సెగకంటితలంగలవేల్పు నూర్పుకుఁబ్రాల్
బడిసినదండ మానిసులపాలిటి తెల్లనిగడ్డి నేలకొ
త్తడిచనుబంతిదోయి షయిఁదాల్చెడి ముత్తెపుఁబేరు దోసపుం
గడిబువిచూలునక్కుచురి గంగఁ గనుంగొని కేళ్ళుమోడ్చుచున్ 5

ఉ॥ "అమ్మరొ గంగ! నిన్నురక నాడినవారలు ముత్తిలచ్చిబే
రమ్మనుమానికొందురనఁ బ్రాఁపని సింగొనియూడువార లో

కన్నె న్నఁడి వేఁగుఁజుక్కవను గుఱిమ్మఱు టబ్బిరొ ? నాంచెలియలి జాడఁ
జిమ్మి దనంబుగా నను గుఱిచ్చిన దోసపు గొంపిదాయవా!" ॥ 6

మ॥ అని యంగంగొని యాడుచుం గొడుకు పోఁయాల్ తోఁగి రాపట్టుతోఁ
పెను వెయ్యంబును గుబ్బకబిత్తు లోకత్తు వెంపోవు సిరాడి చ
య్యన నేమాంబుగ సందెవాల్చి నిమాస బన్నోపు క్రొత్త వనిం
దిన నేద దోలఁగించఁగా నిసుకలిందుఁ గాల్చి నెఱ్ఱ వెంటనే॥ 7

క॥ అచ్చోఁటుఁ బాసి కాశిని జొచ్చు నెడలఁ దాసికలిమి యిండ్లు నుసత్తుల్
అచ్చపుఁగీరితిఁ బొగడఁగ నచ్చునటుల బిల్లి తేఁడ నంగఁ దోఁడంగన్ ॥ 8

క॥ "ఐదవనిమ్మా ! యిచ్చట
మైదాల్పులు సచ్చి రేపు మాలల యిననుఁ
ఐదుకోలల నోసరించిన
మైదరులైనను గడంగి మఱుగొంగలుగన్ ॥ 9

సీ॥ గట్టులపుట్టిఁ కీడ్పాటిపడఁగ నేఁడు
పిండుజూలు లెప్పుడుఁ విసరఁదొంగు
ఈగారుమేనుల నెసఁగు వేఁడి వెంగంగు
లెండ దట్టంబుగా నెప్పుడునింతు
విదనంపుసుడిపేర సాఁ మబ్బు లేవేళ
విరివిగాఁ బెఱ వాన గురియుచుండు
జగములెల్లను నీటుసరిమట్టమగునట్లు
కడలు లేఁడును నెప్పుఁ గలసిపాఱు
ఎల్లయుసుఖులు నేవేళ నిగిరిపోవు
అట్టి బెడిదంపుఁదుదివేళనైనఁగాని
సుంతయైనను దఱుగక జోక గాంచు
చెలియ! యిక్కాశి మిక్కుటిపోలుచుకతన॥ 10

క॥ ఓపడఁతి! కాశి యెల్లలఁ। గాఁపురమున్నట్టిమూలకై పరితోషా
నేపురుడు వేయిగంటియు। నేపగు నిటు నిపిలిబ్బి రేఁకటముత్తుల్॥ 11

తే॥ కడఁగి వలకడ డాకడఁ గత్తిపేరి
కోటపేరిటి రేవులు కొమరుమిగుల
తూరుపున మాసికిపుమగ్గుపేరి రేవు
పడమరను దుండిగుడిగాళ్లు వాసి నిచట॥ 12
సీ॥ కాశికాశియుఁగాశి నాఁగఁదగ సార్లు
ప్రొద్దున నెలేచి యొక్కైనఁ బొగడ వారి
వేటుపుట్టులదోరకొని వెతలసింపు
దోసములరాసులెల్ల నైనవ! తొలంగు॥ 13
తే॥ ఎహెమ్ము ప్రక్కకుఁ బడి యెట్టిఁడేని! కాశిఁ
ద్రెళ్ళఁ గుడిచెవి పైకిరాఁ ద్రిప్పి వాఁడు
జానుగున నూఁదుఁ బెంద్రోవఁ గాన వెన్న
దొంగసతపుట్టుపేరిమంతు తిగకంటి॥ 14
తే॥ ఇజ్జగంబులఁ బుస్సియుంబిఁడిచోటు
లన్నిఁటను గాశియేచుమ్ము మిన్నయనుచు
కబ్బములు పొలిచదువు లొక్కమొగిఁ దెల్పు
సందియము లేదు నిక్క మీచక్కి చెలియ॥ 15
తే॥ తమ్ముగట్టియు జేజేమొదలుగ వేల్పు
జోడు లీకాశి మైదుక్రోసులనె సతము
తిరుగుచుందురు, రద్దాస దీనిలోని
ప్రజలు దోసాలనోసులఁ బడరు వెలఁది॥ 16
ఉ॥ కాశికిఁబోదునంచనఁగఁ గల్గును జన్మము లెన్నొజన్మలం
జేసినపున్నె, మట్టులనె చెప్పుచు నింటను గాలుదీసి పై
వేసిన వాఁడు వేల్పుగుడి పిడఁడు, దానినిమెట్ట బుక్కదా
లైవ సతముండు, గంగ మునుకాడినవాఁ డల నిండువెల్గెసూ" 17
వ॥ అని కోటకత్తిపేరిటిపొల్లులకన్నాకగు వారణాశి యసం
బంతయుం దన ముద్దుగుమ్మతోఁ జూపుచుం జనిచనిముందట. 18

సీ॥ కలువల చెలిఱాళ్లగవనుల చేతను
పగడంపునలవర్లపఱపు చేత
కడుమిన్కులీను బంగరుగుళ్ల చేతను
మకరాలపనటుల జగుల చేత
తీరుగానెలయు ముత్తెముల ముగ్గుల చేత
పూరంబట్టు మేల్కట్ల డంబు చేత
తమ్మియనుంగు రాలందగిన గొడుగుల చేత
బసవనిజోడాల పసల చేత
కప్పురపుటారతుల పొగ క్రాలుచుండ
మానికపుదివ్వియలు వెల్గ మఱియు సంకు
డంబురము మొదలు లిప్రల డంబు చేతఁ
గ్రాలు ముక్కంటి గుడిఁగాంచి రాయఁ డపుడు॥ 19

వ॥ నిద్దంబగు నద్దేవళంబునుం గ్రాలు జగముసామిపేరి ముక్కంటి నచ్చంపుబత్తిగదురఁ గనుంగొని నేలపై మేనినంత వ్రాలిచి కేల్మోడ్చి తొలిచదువులఁ దెలుపంబడిన వలనున నిట్లని కొనియాడం దొడంగె. 20

ఉ॥ "నేలరదంబు ప్రొద్దు తొగ నెచ్చెలులు ల్గిగబండికల్లులై
గ్రాలఁగఁ బ్రాతమిన్కులు తిరంపుగుఱాలుగ బమ్మ తోలఁగా
దారిమిమొట్ట విల్ల విసదాలుపు నారిగ వెన్నుఁ డమ్ముగా
ప్రోలుల మూటి మాడిచిన పోటరి వేలుప! వేఁడిదాలుపా!॥ 21

చ॥ దరిగనరాని కాఁపురపుఁ దక్కడిసందిములోనఁ గస్తిచాల్
గరడులు పెంపు నెవ్వగను గాలినిసాయకునొందియూఁగున
ట్లోరిపిడిచేయఁగా మునుగనుండెడి మన్గడ యోడనిల్ప లం
గరుగద నీనెన ర్నడిమికన్గల వేలుప! వేఁడిదాలుపా!॥ 22

చ॥ నిను నత మేరుగొల్చెదరొ నిక్కము వారికి బిద్దె బీతు లే
దని కయివేడి నీదు నెన రబ్బిపుఁజల్లదనంబటంచు ని

చ్చను దలఁచున్న దంతనుఁజూ సోఁకిన త్తైయను నమహాపు సం
తునుగన బమ్మగాఁడనెనఁ దోఁచు నెవండిఁక వేఁడిదాలుపా!॥ 23

చ॥ ఎనగనరానిదోసము లవెంతగనల్మిన నిడుసరు జూ
కొనఁగలవున్నమబ్బుటను గొబ్బున జల్లకయున్నె ? క్రొత్తయే
టనుగల సిటిగాఁబుదదడంబగు నెసుగఁ దెచ్చి కల్పఁగా
కననగునే యొటన్ నడిమికగ్గలనేఁడ ! వేఁడిదాలుపా ! 24

చ॥ చెరిసగ మూఁపుమూపగుట సిగ్గగై యోర్వఁగలేక చాప్రకై
దొరవ విసంబు మెక్కితివొ చొప్పడుబత్తులఁజంపవచ్చు పో
టరియుసి దాసిఁగొంటి నౌ దిటంబుగఁజాలఁగ సరికుంటి నీ
దరయుగ నెద్దియో తెలుపు మట్టులఁజాలుద వేఁడిదాలుపా! 25

తే॥ ఈ యమిదుపద్యముల నెవ్వఁడేని చదువ
వ్రాయ వినఁ బుట్టుపుట్టులఁబట్టి కలఁచు
కొలలగమిలన్ని బూదియై పోలఁగు నిజము
దూదితిప్పలు సీస్సాలి నూదనున్న 26

క॥ నాయెడఁద తేఁటి నెప్పుడు నీయుపగుందమ్మినుగను నెలకొను తేనెన్
బాయకతాఁ గ్రుచుచుండఁగఁ జేయుమి దేవ్ర మొక్కుచుంటి జేజేమిన్నా!

క॥ నీమక్కువ రాయించను
నామనసనుతలఁపుకొలననుచుకొలఁకు నాఁ
దామర పూవులఁ దినసి
మ్మా, మాటికినిన్ను నెన్ని మనఁగఁగిసమ్మా" 28

మ॥ అనుచుం బ్రేమునిడెతోఁడ నెన్ని గుడిపై కాసత్తిరెట్టింపఁ జే
రి "నెగుళ్ళన్ బెడఁబాతు నింక, నెలదాఁరింగాంచితిన్, నాదుపు
ట్టు నిజం బింతటినుంచి మేలె తిగకంటింగాంచుటన్ జోగి గూ
ర్చినయిక్కట్లనుదూఁపలం బొడమఁజొచ్చెన్ మేస్పనా దీవియల్"

సీ॥ అని యాటఁబాసి మమెమ్మినల వాల్గల కొఱు
వెలుపటి పేరిటి వేల్పునన్ని

కూడునిండను చేఁజె వేఁడియు నానొవ్వై
తిరుగు నాఁప్పలకు బత్తినాను. మొక్క-
తోడరి బత్తులకుఁ బొందొవ సిచ్చెఁ గొల్లు
సిరినాలుపదెనిగొల్చి వాసుము పైపి
తగ నన్నిపనుల మొదళ్ళను సోహార్లు
నాను కారు మూలము వేళ్ళనకు మొక్క-
గవియుఁ బెదవలికియునఁ గంగదరిసి
నలువదియునాల్గు పేరులనలరు చేప
తెల్లగపి నాఁకన్నింటికొంగి "కాఁకఁ
బరఁగు వేళ్ళలఁ గంటి మొల్లింటినైతి"॥ 30

తే॥ అనుచు నొక్కెడ నలుకయుంతఁదీరి
కూరు మండిన రాయునిఁ జేరి కనుల
మంట లురలంగ మోనాలదంట్రనొన
వడుగు నక్షత్రకుం డిట్లు నాఁగఁ జొచ్చె॥ 31

మ॥ "ఒడయుండా! విను నేఁటి కొక్కటియొ రెండో నాఁడులే తక్కుగా
కడ తేరెన్ నెల, మొక్కపైసయుఁ గనంగా లేదు, కింత క
ప్పుడు తీర్చంగల నాఁడె నా తబిసియప్పున్, రేపుమాపంచిరుల్
గడువుల్ పెట్టుటకొప్పను, నను దుబాంకి నాఁటె నేఁబోయెదన్॥ 32

తే॥ జడలదాలుపు కడను జేఁబడిన మేరి
తప్పనడచిన నదానము ప్పుమనకు
జాగు విసముసనా ంతెసరకె పినవ
ఇంక నేమూరకుండుట యుల్లెసుమ్ము॥ 33

క॥ మిన్నక యిటునటు తిరుగుచు
నున్నాఁడవు కాని యప్పు నొగిఁ దీర్చెడి తో
వ న్నెమకవు, తగునే యిది?
నిన్నిఁకఁ బోనీక యిచట నిలఁ బెట్టుదునూ॥ 34

చం॥ పగుసముల్లాడి పెత్తనము వాయఁగ నల్గురిలోన రచ్చకున్
దరియఁగ నీడ్చినప్పుడు కదా వెరవారయుఁ దప్పదీర్పఁగన్
గరుసుదనంబుతోడఁ బలుకన్సులపాలయి నీదు వెంట ని
ట్లరిగిన నన్నుఁ జెట్టఁబని యొందరు నాడఁగఁ జేయఁ బాడియే॥ 35

మ॥ జడదారా ల్పెప్పుడు వచ్చునో యపుడు నీసంబైన రొక్కంబు నే
నిడకున్న న్ననుఁ గాంచి ... తనగ నీవేస్మోతి విప్ల ... కే
చెడుగా! ... బసి ... యాన్న నేనుఁ ... నుఁ, ద
క్కడియయ్యెంగద, యేమి సేయుదును, దొంగా! ... ముల్ల మ్మదున్॥

మ॥ బతము ... దబఁబులును భోనం గాన నీతోడ నే
నితగాఁ ద్రిమ్మరి, తం ... గాక విను, పై పెచ్చేమి సేకూరమిన్
సతనాల్కల్గలయాతని ... గను గోసంబున్న నాయొజ్జ ని
కతన న్నోమునునన్ను, ... జెడు పోక ... వె, నీకేమి తే॥ 37

తే॥ ఇప్పుడప్పుడనాఁడ సొమ్ములిచ్చెదనని
మోసమున నింతదవ్వు రాఁ జేసినావు
నొచ్చితిని నప్పుదీర్చక సుసుఁగుదేని
ఇంక నడుగైనఁ గదలంగనీను నిన్ను॥ 38

ఆ॥ ఇటుల వెతలనొంద నేటికి నీకు, నన్
నొవ్వఁ జేయనేల, యివ్వననిన
పోదు కాదె, లేనిపోని పోకేటికి
నొకట నీకు నాకు నొనరు మేలు 39

క॥ సొమ్మిచ్చెదవో, లేదని పొమ్మందువో, యేదొ యొక్క పోకడ పొమ్మా
దిమ్మదిరుగ బత్తెము లేకిమ్మాయి నీవెంట రాఁగ నేటికి నాకున్ 40

ఉ॥ రోసముఁ జూపి నీవలన రొక్కము గైకొనలేక జోగిచే
నీసడమొంద నాకు నిది యేటికిఁ, గావున నీకు నీవ యే
వేసము వేసియైన నను వేగిర మంపుము, లేకయున్న నీ
వాసి తొలంగఁ జేసి గరువంబునఁ బైకముఁ గొందు నింతలోన్ 41

తే॥ భాగుమీసమున్న సామెంత చక్కనయ్యె
నాకునీవల్ల జోగి కన్నాకుచేత
నెత్తినాఁడాఁగఁ జేసాఁకు నెగడఁగొంపు
పున్నెమున నేగ నోసంబు పొంగినుంచె 42

క॥ చిటికెఁ గమడిచ్చితిని, నీ
వెటులో మాయపుటెద్దు సేగకయున్నన్
కటికతనమునాని నను నం
గట తేరము వెట్టి పోకున్నఁగైకొని చనెదన్" 43

క॥ అని నుడువు, నగిపుత్రికొను
మునిపంకమును నుంగకుల్లగ నుచ్చుకొనునను ని
గ్గును జేతఁగానితనమును
పెనఁగొని కాంచంగ మిగుల బెగ్గిలు నెదంపోన్ 44

క॥ అరియు నోమరుఁడు గాక నా
తోలంగునై నఁ బైక నీడుక వహమిక్కా
జాలిగొని చెలిగగఁగొని
తూలి మొగమువంచి కందిదోరయుండుటయున్ 45

ఆ॥ కాంచి చందిమతియు గట్టికడిమిఁ బెర
వారిమొదల నెఱుఁగుపగ్గగలుగు
ప్రోడగాన మగనిఁ తోవరుఁ దగినట్లు
దిటముఁ జెప్పమదిని నిట్టులఁబలికె॥ 46

శా॥ "లావు నీరత్రి గాలిల సంద్రములె యెల్లెల్లగ నాసేల నీ
కవింబోచెడి దిట్ట కట్లనదమాండ్రకుం గుండు టొప్పారు నే
నొప్పు త్వేను లసుల్లకు న్వారున నెందు నెబవళ్ళట్లకాం
వే? వంత పల్లిఱపొంది కాఁపురవులు న్నే? యున్న దొందప్పునే॥ 47

క॥ ఎపుడెయ్యది కానగునో। యపుడదిదప్పింప నెవరికగునో తేఁడా!
ఇపుడొంపుకీడు రాఁగఁబి। దపదీనికి రెట్టిమేలుఁ దప్పక యగుఁ జూ॥ 48

క॥ తొలిపుట్టువునఁ జేసిన చేఁ
తలు మఱిపుట్టువున గుడుపుఁ దప్పవ నెడిప
ల్కులు నీ వెఱుఁగవె, వెంగలి
వలెఁ గుందక దిటవుఁ బూనవలదే చెపుమా॥ 49

క॥ జడదారి యప్పుడిట్లుఁగ
సిడిసినగమువు దప్పకుండ నెటులో సౌమ్యా
గడియించుటొప్పఁగను గాను
మొడయుఁడ! యిటు లూరకున్న నసువులుగలుగునే॥ 50

శా॥ శా మిమ్మొప్పిన మేర కొక్కఁగఁడె హెచ్చుజ్ఞాగు కావించినన్
మిమ్ముల్ నొప్పంకరిఁ జేయఁ జేఁగడియను స్మృక్కొన్న యాజోగప
న్నామ్మునెగ్గునఁ యస్మి మాయనము వోదే,యింత కేతేర నా
యమ్ముస్వీడెను(తేఁడటఁ)చూఁడగువా రయ్యో! మది న్గుందరే॥ 51

కం॥ పగపట్టినెగడుటొక్కటి
తగినయనపుఁబోక రెండు, తప్పని మోజల్
దెగడుట మూఁ, డివి రాకుం
డఁగ మసలిన నెల్లవేత లడంగుట కాదే॥ 52

సీ॥ ఈ తబిసిమిన్న బుడుత నిన్నిట్టు లప్పు
గిఱ్ఱుమని చిక్కఁబెట్టుట తిట్టి కొట్టి
పాలు దాఁ బ్రవించినట్టు, లీవడుగొనర్చు
చేఁతలకు నీసు కస్తిని జెందవలదు॥ 53

క॥ ఈతనియానతి మసలుట
చేతను నిజమాడుబతము చెల్లుటయును బే
రేతఱిఁగాంచుటయును మన
కై తనుయంతట నెవచ్చునవి యనుకొనుఁడీ॥ 54

తే॥ నిక్కవమువలుక నొక్కపున్నియము లాఁతి
వైన పలుపున్నెములుఁ దాఁ బ్రసునందుఁ ధూఁచ

నిజముగలిగినసిబ్బియె నేలనంటు
ననెడిపెద్దలమాటలు వినవొ రేఁడ 55

మ॥ పలుజన్నంబులు సేసిన న్నతము బువ్వల్వెట్ట సిరింబోఁ
గళులు న్బందిరు లెన్నొ యుంచినను దాఁగ న్బాపలం జెర్వులున్
చెఱువుల్ నాటించు వేఁడుగూర్చినను నిన్నీ! యిన్నియుం గూడియున్
గలనైన న్సరిగావవ న్విననము నొక్కంతైన నిక్కంబు గా॥ 56

సీ॥ ఎందొందఱ్పెద్దల్పున్న యేలికసేఁది
గట్టునై తాలేఁ డెదలేనట్టి పంద
పగిదిఁ బలుకట్టులనుఁ గొంది నోగిలి తుదకు
బాగురానగుతఁ జంకఁ బాడియగునె॥ 57

శా॥ కాన న్నిక్కువమైనమాట కొక యిక్కట్టబ్బనున్నదంగ న
ల్లేనిం బ్రోచి యసంబుపల్కుచెలి నూఁ దేగింపుగాపంపుమీ
వే నీ తేజనుబమ్మునోఁ, సటుంగావింతేని నీకబ్బుఁ బెఁ
గా నాసత్తివెలందిపట్టిపు గనంగా న్బఫుం జేయనే॥ 58

తే॥ విడిచిముడిఁగడించ వేఁగొండు నెరపు లేదు
కాన నెద డిటముగాని న స్గమునోన
నమ్మి నగముప్పుదీర్చు. పైననిగిలినది
రేపవెల్లుట నెల్లఁ దీర్చి మనవగును"॥ 59

క॥ అనవుడుఁ జంద్రమతిమాడులు
పోనుపగునమ్ములనుబోలెఁ బొడుచుటయును వం
తను గనుల నీరుగ్రమ్మఁగ
సను నాలినిగాంచి రాయఁ డలమటుతోడన్॥ 60

మ॥ "అకటా! యిట్టులఁ బల్కఁగా వినఁగఁ దప్పౌనాటలాడంగ లె
గ్గ? కటారైకొని గొంతుగోసినను మొండే యింతకంటె న్బతే
ఒక మేల్పొక్కత్తడివైన నీవె యిటు వానోనాడఁగా లాంతులా
ఇఁకమును దెగ్గలువల్కకుండుటలు వాయుం గట్టుకొన్నాతనిన్॥ 61

తే॥ అనగ రానట్టి పరుసములనెడి యగ్గి
సెకలు నాచెవిసోఁకులఁ జిటులఁజొనిపి
కుడిచికూర్చుండ లేక యోగోల! యురక
గొప్పదోసంబు నొడిగట్టుకోఁదలంతె 62

ఉ॥ నాయము నెంచఁగా మగలు నాతుల నెంతలు బాములబ్బినన్
పాయక ప్రోచుచుండుటలు పాడియగా కిటు బోట్లు నమ్రఁగా
నే యెడనైన నొప్పనగునే ? వినువారలు ముక్కుమీఁద వ్రేల్
వేయరె ? ఎన్నఁజెప్పఁగలవే యిటువంటివి చెడ్డమాటకల్ 63

తే॥ ఈడ నాడ లేమ తెలములు పొందంగఁ
గాని కాటియలకుఁ గాదుసుమ్ము
అట్టి చెలులనమ్మి చెట్టఁబట్టుట జగ
ములకు బరువు, వానిపోక మెఱుపు 64

ఆ॥ ఆలి నమ్మి బ్రదుకునట్టి యాతనికంటె
ఐదుకాలలఁ జేసినతఁడె మేలు
మేనిలోని సాము చాన. దాని నెయ్యము
టనఁగ నొడలి సగము నమ్మెకద ? 65

ఉ॥ మంచిగొ నాలఁ గ్రాలు చెలి మున్న సగాంచుట వేల్పు పేర్చిన్
మించునెటె యాలితోడివగు మేటివెతల్కన మీలజాడలే
ఇంచుక లేదు పెంపు మగలెల్లను నాలియొకర్తు లేనిచో
నంచను బెద్దవారినుడు లయ్యయొ ! క్రొత్తవె క్రొత్తవే చెలీ! 66

ను॥ పితరుల వేల్పులం దనుపఁ బేర్వఁడు చెయ్యుల మెప్పు దాచుగా
ది తగుకొలంపు టెప్పునకు దిద్దిన పొంది యసంబుఁ బెంచుదా
ది తెరలుకీడు దయ్యములఁ ద్రెంచఁగఁ జాలిన మంతరంపు బూ
ఁటి తలిరుబోఁడియే మగల తేరులఁ ద్రోలెడిజోడు చేసియా॥ 67

క॥ కొలమును రూపును మెల్గొన
ములు మంచితనంబుఁ గలుగు బోటిగలుగుటల్

తొలి మేనునఁ జేసిన చేఁ
తలచేనగు, దానినమ్మఁ దెలఁపుఁ జెఱుపదే" 68

క॥ అనవుడు మగనింగని యి
ట్లను నెవల్కఁ గలఁక లేని యచ్చపుబత్తిన్
బెనుపుచును జంద్రమతి మె
ల్లన నడఁకువ నాయముం జెలంగు పలుకులన్॥ 69

తే॥ చెల్లియుండియుఁ దనవారిఁ జెఱుప నమ్మి
కొనుట తప్పండ్రు పెద్దలు, కోలుపడిన
తఱిని సత్తెముఁ గాపాడఁ దలఁచి యాలి
నైన నమ్ముట తప్పుగా దనిరి కాదె॥ 70

చ॥ ఇదియునుగాక యాలి మగఁడిచ్చు మిన్నకసొంతరాబడుల్
గదియఁగ నమ్మఁ జెప్పగను గాదె యదే మగఁడొందు పాట్లకున్
ఎద వగనొంది కుంది తరు నేరికినైనను విప్పి పాడిపై
కుదురుగనుండుమండ్రు చరుమఁ గూడనునాగను నాయముండునే॥ 71

కం॥ ఆలికినై పాటులువడు
పేలాగున మగనిపనికె యెప్పుడు నటులే
బాలిగొని మగని బాముల
పాలువడెడిచేఁత మొదటిపని క్రొత్తడికిన్॥ 72

ఉ॥ సత్తెముదప్పి యాలుమ్రొదలు సంతునుబ్రోచుటకంటె వారిఁ బో
నొత్తియు నిక్కమున్నతము నోముట లెస్సయు, ఆలినమ్ముటన్
హత్తినదోస మెట్లయిననేఁ బెడఁబాపఁగఁ గాని సత్తెమున్
మత్తిలి తప్పుదోసమును మాపఁగ రాదను పల్కులుంగవే॥ 73

క॥ దబ్బఱకంటెను దోసము
నిబ్బరమగునిజముకంటె నెగడెసిపున్నెం
బబ్బుట లేదని పెద్దలు
కబ్బంబుల వ్రాసి, రటులఁ గాదనఁ దరమే॥ 74

క॥ బిడ్డలపైనాలిపయిన్ దుష్టపయింగలుగు కోర్కె తొలఁగకయున్నన్
అడ్డంకియము క్తికి, ఆ దొడ్డపలుకు నెఱుఁగికాదె త్రోతురు పెద్దల్॥

ఉ॥ కావున నింక నామనసిఁ గ్రైకొనుచు న్నలుపలు లేక యే
చేవనుబూని నాపయిని జెందిన ప్రేముడి నాలుచీఁకటుల్
పోవఁగ నీదు శక్తియును పాపహరత్వముఁ జూపి సక్రమం
గావఁగ నెంచు, మూరక సగంబు మకుండిన లగ్గు గల్గునే॥ 76

క॥ అని శోకాకులతనర్చుచు
పనివినుమని కేరు చేడెపలుకులకును మాం
ఊనలేకను దిటముననుబూ
నినమొదలై రాయుఁడను గనికరి యాసగెన్॥ 77

క॥ "వినుమా యువిదా! నాఁడట
పెనఁగుచు బీకోదనఁ జేయు నేరెంగిలఁ
చనుమానిపనిచిన తెంపఁ
కిని నాకి ష్టిలిచేఁతి కిట్టదె? గొప్ప॥ 78

చ॥ పెరసగచూడ్కులంబడక పెక్కగు బంగరు మల్లికిట్లు చే
హాగువయి మింటనంటు కడు నందపు మేడల వాడలందుఁ గ్రి
మ్మరి యలపొందు పైదలివి మాయురె! లాఁతుల యాండ్రగంబులం
దరుగఁగ బమ్మరా నమగదా! మగువా! పనుఁగూడుటం గదా॥

క॥ పుడమింగల రాచరికపు
పడఁతులగము లాడగంపుఁబలులో నసుప నా
డదరునిను నలువ నేఁడోక
కడబాసనగా మెలఁగఁగా వ్రాసెనో కో॥ 80

ఉ॥ నా కనుసన్నలన్మెలఁగి నాపలు కెప్పుడు దాటకుండి నా
కై కనుజన్నియ న్మెలపి కానియుల న్బలు త్రోడుసీడనై
యేఁకట నాపయి న్నిలిపి యెప్పుడు వేల్పుగ నన్ను నెంచు నీ
చి! కట! నన్నుఁ బాసిఁ దలఁచల బమనల్లాకు నేమన న్ఛనో॥ 81

సీ॥ తోఁటలు తోఁపులై తోఁచుఁ బేరడవులు
గవులు నూనపుఁబొలములుగాఁ గనఁబడు
దూదిపరుపులట్లు తోఁచు గసపుపాన్పు
లెల్లముంపలు కూరలే యగుగద
ముండులకొంకలు పూపొదరిండ్లగు
కరకుఁదోవలు పాలగచ్చులగును
గవులు నీళులు పానకంబులవలెఁదోఁచు
వడగాడ్పు తెమ్మెరవలెఁ గనఁబడు
నాకు నీతోడనుండిననాఁడులందు
చెలియ! నేటికి మన యప్ప సెల్లెనో కొ
నేఁడుకద నాకుఁ గనఁబడె నెలఁతమిన్ను
నేలయంతయుఁ బోయిన వాలకంబు 82

క॥ అడలొందవఁ జేయు కిస్తుల
కడలింబడి నిన్ను నావగాఁగొని యిష్టం
బడయఁగఁగోరిన నను నీ
వెడఁబాయుట నాదు నుసురు లేఁగుటయు చెలీ! ” 83

తే॥ అనుచు గుండెలు నీరగునటులఁ దోఁప
కుండఁ గుందెడు దేవిఁ గన్గొనుచుఁ బండ్లు
కొఱుకుచును లేచి నక్షత్రకుండు నోట
వచ్చినట్టుల దూఱుచుఁ బలికె నిట్లు 84

ఉ॥ "జాగొనరింప నేల, యిఁకఁ జల్లగ మాపటికంబునీయన
ట్లీగడ యింత దెల్పితివ యైనియు నాకును నీకు మంచిదే
యౌఁగద? అట్లుకానియెడ నాలినొ గీలినొ యమ్మకున్న నే
లాగున నింతయప్పును దొలంగఁగఁజేయుదు కానఁ దక్కకే 85

క॥ నిప్పును నియ్యాలియువడి రాపలెనంగిడికి, లిబ్బరాబడికమ్మం
గావలె, మిమ్ములనట్టులఁ గాపింపనినాఁడు బొంకఁగావలెనిచట "

మ॥ అని కేల్గైకొని లాగఁగాఁదొడఁగ రాయం డా నిరాధారికం
మని తోఁచ్చెంబుల కోర్వలేక మదియందుం గుంది పెల్లాయున
మ్ము నిజంపుందలఁపొప్ప సంగడికిఁడాఁ బోయె న్వడి న్వానితో
డను న ష్టచ్చుటివార లొండొరులతోడ న్నచ్చట న్బ్రోట్రిలన్ 87

సీ॥ మోకాళ్ళనంటిన జోకఁగాంచిన కేశ్శు
బడహలోన్ను పలక నా వెడఁదరొమ్ము
ప్రౌఢప్రకొత్తమ్ముల దిద్దువాల్గన్నులు
జానుగాంలెడి వెడల్పైననుదురు
పిన్నానికి ముదూలు బెడఁగైన నై తేజు
చిందంబునందంబు చెలుచుగొంతు
కెందామరలఁబోలు నందమౌ నరుగులు
వెడఁదనోరు నుకంబు గెడరునడక
లంపరు రెండవ వేగంటియనఁగనొప్పి
ప్రాల్హరిశ్చంద్రుఁడనియెడి రాయలదొరఁ
గాంచి యప్పలువాల్ప కగ్గలపువెఱఁగు
దనరఁ బజలెల్ల గుమిఁగ వింతచెలువొంద॥ 88

క॥ "ఎవ్వఁడొకొ యితఁ, డెటనుండి యొ
మవ్వపుఁదేజునను మిన్ను మానిక మనఁగా
నవ్వటిలి వచ్చుచున్నాఁ
డివ్వడిమిమగని రాక కెయ్యది కతమో॥ 89

చ॥ పలుకులచేత నొటగల బమ్మయొ లచ్చిని బేరురంబునన్
గలిగిన వెన్నుఁడో సగముగా మలచూలును దాల్చినట్టి తే
నెల తలఁగాంలు వేల్పొ కలసి న్నువిదాల్పుల తక్కటెల్ల వ్రా
నొలిచిన కత్తి కేలఁగల యుక్కరివేలుపొ" యంచు నెన్నుచున్ ॥ 90

క॥ అమ్మేటితోడ సాగున
తమ్ములఁగాఁపురము సేయు తలిరుంబోడిన్

నెమ్మి నెకసక్కె మాడెడి
నెమ్మియునఁగ నచ్చివచ్చు నెలఁతం గనుచున్ ॥ 91

సీ॥ చెలువమ్ము నెమ్మిని చెలఁగు నంజలవాలు
కెందమ్ముల మొగాలఁ గ్రిందుపఱచు
చల్లనై సొంపుగలై చాలువాలుఁగన్నులు
తేఁటిబారులకుఁ జేరోటమిడు
మొల్లనై క్రొన్నెలచే మొల్లమగ్గలు
ముత్యమ్ముల నెమ్ము లొత్తిపోవ
తళుకునై సెలకట్టె చాలుఁగు మై తీఁగలు
మించుమించులకగ్గ మించుచుండ
తనర సింగారమే మేని దాల్చెననఁగ
జగము లరుఁ దల్లి నాఁగ నిచ్చలపు వెనకు
గెలుగుపడగల్గుటను పెంపు వలను చెలఁగ
నిన్ను నీవెలి వెన్నుగా నొకరితరమె" 92

చ॥ అనియనుకొనుచు మగఁడు పజలాదటనిలిచి యుంగరాఫు రాయఁ, "ఓ
గొనములబంతులార! ఇటుగూడిన మానిసులార! నా కతం
తను వినుపించెద న్నొకపు పక్కి వినుం"డని సిగ్గు మోమునన్
పెనఁగొన నిచ్చెలుం గునను ప్రేమునిలిపెట్టఁగఁ జేయి పట్టులన్ 93

ఉ॥ "ప్రాఁగులకొలనఁబుట్టి యగపాటునఁనాఁగఁ ప్రిదిందు చేరి తా
ముమ్ములపట్టినై పుడమి మొత్తముగా నల గాథపట్టికిన్
బద్దుగఁ బేగమిచ్చి మును వానికి జన్నము పేరనియఁగా
పద్దికనొప్పకోఁబడిన పైకముఁగూర్చెడివీలు లేమిచేన్ 94

క॥ ఈ లేననికల్లలనన్ జాలక యొఱు లేని సొమ్ము సమకూర్పఁగ నా
యాలినిఁ గనఁగడి పైకముఁ జేతిసిగోరు పై కంబిడుచోన్ 95

చ॥ నలు తోలిపల్కుల జనువ నల్వలనందగు పాఱులార! త
మ్ముల చెలికల్వ నెత్తికొలము ల్దగఁబుట్టిన ఱేఁడులార! సా
మ్ముల దొరమాఁద్రితై సిరులఁబూనిన కోమటులార! సత్తులన్
చెలగలకాఁపులార! వినుఁడీ యిది మేలముగాదు పల్కెదన్ 96

సీ॥ ఉసురులనన్నింటికి నొకటిగాఁదలఁచి త
క్కక మెప్పుగూర్చెడి గరితమిన్న
సామికర్జంబులఁ జక్కఁజేసెడిప్రోవ
గాలించు నిల్లాలిమేలుబంతి
కాఱులు పోల్లులు గాకుండఁగాఁ బలుకు
మాటల నైదువమానికంబు
పట్టినజన్నియల్ పాడుగాక మెలంగు
క్రొత్తడిగమి కాణేము త్రియంబు
తే॥ గీ॥ నన్నుఁ గేల్పట్టికొలిచెడి నాదులచ్చి
నమ్ముచున్నాఁడ, మీ రెవరైనఁగాని
కొనుఁడు, నమ్మెఁడు నామాటఁ, గోమలులను
విలుచు గడిదొంగనని తిట్టవలదు నిజము॥ 98

తే॥ గీ॥ పెండ్లియాడినప్రోయాలివిలుచు వెట్టి
గలఁడెయని హే(ళనము)సేయ వలదుచుండి
సత్యమిది నాదు పెండ్లాము, సత్యమునకె
విలుతు, నాయసులులనైనవిలుతుఁగడకు॥ 99

క॥ అనియిల్లాలిని నమ్మెడి
పనికై యుంగడినినిల్చి పల్కెడితేనిం
గని చూపఱులెల్లను కుం
దిన యెడఁదలంశోడ నతని తెగువ కని రిటుల్॥ 100

ఉ॥ "అక్కట యెంతవేఁగు ఆతఁడంతయు నేలను గాధిపట్టికిం
దక్కఁగనిచ్చి వేయుట యెత, ప్పదిగాకయు మున్ను నెప్పుడో
యొక్కపు డీయ నొప్పుకొనియుండినదానికి నాలినమ్మి టిం
కొక్కటితత, ప్పిటెంత తలకోర్వనియీవులు ముప్పుదేవకో॥ 101

క॥ రాఁబడిలోఁ దనయింటికి
గాఁబడునది వదలి కొంతఁ గదపకమిగు లేఁ

గాఁబడ మే! లందురుగా
కీ బిడియము లేనియీాప్త లెట్టులఁ జెల్లున్ ‖ 102

ఉ‖ కందువ లాలియున్ మొదలు గాఁపురమొల్లని వేడ్క పుట్టెనో
డెందము నోయెనో యినుమడించెడి కీడులకెల్ల నోర్చి యీ
చందమునం గడించెడి నిజంబునఁ గల్గెడిలగ్గు, లెప్పుడో
ముందఱనొ నటం చిపుడు ముప్పులఁ జెందఁగ నేల తేనికిన్ ‖ 103

తే‖ గీ‖ ఇతనినుడి రాయియో నాల్క కెద్దియైన
దోసపుఁజబ్బు పుట్టెనో తొట్రు తెల్వి
జన్ని యితని కడ రెను లేకున్న నిటుల
చెలఁది నిల్లాలి నమ్ముంగ వెడలఁగలఁడె‖ 104

తే‖ గీ‖ పేఁడుగాఁడితఁ డొక కన్నగాఁడుగాని
జోదుగాఁడితఁడు కొలంపుబూదిగాని
సామిగాఁ డన్నువ్రులపాలి జముఁడుగాని”
యనుచుఁ బల్వురు పలుకాఱు లఱచుచుండ‖ 105

కం‖ మఱికొందఱనిరియిట్లు! క్కఱఁగూలియొనాలియోయిఁకం జేసినడ
బ్బఱపుగఁ గూర్పఁడె, దీనిం!బఱిగొనెఁగాఁబోలు, వీనిపడఁతియొకాదో‖

మ‖ పెరనాళ్లం బడిపోయి సొమ్ములిడ నువ్విళ్ళూరఁగాబల్కి యే
పొరపొచ్చంబును లేనివానివలె నొప్పెల్ గుల్కఁగా నాడి బి
త్తరులం జేరిచి దవ్వునాళ్ళఁగల పింతల్ వంకగొంపోయి య
బ్బురమౌనట్టుల విల్చుదొంగయితఁ, డబ్బో! రాయఁడే బొంకఁడే!

సీ‖ దోసాలతిప్ప యింతులపాలిమిత్తి యీ
తనిఁ జూడరా”దని తలఁగువారు
నగ్గిసాకిరిగఁ బెండ్లాడినచెలి నమ్మఁ
బాడిగాదని తిట్టి వదరువార
రావేసమునువేసె రాదొంగ వీనిఁ ద
లారికీవలెనని లాగువారు

కాశిలో నేఁటికొక్కఁడు మానిసులనమ్మఁ
బూనె వింతయటంచుఁ బోవువారు
తే॥ గీ॥ గడనలేనట్టిమగఁడు యుగ్మలుల నమ్మ
కున్నఁ జేసెడిదేమని గొణుగువారు
నగుచుఁబదుగురు పదిమాటలనఁగ వారిఁ
ద్రోసి కొందఱుచెట్లలు రోసమునను॥ 108
ఉ॥ ఏమిది యక్కటైనతటి నింతుల బిడ్డల నమ్మకొంట త
ప్పే? మఱియేల వీరిఁగని యెక్కు బాములకోర్చి పెంచుటల్
లేమికి నోదురంచుఁగద లేకెటదున్న డువేళదూడ లే
యీ మెతవేళ నెద్దులె, కటా! యిటు లీతనిదూఱ నాయమే॥ 109
ఆ॥ వె॥ ఇదియుఁగాక మళ్ళొ యింట్లొ తాకట్టిడి
కాని యమ్మికాని కరము లిబ్బి
సీకయిట్టితఱిని నెట్లాలివచ్చు, న
ట్లగుడు దాని మరలనమ్మఁ దప్పె॥ 110
కం॥ "అయ్యా! యమ్మిం చెద మే।మియ్యెడనీ చెలిని, మాకు నేమిచ్చెదవో
చయ్యన దెల్పుము, తక్కన।నియ్యాటలునీవి సాగు నేమా మొ్రలన్॥
ఆ॥ అనుచుదుండఁగీతుతనమునఁబల్కెడి। వారిఁగొంతదవ్వపాఱఁదోలి
కొంతమంది పెద్దలెంతయు నెమ్మది।తోడఁ జేనిజూచియాడిరిట్లు॥ 112
మ॥ "అకటా! నోళ్లకువచ్చిన ట్లితని నేలా మీర లాక్కమ్మడిన్
మొకముంజుట్టిన బెబ్బులుల్ వలెను దొమ్మిన్ మూఁగి కాట్లాడదర్
ఇఁకమీఁ దిట్టులనైన నారెకులపా లే మీర"లంచందఱుం
డకపోఁ దోలియుఁ బల్కఁగాఁదొడఁగి రంతన్ వార లొంటొర్లతోన్॥
ఉ॥ "ఈతనిఁదూఱనేల మునుసియరె పార్లకు నేలనెల్ల, డ
బ్బేతఱినైన నోప్పుకొనరే యిడ జెం,డ్లిటులిచ్చువారిఁ బె
ల్లాతురనొందఁజేసిరె కటా! కయిఁజూపినవారు, పున్నపుం
బేఁతకుమున్నుచో మొసలిచేఁబడినట్టులు పిసి కయ్యఁబో॥ 114

క॥ ఎఱఁగెడుగో గుడి మీఁదన్
దొరగినటులనయ్యె వీని, తొలిపుట్టువునన్
బరఁగుకొల గాధిపట్టిగ
మరలి వెతలనింపు చెడ్డమంతరమయ్యెన్॥ 115

ఉ॥ ఈసును వాడికిన్నియును నెప్పుడుఁ బూనఁగ రానిజాగు లే
లా సరిజేందమూనక చలంబును బూనఁగ జేఁడులందు, మెం
డాసలు నోర్పులేమి పొగ రల్లరిచెయ్యులు పాడిలేమి మేల్
చేసినవారి కెగ్గులగు చేఁతలు పాఱుల కున్న వేగదా॥ 116

తే॥ గీ॥ మును వామనుఁడనియెడి బ్రహ్మచారి
బలియనెశిసోకుఁ జేరి యబ్రిముగను దిగ
యడుగుపుడమినిఁగోరి యీఁబడినపిదప
నడుగుజగమేల నాతని నడఁచలేదె॥ 117

ఉ॥ ఏరినో చెప్పనేల, వినుఁ, డీ జడదాలుపు గాధిపట్టియే
యూరక పొద్దువంగడపుటొజ్జకడన్ బసఁజేసి నిండుగా
నోరెము మెక్కి యాతనిక యోగొనరింపఁగఁజూచి యోడె, సీ
శేరము గూడ నట్టిదియు పెంపగు జేనికె కొంతమీఁదటన్"॥ 118

క॥ అనిపల్కు వారినందఱఁ
గనికొందఱు వల్కిరిటుల "కటకట! డబ్బం
శీన మనబోటుల కింతటి
ననబోడిని బానిసగఁ గొనన్ దరమగునే॥ 119

క॥ ఈమెకుమన కేమఁ (గునకు)
దోమకుఁగలసాటియైనఁ దోఁచదె, కొనుటె
ట్లీమెఁగొనుట కొఱవిసిమన
మేమన నెత్తులను గోక మేకొనుటగదా॥ 120

చ॥ నిలుకడకీరితిన్ బొదువ నెక్కొను నెంజిలికోర్చి నిక్కపుం
బలుకును గావనెంచు నెఱబంటగు తేఁడులమిన్నయైన యీ

బలియునిరూలి దీనిఁగొన నాఁకతలంగలు కాశివాసియే
యలవడుఁగాక, యింకఁ బెర లామెదరిన్ నిలువంగనేర్తురే॥ 121

చ॥ చెలువలమేలుబంతియిది, చెక్కుసెమర్పక పైఁడిమేడలన్
గల విరితోఁటలన్ మెలఁగఁగా నలపొందెడి, దీనినొట్టఁ గా
నలఁబడి నల్గవ్రాసె, నిది నల్వకుఁ జాలదె, యూడిగంపువా
తలఁ బడఁజేయనెంచె, నొకతప్పుకు దెబ్బలురెండు పాడియే॥ 122

ఉ॥ బమ్మనుదూఱనేమిటికిఁ, బంతమొ, నాసకి సందుకొక్కటే
నెమ్మని జేసదాచినదె నిక్కముగా నునకిచ్చుచుండు, నే
యమ్మ యెఱుంగమిన్ దొలుతనందినపుట్టున నెట్టిమాద్రిగాఁ
గ్రిమ్మరెనో యెఱుంగుదుమె, క్రొత్తడియోయిపు, గ్రొసఁదప్పునే" ॥

మ॥ అన నక్షత్రకుఁ డట్టిమాటలకుఁ దా నష్టంబుగా వచ్చి పి
ల్వనిపేరంటముగాఁగ నందఱును నవ్వన్ డంబమున్ జూపుచుం
ట్లను, "ఱేఁడాడినదే నిజంబు, గొనువారైనం గొనుం, బోల్లకుం
డినచోఁ బొందు, వెలందులంగొనుట మాకేటి కత్తేలా వెదక్"॥

కం॥ అనుఁడు నచటిపజ లొక్కరి
వెనుక నొకరుగాఁగఁ జరుగ విశ్వామిత్రుం
డునెగడి మున్నుగఁ బంపిన
వినురతనఁపుచూలు నేలవేల్పు వెకలిమై॥ 125

ఉ॥ వెక్కురురూపుఁ బొడ మసిపెంచిక నెంచెడిమేన సంతటన్
బొక్కినగజ్జిగోఁకుకొన మొగ్గుచుఁ బండ్లిగిలించ నోటిగా
కక్కొదవించుగబ్బు మొయిఁగ్రిమ్మినగుడ్డలకంపుఁబోడుతన్
మిక్కిలివియ్యమందు నెలమిన్ బయివారికిఁ దెల్పుచుండఁగన్॥ 126

సీ॥ మోకాళ్ళుదిగకుండ మొలకుఁగట్టినపంచి
పైఁ బెద్దబొజ్జ గన్పట్టుచుండఁ
దా మేలుబుఱ్ఱంతఁదనరు పొడుముకాయ
రొంటిసి వసులఁగా నంటియాడ

పాడుముం జీల్చిన ముక్కుబొరియలం బడి కాలు
కాగుసిగ్ మీసాలం జేరి నిల్వ
నొండొంటితోడుత నోరి పెదిమడములు
గలిగియుండిన దొడ్డకాళ్ళంతోడ

తే॥ గీ॥ డంబుతాటాకుకవిలెగంటంబుతోడఁ
గట్టఁబడి చంకలోపలఁ గదలుచుండఁ
బాడ్యమి మొదలు నాఁడులఁ బ్రబలు రిక్క
చాలు వెల్వడి పొత్తముఁ గేలఁ బూని॥ 127

ఉ॥ ఎక్కుడువడ్డి కప్పలిడి యెప్పటికప్పుడు వారిఁ బీకుచున్
డక్కరివడ్డిలాగుచు నొడంబడకీయని వారిఁ గోర్టులన్
సుళ్ళిక్కఁగాఁ జేసి వారిబువిచోటుల నేలమునందుకొం చిటాల్
గొక్కము నొందుకూర్చి యొకరూక కుసుర్లకు లంక వేయుచున్॥

ఆ॥ వె॥ ఈఁగకైనఁ గాసునీయని వారిలో
గొప్పవాఁడటంచు మెప్పుఁ బొంది
కాలకౌశికుఁడనఁగాఁ గాశిలోపలఁ
పిసినిగొట్టుగాఁగ వెలసియుండె॥ 129

కం॥ గడియించి దాచియుంచిన। విడిముడిలోఁ బైసయైన వెచ్చము సేయన్
బడకుండఁ గట్టఁగుడ్డయుఁ। గుడువఁగఁ గూడెలుఁ గకుండికూర్చెన్ డబ్బున్

తే॥ గీ॥ ఆతఁడవ్వేళ సంగడికరిగి యటకు
వచ్చి పోఁడాడునదిపిని నచ్చి "యింక
వెఱ్ఱిబాగులవాఁడు నాకట్టనున్న
నేలమునఁ దగుల్కొన్నాఁడు గెంటుడునికి॥ 131

తే॥ గీ॥ గాథపట్టికి మేల్సేయఁగడఁగు నాకు
మాటదక్కును జెడ్డనో మంచిచేను
యెంచివచ్చినపనిఁ జేతు మంచిసకిన
మెసఁగె, మునుఁగఁగఁబో వాఁక యెదురయ్యె॥ 132

ఉ॥ మోసఁపుఁబల్కులన్ బెదరిపోవఁగఁ జేతును జేనిఁ, గానిచో
దోసము చేడెనమ్ముటని తోఁచఁగ నెమ్మదిఁ జెప్పి నాసఁగాఁ
జేసెద నెట్లొ, యప్పనిడు చేఁతకుఁ బెట్టినమేర దాఁటఁగాఁ
జేసిన జేనిపల్కునకుఁ జెందును బొంకినవాఁడు గాపురుష॥ 133

కం॥ నావచ్చినపని నేర్పునఁ
గావించెద, గాధిపట్టి కడునొచ్చునఁ దమన్
ఈ వెరవున,, కని గొరగల
తావునకును వచ్చి యతనిదరి నిల్చుటయున్॥ 134

సీ॥ ముడతలువడియెండి సడలిన యొడలును
వాడి యుగ్గడునను వాజమోము
చుంచుకంపుగొట్టు జుంజురువెండ్రుకల్
మునిగొగ్గిపండ్లును బుల్లముక్కు-
దొడ్డికాళ్ళను బెద్దగోళ్ళను మిడిగుడ్లుఁ
బల్లమీసములును బొనకడుపు
చింపిరిగడ్డంబు చినిఁగినదోవతుల్
తాటియాకుగొడుగు నోబకట్లు
తే॥ గీ॥ కలిగి బిచ్చములెత్తిన కొలుచులెల్ల
మూటలుఁగట్టి మూఁపున మోసికొనుచు
వచ్చి యెదుటను నిలఁబడు పాఱు దొంగ
వేసమున నున్న యా (వేఁడివేల్పుచూలు) 135

కం॥ కనుఁగొని యాతని మెడఁబోఁ
బొనరిన జందెంబుఁ బట్టి ఋషి వేల్పుగ నెం
ట నెయొంచి మ్రొక్కుటయు తా
నిని జఱునవ్వొలయఁగని యానియె నతఁ డిట్టుల్॥ 136

ఉ॥ "నీకొలమెద్దియో యెఱుఁగనే, యెటుదీవసలిత్తు నీకు, నీ
పోకడ యెట్టిదో, యెటకుఁబోదువొ, యూరును బేరు నెయ్యదో

యీకోటికి కేలమోడ్చితిన్, యెవ్వరుచుట్టలో, యీపె యెవ్వరో
యేఁకటఁగోసి యీమగువ నెందుకువిల్చెదొ తెల్పుమా వశిన్ ॥137

ఉ॥ కూలిని జేసి పైకమును గూర్చెడిలాఘవు సత్తుగల్గియున్
ఆలుడిమాని యాండ్రనుచు సన్నుల దొంగిలితెచ్చి విల్చు బల్
మాలుగుబోతు లాగునను మాకునుదోఁచెడి నిన్నుఁజూడఁగాఁ
జాలుఁ దలార్ల చేఁబడక సాగుము దీనిని గాసి మెల్లఁగన్ ॥ 138

చం॥ అటునటెఁగాకయున్న వినుమా తగుబుద్ధిని జెప్పు, దీచెలిన్
దటుకున నేలవేల్పునగు నాకిడఁబోడియె కాన జంకకి
మ్మటులగు నేని నిన్నిచట నారెకులెవ్వరు ముట్టకుండఁ జే
యుట కిదె యొప్పుకొంటిపటు లొట్టును బెట్టుమటన్నఁ బెట్టెదన్ ॥

చం॥ మగువలనమ్మఁ దప్పనెడిమాట నెఱుంగవె, నీకు దీనికిన్
బగయగునేని మంచిగనె పైకముకొంతిడి వీడలెన్న, యి
ట్లగపగవీడ నీచెలియకై యిదె నాయఁపుఁజోట్లఁద్రిప్పి నీ
పొగరడఁగింతు, నాడదని పొంగకు, మేఁ దగుప్రాపు దీనికిన్" ॥140

తే॥ గీ॥ అనుచు నోటికివచ్చిన ట్లఱచు బాప
నయ్యఁ గని రాయఁడను నిట్లు, "లకట! గోల
కఱకులాడెదు వితగ, ఆఁగతన మొప్పఁ
బల్కుటలు నేలవేల్పుల పాడిగాదు॥ 141

మ॥ వినుయోయయ్య త్రిశంకుపేరిదొరకున్ విన్నానికంపుంగొలం
బున నేఁ బుట్టితి, నేలనంతయును నొప్పల్ గుల్కఁగానేలితిన్
మును నాయేల్బడి దొంగపల్కు విననే, మోసంపుఁబల్కుప్పు డీ
వనఁగావింటిని, నాదుజానుగులురోయన్ బాఱులిట్లంమరే॥ 142

చ॥ అరమర లేనిబంట్లు పగహాత్తుల నెత్తుల నొల్పి తెచ్చుటన్
గెరలినముత్తియంబులను గెల్పసిరింగయివట్టువేళ బల్
పరువుగ నాపెపైని దలఁబ్రాలిడ సంతసమొందు నాదు కే
ల్లురువడి దొంగలింపు మొదలొప్పని చెయ్యుల నెట్లుచేసెదిన్॥ 143

తే॥ నేలవేల్పొక్కరుఁడు తన్ను నేలు మనుచు
మఱుఁగుసొచ్చిన వానిని నెమ్మదిగఁ బ్రోవ
రాచపాడియు, యటుగాక నీచు వలెను
బాలుచాటునఁబడి యెట్లుబ్రతుకవచ్చు॥ 144

తే॥ అట్లగుడు వాలదేటికి నమ్ములేల
విండ్లదేటికి త్రేండ్లకు వెలయుచుండు
బాములట్టిన వేళలఁ బందలనలెఁ
గొలపునడవడివిడఁగ నేఁడులకుఁ దగునె॥ 145

క॥ ఎన్నహరిశ్చంద్రుఁడు రా
మిన్నందురునన్నుఁ, బొంకమియబ్రతముగఁ గై
కొన్నాఁడ, నిజము, వినుమా
జన్నియకై యువిదనమ్మసాగెద నిచటన్॥ 146

ఉ॥ నిండుగ గాధిసూనునకు నేలనొసంగియు మున్నతండు నన్
గొండొకజన్నపుంబనికిఁ గోరగని (చ్చెదనన్న లిబ్బినేఁ
డుండకపోవుటం) జెలియ నోబువి వేలుప యమ్ముచుంటి డ
బ్బుండిన నిచ్చి దీనిఁగొను, ముండనిచోఁ జను మేల కార్లనన్॥ 147

కం॥ అనవుడుఁ బాలుఁడు తేనిం! గనియిట్లను "మేలు మేలు! కంటి నిజంబీ
వనుమాటలోన, సేమం! బునుగాం చెనుగాతముందుపోకడిలోనన్॥

కం॥ వినుమింకొక వెరవునుడువు
మనలో నను బెఱఁగ నెంచి మసలకు, మిట్లీ
ననఁబోడి విల్తుననఁ గొల
మెనయును వినువారునవ్వరే, యటుగానన్॥ 149

ఉ॥ ఈవనునట్లు బొంకవల, దేనొకమాదిరి దెల్పువాఁడ, నీ
తోఁబ్రవకు బాడుగాదు విను రొక్కమునీదరి నిప్పులేమియున్
ఈవిడనమ్మియిత్తునని యీవెపుడాడమి నిక్కువంబులే
కావున లిబ్బిగూర్చుదనుకన్ సయిరింపుమటంచు మెల్లగాన్॥ 150

ఉ॥ మంచిగఁ ద్రిప్ప వేసరి తమంతట నప్పిడినట్టి వారు పో
నెంచుదు రట్లుగాక నిటులెక్కుడఁజెప్పిన నిత్తురంచు వాఁ
డుంచిన మేర జూడవలదో? పయికంబన మాటలో కొ యీ
నెంచిననాఁటి కప్పిడఁగ నేరికినొనని వాని దూఱరే" 151

కం॥ అనవుడుఁ బాఱుని గని తేఁ
డను "నెలలో నప్పుదీర్తునంటిని, నేఁడి
ప్పిన గడువుపోను, దాన న
గును బొంకినత్రోవ, యట్లగుడుఁ గొలగాదే" 152

తే॥ అనుడు తేనిని గాంచి యిట్లనియెఁ బాఱుఁ
"దద్దిరా! నెలకు నిడుదు నంటిఁగాని
యే నెలయొ శెలలో నెద్దొ యెరుక పడమి
వలనగుదు ద్రిప్ప సొమ్మిడు నెలవరకును। 153

మ॥ ఇటులే నాయప్పుఁజట్టముల్ జదువ వా రేర్పర్చుదుర్త్రోవ లె
ప్పటిక ప్పెట్టనొ దాటవచ్చుజుమి నేవాకుచ్చునట్లేవు సే
యుటలో లోటొకయింత లేని యెడ నయ్యో బేలవై యాలిన
మ్ముటకుం బూనితి, వప్పుదీర్పకరొ వేపో వీట్లు వి న్నాడెదర॥ 154

కం॥ మగవానికిమగఁ డప్పుల
నోగినిచ్చెడువాఁడు వానికుడుగనిమగఁడై
నెగడు నెగవేసితిప్పెడి
మగవాఁడనుమాట నమ్ముమా మఱవకుమా। 155

కం॥ కడఁగి తనదైనయాస్థిని
వడి నల్లుఁడు మొదలు పెఱలవద్దనునిచి లే
వడిఁజూపి సిగ్గుపదలిన
యెడ నప్పెగవేయుటనఁగ నెంతపని దొరా! ॥ 156

మ॥ ఇదిగా కప్పిడఁ బద్దువ్రాసియిడ లేదే, యీఁగ నీవొప్పిన
ట్లదిరా సాకిపులుండిరే? కలిగిరంచనొండ మట్లైనఁ బో

రిదఁజూ సాకిరులెల్ల దొంగలని వేరే చెప్పగా నేల నీ
మదిలో నమ్మము గెల్పునీకగునుజుమ్మా కోరటుల్ మూటిలోన్॥

ఉ॥ ఇంతలువాదులాడుటకు నేటికి "నొప్పితి నిత్తునంచు నా
యంతట నేనె"యంచ నెదవా? విను దానికినడ్డు ద్రోవ లెం
తెంతలొ కల్గియున్న వవియేటికి నియ్యెడ, నిచ్చునప్డె మే
నెంతయొ జబ్బుచేసె నెఱుకేమియు లేదనవచ్చు నచ్చఁగాన్॥ 158

ఉ॥ ఇన్నియుఁగాపువిన్మ మునుపెన్నఁడు బొంకనివాఁడవైనచో
నన్నలయందుఁ బెండ్లి తఱులందు నుసుర్లను డబ్బుఁబర్వఁ బో
నున్నపుడల్కు బాపరుల కొప్పమితో ఋల కబ్బునప్పుడున్
ఉన్నదిపాడి కల్లలన నొప్పునటం చటుగాన బొంకుమీ"॥ 159

చ॥ అనియిటు నేల వేల్పనెడి యాడికపల్కులు తప్పు త్రోవలన్
దనమది కెగ్గులై కినుకఁదాల్పఁగఁ జేసెడివైనఁ బాఱుఁడౌ
టను సయిరించి తేఁడనియెఁ, "డక్కరియెత్తులు నాదుమోవిల సా
గునె? యిఁక మాఱుమాట లనఁగూడదు (మొక్కెద
నూరకుండుమీ॥ 160

తే॥ వేకువనె క్రుంకుటయు మడి వెలయనుంట
తబసు సామిన్కు చదువుట తనివి చెడ్డ
వలనికరుగమి కుట్రలపన్నమియును
బాఱులగొనా, లవియె నిన్నుఁ బాసె నకట'॥ 161

తే॥ చెడుగయిన మోసకాఁడైనఁ బుడమివేల్పు
దూఱుటది దోసమని యిపు డూరకుంటి
నఱలువలుకక కొనువాఁడవైనఁ గొనుము
లేనిచోఁ బొమ్ము కోరనిపూని కేల"॥ 162

కం॥ అనవుడు రాయనిదిటవున
కును మదిలో వెఱఁగుఁజెంది "కొంకును జఁకున్

గనఁడితఁడు, పైఁడిమలె, మై
నను మఱియొకసారి కదిపినడచెద" ననుచున్ ॥ 163

తే॥ పుడమివేలుపు పుడమిదాల్పునకు నిట్టు
లనియె "నామీఁదఁ గినుకేల యయ్య! వినుము
ఆణిముత్తెమువంటి యీయాలినమ్మి
మరలఁదేఁగలవే యిట్టిమగువ నకట! ॥ 164

ఉ॥ పున్నముసేయఁ గాఁపురముఁ బొటకొప్పిన గంజిఁగాఁచఁగా
నున్నదెనీకు నిం(కనొక)యొప్పులకుప్ప,(యిటుల్ మత్రె)ందఱిన్
మన్నుఁదినంగఁ జేసితివొ, మాకది యేటికి, నీదులగ్గుకే
యిన్నియుఁజెప్పఁగావలసె, నెగ్గులుగా నవినీకుఁ దోచెనే॥ 165

కం॥ ముప్పులుసేకూఱుతఱిలో
నొప్పుగు చెలికాండ్రపలుకు లోగులుకావే
గొప్పవగుమందు లీల్లెడు
నప్పుడు విసములుగఁగావె యందఱికి బుధీ॥ 166

ఉ॥ కావున నింకనిన్ను ననఁగాఁ బనియేటికి, నీమనొట్టవాఁ
తేవలెనున్నదో యటులసేయగుఁబొ,మ్మిదె నీవుగోరిన
ట్లీవిరిబోడికై పయికమిచ్చెదఁ దీయు" మటంచు నచ్చటన్
బొత్రువుగ లిబ్బిన్రాసి"యిఁక ముట్టనెరొక్క"మటంచుఁ బల్కుచున్॥

ఉ॥ చేడియకొప్పుఁబట్టుకొని చెచ్చెరఁ బాఱుఁడు లాగఁబోవ నా
బోడియ వెన్కఁ బెద్దపులి పూనిక నీడ్చుకపోవునావుతోఁ
గూడనుబోవు దూడవలె గోలున నేడ్చుచుఁ గొంగుఁబట్టి తా
పీడకయేగు పట్టిఁగని బెగ్గలుడెందముతోడ రాయఁడున్॥ 168

మ॥మిగులన్ జూఁకలుపొందియీరెలుఁగుతో"మేల్ నేలవేల్పా!యిటుల్
తగునే కోపునుబాపి యాప్పుఁగొన, వింతల్ పుట్టనే, మానికం
బగు నాపట్టినిగూడ నిచ్చెదను, గొమ్మా పీని నూర్వేలులె
క్కగ బంగారుఁపురూకలిచ్చి"యని వెన్కన్ రాఁగ నాతేనితోన్॥169

తే॥ భాపఁడను "తేఁడ! పసి గొనఁబడినయపుడె
దూడ తొలివిల్వలోనిదే, దూడకొకటి
యావుకొక్కటివిల్వని యనరె? వీని
విడిచిచన వెట్టివాఁడనవే? వెడఁగునె?" 170

కం॥ అనుటయు రాయఁడు పాలుని
గని కినుకను బలుకుఁ "దక్కఁ గలదలువల దే
ననినవెల యిచ్చి కొడుకును
ననబోడిని గొనుము, మరలినదుప్ర మిడనిచోఁ"॥ 171

కం॥ అనుచిరువురు పెనఁగొనుటయుఁ
గనినక్షత్రికుఁడు వారికడకునరిగి యి
ట్లను "మీరు వాదులాడఁగఁ
జనునే? మీకిద్దఱకునిచటఁ దీర్పరినై॥ 172

కం॥ మీకుఁగలతగవునాయముఁ
బోకుండఁగఁ (జెప్పెదనుఁ) గఁబోటకుఁడిపెఁ
బైకమునకమ్మితెచ్చెఁ
డాకుట్టనివిలువ వేఱెయని యెఱుఁగంగాఁ॥ 173

తే॥ తేటగాఁ జెప్పకయె తడబాటుగొంది
పడఁతినమ్మెనుగాన నిపట్టిఁ ఠ
గోల యీకాలకౌశికు పాలఁబడెయె
మాఱువలుకకవీని సొమ్మనుచుఁ జెప్ప॥ 174

తే॥ ఆవడుగుతీర్పునకు మది నలరి వానిఁ
గౌఁగిటను జేర్చి యాకాలకౌశికుండు
ముద్దుగొని యుబ్బి నిలిచినమోడిగాంచి
నివ్వెఱఁగుఁ జెలునగవును నెగడ తేఁడు 175

కం॥ నాయము సత్తెము దమ్మము
వాయఁగ నీవడుగు పిలువఁబడకయె యిడెఁ దీ

ర్పిమొదల బాపనికి బలు
సాయంబొనరించెనతఁడు సంతసమొందన్ 176

కం॥ నెనరువిడిచి జెబ్బులిచే
తను మెకమిడినట్లు నాదు తలిరుంబోడిన్
జెనఁటిబువివేల్పు కమ్మం
గనువలసెను, బమ్మవ్రాఁత గడువం దరమే॥ 177

తే॥ అనుచుదురపిల్లునాతేని ననదఁగోలె
గాంచి దిటవూని యక్కొ-మ్మ కందుతోడ
నతనియడుగులదమ్ముల కడలు నెగడ
వ్రాలి కన్నీరుదొరుఁగఁగ బలికె నిట్టుల॥ 178

కం॥ "ఓరాయఁడ! ముజ్జగములఁ
గీరితి వెలుగంగఁ జేసి కెరలెడిసీతోఁ
జేరి నినుఁగొల్చుచుండెడి
దారి యిఁకను నెపుడు కనెడిదాననొ యెఱుఁగన్॥ 179

ఉ॥ కోరినగ్రచ్చులన్ నెనరుఁగూర్చుచు నింపితి, నేనొనర్చుబల్
నేరములైన నొప్పులుగనే మదినెంచుచుఁగాచి, తింపుసొం
పారెడిపల్కులంబిలిచి, తాఅడికాఁకలఁజూపవైతి, వి
దారినిమన్చి నీ యడుగుఁదమ్ములిఁకెప్పుడు కొల్తునో కదా॥ 180

తే॥ అలనుగాధికొమరు టక్కులనెడితాఁళ్ళఁ
గట్టఁబడినారమని మది దిట్టతనము
వదలఁజనదీవ్ర, దేనికై వంతఁబడితొ
యట్టిసత్తెమె తుదిఁ బ్రోచునయ్య నిన్ను 181

కం॥ ఎచ్చట నాయముగలుగునొ
యచ్చట గెలుపబ్బుననుదు, రవివితయగునే
ముచ్చకనులున్న వేలుపు
నచ్చపుబత్తిమెయి నమ్మ, మాతఁడ యేలున్ 182

చం॥ మొసలినిజంపి యేనుఁగునుఁబ్రోచిన దీక్షయి యెల్లబత్తివా
నిసులదొసంగులన్ జదువు నిక్కమటంచును దెల్పునట్లుగాఁ
బస నటచేయుఁగన్పట్టుచువాఁ డదె చూడుము బిందుమాధవుం
డసమును సత్తెముం జెలుప కారయు నిన్ మది వానినెన్నుమీ॥

ఉ॥ గాములఁజెట్టఁడే నవపుగట్టుకొమారుఁడు పోకినప్డు తా
బాముల ముందొసర్చి తుది బాగులనిచ్చెదునట్లు నిక్కవం
బే మదినిల్ప గాథికొడుకే కమఁగూరిమిఁజూపి పిమ్మటన్
ఓమఁగలాఁడుచూ మనల, నొప్పులగుం దుద కెల్లతప్పులున్ 184

చం॥ పగబువిదాల్పు చీకటులఁ బాపెడి సిదగు తేజుపొర్దుఁ గ
ప్పుఁగ నలగాధపట్టి వడిఁబంపెడి టక్కులమూఁకమబ్బుచా
లెగురఁగఁగొట్ట నాదఘన యీఁలుపుగాడుపు నెప్డుఁగూర్మి మ
న్పుఁగ నెలదాల్పు క్రొత్తడిసి నామదినిల్పెద నమ్ము రాయఁడా! 185

ఉ॥ నాదఘనోముపంటవలనన్ విను రాయఁడ! నేలనెల్ల మా
జాదమొకింత శోక పజలందఱుమన్ననఁ బొద్దుజందురుల్
ప్రోదిగనుండునంతతఱిఁ బ్రోవగ గ్రిమ్మటి నిన్ను నేల నా
యాదను బిందుమాధవునియన్నువ నెన్నుచునుందు నమ్ముమీ॥

కం॥ ఈజన్ని గట్టు గెరలఁగ
నీజోగికొమారుఁడాడె నేడి యదియ మీ
తేజఁ బెనుచు పాడియయని
రోజక నముఁగొడుకు నొసఁగి ప్రోవుము నిజమున్॥ 187

కం॥ మామీఁదిపేర్మి వదలు, మిఁ
కేమైనంగాని నిజము నేలటలో నీ
నేమము వదలకు, వేలుపు
లోమంథలరునిన్ను మమ్ము, నాదవెకు ననమున్॥ 188

తే॥ అనుచు వెండియు మగనిచు ట్టరిగి మొక్కి
యతని బొమ్మ నెడఁదఁదమ్మి హత్తఁజేసి

నిలుచునాచంద్రమతిఁగాంచి నెనరువిడిచి
చెంగుమనిలేచి కాలకౌశికుఁడు వడిగ॥ 189

ఉ॥ "నాదుకనుల్ మొఱంగి యిట నక్కఁగఁజూచెద వూరకుందునే
చేదబెసొమ్ము మెక్కకయ చెమ్మటలూడిచి కూర్చులిబ్బి నీ
మీఁదనె పోసినాఁడ, నిఁకమీఁదట పీనిని బాసి రాసిచో
మోదెద"నంచు వెన్నొడిచి పూసికగాఁ గఱుఁబట్టి యీడ్చుచున్॥

తే॥ చెదర కింటింటఁ దాను దెచ్చికొనినట్టి
దవసముల ముల్లెలెల్లఁ బ్రాతవలువందు
నొక్కమూటగఁగట్టి యాయువిదనెత్తిఁ
బెట్టి "నడునడు" మని కేలఁ గొట్టుటయును॥ 191

తే॥ తలబరువుమోయునలవాటు గలుగువారు
సైతమును నెత్తిమోయఁగాఁజాలనట్టి
మూట నెత్తిననిడుకొని పూవుఁబోఁడి
బిడ్డఁ గయిపట్టుకొని నడిపించుకొనుచు॥ 192

ఉ॥ కన్నులఁగాఱునీరు చనుకట్టును నాన్పఁగ జెక్కుదోయిపై
మున్న తొరంగుచెమ్మటలబొట్టులు ముత్తెములట్లు మూపుపై
నున్న చెఱుఁగుపైఁబడి యొప్పఁగ నెన్నడు మల్లలాడఁగా
బన్నములెల్ల నేర్చి మలపట్టినిగొల్చుచుఁ బోవుచున్నెడన్॥ 193

వ॥ కాశినిగల్గు వాడవాడలంగల యాఁడువాండ్రంద అచ్చేడి
యాఁగని తమలోఁ దారెట్లని కొనియాడఁదొడంగిరి. 194

ఉ॥ "చక్కదనంబు గోము గల చానఁగ దీనినిబుట్టఁజేసి తా
నొక్కెడ బాన్పుపై తలకునోపనిబర్వును మోయుచుండఁగా
నక్కట! దీనికేర్పఱచె, నయ్యయొ! బమ్మకు బుద్ధిలేదొకో,
యక్కటికంబు సున్నయొకొ, యన్నువ నోములపంట లిట్టివొ॥

కం॥ పిన్నతనము గారాబము
వన్నెయు వాసియును జూడఁ బాల్గారెడి యీ

చిన్నికొమారుం డొరుకడ
మన్ని బ్రతికినపుడు కాదె మన మెన్నవలెన్॥ 196

ఉ॥ ఆవును లేఁగ నీడ్చుకొనుచగ్గెడి బెబ్బులిన్బోలె వీరికిన్
జీవదలిర్పఁ దిట్టుచును జేతుల మొట్టుచుఁ గాఁకఁజూపి కొం
పోవుచునుండె, నిట్టి మొరపోతగు బాపఁడు వీఁడు వీరి కే
త్రోవను దారసిల్లెనొకో, తుంటరి వీఁడొక నేలవేలుపే॥ 197

సీ॥ పుడమి వేల్పంచుఁ జెప్పుటెకాని మునుఁగఁడు
సందె వార్చఁడు కడు బందెకాఁడు
పొత్తంబుఁ గేలనొప్పఁగఁ దాల్చునేకాని
యోనమాలనఁగ నేమో యెఱుఁగఁడు
జందెంబు మెడలోనఁ బొందియుండుటెకాని
మంతరంబుల బూతుమాటలనును
బూదిరేకలు మొగంబునఁ దాల్చునేకాని
వెలివాడనింటింట బిచ్చమెత్తు
తబను తొలిమిన్కు చదువు లీతనికినిల్లె
తాల్మిమంచియు నీతని దరిసిలేవు
బాపనిగ నెట్లు పుట్టించె బమ్మ వీని
వీనికంటెను దెలికవాఁడైన మెఱుఁగు॥ 198

కం॥ తద్దయుఁ డబ్బుండుటచేఁ
బెద్దలు మనవారు వీని వెలిబుచ్చరు గా
కద్దిర బాపఁడె యీతం
డొద్దికఁ బైకంబు జగమునొంచునుగాదే"॥ 199

మ॥ అని యిట్లాతని దూఱుచాయుపిదకై యాబిడ్డకై కుంది మ్రూఁ
గిన ప్రోయాలులఁ గాలకౌశికుఁడు నే కిన్కొంది చేగట్టిగం
టునఁ గోలన్వడి వారలందఱును సందుల్ గొందులంజొచ్చి రం
తను నాబాపఁడు వారిఁగొంచుఁ దన యింటంజేరఁగా నేగుడు॥

కం॥ అక్కాలకౌశికునికాల్
దొ్రక్కిన రాకాసి వెలఁది రోసపుముదలన్
వెక్కసపు బమ్మసారులు
గ్రక్కున నొక కొందఱతని గలియఁబడి నడిన్॥ 201

ఉ॥ ఒక్కఁడు కట్టులాగుకొనె, నొక్కఁడు గడ్డముపట్టిపీఁకె, ని
కొక్కఁడు జుట్టుఁబట్టిదిగనూఁచె గుద్దులు వేసె నొక్కఁడిం
కొక్కఁడు ద్రెంచెజందెముల, నొక్కఁడు గుడ్డలఁజీల్చె, మీసముల్
ఒక్కఁడు వట్టియూచె, మఱియొక్కఁడు పైనుమిసెన్ బసందుగాన్

ఉ॥ కొక్కసి మీఁద ద్రావెనొకకుఱ్ఱఁడు, బొట్టును నాకెనొక్కఁ, డిం
కొక్కఁడు నొడపైఁజఱచె నొక్కఁడుఁడుసొక్కియటంచుఁ బంచె బల్
సొక్కుల బమ్మసారితగు కోఁతుల నూటికి జోడునాఁగ, ని
ట్లక్కజమొంద మిన్నకయ యల్లరిఁ జేసెడి బమ్మసార్లకున్ 203

తే॥ చంద్రమతి మ్రొక్కి "ఋషివేల్పుకందులార!
నాపయిని నెనరుంచి యీ పాఁపనయ్య
నేలుఁ"డని విన్నవించుఁడు నిలువుమెయి
నా పెపల్కులకలరి వారందఱపుడు 204

శా॥ "అమ్మా! నీదగునాలుడింజెనటి కొయ్యన్ మోఱకున్ వీసిఁబో
నిమ్మంచున్ విడనాడినారమది కల్కీ! నీయింద్రేముడిన్
జుమ్మా, నీవిపుడేగకుండినను నీసుల్ రోసముల్ దీరఁగా
నిమ్మంకున్ గడిత్రాళ్ళఁగట్టి యొడలెల్లన్ నారగాఁజీఱమే" 205

మ॥ అనుచుం జెప్పుచు బమ్మసార్ల(రుగఁగా)నచ్చేడియుం గాంచి త్రొ
క్కిన తాఁచుం బలె రేఁగి పాపఁడను, "నం గీడొందనొప్పించిపో
యిన వీండ్రెల్లదలార్లచేఁ బడరె యొక్కింతాగినన్, బాపురే!
చనఁగాఁజేసితి చూఁడు నీపని యొకంజన్ దాటినం బట్టెదన్" 206

కం॥ అని పరుసంబులు వలుకుచుఁ
దనయింటికి మెల్లగాను దక్కుచుఁజొరుడున్

బెనునూకాలమ్మయనం
గనుపోకుల కత్తియనఁగగండు మొగముతోఁ 207

సీ॥ మూఁగుడు మేనఁజెమ్మట కంపువెలిగ్రమ్మ
బట్టియార్పులఁ బోలి పలుకులెసఁగఁ
బుడమినినడువ దిబ్బుమని చప్పుడుపుట్ట
నుయ్యేలలట్లు కేళ్ళూఁగుచుండ
తిరుగుడుకండ్ల వెక్కురు చూపులే తేరఁ
బాఱలవలె గొగ్గిపండ్లుదనరఁ
బేనుజబ్బునఁ దలపై సినున్న పెలంగ
సేనాలవలె గోళ్ళు పెలఁగుచుండఁ
దుట్టపెదవులుఁ బెనుబ్రేళ్ళు దోనికడుపు
సుడినెసలుఁగొంగమెడ యెండి సోలుచనులుఁ
దొట్రిముక్కు వెడఁదనోరు దొప్పచెవులుఁ
బొనరికానఁగఁబడు దయ్యమనఁగ నొప్పి 208

కం॥ వలమగునడుమును గలిగియు
డలువొడమఁగ నెదురఁగాఁబుడమి వేలుపుతో
య్యాలి కలహకంటకియనఁగఁ
జెలఁగెడి చెలిఁగాంచి తేసిచేడె వెఱఁగున్॥ 209

ఉ॥ పిల్లినిగాంచుచిల్కవలె బీతుననిల్చిన గోలఁజూచి యా
యల్లరికత్తె "యోరిమగఁడా! పెఱచేడియనోర్తుఁదెచ్చినా
యిల్లుచొరంగఁజేతువె, యిదే నినుమోదెదఁగాచుకో" మ్మటం
చొల్లక వాసిపైని బడి యుగ్గడు పీడఁగఁగొట్టెఱుక్కుడున్॥ 210

కం॥ చేతనయినంత మట్టుకు
నాతఁడుఁదన యింతిఁబట్టి యడఁచె, నిటులబల్
ప్రోఁతయొదవఁ గొట్టుకొనుచు
వాతలతోఁ బెనఁగి నేలఁబడి పొర్లుటయున్॥ 211

తే॥ అపుడమి వేల్పుకవఁగాంచి యక్కజంబు
పొదువఁ దొగపగకాలపు రాపొలఁతియాల్వ
దనము మించియుఁదగవు నేర్పునుదిరంబుఁ
గలుగు మాటలతో నిట్లు పలుకఁజొచ్చె 212

శా॥ "ఔరా! యిట్టుల దెబ్బలాడు మగవాండ్రాడంగులున్ నేలను
న్నారే? దోసగు రాదె? లాఁతిపజ విన్నన్ నవ్వరే? సిగ్గుగా
దే? రాకాసితనాలఁ జెల్లుబడికద్దే యిచ్చోటం, జాలుఁజా
లీరింకన్ జగడంబులాడకుఁడు, లెండీ పోరుటల్ నాయమే॥ 213

కం॥ నీరును బాలును గలిసిన
సోరునఁ గాఁపురము సేయఁజను నాల్మగ లి
ట్లూరక యే పోరుటతగ
వే? రట్టిడిగా దెవారి కిచ్చట నచటన్"॥ 142

వ॥ అని కలహకంటకి దెస దిరిగి నెమ్మదిఁగోఁ జల్లసపల్కుల
నిట్లనియె. 215

మ॥ మగవాండ్రొక్కెడఁ గాకఁ జూపినను గొమ్మల్ వారితోఁ బోరుటల్
దగునే? తిట్టినఁ గొట్టినన్ మగని మైఁ దప్పించి మార్వల్కు మొ
త్తఁగఁ బోయాండ్రకుఁ బాడియౌనె, గడివింతల్ పుట్టెనే, వేల్పుఁగా
మగనింగొట్టుటకంటెఁ గ్రొత్తడికి నేమంబున్నదే చూడఁగన్॥ 216

మ॥ వినుమా చేడియ! మున్ను జోగులచెలుల్ పేరెక్కి రేకొంద, తా
ననబోండ్లందఱు వేల్పులట్ల మగలన్ నాయంబుగాఁ గొల్చినం
దునఁగాదే యసమొంది పేర్వడసి రెందున్, సామియుం బాపువే
ల్పును జేపట్టునుగండెకాక పెఱలెప్పుఁ గారుపూ లేమకున్॥ 217

సీ॥ ఇక్కట్లతమ్ముల నేర్పంగఁజాలుచం
దురుమిన్కు మగని నెన్నుట మగువకు
వినుజగమిడునట్టి పెనుమంతరపుగట్టు
పెన్మిటిఁగొల్చుట బిత్తరికిని

'యసమిడుపీవి యేయన్న వరుస గేలు
వట్టిన వానికీఁ బట్టు జోహారు
సిరులనిచ్చెడి నోము విరిబోడికిసి గాలు
ద్రొక్కినవానికి మ్రొక్కుకొనుట
అట్టి పెన్మిటిఁగోసిన యతివయొప్పుడుఁ
తామరలఁ గ్రొస్సికొమరుసితాస్రినందు
బిడ్డెలసుగాంచునంచుఁ బ్రావిడ్డెలందుఁ
జదువుచుండఁగ వినవొ నిచ్చలును దేవ! ॥ 218

తే॥ ఆఁడుదానికి మంచిచోప్పమరకున్న
మగఁడు చెలినొంచు ప్రోవనెఱుఁగకయున్న
నాలుమగలకుఁగల పోత్తులకట! కాం
కౌశికకలహాకంటకుల్ కరశికాదె॥ 219

చ॥ అనియిటులీల్పుటక్కటిల నచ్చపునాయపుఁ దెల్విపట్టఁ
లెక్కనబుపితాల్ప నాతిఁగనికిన్కనుంగవ జేగురింపఁగాఁ
బెనిమిటిపట్టుకొల్పడిచి బీత్రోదనింబెడి సోకుచూపుతోఁ
గను హజలందఱుక్ వడకఁ గాదయారుపువంటినాదుతోన్ 220

క॥ గడగడయని ఘోడయని చెలి
యడలఁగ నేనుపఁగి దుముకనరి గెడిసింగగ
పుడబాయింపున నాయమ
కెడఁదరిసియుఁగలహాకంటకి పలికెనిటులన్॥ 221

క॥ "నిన్నెవరుతోడి తెచ్చిరె
యన్నవ! యిటుఁదగవు సెప్పుమనఁ చీటికి నే
తన్నెదఁజుమి నినుఁగూడన్
దిన్నగ నేఁజెప్పినట్లు తినుగకయున్నన్॥ 222

క॥ కతికీ! నివను నీలుపు
పలుకులెవరెఱుఁగరనుచుఁ బలికెను, చెప్పం

గలవారెకానిచేసెడి
చెలువెవ్వరు లేరటంచుఁ జెప్పుదుఁగడిమిన్॥ 223
ఆ॥ అట్టులీవు సేతువనిని న్నెఱుంగని
నాదుప్రోలుడంబ నమ్మఁగలనె
యీవుగరితవైననేమిపో సుకము పె
న్మిటిని జేరకిటకు మిసుకనేల॥ 224
కం॥ నామగనిఁ దగులుకొని నీ
వీమాడ్కిని వానికెత్తులిడి యెదిరింపం
గా మరలింతువె, తాళుము
చామా! నాచేతిదెబ్బఁ జవిచూతువు లే॥ 225
ఉ॥ నాపేరన్నను నీవెఱుంగవిదె, విన్నంబాఱ కీవ్రండఁగా
నోపంజాలుదె, మిత్తినైతము తలంకొందున్ ననుం జెప్పినన్
వేపర్వెత్తుదు రెగ్గుపొగ్గుపజ నాపేరూద, నాయిల్లనన్
బైపైనున్నదె, తోఁకచుక్కచుమి యివ్వాడంతకున్ బానిపా॥ 226
శా॥ నామాటన్న నోకంజదాటవెఱచుందా, నట్టి నాపెన్మిటిన్
మోమోటం బిసుమంతలేక బిడియంబున్ మాసి వెన్నంటిరా
నేమీ? వచ్చినఁ జచ్చినట్లు పడియుంటే బాగె, యట్లుండ, కీ
వీమాడ్కిన్ నను మందలించుటకు బోటీ! యేటియిల్లాలవే"॥ 227
కం॥ అని కఱకులు వలుకుచురా
యనిచిలుకలకొలికిబుగ్గలడఁచి పొడుచుచున్
గొనబైనకొప్పుఁ జేగొని
తనియని కినుకమెయినీడ్చి తన్నుచునుండన్ 228
తే॥ ఆలిగొట్టిన దెబ్బల నలసిసొలసి
యొడలెఱుంగక నేలపైఁబడిపొరలుచు
నెట్టకేలకుఁ దెలివొందియిట్టులనియె
కాలకౌశికుఁ డాలినిగాంచి మ్రొక్కి॥ 229

ఉ॥ "నీకు జోహారులో చెలియ! నిక్కముఁ జెప్పెదఁ దప్పఁగావు మీ
యాకలికిన్ మతేమనకు, మీకిఁక నొక్కనివద్ద నూరకే
చేకొని తెచ్చినాఁడ, నెటు చెప్పెదొ యుట్టుల నూడిగంబులన్
మేకొనిచేయు నొప్పికొనె, మిన్నక మొత్తక దీనినేఁటమీ 230

ఆ॥ చిల్లిగవ్వయైనఁ జెదరకుండఁగ నచ్చు
బానిసను పడంగఁ గాఁడిగాదు
ఇంటిపనులఁ జేయు నీడ నలపొందెడి
నీకు వరపుదెప్పుడు నెగడవలదె"॥ 231

కం॥ అనికాళ్ళపైని బడి ప్రా
వనుమిడికెడి మగని సుత్తికను భాగ్యము గాంకన్
గనుగవనిష్ఠుంబు గాలఁగఁ
జనిరాయని వెంబడికొప్పు చయ్యనఁ గొనుచున్॥ 232

సీ॥ "శౌసి! యింతటినుంచి యొప్పగానాయింటి
పనులెల్లను దెల్లవారకుండఁ
జేయుచు నా చెప్పు చేఁతలలోనుండి
పడుకొను తటిఁ గాళ్ళఁబట్టవలయు
సికొడుకడవికి నిత్తెంబుఁజని విస్త
రాకులు మొదలుగా నచటనేను
గోయునట్టివి దెచ్చి తీరుగాఁబిల్లల
నెత్తికొనవలయు, నిట్లుకాని
నాడునిన్నును గుబ్బని నాదుమగని
నూరి పొలేరుతల్లికి నొప్పగింతు"
ననుచుఁదన్నుచు రాయని యన్ను చేత
నెడ తెగక పనులెల్లఁ జేయించుచుండె॥ 233

సీ॥ అచట హరిశ్చంద్రుఁ డనియెడి తేఁడాలి
నమ్మిన రొక్కంబునంతజోగి

కొడుకు చేతులఁ బోయఁ గొనివానిఁ దీవించి
"సురిగి నీవు నేను దిరిగినట్టి
పొద్దులకును నాకుఁ బుట్టవలసినట్టి
బత్తెము నతఁడు జీతఁబడియె, దీన
నింక నాయొజ్జ కీసీయనొప్పినలెబ్బిఁ
జేకూర్పవలె" నని చెప్పుటయును
బిక్కమొగమునబువి దాలుపుక్కుదక్కి
నన్నితలయూఁచినుగుటనున్నట్టివాఁత
కాసుఖునను గుందిడించి, "యయ్యో! యితఁడు
మోసమొనరించె, నిది యెంతదోస" మనుచు॥ 243

క॥ "విను మోనక్షత్రక నిన్ను నుపగ నా వెంటనంపునప్పుడు నీయొ
జ్జవలేదె నీకుబత్తెంబునొసఁగవలెనంచు, నిట్లుబొంకుట మేలే 235

కం॥ ఏదో యొకయూఆస్తి నా
పైఁదగిలించి లేనిపోని వంకలసిడినే
నూఁదిన బత్తెముఁ జెలుపఁగను
వాదే? యిఁక నైనఁ బోనివవలదే వసుగా!"॥ 236

చం॥ అనవుడు జేసిఁగాంచి "వినుమయ్య దొరా! నను బాపునప్పు మం
తనమున నాఁడు నొజ్జగఁడేఁ దప్పక వెంబడి యెన్నినాఁడులున్
జనెదవొ యన్నినాళ్ళకును సంబళముల్ గొను, మంచుఁ జెప్పిపు
చ్చెను, మది శేసి నాఁడనెకొ చెప్పినయట్టులఁ జేయకుండఁగన్॥237

తే॥ ఒజ్జసెప్పెడి దేమిటికో యితేఁడ!
జీతమిడనట్టి కొల్వను జేయునట్టి
వేదుకునె నేను, మంచిగాఁబోదు వేని
సరియె, లేకున్న నిగార కేచనను జమ్మి॥ 238

సీ॥ ఇంతియొకాకపి, న్రొఁడకుఁ జలికోర్చి
ముండులు రాళ్ళున్న కొండలెక్కి

వేళపట్టున మంచినీళులుఁదిండియు
నెఱుఁగక నీతోడ నీడనాడ
కఱకునేలనె గడ్డిగాదముల్ మేనెల్ల
గ్రుచ్చికొనఁగఁబండుకొనుచుఁదిరిగి
వేసరితినిగాదె, వేతనమిదుమని
తెలుపవలెనె, నీకుఁదెలియదొక్కొ
బంటనే నీకొఱకు నిట్లు పాట్లుపడఁగఁ
దింటనే నేఁటిదనుక నీది పయిసయిన
కొంటెవాఁడవుకావనుకొంటిని, నిటు
వంటివాఁడవె, తిరిగినబత్తె మిడవె॥ 239

తే॥ మున్గుటయు సందెవార్చుట మొదలు సేల
వేల్పులకుఁగల నేమముల్ విడిచి యూడు
వారునవ్వంగ నీతోడవచ్చినందు
కేమియిచ్చినఁబురుడె నీవెంచిచూడు॥ 240

కం॥ అరయు, మిపుడు నాచేతికి
దొరకినదెదో దానిఁగొనక త్రోసి పిదప నీ
దరికిని నాయొజ్జకడకుఁ
దిరిగిన నేమందు, రింత తెలియని పసినే॥ 241

తే॥ నీవిపుడు నాకిడినలబ్బి నిజము నాదు
బత్తెమగఁగొంటి, నాయొజ్జకిత్తునన్న
దంతయిదుదేని కొందు, లేదనఁగఁ బోదు
వే యెఱింగింపు, మాటలు వేయునేల॥ 242

ఉ॥ మంచిగనింతలోర్వ వినుమా నను సంతసమొందఁ జేతువం
చెంచితి, నిట్లుపల్కు-దని యింతయెఱింగినఁ దర్వకాఁడుగా
వించెడిచేఁతలన్ నెఱపివేయునె, నేనొనరించినట్టి మే
లెంచక నన్నుదూఱెదవె, యేఁ గడకుం బగనైతినే దొరా!" 243

చ॥ అనవుడు తేఁడు జోగికొడుకాడినమాటలఁ దెల్లవ్రాయి యి
ట్లనె ననుగూర్చి నీవు వెతలందఁగవచ్చుట లేదె, నీదునో
జ్జనిచినవచ్చితే, మములనంటిమెలంగెడినీకు మేలు లె
ట్లనునగుచుండు, నీటఁబడి యూనితినీరన నబ్బమేటికిన్॥ 244

క॥ అడవులఁజను మాబోటులు
విడియ మలలు గవులు గాక వెలయునె మేడల్
బెడిదంపుఁగఱకు నేలలె
పడకలగుంగాక మంచిపఱుపు లమరునే॥ 245

చ॥ పలుమఱు కాచినాఁడనని పల్కుచు వెంటనె కిన్కఁజూపుదే
చలితతఁ బండ్లనిచ్చునని చాటుచుఁ బెంచిననేలపుట్టు గా
డ్పులతతఁ బండ్లనీయదని డుల్లఁగఁ జేతురె? చావులేని ది
చ్చులు వడిఁ దాఁవునోటనె విసంబును గ్రోలఁగనెంతె కాఁకచేన్॥

చ॥ పరుసము లేలపల్కెదవు బాపఁడ! తాళుము, నేఁడొ రేపొ యే
వెరవుననైనఁ బైక మొడిఁబెట్టెదఁ గూలికినంచు, నీకుని
ష్ఠిరవగులిచ్చినంతయును నీవలెఁజు మ్మలగాధిపట్టికిన్
చిరముగుజోగియప్పు మును దీర్చవలెంగద హద్దుఁబెట్టుటన్॥ 247

క॥ కావున నిఱకటఁబెట్టక
ప్రోవుము, మునుజోగియప్పుఁబోఁగొట్టెడి తె
న్నివిడిననగును, బిమ్మట [illegible]
నీవడిగిన యట్లచేతులే" యన నలుకన్॥ 248

క॥ కసరుచు విసుకుచు "నిదె నీ
పసఁద్రెంచెదఁజూడు నాదువాసి" యనుచు న
క్కసుఁజూపుచు నక్షత్రకుఁ
డసుఱుమనుచుఁబల్కె నిట్లు లురలు నురవడిన్॥ 249

చ॥ "మడిఁబడినట్టినీర్విడిచి మబ్బును నీటికి దేవురించు పి
ఱిదివలెఁగానె? చేతి కొకఱవ్వయు లేకయె కూసినట్టి రాఁ

బడి వితఁజేసి మీావెనుక బత్తెముకై తిరుగాడుచుందునే
యిడవలెనన్న నిమ్మటుల నీయఁగ నెమ్మది లేకయుండినన్॥ 250

క॥ తగ నీచేఁగలకత్తిని
సిగఁగోని నాతలనునఱికి చేకొను నీడ
బ్బైగవేయలేదె యిడిన
ట్లుగనుంచితి నిదిగో" యని తటుక్కునఁ జూపన్॥ 251

ఉ॥ ఓమరుగోంగ! యంచుఁ జెవు లొయ్యనఁ జేతుల మూని "యాతఁడ
య్యో! మఱుమాటవల్కకుదు నోర్వనియట్టులనాడె, మాలఁడా
నేమొయితండు, బాపఁడని యెట్టులనమ్ముదు, మొండికట్టె నే
నేమనువాఁడ, లిబ్బి గడియించుటయెట్టులొయింక ముందటన్॥ 252

ఆ॥ ఏమిదోఁపదింక నేమిచేయుదు" నని
కాలిబొట్టవ్రేలు నేలపయిని
రాచికొనుచు మోము వ్రాలిచి కన్నుల
నీరుగార్చుకొనుచు నిలిచియుండి 253

క॥ తనయెద దురపిల్లెడివారఁ
గని నక్షత్రకుఁడువలుకుఁ గసికరమునుపీ
డినయెదతో "నిట్టులఁగుం
దిన మాయరవడిని నెవరుతీర్పగలారల్॥ 254

తే॥ మిన్ను కిరీతివంచురుచున్న నేమి
నచ్చు, మాయప్పుఁదీర్చెడివనరు వెదకు
గడువుగడచినపిదప నెక్కడైన
నిల్చువాఁడనె? యిఁక నేమనియెదొ చెపుమ! 255

శా॥ ఆలుంబిడ్డలనమ్మకొన్న పయుకంబా యయ్యొబత్తెం (బునా
కే) లాగింకటసొమ్ముఁదేఁగలవొ, నీకేమున్నది పైనఁ "దేఁ
జాలం బొ" మ్మనరాదె, యేటికిటు బల్ జాలంబుగావింతు, నీ
మేలే చెప్పినమాటలన్ వినవు, నీ కీపిచ్చియెట్లబ్బెనో! 256

ఉ॥ బంగరువంటియేలుబడిఁ బాసితి, కానలఁ బెక్కుబాము లు
ప్పొంగఁగఁ గ స్తినొందితివి, బోటిని బాపని నమ్ముకొంటి వీ
యంగ నిఁకేమి లేనితతినైనను లేదనరాదె, కల్లునే
యంగుటమిట్లు నేలపయి నల్లనరాచుచునిల్వ రొక్కముల్"॥ 257

మ॥ అనినక్షత్రకుఁడాడ నిట్లనియె రాయం "డీవు నాతోడఁ బ
ల్కిన దావంతయుఁ గల్లగానిదయినట్లే చొప్పడున్, నిన్నుఁబో
లిన యేతర్లకుఁగాని యొప్పుటకు వీలే, విన్ము, నాబోంట్లకున్
మనినం జచ్చినఁ బేరుగాంచవలెఁజుమ్మా, కానిపుట్టేటికిన్॥ 258

చ॥ పలుమఱునన్ను బొంకుమనిపల్కుటపాడియె, బొంకనొప్పినన్
దొలుత నె బొంక నే, యిఁక బదుల్ మఱియేమియుఁ జెప్పఁబోకు, మే
వలనను దబ్బఱల్ పలుకువాఁడను గానని నమ్ము, మప్పునీ
వలెననివచ్చి యిట్లు తెగువన్ గరుసుల్ పలుకంగఁ జెల్లునే॥ 259

తే॥ కాన వ న్నింకనైన నీగడుసుపోక
లందుముంపక సాకుమోయయ్య! నీకు
దండములువెట్టుచున్నాఁడ, నండఁజేరి
మోముమనువానిఁ గావకయుంట లెస్స॥ 260

మ॥ వినునక్షత్రక! యేమిలేదుకద లిబ్బింగూర్ప నావద్ద, నిం
కను బాలంబొనరించినన్ గడువువ్రాఁ గర్జంబదెట్లైన బొం
కినదోసంబగు నాకుఁ,గాన నిట సాకిగ్గాచు వేవెల్గు వె
న్నునిశాకన్నులు నెట్టకంటిదొర వెన్నుం డొప్పఁగాఁ జెప్పెదన్॥

తే॥ నీకు నీయొజ్జకును నెంతయీయవలెనొ
యంతసొమ్ముకు నన్నేరికైన నమ్మి
లిబ్బిఁగొని నాదుబతమువిల్పి నెనరుంచి
యప్పుదీరినదని చెప్పి యరుగుమయ్య॥ 262

క॥ ఇదె ముమ్మాటికి సెల"వని
మదిలో నెలతాల్పుకొలువు మఱవక కడిమిన్

జదికిలఁబడికూర్చుండిన
నదినక్షత్రకుఁడు గాంచి "యద్దిర!" యనుచున్ 263

చ॥ "పుడమిని నెందఱేలికలు పుట్టిరి చచ్చిరి, యిట్టిబీరముం
గడిమియుఁ గల్గి కాఱియలు గాసిలఁజేసినయప్పుడైనన్
విడువనిగుట్టు సత్త్వమును వీడనిపట్టును గల్గి మన్న రే
రొయొడయొఁడనంగ నీతఁడె, మఱ్ఱొర్లోకరీతని సాటివత్తురే"॥ 264

కం॥ అనిమది నెన్నుచు నేలిక
గొనబగువలకేలుఁ జేతఁగొని యంగడికిన్
జనుమని గెంటుచు నందఱు
వినఁగనసియెఁ బెద్దయెలుగు వినబడనచటన్ ॥ 265

సీ॥ సతవీవులను గెల్పుచక్కఁదెల్పెడికంబ
ములనెత్తఁజేసిన పోటుకాఁడు
నేలనంతయు గాధిసుతునకఱలేని
యెద వేడ్కనిచ్చిన యీవికాఁడు
అడవిలో బేతాళుఁడను సోకుదొరగెల్చి
జడదార్లనందఱ సాకినాఁడు
ఎగిరెడు నరగలి నింకింపఁజేసిన
కొత్తడిమిన్న కాల్ ద్రొక్కినాఁడు
ప్రాగ్వంగడమునఁబుట్టి పాలిచినాఁడు
అలత్రిశంకుండనియెడు రాయనికొమరుఁడు
నగుహరిశ్చంద్రుఁడనఁబడునతని వీని
విల్తుఁబజలార! కొనుఁడన్న విలువనిచ్చి"॥ 266

తే॥ అనుచునిటఁబ్రోలియంగళ్ల నమ్ముచుండె
నంతకునుమున్న తబము నేర్పలరమాని
కంపుదుద్దనఁబడు రేవుకడనుగాధి
సిసువు సెతరులకానొందు నెగడఁజేసి॥ 267

చం॥ జమునిదలంచుడున్ గుదియఁ జక్కఁగఁ దాలిచి లెంకలెల్లఁ గొ
ల్వ మొఱకుదున్న నెక్కి నలువంకల మ్రోఁదగు కప్పరాలజ
గ్గు మెఱుఁగు గ్రాలఁ దమ్మిచెలికుఱ్ఱఁడు వచ్చియు బత్తిమ్రొక్కి వె
న్నిమురుచు గాఢపట్టి కడు నేస్తముఁ జూపుచు వానికిట్లనున్॥ 268

చం॥ "పెతరులసామి! నాయెడలఁ బ్రేముడి (దాలిచి) యీవు మాలగా
జతపడు వేసమూని యిట జానగు కాటినిగాచు పెద్దవై
కొతుకక నేలనంతయు మిగుల్పడకుండఁగ నాకునిచ్చి మున్
బతమునకంచు నాకిడిన పైకము లేమి నిజంబుమన్పఁగాన్॥ 269

కం॥ ఈపీటంబడి యమ్ముడు
వ్రేవఁదిరుగు ప్రొద్దుకొలఁపుఁ బుట్టులగమికిన్
రావు హరిశ్చంద్రుఁడు నా
నీవరిపులిమైన రాయఁ డేమిమ్మన్నన్॥ 270

ఆ॥ అంతరొక్కమిచ్చి యతనినిగొని మన
నంపుఁగాపరిగ నొనర్చి వాని
చేత రోఁతమైన చెయువులఁ జేయించి
చేవఁ జెఱిపి బొంకఁ జేయవలయు॥ 271

ఆ॥ నేను జెప్పినటుల [illegible] చేయకయున్నఁ
దిట్టవాఁడ" ననుచు నొట్టుఁ బెట్టఁ
గాఁకతబిసి యితని జూకొట్ట మేలని
రూపుమాప్ప జముఁడు రోయ కొప్పి॥ 272

సీ॥ నలుపుపై నెఱుపుచుక్కలగోచి వ్రేలాడ
బలుమొల మోటుదుప్పటి సెలంగ
చెదరి చెందిరఁ బొట్టు నుదుటిపైఁ గాన్పింప
గడిమెడఁ గఱివెండికంటె దనరఁ
దలపైని నల్లముతకగుడ్డచుట్టొప్ప
డాచెవికొప్ప బావిలీ చెలంగ

వలకేల దాపుకన్నుల దుడ్డుకఱ్ఱొప్ప
జతకిఱ్ఱుచెప్పు లంజలనుదనరఁ
చెవ్వాలనుగుట్టుపనిముట్ల నొప్పుబుంగ
తాఁగుపాయయు బుజములఁగ్రాలుచుండఁ
కల్లులొట్టియ ముడ్డివెన్కనుజెలంగ
వీరబాహుండునాఁగను వెలసి జముఁడు॥ 273

చ॥ మఱిమఱి కల్లుఁద్రావుచును మత్తిలిజోగుచుఁ గన్ను లెఱ్ఱనై
మఱకువనింపఁ ద న్నెదుటిమానిసులం గుఱుతింపలేక చీ
దఱగలిగించుచుఙ్ విలగ దబ్బఱపాటలఁబాడు బాడుచుఙ్
బఱగుచుఁ బ్రేలుచుం బడుచు నూఁతగ దుడ్డునుబట్టి యూఁగుచుఙ్॥

తే॥ కల్లుమత్తునకునుదోడు నల్లమందు
మత్తుగలియుట నలజడి మడఁగి కూర్కు
నంది మెలఁకువరాఁ దూలి యరుగుపొకటఁ
దన్నుఁగనితోలఁగెడివారి నెన్నినగుచు॥ 275

క॥ ఎన్నఁ ద్రిశంకొనికుమరుం
డున్న యెడకుఁబోయి తెప్పలుంకుంచివెసఙ్
గన్నులఁదెఱచుచుఁ గల్లుఙ్
గొన్నగవులునోటవెడలఁ గొతుకుపలుకులఙ్॥ 276

తే॥ "ఓరి! రేబవలనక నఙ్జేరి నేను
జెప్పునట్టుల నానతిదప్పకెపుడు
నాకునూడిగపుఁబను లొనర్తు వేని
నమ్మ నినుఁగొందు నితఁడన్న సొమ్మునిచ్చి"॥ 277

చ॥ అనవుడురాయఁ డల్కమెయి నాతనిఁగన్గొని "యోరిమాల! క్రొ
వ్వొనయఁగద్రాఁగి మైమఱచి యెచ్చట నెవ్వరితోడ నెట్లుప
ల్కనఁదగునో యెఱుంగ కిట లేనివిడబ్బుదె? విన్ను మానిక
మ్మనికొలపుందణిఙ్ ననుఁ గబుర్లె కొనంగనునీకుః గావరీ॥ 278

క॥ కడకాలమునఁ బుట్టిన పాల
కుడుపరి నీవేడ నన్నుఁ గొనుటేడ నితం
డడిగిన విడిముడి యిడుటె
క్కుడఁ బొమ్మన వాఁడు చేసెఁ గని యిట్లనియెన్॥ 279

చ॥ "గుదిగొని రోసకాండ్రగమి గుప్పిమ్మిద, వేల్పులు సైతమెంత్రు నన్
బదిలము నాయముం గలుగువాఁడని, నీకగునొజ్జయాలిగా
పదుగును నాకాలంబు నొకవాసిగలట్టిది చుమ్మ, నేన యే
కొదవయు లేక యీవసుగు కోరిన పైకము నీయఁజాలెదన్॥ 280

క॥ ఏ నెవఁడనైన నేటికి
రోనిడికొనం ద(గ్గు హెచ్చు) రొంజుడు లేలా
మానుము కాలముల పేర్ల
లైనను నీవేల యమ్ముడయ్యెదొ చెపుమా॥ 281

ఉ॥ అంగడి నమ్మఁ దేఁబడిన దంటఁ గగానిదియైన నానుగా
కంగుదలిర్పఁ బైకమిడి యన్నికాలంబులవార లొక్కపా
టంగొనరాదె? సామ్ములిడుటం గొనువారలె యెక్కుడంద్రు, గో
సంగినటన్న గోడడఁచి చాకిరి కమ్ముదు గమ్ము నాకిటన్"॥ 282

క॥ ఈరహిఁగ హరిశ్చంద్రుడు
పేరిదొరయు మాలఁడును సబీలుపడకయుం
టారసి యిరువురనమికిఁ
జేరి పిలువబడకె తగవుఁ జెప్పెడి వేడ్కన్॥ 283

తే॥ కొంచకిట్లనె నతుత్రికుండు "పేఁడ!
యడ్డుఁ జెప్పకు కొనవచ్చినట్టివాని
కీవు నాతోడ "నింకనన్నేరికైన
నమ్మకొని లిబ్బిఁ గొను" మనియనఁగ లేదె॥ 284

క॥ మొదట నె నాతోఁ జెప్పెడి
యదను ననే "కాలఁదివాని కమ్ముదుపో" నం

చదిరా! పలిక్కిన పులుగుఁ
గద, వెంటనె పలుకు గొంకుగావింతె దొరా!॥ 285

తే॥ అక్కొనర్చిన నాయొజ్జ కగును మేలు
ఇప్పు డమ్ముఁగఁబడు ఘోర మేమి లేదు
ఈతఁ డెవఁడైన నాకేమి యేను దిబ్బ
బంగరుఁడఁగాని కొలములపనియె లేదు॥ 286

కం॥ ఇవ్వాల్మలచేతనిదిగు
సొమ్మిప్పించెదవొ లేక చోటిచ్చెదవొ
తెమ్మనుచు నమ్మురుగఁగ
నెమ్మొయిసి రెంటవనుకో మొఱఁగఁగనిమ్మా 287

కం॥ విను మింకొకటి, యితనివ
ద్దనుగాక మొక్కవానివరి పసుపుసిగాఁ
గను సిఁబచ్చో నిప్పిం
చినఁగొన, పితసక విన్నుఁ జెరిచి విడుతుర్" 288

వ॥ అనుచుర్ బాపని నెచ్చి మాలఁ డను"నాయ ఓపువాఁడుచ్చి,తా
డినమాటల్ గడిదాటకియ్య, వినుచుంటె కాదె, యీతాను
న్నసియొం గొంచెపువాఁడవంచు, నది యుక్కైనన్ నాయొకంజొచ్చె,ని
త్తుము నీకోరినవైకమో, యదినాతో నైళమె తెల్పుమా" 280

కం॥ నావుడు "జోగికొమారుఁడు
తావిడసిమాల, కితఁడు తక్కిడికొఁ"డు
చావి వెడల నుస్సురనుచు
వానిప్పుక నేఁడు తిచ్చపడియుండుటయుర్ 290

తే॥ అదియె సన్నగనెంచి యిట్లనియె నేల
వేల్పు సురియాంగిత్తో"నేఁడు వేఁగిలేచి
యేరిఁగాంచితినో, పైకమెల్ల నొకటఁ
జేరు, నేఁటికి నివల్లఁ గీరునప్పు 291

కం॥ వినుమో గాంబరి! యెన్నఁడు
ఋషి నిలఁబడి మొక్కఁడు గన్న నెగమిాటిన నే
డ నది నిలచిపడు నంతే
త్తునఁ బైకపురాసి యిచ్చి దొరఁ గొనవలయున్॥ 292

ఉ॥ అనుడున్ మాలఁడు వలెక్కనిట్లు "ఋషివేల్పా! నీవు తెమ్మన్న సొ
పున సొమ్మిచ్చెదఁగాని యుల్లమున కిపుడున్ సందియంబొందుచు
న్నట్టు, నదేమన్ననుపి, న్నితండు తన బోటిన్ బిడ్డలం గాఁపురం
బును బోఁజిమ్మినయంతకే, యితని మొప్పున్ నమ్మఁగా నెట్లగున్"

ఉ॥ కేవగ లూడిగంపుఁబని కెట్టిగఁ జెప్పిన నోర్చి దొంగగా
కేవదొలంగఁగా మసలు చేనెటు చెప్పిన నట్లు చేయఁగా
దె విను మాతనిం గొనెద సింతగ సొమ్మిడి, యట్లు చేయకే
కావరికిం గొనిస్తి కనుగప్పిం దొలంగిన మోసమేకదా॥ 294

కం॥ అంతలు వచ్చిన నెవ్వరి
చెంతకరిగి సొమ్ముఁ దిరిగ చేకొనఁగలనో
స్వాతమెఱింగింపుము, సొ
మ్మెంతట గడిదొసకారియసి యెఱుఁగవచ్చెన్॥ 295

తే॥ పైకమిడ సిప్ప సిరిన్నుఁబట్టిపోను
వెనుకఁ గనుగప్పి యీతండు వెడలిపోవ
రెంటఁ జెడు గొగినా సేన కొమ్మరి
వెనుక మరపిల్లి సిరి సితనముగాదె॥ 296

కం॥ అని మాలఁడు వల్కిన పే
సిసిగన్నుసి తబిసికొండుకు "సహితసి త
ల్లినొ నమ్మించి పయికము"
మని పలుమఱు నొవ్వఁబలుక నడలి నొకొండుఁడున్॥ 297

తే॥ "ఈతఁడితఁడు నన్గొన నెవరుఁ బెఱలు
వచ్చుటయు లేదె యీమాలవాఁడుగాక

మేరలోపలసామ్మికై మెలఁగఁబడినఁ
బడినవెతలెల్ల వితలెన్నె పరఁగుఁగాదె! 298

తే॥ కాన నెవఁడైన ననేమి పైకంబునిచ్చు
వాఁడపో బతమునిల్పు వాఁడు నాకు
సత్యమే గెల్పునిమునం చాటునట్టి
ప్రామినుకుపలుక నన్నెపు [illegible]మ్ముఁగాత॥ 299

చ॥ కొలమును బూదిలోఁగలిపికొన్నను సత్యముగావనెంతు,నీ
తులువకు నమ్మకంబుయిన్రోవకునొప్పమ గాధపట్టికి
వలసినపైకమంత నొకపట్టుగ ముట్టఁగఁజేసి నేఁటిలోఁ
దలఁగద [illegible]గిచేఁగలుగు తక్కిడిసందు బారినుండియున్॥ 300

చ॥ అని యెద నెంచి మాలఁగని "యక్కట! నిమదిలోన నమ్మినన్
గొనుమిదె పున్కడాల్పు మునుగొంగయె సాక్షి నీకు నాకు నిం
కనెకటిపిమ్మ సత్యమునకై యిటు లమ్ముడు వోపునేను బా
డిపవదలంగనొప్పగునె [illegible]పురమొంతలువచ్చి ముంచినన్॥ 301

ఉ॥ పుట్టినెఁ [illegible]సువంగి తపుఁ[illegible]దిని,గ[illegible]లనాడు లేక బల్
పట్టున నేలఁబొసితిని, పైదలిబిడ్డల నమ్మికొంటి,ని
క్కట్టుల నింతకోర్చి పాయకంబునకున్ [illegible] యిపన్ను యూపయున్
ఎట్టుల నాయమున్ వదలునేకపుఁదాల్పునొ [illegible]॥ 302

ఉ॥ స[illegible]గా [illegible]చాలికతపడి[illegible] మేలెనే [illegible]గా
సత్యపరోక్షుగా నెపరుచక్కియెబంగారుగాఁగ నెమ్మదిన్
సత్యము నెంచుచుండు, నిదె నిక్కమటంచును నైకుబూతముల్
ఒత్తియనంగఁ జేయఁగల నోరిమి నన్నిని యిమ్ము పైకమున్॥ 303

తే॥ నిజము పలుకడె చెలిపెడి నీకు మాల!
విదియఁ గానఁబడని నెల తదియనాఁడు
తనకుఁదాఁ జూపఱులకంటె కెనయుఁగాదె
కాన ననునమ్మికొనుము జంకంగవలదు॥ 304

ఉ॥ ఉల్లము [illegible]
ల్లిలపనుల్ [illegible]
యెల్లిద [illegible]
ల్లులస [illegible] ॥305

తే॥ [illegible]
తెచ్చి [illegible]
దాని [illegible]
[illegible] 306

వ॥ అంత [illegible]

చ॥ [illegible]
[illegible]
[illegible]
[illegible] 307

[illegible]
[illegible]
[illegible]
[illegible] 309

[illegible]
[illegible]
[illegible]
[illegible] 310

[illegible]

ఇది శ్రీ [illegible]
[illegible]
[illegible]
[illegible]



శ్రీశుభమస్తు.

శుద్ధాంధ్రహరిశ్చంద్రచరిత్ర.

పంచమాశ్వాసము.

కం॥ సిరి పేరురమునఁగలిగిన
దొరఁగొల్చుటయందు నెడఁదఁ గొఱ్ఱెలకుండన్
దిరముగనిలిపిన ప్రెగడా!
గరుసుగలుగుపనుల ససముగాఁ జినమగఁడా! 1

కం॥ ఆలింపు ప్రాస్తకొఁకుకుని చూఁబనకుమ్మకఁ జుతవిసనూలిల్లని మోర్
ఆలాగునతఁడు త్రెకుఁ దేలిక నామాలకమ్మ యోగినపిదపన్ ॥ 2

తే॥ గీ॥ నేలదాలుపు ప్రైఁ దనకేలఁ బట్టి
రమ్మనుచులాగి ఘోని బుజమ్ములందుఁ
గంపుగొట్టెడి తోఁఘలకట్టలునిచి
మూలఁ దేలికఁ గొంపోవ వేళయాదు॥ 3

చం॥ తిపరికయొ తమంతటను దీవనలిచ్చిరి పేర్మ మాల ప
రువఁగలయన్ని వాఖ్య దొరప్రమోలకు నాకలిదప్పి లేగకు
డవలయు మాల కూశిగ మొనర్చుట వైశిమ తేఁడు పాసి యే
గవలయునంచు వేఁబపులు; కస్తికి మంచియె చేర్మెసూఁగదా?॥ 4

తే॥ గీ॥ అంత నామాలవాఁడిచ్చినట్టి వాని
నెల్లఁగొని రోఁతనొందక యాసుమాసి
వాని ముసుపటినొకర్లలో నొకందు
ఘాలె రాయఁడు వడిగఁ బోవుచును ముందు॥ 5

సీ॥ కెడసినమోకఁపు నంజుడిమెకల్గఁగా నేగు
కాకుల గద్దల కాఁపురంబు

నలువిగానక్షత్రకంపుల కాటపట్టు క
న్పెరనోల ప్రేగుగుములుల నెఱవు
చీము నెత్తులనాఁ జేరుచీమల కుంకి
వాలసుకై మూఁగు నీఁగలకు నట్టు
యెముకలకై పోరు నెమ్ముకుక్కలంబస
పలుతోళ్ళనాన్పు గుంటలకు నిరువు

తే॥ గీ॥ ఉరవుగాఁ ద్రావి మైకాన నొడలెఱుఁగక
చియ్యముక్కల కొండొర్లు కయ్యమాడు
చుండు నా సాదిచెనటిపట్లుండుగుడిసె
లలరు మాలలపేట తాఁ డపుడు గాంచె॥ 6

చ॥ కనుఁగొని కుళ్లు గాఁ గొదవఁగాఁ గుడునేవఁపుఁగంపులొప్ప పే
టనుబడి రోఁతనొందక దిటంబును బాయక [illegible]చ్చి పిరబా
హువి యిలుసేరి చేయఁదగునో తగదో యనకుండ వాఁడు సె
ప్పిన పనులెల్లఁ జేయుచును పింగళి తాఁ డటనుండె బానిసై॥ 7

తే॥ గీ॥ స[illegible] నాటి సూర్య హరిశ్చంద్రుఁడు నెడు
పుడమి యేలిక సైతము వెడగుమాల
వానికిఁ బానిసైయుండవలసె నుదుటి
వ్రాఁత గడువఁగ నెవ్వానికైన॥ 8

ఉ॥ ఒప్పులనెల్లఁ దప్పులను [illegible]ల్లనికర్జములెల్లఁ జెప్పుచుఁ
జెప్పినయట్లు సేయుమని చిట్లుచుఁ దిట్టుచు లేనివంకలం
దెప్పుచు వీరబాహుఁడు గుదెంగొని కొట్టుచునున్నఁగాని తాఁ
జెప్పఁడు వానిపై నలుగ కింతయు వేసర కన్ని జేయుచుం॥ 9

ఉ॥ ఈదారి నెట్టులేని మరలించెద [illegible]ంకఁగసంచుఁ బంచునా
పైదను లెల్లఁ బొల్లలయి సాగకపోయె నిఁకెట్టులంచు నా
సాది మొదల్ గలంగి యొకచక్కని బొంకరిఁ జేయు నేరుపుల్
పూదను నెంచి దాస [illegible]లపొ జడదారికి నంచుఁ గుల్కుచున్॥ 10

ఆ॥ వె॥ ఒక్కనాటి రేయి పక్కపైఁ దలగడ । పైని దలను జేర్చి పండె మాలఁ
డంత తేఁడు వానియంజల నొత్తుచు । బంతినుంటవీర బాహుఁడుగని

క౦॥ శ్రీనిపై నమ్మిక । యీ రాత్రి రక్షించినాకు నెసఁగెనుగాన
యీ రేయి మొదలు మాదలయి । దేరా నేనే యుపాయి నీనపరంపర

శా॥ ఏ పెక్కేటికిఁ గాపుకాఁడనని యీ పిర్యాపింపఁ నానరాజుగా
మీనన్ నావగు హస్తులం బొసఁగి రెమ్మిన్ నాకుఁ జప్పెన్ గదేక్
రాఁగా ప్రాణఁగఁ దాల్చి యీ పటికిఁ గోటన్ దెచ్చి పోషింపఁగదా
గావాపెన్నున కొక్కపాతిక వేసన్ రాఁబట్టి నాకీవలెన్॥ 13

తే॥ గీ॥ వినుమి యిటనుండి యీవేళ పిండదాసుఁ
డనుచుఁ జప్పకొనుచు నను బలికినట్లు
నెగడుమని చెప్పి గుర్తులన్నియును నేఁడు
వడిగఁ గైకొని మనసుఁ బుటువడిఁ జేరి॥ 14

శా॥ రాయంపించుకలై యొంటికకచటన్ రాకొట్టు దయ్యంబులన్
గాయంబుల్వడునట్లు గొట్టి "వినుఁడింకన్ ముందులా గేరు మీ
మీరిచ్చన్ జనరాకు నాముదలగా మీరెల్ల నాకున్ బదుల్
సేయంగావలె నప్పు కర్తములు నచ్చింపించి నా పామికిన్॥ 15

క౦॥ మాలఁడు దక్కు వకోలపుం । జూలని నమ్మిన వానిఁ జూపక మేఘల్
చాలఁగఁ బంపుఁడు వానికి । నాలంగొనరింపకున్న నని చెదిమిమ్ముల్"॥

తే॥ గీ॥ అనుచు పోకులు గడగడ వనుచు మ్రొక్కు
సాయమైనట్టి బేతాళుఁ జక్కపాపి
తేర్చి యున్నతఁడే"యని తెలిసి యతని
బలిమి యగనుండ మేకొన్న వారిఁ జూచి॥ 17

క౦॥ "మీ యాదటయు నా యేలిక । గోరునటులఁ బనులయందుఁ గుదిర్చెదము"యని
"తో
రోకి భేతాళుండా రార"మ్మనిచేరి వాఁడు ప్రమాన్పడినిలువన్॥ 18

తే॥ గీ॥ "ఓరి! నాకీడ మంచెమ్మొం బోనగుపవలె"
అనుచు "నట్లనె" యని యాత డరిగి మంచి
జగిలిపై రాతికంబాలఁ గిదలిచ్చ
మాంచెమ్మొకిఁ దయమాఁ గ్రసియుంచిచూప॥ 19

తే॥ గీ॥ దానిపైనెక్కి పగఱనదంచ్చపట్టి
కేలఁగలనాంటె సాయమై కెరలు మునుపఁ
గాఁపరిగఁ గాచుచుండె నక్కాటికోనఁ
గడమి భేతాళుఁడే లెంకగాఁగ లేఁక॥ 20

ఆ॥ వె॥ ఒకరికిర్రందనాదిగి యూడిగంబులు సేయ
నొప్పి మసలుచున్న యప్పుడైన
నాకువమానమిని దైకొన్న రాయఁడై
బాఁ కెణ్ణేఁడు పుట్టువంటుగాని॥ 21

తే॥ గీ॥ అంతఁగటఁ జంద్రమతియును హానమాన
కేరఁబొరఁగుచు నుడిగఁపువెతలఁబడుచు
కలహకంటకిమానటఁ గడపకుండఁ
గొఱుకుపడ దాను కస్తులఁగుడుచుచుండి॥ 22

మ॥ కుడువంగూడుదు గొల్ల పిల్లలుఁగ కక్కుఱ్ఱందు వాపోన న
ల్లడులంబొంపము రెప్పంబరుల నెల్లన్ గోయఁ కే చేయుచున్
గడవేయింపఁగ నెక్కి బుప్పు చును సంకెదాంచ్చ కేసి కొ
న్నడిసగ్గించుచు నెట్లువాలున కెడందన్ దమ్మిచూడ మానుచున్॥

తే॥ గీ॥ ఇటులఁ గడగండ్లఁ గుందుచు నింటి యుల్కు
విసుకు సణుగు మాటపులను విడిచి మసలు
చుండఁ జనె బారనెల లంత నొక్కనాఁడు
కాలకౌశికుఁ డేగికమాలిఁగాంచి॥ 24

శా॥ ఓరీ! నెత్తు మొగంపుకుఱ్ఱ? యుఱ్ఱ పొట్టబ్బఁగ మామూళ్లునా
తోరంబున్ గడుపారఁడిం చుఱకగూర్చున్నన్ సిమ్మంచినే

నేరమ్ సంగతిఁ గంచెడంబుతోనేగాని నీకొక్కపూ
టారాటంబగు నారగింపగుటలే దశ్వ మెటుల్ దెచ్చెదన్॥ 25

చం॥ అని పసినాటనుండి నొసగాఁగఁ బెంచిన జుట్టు నట్టి యూ
డ్చిన బువిఁబడ్డవాని కుడిచేంతను గాలనుదన్ను చు నులూ
దీనయువె లేదె యొంగి చెనరె! యనుచి తిట్టుచు వెచ్చుఁగొట్టుచున్
దనిలుబసిరాఁకమూనకయు తన్నుచు మొట్టుచు నట్లనన్ వడిన్॥ 26

మ॥ వినుమూ యింతటనుంచి వేకువకుమున్ వెక్కంగ్రుడు సిగాదువాం
ద్రపదిల్ గల్గినవాంఁడ్రుగూతుఁ దిశనె నాకుల్ పికుల్ బత్తిరుల్
గోసితేఁ గానకుఁ బోకు, కెప్పు సటుపూ కా బత్తికుల్ దెప్ప చా
వెదుకన్ గిల్లలనెత్తి (తిప్పవతెఁజాఁహే తేనుగోన్ నిరూదెదన్॥ 27

చం॥ అని బుషివేఁగ్ని కాఁకెబడ నప్పడు తొల్లిజే బ్రాహఁడా
డినగడితిట్టిఁజెప్పి మెఱు తక్కొనుదెబ్బఁగఁజూపి గొ గో
లుటఁ గనురో బు నిన్ని జనులా గాఁచి క
ని నగన ంది చాంద్రమాతి గుఱ్ఱు చున్॥ 28

మ॥ "అకటా? గోముగఁ బెంచఁగాఁ బరసి న్యాతి డిగల్ తిట్టనే
మొకటిన్ గొట్టుచుఁ గానకేగుమనఁగ నెబ్బేదియూ కాలకో
శికునో గ్రేలు వచ్చెనో, నడన నా
నకుసి వేగిరి తాళఁగలనో, నా పాట్లు॥ 29

కం॥ విషయములబిట్టు పెక్కం
డ్రుచిడిగఁ బుట్టెయు నన్ను నుంచెడిసెవి
ష్ఠ ద్రోకక్ష కిరి సరివ్యడవై
యుష్టఁగ సిపాకంట్ట సరియుకల నే॥ 30

చ॥ కలిగిన వారియింట్ల బాలకసుఁదినింపబచోట్లఁ బుట్టకే
కలిగితి వేల మఱికొందుకా? కడు బాముల దగ్గియునాకు నె
వ్వాలను నత్తైన బాపనికి బానిసనై తిరిగాన నేను పో
వలదనరాదు పోననుచుఁ బల్కుటకూడదు నీకు నాయనా? 31

మ॥ అనుచుం బట్టిపి బుజ్జగించి చనుచున్నా నిన్ను విడం ద్రిమ్మరిం
డ్లును వే వెలుఁగుల్ సతంబుఁ జనుచుం [illegible] కేయితే, దంచు దీ
వనలన్నింపుచు గాలిదయ్యములు [illegible] ముల్మొదల్ చెష్టతు
ష్టైనుబో [illegible] మంతు [illegible] గలచీటం [illegible] మొహ్వరగాఁ॥ 32

తే॥ గీ॥ అగరుసామ్రా [illegible] మొదలగు [illegible]
దిగమ [illegible]
[illegible]
గూడిచను [illegible] నాతఁ [illegible] దేగి॥ 33

చం॥ అపుడఁ గాక [illegible] చలమెక్కుసు [illegible] టఁ దొంగలించ నే
రుపుమీఱ బల్లబంపు [illegible] బలిమిం జతగూర్చి చిట్కతా
లుపుదొరనైన తమ [illegible] నాఁడుచచ్చు మ
వ్వఁపుగడిబ [illegible] గను [illegible] నుట్లనం॥ 34

తే॥ గీ॥ ఓ [illegible] నివల్ల నా [illegible]
మేఁగాన [illegible] నెఁజ
[illegible] వఁగను హరిశ్చంద్ర [illegible] బలిమిఁ [illegible]
పట్టుగా [illegible]॥ 35

కం॥ నేనాతని [illegible]
బూని మిగులవెతల [illegible]
ట్లెని [illegible] జేయఁగ
గా నేరక [illegible]॥ 36

కం॥ కాన నెచ్చెలినైననా కడఁ [illegible]
నొడిక మొక్కటిసిమ్మా [illegible]
దాన [illegible] దలఁగిపో [illegible]
చెలిమి తగుమంద [illegible]॥ 37

కం॥ నీవిసఁపుమాటలెగసిన నానే [illegible] సైతముగు బూదిగన
చొచ్చెవెడఁగు [illegible] యావిరి [illegible] వెలిమిడిమై పోకయుదే?॥ 38

ఉ॥ కాపురమేపు నాపనుపుఁ గ్రక్కొని [illegible] కులం
జేరి వలఁగోయు రాకొమరుఁ బ్రేవ్వఁగఁజే [illegible] కాటు [illegible] వే
రావలెనన్న నియ్యకొని శీఘ్రమునఁ దకుకుఁ డల్లుపోయి యు
చ్చో వలఁగొన్న మట్టికెడఁ జొప్పడు పుట్టనుదూరి యున్నెడన్॥ 39

తే॥ గీ॥ గాథపట్టియుఁ దనుఁగొల్చి కాపు లొకొంత
మందివసుగులఁ బిలిచి "నెమ్మదిగ వీరు
రాకొమారుఁ గలసి యబ్బిముగఁ దిప్పి
పాముగలమట్టికిం [illegible] పాసిఁ జేర్చు॥ 40

కం॥ అడలొంద [illegible]
బడిచా [illegible] జేయు" [illegible] బడుచుటయును [illegible]
రడవిఁ బడిపోయి [illegible]
కొడుకు [illegible] కొం [illegible]॥ 41

శా॥ ఓ రాజేష్టుఁడ ? [illegible] మాయెంజల్ దిగన్ బంపఁ బూ
ల్నారల్ బ[illegible] దెగపెత్తుమిట [illegible] ? [illegible] బూలున్నచో
[illegible]రంబుల్గలవా [illegible] లుంగుదుమః మమ్మ్ [illegible] సెపు మూవెటనే
రార మ్మట్లగు డేముచూపెదముపోరా వానికిం దాపునన్"॥ 42

ఆ॥ వె॥ అనుచు నమ్మఁబల్కి యాతనిఁ [illegible]
పోయిపోయి [illegible] చ్చుపొదలు [illegible]
దిరిగి యుండవాడఁ దెరినపండ్లు బూ
బత్తిరులును తెల్లు నెత్తికొనను॥ 43

ఉ॥ ముల్లెలుగట్టి నెత్తులను మోయుచుఁ [illegible] మ్మట [illegible] పై
బెల్లుగజాఱఁగా నలపు పెంపునఁ గాళులుపీకుచుండ వా
రెల్లరుఁ బాఁపపుట్టగల యేపగుమట్టిని గాంచి దానినీ
డల్లనఁ జేరి మూఁకము లచ్చటనచ్చటఁ బెట్టి వైళమే॥ 44

కం॥ అచ్చటఁగల చెఱుపునసీ
రిచ్చమెయిం దావి చెదరి యిటునటు పోవం

జొచ్చి, రాయసికంబుం
డచ్చోటికిఁ గొంతమేర యవలనడచుచుః ॥ 45

శా॥ ఎండంగందినమేనిపైఁ జెమటబొ ట్లెంతేని పై దుమ్మువ్రా
కుండం బీల్చుచునుండ గుఱ్ఱచ్చుకొని సల్పొందించుచుం జల్లంజలః
మెండౌపుఃబొసఁగించఁ గుంటు చెట్టుల్ మెల్లంగ వారున్ననీ
డండం జేరియు మూటనుంచి యతఁ డమ్మాయంచుఁ బన్నుండినః ॥

కం॥ తిరుగఁగఁబోయినపిల్లలు
పరువిడియొక రొకరుగాఁగ వచ్చి యచట ని
ద్దురవోవు తేసికొడుకు
న్గరగర మేల్కొల్పఁ గనులునులుము చడలుఁ ॥ 47

కం॥ లేచి నిలిచి వడినాకుల కైచప్పనబుట్టపై నిగాళ్ళుచిదిటం
బై చాగిలుఁ గొమ్మనుగొని! రాచకొమరుఁడాకులెల్ల రాల్పెడితఱిలోః

చం॥ జగముల నేర్చుబీతు తఱిచైపల సాకిరిచూలి కేలఁదా
ల్పఁగఁబడు వల్లెత్రాడనఁగ లాఁగను వెల్వడి బుస్సుమంచు వేఁ
డిగఁ బొగపుట్ట నాల్కలఁ గడించిగఁజాపుచుఁ దఱుకుండు వా
నిఁగఱచెఁ జుల్మ లుట్టిపడు నివ్వెరగొలుపొడ నంతటః ॥ 49

ఆ॥ వె॥ విసపుటగ్గి మొదలివిఱబాఱి మంటలఁ
బుట్టఁజేయ నడలిపాలుఁ బుఁదక్క
నోట నురుపుఁగ్రమ్మ మాటాడుటకునైన
నోరురాక తల్లిఁ బేరుకొనుచు॥ 50

కం॥ పొమ్మసిలి రాకొమరుం
డమ్మోయి బువివ్రాలెనపుడ యబ్రమొదవఁగా
నమ్మత్తిబసుమమయ్యోః
బిమ్మట జోగిపనుపరులు వెసనరిగి రోగిః ॥ 51

తే॥ గీ॥ మత్తిచెట్టును సైతము మాడ్చినట్టి
చిలువ రాపట్టియొంనలిని జెనకిర

దయ్యె నాతనితల్లి ప్రియాలుతనము
వలననో దండతాయెతు బాడిచేసె॥ 52

కం॥ ఇట్టుల నెడ లెఱుఁగక పడి
నట్టి యతనిఁగాంచి వెఱఁగునందుచు నట ను
న్నట్టి మొదటివడుగుఁ డా
పట్టిదరికిఁబోయి యతని పాటుం గనుచున్॥ 53

ఉ॥ ఈతఁడు పాముకాటఁబడి యుండుట యేనియు రూపుమాయ కే
జోతిని లేక వెలింగెడిని, జోద్దెమొ, చెల్మను మెక్కి మస్తుచే
నీతతి నీడకూర్కి పసిమెక్కుడు తొత్తునుబోలియున్న వాఁ
డాతురపాటునొందఁ దగదంచును గుండెలుతట్టి చూచుచున్॥ 54

ఉ॥ వాడదు మోము తమ్మి జిగివాయదు మేని మెఱుంగు కాళ్లు నే
ళ్ళాడుట మానలే దలపున దవ్వచూడ్కి బొందిలో నసు
ర్లాడినయట్లు తోఁచ దయయో? యిఁట నితని నమిసేతుమం
చాడుచువారు వానిమొగి నల్లన నింకొకనీడఁ దెచ్చియున్॥ 55

తే॥ గీ॥ తల్లి మంతరపుంజీటిదండఁగట్టి
నప్పు డేమనిదీవించినదియొ మఱచి
యేమయినఁగాని వేగిర మామెతోడఁ
జెప్పవలెనని వారలు సెప్పుకొనుచు॥ 56

కం॥ ఆతనివద్దనె కొందఱ
బీతెఱుఁగనివారిఁ గాఁపుపెట్టి కడకువా
రా తెఱఁ గాతనితల్లికి
నాతులమిన్నకును జెప్పనడచిరి వడిగాన్॥ 57

తే॥ గీ॥ అట్లుచని చంద్రమతిఁగాంచి యనిరి వారు
"కొమ్మ! నీపట్టి యాకులఁగోయునపుడు
బలిమి వినబాలుపాక్కొండు పట్టికఱచె
దాన బవివాలె బ్రదుకనివానిఁబోలె॥ 58

కం॥ రావమ్మా? యతఁడువడిన
తావునుగనఁబఱతు"మనుడుఁ దత్తరపడుచున్
జేవవిడిచి మైఁదెలియక
యావెలఁదియు నోరికొమరుఁడాయను నుడితోన్॥ 59

ఉ॥ బెబ్బులియార్పువిన్న మెకముంబలె సింగపుబొబ్బవిన్నఁద
బ్బిబ్బునుబొందు గారువలెఁ బిల్లియెలుంగునువిన్న చిల్కనా
గుబ్బెత గుండియల్వగుల గోలునఁనేడ్చుచుఁ గ్రిందకున్ బడన్
దొబ్బినయంటికంబమనఁ దొయ్యలి నేలపయిన్ బడెన్ వడిన్॥ 60

చ॥ కన్నులఁగాఱునీరు చనుకట్టుపయింబడినాన్పఁ గొంతసే
పన్నవ యేడ్చియేడ్చి మొఱనంతట మన్ను సెలంగ నేలపై
నెన్నక దొర్లిదొర్లి మఱలింపును లేమిని నెత్తిఁ గేల్లచే
తన్నెఱి మోదిమోది చెయిదంబు లడంగినయట్లు సోలుచున్॥ 61

తే॥ గీ॥ అంతులేకుండనిట్లేడ్చి కొంతవడికి
దనకుఁదాఁ దెల్విఁగొని యిట్టులనుచు వగవ
దొడఁగె "నోకుఱ్ఱ నినుఁబాసి గడియయైన
నెట్లుతాళుదు నింక నాకెవరుదిక్కు॥ 62

తే॥ గీ॥ మగనిఁబాసినచూకుఱు మఱచినిన్నుఁ
గనుఁగొనుచు నెట్లొ ప్రొద్దులుగడపుచున్న
నన్నుఁగని యోర్వలేఁడయ్యొ నలువ కేమి
యెగ్గుఁజేసితినో తుద కింతఁరాగ॥ 63

ఆ॥ వె॥ పాఁపఱేఁడు నిన్నుఁబట్టి కఱచువేళ
నెట్టు లడవిఁ దల్లడించినావొ
విసము మేననెక్కి వెతనింపునపు డెట్లు
నన్నుఁదలఁచి యేడ్చినావొ కొడుక!॥ 64

ఉ॥ పెక్కుఱుబంట్లు నిన్ గొలువఁబేరిమి మేడలఁ బవ్వళించునీ
వక్కట! నేడు కాన నొకఁడైనను గాఁపరిలేక పాముకుం

జిక్కితె తండ్రి? యింకెవరిఁ జేరుదుఁ బిల్తునుసుల్లినుండఁగాఁ
జక్కనినీదుమోముఁ గడసారిఁ గనుంగొననోచనైతినే"॥ 65

కం॥ అనివందురుచంద్రమతిని
గనుఁగొనియిట్లనియెఁ గలహకంటకి కినుకన్
"నిను నీకొంటెతనఁపుచే
ష్టను నేనెఱుఁగుదును లేనిపోకడ లేలా?॥ 66

కం॥ మున్నుగఁ గొడుకెటకోబోఁ
బన్నుగడయొనర్చి వానిఁ బాముగఱచెనం
చున్న పుపిదపఁబోవెర
వున్నమకెదునాకుఁదెలిసెఁబోగడితొత్తా?॥ 67

కం॥ నీకంటె వేఱు రెట్టులఁ
బైకొనుకొంటెతనమున్నపై దలిపులినా
నాకడనా నీడాకలు
ఓకట్టిడిరాల? మఱచియుందువెనిన్నున్॥ 68

ఆ॥ వె॥ కొడుకుచచ్చెననుచుఁ గుందుచునిటు లూర
కున్నఁ జేయవలసియున్న నాదు
పనుల నెవరొనర్చువారలో చెప్పవే"
యనుచుఁ గొప్పువట్టి యుడఁచుటయును॥ 69

శా॥ "అమ్మా! కానను బాఁపకాటువడి చావై యుండె నీపట్టి పో
షిమ్మంచాడెడివారిమాటవిని వాపోకుండునే తల్లి నే
రమ్మైనను గాఁకనింపకుము కుర్రన్ వేగఁ దెప్పించి నా
కిమ్మా మంతరకాండ్రఁ రాఁబనిచి మందిప్పించి చూలీవివేన్"॥ 70

కం॥ అని యాపెకాళ్లపైఁబడి
నెనరొదవఁగఁబలికి లేవని పుడమిదొరచే
డెను బడఁదన్ని పుడమివే
ల్పునిచెలి యిట్లనియెఁ గాఱుబూతు లఱచుచున్॥ 71

ఉ॥ "ఆకులఁ బూలఁ దేఁగఁజను సందటివెంబడిఁబోయి మెల్లఁగా
నాకులఁదెమ్మటంచనుప నల్లరిగాడిదె త్రొవ్వితెచ్చె నీ
కాకులపాటు చెప్పినటులాఁగనినానికి ముప్పురాదె యా
పోకడ కేమి సేయుదుము పుట్టలపైఁబడియాడుచుంటిమే॥ 72

క॥ చెడఁదిని యొడలెఱుఁగక క
ట్టడిఁదప్పినచెనుగుగాక టంకువిడిచి యా
ఆషీతనమునఁబుట్టలపై
నడుగిడఁగలఁడే మఱెవ్వఁడైనను జెపుమా?॥ 73

తే॥ గీ॥ బెదరుపుట్టించుపాములు మొదలు చెడ్డ
యుసుఱులుండెడి వడపు లందుందుపుట్ట
లెల్లఁ బాములకిండ్లనియెఱుఁగఁడె పసి
వాఁడె కానఁడె కసవుఁదినువాఁడె చెపుమ॥ 74

ఆ॥ వె॥ చెట్టఁడైనకొడుకు పుట్టినవెంటనే
చంపవలయు జగముసంతసింప
అట్టిఁడొక్కఁడు దనయంతనచెల్లిన
వగచెదేల గుఱుకువడక పడఁతి!॥ 75

క॥ కడుపుజెడఁబుట్టి నాతఁడు
పుడమికిబరువనెడిమాటఁ బొల్లగునే నీ
కొడుకడవిఁజచ్చెనేనియుఁ
బుడమిచెలియ సేసినట్టి పుణ్యముగాదే?॥ 76

ఆ॥ వె॥ సొమ్మువదలి పశ్వతిమ్మక్కవలెమేఁక
సిగిడి చెట్టఁడయ్యె నీదుకొడుకు
వానికొఱకు డబ్బువదలి మంతరకాండ్రఁ
దేఁగ మందులీఁగ సాఁగలేము॥ 77

ఉ॥ కావుననీవు నాదునుడిగంబులనన్నిఁటి వేఱొనర్చి కే
రా పడిఁ గాళ్లువట్టి నిదురంబడి యేఁ బవళించినట్లు నీ

వావలికేగి యెదగిడినైనఁదగుల్కొనిపోయి పట్టెఁబోఁ
జావుము మంచిచెడ్డనక చాలిఁటనేడ్చిన మొత్తెదఁ జుమీ" 78

చ॥ అనపుడుఁబొంగి పైకురలి యాపఁగరానికుతిఁ దిటంబుచే
తను దనలోనడంచి చెయుదఁబుల నెప్పటియట్ల నన్నిఁటిఁ
గొనకొనఁజేసి యాపె పడుకొన్నపుడంజలనొత్తి గుబ్బున
ట్టి నిదురనొందియున్న దనుఁదేవఁగనుంగొని మెల్ల మెల్లఁగన్॥ 79

క॥ ఒడయుని చెలి యడుగులచ
ప్పుడుగాకుండఁగను లేచి పోడిమి నిలువె
ల్వడి లోఁ గుసురగుచూపురు
గడిచీఁకటిపై సిరులఁ గనుఁగొని యిలఁగఁగన్॥ 80

చ॥ వడుగుటఁ నెప్పు గుబ్బలనుబట్టియుఁ జెల్వపుపైసిగల్లు చే
ముడిగలబత్తియే తనకు ముంగలి తోవనుజూపు నేస్తమై
దోడరఁగఁ గానకేగి యటఁ దోటముగాఁదగు మట్టిబూదిఁ గా
ళ్లడరఁగఁ బుట్టకేసితల యానఁగ సామగు చెప్పపాటుతోన్॥ 81

తే॥ గీ॥ అలసి నిదురఁజెందినట్టుల బడియున్న
కొడుకుఁగాంచి పడఁతి గుబ్బటిల్లు
నుమ్మనాపలేక యెుక్కపెట్టునఁ గొఱ
వోయి తెగినచెట్టువోలెఁ గూలి॥ 82

చం॥ పడి మఱికొంతసేపటికిఁ బైఁదలిమిన్న దనంతఁదానె డి
ల్పడు తెలివొంది పట్టిపయిఁ బాయని ప్రేముడిఁ గౌఁగలించి"యో
కొడుక? తమిన్ నిను గదియఁగూర్చినఁబల్కవు లేవవేమి నా
యెడ నలుగంగ నేర వొకయించుక గల్గినఁ దెల్పఁగూడదే?॥ 83

తే॥ గీ॥ దవ్వుగానుండి నన్ జీజీ దరికి నేను
రాఁగ నొకగంతునను బైకి వ్రాలువాఁడ
వకట? యిప్పుడు నీయొద్దకరిగి నేను
ఎత్తికొనఁబోఁగ రాకుంటివేర కుఱ్ఱ?॥ 84

కం॥ ఇది తెమ్మది తెమ్మని బువి
చదికిలఁబడి కాళ్లుగేళ్లు జాడించుచు నే
ను దరికిరాఁ జేతులఁద్రో
సెదవే యిపుడేల యట్లు సేయవు కొడుకా ?॥ 85

తే॥ గీ॥ తండ్రి కఱవయ్యె నీకని తలఁచుచున్న
నాయెదఁగలట్టి కుతినార్పు నేయెడలను
పట్టి ? నీవైన జిలిబిలిపలుకుఁగములు
ఇపుడు నాకవి కఱవయ్యె నే కొమరుఁడ ! 86

మ॥ నినుఁగన్నప్పుడు జ్యోస్యఁపుంజదువుల్ దీర్పర్లు పెక్కండ్లు నే
లను నిక్కంబుగ నేలుదంచనిరి యాలాగిప్పుగాదయ్యెఁ బా
ల్లనిరే ? వారలు జ్యోస్యఁపుంజదువు కల్లైపోన వ్రాలిట్టులుం
డెనె నానోములపంటయయ్యె నెయిటుల్ తండ్రీ? యింకదిక్కెవ్వరో॥

కం॥ నీతండ్రివాసినప్పుడె
చేతటికఁబుజగము నాకుఁ జీకటియయ్యెన్
నీతోఁబాసిననదిసు
న్నే తొరపడఁబోకు మేనునీతో వత్తున్॥ 88

సీ॥ పున్నమచందురుఁబోలు మోమే యిది
పగలుగన్పడునట్లు జిగితొలంగ
బంగారునిగ్గులఁబరగు మేనే యిది
గ్రాఁగినట్లుగను పీఁకఁజెడియుండె
గల్వరేకులనేలుకన్ను లేయివి నీటఁ
బాసినమాద్రిగ వాడియుండె
నిద్దంపుటద్దాల నెన్ను చెక్కు లెయివి
తళుకువోయినయట్లు దనరుచుండె॥

తే॥ గీ॥ ననుచుఁ గాఁగిలిఁగదియించి పెనఁగిపెనఁగి
మోముమోమునఁజేరిచి పొగిలి పొగిలి

కంటి తెప్పలవిడఁదీసి కాంచికాంచి
వ్రేళ్ళు చెక్కులపైఁ జారవేసివేసి॥ 89

ఉ॥ ఆపఁగరానికష్టి నొడలంతయు దుమ్మగునట్లు దొర్లి "ప
ట్టీ? పగదాననై తినె కడింది హాయయత్రె అయ్యగ నింక నా
దాపున నెవ్వ రాడెదరు తప్పెనె నేఁటికి నీకు నాకు ము
న్నే పగుపొత్తు తుట్టతుద కింతయువచ్చెనె ముద్దుబిడ్డఁడా?॥ 90

కం॥ ననుఁగన్నతండ్రి! నిన్నిం
కను గనులారంగఁ జూచుకలిమిసయుత మి
ట్లనెచను ననుచాన్నన నదె
కను రెండవజాముచనియెఁ గడుఁదొరితముతోన్! 91

ఆ॥ వె॥ తెల్లవారకుండఁ దెలిగంటి జగములఁ
బడయనిన్ను నగ్గిపాలు సేసి
కడఁగియేచు గలహాకంటకిలేవ
మున్నయరుగవలయు ముద్దుకొడుక! 92

మ॥ అటు లేసేయక యున్న ముద్దుకొమరుండా? నీవు నాకింక ద
క్కుటయుంగల్లయ యింకఁ బైఁగబలుచిక్కుల్వొందు నీతండ్రికా
ర్యటముల్ నింపినదాననొఁగుఁగద కుత్రా! యంచు వాపోవుచుర్
దిటముల్ జేకొని పట్టికంతుపనులన్ దీర్పంగఁ బెల్లేడ్పుతోన్॥ 93

తే॥ గీ॥ కొడుకునుమాపునఁగదియించి కొంతదవ్వు
సొదలనునిచెడితావుకై కదలినడచి
యచటఁబొదలెడి దయ్యాలయాఁకుకులకు
నడలు నెడఁదకు దిటమె సాయంబుగాఁగ॥ 94

కం॥ ఈలువ్రుసత్తెంబులుజత । యేలికలై సాయపడఁగ నెందుచిదుగుల్
జాలునవియేరి ప్రోగిడి। చూలిసినందునుచఁగడఁగిచూకురుతోడన్॥

కం॥ నాకునునీతండ్రికిసొద
లేకటఁగూర్పించితుదల నెసఁగు చెయిదముల్

గైకొనవలసిననీకై
యీకష్టంబులఁగూర్పవలసె నేయేఁ గొడుకా॥ 96

కం॥ ఎప్పుడో యెచ్చోటనో మా
ముప్పాలు నీవలనఁ దెమలిపోవునను చుమూ
యప్పయు నేనుంటిమి మా
కప్పులవాఁడవయిపోతి వా కొమరుండా? 97

కం॥ మెత్తనిపూమెత్తలపై
నత్తమిలుచు మేనుగందెన నెదవుమునుని
న్నిత్తఱిఁ గంపలఁ జేర్చిన
నొత్తైననవి దేమియయ్యెరో? కొమరుండా? ॥ 98

కం॥ బుసుతలతంపరగలుములఁ
బొడమినయొక చేడియకును బుట్టక కొడుకా!
కడుపుచలువ నెఱుఁగనియీ
యడవి చెలికిఁ బుట్టితేమిరా కొమరుండా?॥ 99

కం॥ తలిదండ్రులనగ్గించెడి
చెలువముగలవాని కెద్ది సేకురు నది సి
కలవడుఁ గాపుత మిక ముం
గలిజగములనిక్కసంబుగాఁ గొమరుండా?" 100

చం॥ అనియెలుగెత్తి పీరెంగలమైదవనాదునవార్చుచున్న యా
మనిచెలికోయెలో యనఁగొ పూరుఁడ! కందుడ! యంచునాపె యు
క్కునఁ జెయిఁ జేర్చి యేడ్చెఁ గనుకొల్కులవెంబడు నీరు చన్నదో
యి నివముదమ్మిమొగ్గలపయింబడి నాన్పినయట్లు నాన్పఁగా॥ 101

కం॥ ఆగీపెట్టును విని యా
రా గోలలయేడ్పువలెఁ దిరంబగునడి కే
నేగుమ్మవగవనయ్యెను
యేఁగనుఁగొనవలయుననుచు నీగడదెసకై॥ 102

ఆ॥ వె॥ వడిగ లేచి మఱచెపై నుండి క్రిందికి
వెడలె నాతిశ్రీంకుకొండుకుమిన్న
వెండికొండనుండి వెడలెడి యువముగు
బ్బలికొమార్తెయైన వార్వమునఁగ॥ 103

కం॥ చనుదెంచిగొన్కచోటునఁ
బెనుమసనమునందు సొదనుఁ బేర్చికొని యు
గ్గున నొకసబమిడి దాఁప
యునిబడి మాఱులివుష్పుట్టు నేటుపుశోర్డ॥ 104

సీ॥ నేలపైఁబడ నాడి నీరుకార్చెడియెట్టి
కల్వలునా నీరుగారుకనులు
అమవసముస్న నివగుసూమ్మతోఁబఁగల్
దోఁచు చందురుపోల్కిఁ దోఁచు మొగము
ఎరగలిబలుకాఁకనిగిరిసతియ్యని
మావి లేఁజిగురునా మసఁడుమోవి
మంచునకై వేల్పుమంతరకాం డ్రెండ
నుంచిన దీవెనానోగుడు మేను

ఆ॥ వె॥ పైఁట దొలఁగిపోఁగఁ బై నొప్పి కన్పింటు
దడిసియున్న రైక యొడిసి బిగియఁ
బట్టి నొదిగియున్న బలుగుబ్బపాలిండ్లు
గలిగి యొడలి నెఱుఁగక యడలుచును॥ 105

కం॥ విడి చెదరి చిక్కువడియును
వెడఁదగ వ్రేలాడునట్టి వేనలితోఁ బొ,
ర్లెడికుతిఁబడిపొగిలెడి కొ
త్తడియెదుటనునిలిచె నెనడుదనరు నెడఁదశోకా॥ 106

కం॥ నిలిచిన వెఱపును వడఁకును
జళుకును సిబ్బితియుఁ దోఁప జాఱినపయిఁటఁ

వలుఁదచనులఁ గప్పుచు ను
త్తలపాటునఁబొగులుచున్న దానిఁగని వడిన్ ॥ 107

చం॥ "ఎవతెవునీవు బీతువడ కీనడు కేయిని నీడ నొంటిరాఁ
గవలసె నెద్దియిక్కువ మగం డెవఁ డెయ్యది పేరు తెల్పవై
ని వెలయుపీన్గైనం"డనిన నేలదొరన్ గని కంటినీరుకా
లువలయి పాఱగా నతఁడు లో నెనరొందఁగ నీరెలుంగునన్ ॥ 108

కం॥ "వినుమయ్యా నేనిప్రో। లిని నొకబుధి వేల్పునకును లిచ్చికినాయి
చ్చను దాసిగ నిక్కంపుమ। గని చేనమ్ముంగఁ బడిన కల్కిని గఱితన్ 109

తే॥ గీ॥ హంసనారియనుచు నందు గునచు నీస।
బంబు నాడు కొడుకు బాపనయ్య
పూలు తెల్లఁ దేఁగఁ బుత్తెంచ వచ్చియి।
యడవిఁ బాముగఱువఁ గెడసెనితఁడు॥ 110

ఉ॥ మీరెవరయ్య యీగుడవి మేకొను బూతఁపుబార్లఁదొమ్మలోఁ
దోరఁపుచూరురుంగడలిదూలుచు నొద్దను గానకున్న నన్।
జేరువనున్న యొక్కదరిఁ జేర్చెడి తెప్పఁగవచ్చినట్టి సిం।
గారపుఁగానవేలుపులొ కన్నన నాకెఱుఁగంగ దెల్పుఁడీ॥ 111

చం॥ తొరపడి నాకొమారు నెడఁదొట్రిలికుందుచు నాడు దానవై।
పరఁగెడి నాపయిన్ నెనరువాసియుఁ జూపివిసంబు కస్తినోఁ।
దిరముగుమందు గూర్చినిడి తేర్చెడు సేవముగల్గినట్టి మం।
తరముగలారియూఁతనిడు దారిని జూపవె పున్నెమబ్బెడున్॥ 112

కం॥ ఒరుమేలుకొఱకె యొడలి న
మరుపవలయునవెడిపల్కు మది నెంచుఁడి యే
తఱినుసుఱుమనుపుకంటెం
బెరపున్నెముగలదె యెఱుఁగవే చాల్మానీ"?॥ 113

కం॥ అనవాపె పల్కునాడును
మును పెన్నడొ విన్న యట్టి పొంకముపదిలోఁ

గొనినను దనయాలిఁగ గు
ర్తునిడక లేకనతఁడా పెత్తోనిట్లనియెన్॥ 114

తే॥ గీ॥ "తేమ? యేబూతములకు నేలికనుగాను
కలికి? మందులనిఁకు వెజ్జఁగాను నేను
పడఁతి? మంతరకాండ్రలో వాఁడఁగాను
ఎట్లునీ పట్టియుసుఱులనీయ నేర్తు॥ 115

ఉ॥ గోలరొ? కాటికోనయిది గుత్తకునీఁబడెఁజూవె యొక్కమా
తెలికవీర బాహుఁడను నేపరి, కప్పను దీర్చ నాకు నే
నాలుడి సామ్ముకై యతనికమ్ముడిగాఁబడి వానిఁగొల్వ నా
నీలువసూలు సేయ నునిచెన్ ననుఁ గాఁపరిగాఁగ వాఁడిటన్॥ 116

చం॥ వినుమిఁట నెవ్వరైన నొకపీన్గున కగ్గి రగుల్పఁ గాదుచా
పిన బువికొక్కపాతికరి వెట్టవలెన్ జుమి యెవ్వఁడైన న
ట్లొనరుపఁడేని తేనిముదలొప్పదు, నాపబు నావతిట్లటం
చు నెఱుఁగఁ జేయుగుర్తులిక చూడుము సందియమెల్ల వాయఁగన్॥

కం॥ నాపేరువీర దాసుం డోపడఁతుకవలయుసుంకముంచక నడురే
నీపట్లఁగాడు బేర్చఁగ జూపొల్ల నుసాని చెఱుపుఁ జొప్పడనొప్పన్ 118

తే॥ గీ॥ నాముదల లేకసాదఁ బేర్పఁ నేమొఱకుఁడు
వానితల నాదు చేకత్తితో నఱుకుదు
ఆడుదానవుగాన నేమనఁగ వెఱచి
మిన్నకుంటిని దెలియక మెలఁగితనుచు॥ 119

కం॥ పలుమాటలు వలుకకనీ
వలసినపన్నిచ్చి సొరను బఱుపుము లేదా
తొలఁగుమటులఁ జేయక జా
గలవడిననుమిన్నకుందుననుకొనకు చెలీ?"॥ 120

చం॥ అనవుడు వానికిట్లనియె నజ్జమునప్పకొలంపుఁగోడ "లో
పనుపరిమిన్న? లేమిగలవారియెడన్ ననరుంచఁ జెల్లదే?

వినునిఱుపేదరాలి నొకవెంగలి క్రిందను బొట్టకూటికిన్
మనుగడఁ జేయుబానిసను మన్నరులెవ్వరు లేని యుగ్మలిన్॥ 121

కం॥ మగనియెడబాటునకె మది
వగచెదుతఱి విన్నువిఱిగిపై నిబడినయ
ట్లుగఁ గొడుకుచావుగలుగుటఁ
బొగిలెడినను గుతికడలిని ముంచెదె! తగవే?॥ 122

తే॥ గీ॥ ఏడుసంద్రాలమేరలా నేలుబడికి
నొడయఁడగుఱేనిపట్టి కయ్యో? సమసిన
వేళఁగాటిసి బేర్చంగఁజాలునంత
నేలదొరకుట గఱువయ్యెనే దిటవరి?" 123

కం॥ అనినుడువుచు నప్పొనతఱిఁ
బెనుదరఁగలతోడఁబొంగివెడలుకడలినాఁ
గను మేరదాటిపొరలుచుఁ
జనుదెంచెడికుతిని నడఁపఁజాలనియెదతోన్॥ 124

ఉ॥ అక్కటికాన బాపలకునందఱిపేదల కెల్లపెద్దలం
దెక్కుడుపేర్గలారలకునీవిగ నేలలనిచ్చుఱేనికం
దక్కట? యింత నేల కెడయయ్యెనె యంచును గంటినీటికా
ల్వొక్కటఁబాఱుచూడఁగొడుకోయని బిగ్గరగాఁగనేడిచెన్॥ 125

వ॥ అప్పుడయ్యేడుపువిని హరిశ్చంద్రుండు॥

చ॥ "దరికొనునుమ్మచేతఁ గనుదమ్ములవెంబడిఁగాఱు వేఁడినీ
రురమునఁ బూవుబంతులననుప్పెడి నీచనుదోయిగందున
ట్లొరపిడిఁ జేయ నిట్లడలుచుండినఁ జచ్చినపట్టి లేచునే
సిరులుదిరంబె? కాఱియలు సెందవె? నొట్టలవ్రాళ్ళురిత్తలే"॥ 126

తే॥ గీ॥ అనినవినిచంద్రమతి యిట్టులనెను "బుండు
పైనిముల్గుగ్రుచ్చుకొనినట్లుపరఁగె నీదు

నుడువు చచ్చినకొడుకుకై నొగులు నాకు
నిన్ను నంగ నేమి వ్రాఁత యిట్టున్న యపుడు॥ 127

చ॥ ఒకరికిఁ దూఱ నేటికి కయమో? బలుముట్టుఁ వేసి యెప్పుఁ బా
యక యజగంబు నేస్తిచలమున్ బెనుపాయముఁ జెంది గాసినోం
దక వెతఁబెట్టు నా నొసటి నాలుగు మోముల వాని వ్రాఁత సూఁ
డొకటఁ జెలంగి గెల్వఁ గోనవుండిన యప్పుడు నోనాలమేల్లనీ॥ 128

కం॥ అనపుడు జగంబు నేస్తిని
లనఁదనకుం గీడువచ్చులాగు దెలుపు ని
నసఁ బోఁడి నాం చెలియొకో
యుపిసంది... కొందియూతఁ ... తలమదిలోన్॥ 129

కం॥ "... దెలియక మును పే
యుసి... టబెఱపు ... పోఁడియాగి ... దలో
నెక్క... దలఁపు పుట్టెను
యిక్క... వెలి బుత్తు చేసి యొగ్గుగాదే॥" 120

ఆ॥ వె॥ అనుచుఁ గాఁడనట్టితనపు రాపురి పిల్లి
అన్ని వెతలఁ గోనదియునొకటి
గాఁదలంచి నల్వ చెదంబులకు వెఱ
గందు చిట్టులనియె నా పెంపోడ॥ 131

కం॥ "కోలమును నేల్పులఁ గొల్పును
జెలువము గిరితియుఁ బోఁగఁ జెడిపోలనియు
మ్ములఁ గాడుగాచు చుండెడి
తులువకు నాకెట్లు జాలిదోఁ చెడిని జెలీ?॥ 132

చ॥ మెలఁతుక! నీఁడు సంద్రము లె మెరలుగాఁగల నేల నేలు రా
బలియుని పట్టియంచు మునువల్కితి నీతనితల్లి నోట రా
చెలియవు నీవ కా నెఱుఁగఁ జేసెడి లేమికి తావు లేదె తో
య్యలి? యొక పాతికిల్లెయని యాడుటపాడియె నమ్మ వచ్చునే?॥ 133

తే॥ గీ॥ అతివరో? యొక్కపాటిక కరనమేమి
యడుగఁబోకుము తెనాసామియానతిచుమి
యిందు మొగమాటమికిఁజోటునియ్యరాదు
బందుగులకైననేలాటి విందుకైన॥ 134

కం॥ ఆ స్త్రీయిసుమంత లేదని
కస్తింబడ నేల మెఁసనుగనఁబడియెడినీ
పుస్తినిడుముచాలుసరిగ
నేస్తంబునఁగొందుసంతి? నీకును మేలౌ॥ 135

చ॥ నెలఁతరో? యెచ్చటన్మనికినిల్కడఁగాంచదు నావుదప్పద
ప్పలఁగెడపంగనయ్యెడిని బుట్టువుదెల్వఁగలారు దాసికై
యలమటఁబొందరాదు మగువా? యిటులేడ్చినలగ్గులేదు నా
పలికినయట్లు పుస్తినిడి పట్టినిగాలిచిపొమ్ము వేగమే॥" 136

సీ॥ అనుడు మైనెఱుఁగనియడలున నాచంద్ర
మతివెఱంగును దొట్రు జతగముంప
నాథా? యిదేమిబల్గోరము మేలైన
యుల్వడినాపుస్తియొవరికంటెఁ
బడదె యీతఁడు నామగఁడుగావలెను దప్ప"
దనినమ్మి యప్పటియతనినొప్పఁ
దలఁచి నెవ్వగఁవ్రాలి తనకుఁదాఁ దెలివొంది
బిట్టునిట్టూర్పును బేర్మిసిగుడ
తే॥ గీ॥ "నోహరిశ్చంద్ర! రాయులయక్కడీఁడ
కనుమునిబిడ్డఁడిదె మున్నుగడఁగినీదు
తొడలపైనిద్దురను జెందువడిని నిచటఁ
గాటిలోఁ బెద్దనిద్దురఁగాంచినాఁడు॥ 137

సీ॥ పలురాళ్లచేఁ గట్టఁబడినయీమంచెయే
మగటాలగద్దెమై తగనెసఁకు

చచ్చినమాసిసీచాలులవుత్తలే
పెఁడిపనంట్లుగాఁబడెనేసిరు
ప్రముక్కుకేఁబడినవెంప్రుకపింఢ్లె వింజామ
రలుగాగ సిద్ధవరలెనెసిరు
నక్కలబూతాలనాదులే కబ్బాలు
పాటలునై యొప్పవడెనెసిరు
తే॥ గీ॥ ఓటనుగల పెనుకాటిచెంగటఁజెలంగు
నలికియే రచ్చగా నలవడెనెసిరు
గడిపగట్టిగ్రుడ్డులే తోలుగంపుఁబెద్ద
గొచుఁబరఁగెనెసిరు రాయలలమిన్న॥ 138

చం॥ తలవరులే యెటర్గఁగలరుదయ్యాములెల్లను వేఁగువారె గూ
బలు పణిహారులే చిప్పరుపట్టినక్కలు, కొంగ్వకొంప్రడె గ
బ్బిలములు, బల్లడాల్లె గడిబెబ్బులి, ఒక్కరిబంట్లె గెద్ద, లి
మ్ములదిటమైనమంతురులె బూతములెల్లను నీకు రాయఁడా? 13

ఉ॥ ఆసిరు లాసహాయ ల్గలయోయారము లామరిపెంపుదీవు లా
వాసిగలట్టికల్మలతబంబులు నాజిగినారుసత్తు లా
బాసలపొత్తు లానెనరు బాయనిపల్కు లవేడకేగెన
య్యో? సకుఁడా? యెటీదఁగలనుల్లెడిచూకురుసంద్ర మియ్యెడన్॥
తే॥ గీ॥ వీనుఁగులఁబండుపులు సేయువీణియలను
నోరయునాదులె సీకీలపురువులరొద
లకట? యేమందుఁదొల్లినావాబతాల
పంటకుమననోసళ్లులప్రాఁతలకును"॥ 141

చం॥ అని పడియున్న పట్టికయి యవ్వలఁదన్ను గుణించి గోలుగో
లునఁబడియేడ్చు నాఁతిఁగని లోఁగొనునెవ్వగ నాపరామిఁదు
న్నినపెనుచెట్టునాఁగఁ బుడమిన్బడి తేఁడు దనంతఁ గొంతసే
పునకును దెల్వినొంది యురమున్ గయిదమ్ముల నెత్తిశాదుచున్॥

మ॥ "అకటా? కందుఁడ? నీదుమోహ మ్మిం గనుంగొనాం నెలంతబ్బెనే
ఒకటన్ గాఁటికిఁ బేళ్ళుఁ బేర్చి నొదపైనుంచంగ దిక్కాది పా
యకమీాయమ్మయు నీవు నొక్కయెడ నెయ్యంబొంది యుండున్న న
మ్మికఁ జేనుంటిని నేఁటికయ్యది యు హా! మిన్నేటిపూవయ్యెనే॥ 143

శా॥ బాముల్వచ్చిన నొల్చెడిన్ వదలినన్ బర్వేది మిమ్మమ్మినన్
నేమాఁ లేలికకమ్మఁగాఁబడినఁగాని యిప్పుసుల్లున్న చో
నామక్కంటియె వెండియున్ మగలఁగున్నా? కల్పువంచా నతో
నే మన్నంబడె నాయుసు ల్లీటులని వేగంగ నెట్లుండెడిన్"॥ 144

కం॥ అనియొడలిమఱచి వందురు
పెనిమిటిఁ గని నెలఁతియయ్యో వేళకుఁడగిన
ట్లనువుఁ గనుజంద్రమతియు
ట్లనియె నుదులుకుతిగ లోనడఁచి మగనితోన్॥ 145

ఉ॥ ఏలిక! యీాప నెట్లు మనమిద్దఱ మేమ్పుచునున్న మేలురాఁ
జాలునె యేదియెట్లయిన సత్త్వముఁ గాచుట దప్పనట్టి క
ర్జాలనొకండుగాదె యికఁ రాతిరి యెంతయు లేదటంచుఁ గో
ళ్ళోలినిగూాయసాగె నదిగో విను మూడవగంట గొట్టెడిన్॥ 146

ఆ॥ వె॥ పొడుపుగొండపయి నిప్రొద్దుదోఁచకమున్న
యరిగి యేనొనర్చునట్టిపనుల
నలుపకున్న నాదుసామి యూలి యాలుగు
దాన మనబతాన కౌను నెగ్గు॥ 147

తే॥ గీ॥ పట్టిపైఁగల నీర్మినాఁబడెడి తీవ
దిటవనెడియొఱఁగలయట్టి తెల్వికత్తిఁ
గోసియిఁక ముందు సేయంగఁగూడునట్టి
వలనొకండును గుఱించి తెలుపవలయు॥ 148

తం॥ తీఁగలకుఁ బాదువలె నెల
నాఁగలకును మగలు తెలివి నాయంపుదిటం

బీఁగలవారలగుటనిఁక
సాగవలయు నట్టిమంచిచక్కఁదెలుఁపుఁడీ॥ 149

వ అనఘుఁడుఁ దనయందుఁగలయాపె నిచ్చలఁపుటిచ్చ కచ్చెరు
వొంది తగవరి యట్లపాఁగలనుడువుల హరిశ్చంద్రుఁడిట్లనియె॥ 150

తే॥ గీ॥ "సామిపనిచెఱుపుకంటె దోసంబులేదు
దానిఁజేయుటబొంకుటయానుగాదె?
నీకునాకీడ్పుసేయఁగానెగడవలయు
నట్టిదదియొండె మాఱున్నదనఁగ రాదు॥ 151

తే॥ గీ॥ కాననిను మన్నుబువితెఱఁగంటికడకు
వైళమేచని యీడనీవలసినట్టి
పన్ను తెఱఁగును దెల్పి యేపగిదినైనఁ
దేటపడవానిమెప్పించితెమ్ము మాడ" 152

కం॥ అనవుడుమగఁడాడినమా
టిగిఁ జేయఁగనెంచి కొడుకుదిగవిడువఁగనొ
ప్పనియెద నెట్లనొమఱిలిఁచి
తనమగనికిఁగల్గుపాడిఁదలఁచి కులుకుచుఁ॥ 153

ఆ॥ వె॥ పట్టినబముఁగాచు పని యాతనిదిగాఁగ
వగలిమగనిచుట్టుఁగదిసి మొక్కి
మగనిబుద్ధిదనకుఁదగుజతగాఁగమె
ల్లఁగను బోవుచుండె మగువమిన్న 154

ఆ॥ వె॥ అటులనేగుచున్నయదనుమగనిపెట్టి
గాథపట్టియామెగడఁగనంగ
మంచివెరవునొండునెంచిచిటికలోన
ముడియవిడుపునొకనిఁ బుట్టఁజేసి

కం॥ "ఓరీదొంగా? నీవిపు
డూరికిమాడకయిపోవుచుండెడి రాదే

పేరి యలచంద్రమతిగడ
తెలియునటులొనర్పు దాని తెఱఁగిది" యనుచుఁ॥ 156

కం॥ వానిచెవిలోన నేదియొ
పూనికమైఁ జేయఁ జెప్పి పుచ్చుటయును వాఁ
డానెఱఁగి యెవరికింటికిఁ
దానగుపడకుండునట్టిదారిని వడిగాఁ 157

సీ॥ ఇరులతోడుత నేస్తమైనయుగుడ్డలఁ గట్టి
నలుపుబూడిదె మేన నంతనలమి
మ్రుచ్చిలఁదగు పనిముట్లసంచిసిదాల్చి
నెత్తిపై నెండ్రుకల్ గత్తిరించి
చీఁకటివెలుఁగడు చెలువుకాటుకఁ బెట్టి
పీఁకమై జిగి కాసెకోకఁ గట్టి
పలుకంబుల బిగములఁదియు సెలముల్లు
నుడిఁ బెట్టితొలిచెడ యులిసిదాల్చి

తే॥ గీ॥ బలపమును దోలునిచ్చెన మడతకత్తి
మత్తుమందును జాడలమఱుఁగుపఱచు
నంటుచెప్పులుఁగలపొది రొంటిఁగట్టి
తెల్లవారకమున్నె యాదిటఁపుదొంగ॥ 158

సీ॥ అటఁ గోటకత్తిపేరిఁటిపీఁడు నేతెడి
రాయసనగరికిఁ గ్రన్ననఁజని
బంగరుమేడపై వఱలుమానికఁపుటు
య్యాల దాదికడ నిదురించుచున్న
యొడయునిపసివాని మెడనుల్మి వానిపైఁ
గలరతనాల నగలనుదీసి
సంచిలో వేసి యచ్చటనుంచి వేపోయి
యలచంద్రమతితోవ కడ్డునిలిచి

తే॥ గీ॥ కనికరము బీరమును వెఱ గానుపింపఁ
దక్కరితనంపునుడుల దిటంబు దిగాఱ
"నినతె వేయూరు రాతిరి నిట్టు లేల
పోదు కలఁకఁ ద్రోవఁ దెల్పవే బోటి?" యనుడు॥ 159

కం॥ పొల్లులు లేకుండనయిన। దెల్లను నాలేమ యేన్ను చెలుక పలుకఁగాఁ
గల్ల నెనరుఁజిమ్ముచు "నా। చెల్లియ! నేఁగలుగనీను సెబ్బరయగునే"।

కం॥ అనిమోదార్చుచుఁ దనచే
తనుఁ గలరతనాలనగలఁ దనరెడిమూటన్
గొనుమని యాయమనొయిడిలో
నునిచిన వెఱగంది యాపె యుండినతఱిలోన్॥ 161

ఆ॥ వె॥ తేనిపట్టిఁజంపి నాఁటిసొమ్ములఁ గొని
పోయె దొంగయనుచు మొఱఁగు దాది
పలుకు నడినిబట్టి బంటులు దిటవర్లు
వేఁగ గదలి వానివెంబడించి॥ 162

కం॥ చేదివియలతో వచ్చెడిజోదులదరిఁగాంచి వాఁడు "చూడుండిదిగో
నేదొంగదానిఁబట్టితి। మోదముఁదురం"డనుచుఁ బెద్దబొబ్బలు వెట్టెన్॥

తే॥ గీ॥ తలనగలు పడివచ్చునంత నోడిలోన
సొమ్ములుండినముల్లెతోఁ జోద్యముగను
పిచ్చిపట్టినయట్లు కన్పింపఁబడెడి
కొమ్మఁ జంద్రమతినిబట్టి కొప్పు వట్టి॥ 164

కం॥ తిగుచుచుఁ గొట్టుచు వారికి
మగువ మొఱడు నప్పగించి మఱలెన తఁడు వీం
తగఁ గేళ్ళకు సంకెళ్ళను
దగిలించియు వార లాపెఁ దన్ని పొడుచుచున్॥ 165

ఉ॥ "ఓసిగయాళి? ఊంద మెటులొప్పెను, జేతు లవెట్లు వచ్చె, రో
కోసము చిన్నిబిడ్డలవి గొంతులునుల్మఁగ గూర్మియేది రా

కాసివె? నీకు వేఁకటిసి గల్గరె బిడ్డలు? గొడ్డురాలవే?
దోసముగాదె? సిగ్గిడివె? తోఁచకొలంబునఁ బుట్టినొందితే?॥ 166

చ॥ విడిముడి లేమిచేతఁ గద వేసితి కన్నము సొమ్ము జేకురన్
బడఁతి! దొంగఁగిపోక యిటు పట్టి నిజంపిన నేమి వచ్చనే?
బుడుతఁడు పల్కనేరఁ డొకఁబోల్పఁగఁజాలఁడు వానిఁ జంపి యీ
పుడమిని నెట్లు నీదుమనువున్ నిలఁబెట్టఁగ నెంచుకొంటివే?॥ 167

తే॥ గీ॥ డబ్బు లేకున్న వాడ నిండ్లఁబడి బిచ్చ
మెత్తుకొండె నొకరి క్రిందనిమిడి యూడి
గములు సేయుచు మనుకొండెఁగాక యిట్లు
చేయఁగూడని కర్జము ల్సేయనగునె"॥ 168

ఆ॥ వె॥ అనుచు నాపె నిడ్చుకొనిపోయి తలవర్లు
ఱేనిముందుఁ బెట్ట ఱేఁడు కాఁక
యినుమడింప దానిఁగని యిట్లనియె రాయఁ
"డోసి దొంగతొత్త యుక్కరాల!॥ 169

ఉ॥ అక్కటికంబు లేక నెటు లయ్యయొ? చంటినిసుంగుఁ జంపితో
టక్కులదాసినా! మది సెడన్ దిరుగాడెడి గొడ్డుదానవే?
కుక్క? యిఁకెంతమంది నిటుగూల్పఁగఁబుట్టితె దున్నపోత? డ
బ్బక్కరగల్గ మమ్మడుగనైతివె యిత్తుము కాఁగ? జాణరో?॥ 170

ఉ॥ గోమునఁ బెంచఁగాఁబడెడి కుఱ్ఱనిజంపఁగఁ గేళ్లువచ్చెనే
యేమిది? చొచ్చి తెట్లు పెఱయిండ్లఁ గయినం జోరదాసి యిక్క కా
రా? మును పెన్న డిట్టి పను లాఁడుది సేసె నటంచుఁ జెప్పఁగా
నేము వినంగలేదె యిపుడింతలువుట్టెనె నీవుగల్గుటన్॥ 171

కం॥ మగవారికంటెఁ జెలులకు
జగమునఁ దెగువ నాఱురెట్లు సాజమనెడి పా
డి గయాళీ? యీమొదలం
దగెనిక్కువమాచు దొంగనాతులపెద్దా?" 172

కం॥ అని యేమెఱుఁగని చంద్రమ
తిని బాలు తెఱఁగులను (మిగులఁ దిట్టి కొడుకున్
యినకే స్త్రీచేత నిక్కము
గన లేక తలార్లఁ జూచి కడుగోసముగన్॥ 173
కం॥ "పిల్లలఁ పాలిఁటిమిత్రియ । చెల్లదిఁక నుదీని జూడఁ జేకుఱు దోసం
బెల్లరుఁ జూడఁగ మనపీ । డెల్లం దిరిప్పించి వెనరొంకిం చుక లేకే॥ 174
కం॥ మానక తలనఱకఁగ మా
యానతి ముమ్మాటికయ్యె నని చెప్పుచు మీ
రూనికఁగ నప్పగింపుఁడు
దీనిని మనవీరబాహుఁ డిటువరికనియెన్ 175
ఉ॥ తప్పకచేటఁ గల్గినను దన్నుటయొక్కెడ నోర్వనుచుందెడిన్
ముప్పులఁ గల్గువేళలకు బున్నెము గిన్నెము సాయుమానె మున్
దప్పనరించుకో వెలల దన్నక కాసులు దామె పెంచఁ బెం
పొప్పినపిల్లకో వెలల నూరక తన్నుట సాజమేకదా? ॥ 176
కం॥ చంద్రిమతి యప్పాకింతయుఁ
గుందక తనకింతవరకుఁ గూడినకడగం
డ్లిందువలనఁ దొలఁగింపఁగఁ
జందురుతాల్పొంచెవనుచు సంతసపడుచున్॥ 177
చ॥ తనయెదఁ బెట్టుటిన్ నిలిపి తప్పక సత్తెమె గెల్పుఁగాంచునన్
బెనుసుడినమ్మి తాలిమిని వీడక తప్పనరించినట్టి మో
మును డిగవాల్చి నేలపయి బొట్టనవ్రేలను వ్రాయుచుండి రా
యనికడ నేమియుం బలుక కట్టె నిలంబడియుండెఁ గుందుచున్॥ 178
క॥ అంత హరిశ్చంద్రునకగు
వంతలగమి యింకనిట్లు పఱచుననఁగ నే
యంతయునరిగెను నదిగని
సంతసపడెఁ దూర్పు మేలు సంబ్రమగాదే?॥ 179

మ॥ ఇఁక నీనాఁటను నాదువంగడఁపుఱేఁ డెన్కొన్ బలే నేలకే
లికమై మున్నటియట్ల గద్దెపయిఁ గల్గన్ దాల్చనంచుబ్బి చా
లికమై రాఁగల మేలుఁదెల్పుటకు బాళిన్ జూపెనాఁ బొద్దు వే
డుకతోఁ దూర్పుకొండపై మినుకుమిణుకుల్మింపుమన్ గన్పడన్॥

క॥ అప్పుడు తలార్లు చిందర
మప్పిరిఁగొనఁ జంద్రమతిని బొడుచుచుఁ బ్రోలిన్
దప్పకయ వాడవాడలఁ
ద్రిప్పఁగ మొదలిడిన నచటి తెఱవలు గములై॥ 181

క॥ "పసిపిల్లవాని రాయుల
నిసుఁగు మెడనునులిమినట్టి నెలఁత యిది ర
క్కసియో దయ్యంబో మా
నిసిరూపున వచ్చినట్టి నెఱమిత్తియొకో॥ 182

ఉ॥ అమ్మక చెల్ల? యింక మనమందఱ మింతటినుంచి బిడ్డలన్
బొమ్మకఁజూడ గామఱచి యుయ్యెలలన్ నిదురింపఁబెట్టి యే
యిమ్ములనుండరాదు కడు నెగ్గు దొంగతనాలవ్వట్టె న
బ్రమ్మగఁ గాని నాళ్ళిపుడు వచ్చెను వింతలు గానన య్యెడిన్॥ 183

కం॥ వినికనిమన మెఱుఁగముగద
మును పెన్నడు నాఁడునాండ్రు ముచ్చులుగలరం
చును నేఁటికి నిప్పాటను
గనఁబడె నొకయాఁడుదొంగ కడుచోద్యముగాన్" 184

కం॥ అనికొంద ఱిట్టులాడఁగ
వినిమఱికొంద ఱిటులనిరి "వెఱ్ఱులు" బళి రే?
యినుమడి నేరము జేసినఁ
జనునే తేఁదులకుఁ జెఱులఁ జంపించంగన్ 185

కం॥ తెలిసియొ తెలియకొ యెట్లనొ
బలితఁపునేరములఁ జేయు బందిగమో దె

బ్బలతీరొప్ప తగుఁగాకి
శైలనాఁగలఁబొల్లు జంప నెట్టు పాడియగుః 176

శా॥ జొరా నమ్ముటయెట్లు రేబవలు దయ్యాలట్లు బటుల్ బలే
నోరుల్ విప్పి మొఱుంగుకుక్కలును నెందున్ గాయకో తెక్కిబల్
బీరంబొప్పఁగఁ దల్పులంగెఱచి యాపెన్ మేడలో దాదులో
ప్పారన్ దోఁచినుబాడు రాకొమరుజంపన్ గల్గె నీయన్నరన్ 177

కం॥ పోయిన దోక యెడనుండఁగ
నేయెడనో మొలకఁగలుగు నెఱ్ఱతేనెంగాం
పోయిన వానివిడిచి కనఁ
బోయిన వారిలను గట్టుఁ బోనేసిఁగల్ 188

క॥ రాకొమరు నియోగించుచు। జోకొట్టుచును గనట్టిజోటులొబంట్లో
యాకొలఁజేసియు దాచఁగ। లేక యొటులో దినిపయి నిలిపిరి వారున్॥

కం॥ పింటిరొపిన లేదో పిసుఁడు
బంటులై తంటాలు దెచ్చి బయలుపడె సన్నోఁ
నంటగుణై లాతులపై
నంటెంచియు వారిఁబట్టి యుడఁతురు చెఱలోన్॥ 199

ఉ॥ రాయలు పేరుగాని పలురంకులు బొంకులు ముచ్చిలింపులున్
రోయఁగ వారిగీములనె కుర్మ్ముచుండుట నేజమైనవా
రేయిదుమైన నోర్చుకొని యెప్పుడు బైఁబయిఁ జొన్పుచుందు రే
ళ్ళైయెడ లోనడంచి యెటకేనియు ద్రోయనె యన్నికుళ్ళులన్॥ 191

మ॥ సడిగాకుండఁగ రాకొమారుని నెనరోచంపించి యాసొమ్ములె
క్కడనో దాచగఁ నంపుచున్నపుడు లెంక ల్వెంటనే దొంగవై
బడఁగా దాటఁగలేక నీపెయొక్షిలోనన్ బోషి యాతండె క
న్పడియెన్ దొంగిదె దొంగయంచుఁజెలియన్ బట్టించినాఁడే మొకో

ఆ॥ వె॥ లేనిదొంగతనము పోనిరంకును బైని
బడు నొకప్పు నుదుటివ్రాఁత చేత

మఱునితండ్రి బువిక్రొమరితయు సాకిరుల్
వాఁడు లీమెఁకల్లె వచ్చెనోకొ౯॥ 193

ఉ॥ ఈచెలివేసమున్ గనిన నేమియు దోసమెఱుంగనట్లుగా
దోఁచెడిఁ; గల్లవాఁడొకటి తూఁటగముల్ దనమిఁదమోప మా
ద్రోఁచక చెడ్డనిందగల తుంటరిమున్గడకంటెఁ జూప్రు మే
లై చనునంచు నొప్పికొనినట్లుగనున్నది యీలువ్వగల్గుట౯” 194

సీ॥ అనియిట్లు చూఁచినయాఁడుపొంద్రుఁదఱు
పలుపలు దెఱఁగులఁ బలుకుచుండఁ
జంద్రమతిసిబట్టి చనుమని కొట్టుచు
వీరబాహునియిలు సేరి యంత
వరకైనయుగ్గాద వదలకంతయుఁ బూస
గ్రుచ్చినట్టులఁ జెప్పి క్రుమ్మినఱుక
ఱేనియానతియని దానిని వాసికి
నప్పగించియు వార లరుగుటయును
తే॥ గీ॥ వాఁడు గనుఁగొంచుఁ దనకొలువర్లఁ బిలిచి
“నెపముగలదొంగ దీని క్రమ్మందంప నాదు
మొదలయని చెచ్చెరగఁ గొనిపోయి వీర
దాసుచేనిడి నఱికించి వేసిరండు” 195

కం॥ అనవుడు వాకును దాని జ
తనమునఁ గొంపోయి వీరదాసునకిడి “దీ
నిని నఱుకఁగఁ బబు నానతి
యనిచెప్పఁగ నీదుసామి యనిపె౯ మమ్ముఁ౯” 196

చం॥ అనవుడు వారిపల్కులకు నక్కజమొందుచు నాసె యాలియే
యని గుఱుతించి కుంది యకటా! సుదుటంగల వ్రాఁత రిత్తవో
వునె బలె? యెన్నికాఱియలువొందఁగనయ్యె మఱేమిచేతు నె
ట్లను జెలిఁద్రుంతు సామిపని టక్కరినై యెటుసేయుకుండెద౯॥

కం॥ మునునడవఁ దలఁప గోయియు
వెనుకకడుగు వేయనెంచఁ బెనునూయియు హా?
కనఁబడుచుండెను నెద్దా
నినిజోఁబడి యసమునిలుప నేరుతునో కో ॥ 198

కం॥ నేరములు పెక్కు సేసిన । గారడములు వెన్ని వచ్చికలఁచిన నాకే
శ్లారఁగఁ జేసెఁ బాదుల । నేరనుబాలియింప నెట్లు నేర్తునొయిచటన్ ॥

కం॥ అనిఁ బూరిఁగలచు వారిని
నడదల సాకుమనువారి నన్నుల సురెపి
డీనవారిఁ బొల్లఁ జెనకని
మనుపరి నే నెట్లు నాలి మగువ నలకుదున్ ॥ 200

ఉ॥ కలుసమునాక యెంతచెడుకర్జములైనను జేయనొప్పుబల్
కొలువరులుండ వారలకుఁగూర్పక యీచెలి నేనుసర్కఁగా
వలెనని వీరబాహుఁ డిటుపంపఁగఁ జేసిన వేల్పునానతిన్
నిలుకడ గాధిపట్టిగనె నిచ్చలమయ్యెది యెట్లుతప్పెడిన్ ” 201

కం॥ అనివందురు మగనింగని
తనమదిలో డిటమునూని తగవరియగు చి
ట్లనెఁజంద్రమతి, “యువిదలకుఁ
బెనిమిటికై లోనిచావు పెంద్రోవసుమీ? ॥ 202

కం॥ ఓమగఁడా ! నీ వెఱుఁగని
నేమంబులు దగవులున్నె, నిజముమనుపఁ గా
దే మనము వెతలఁగనుచు
న్నామిటసామిపనివినమి నాయంబగునే? ॥ 203

ఆ॥ వె॥ సామికీడుతలఁపు చాలబర్వని నేల
చేడె మగనితోడ నాడదెమును
ఎఱిఁగితప్పుసేయు నేతరిగనుబిద్దె
కంటె జమునివీఁట గలదెబి స్త॥ 204

ఆ॥వె॥ మఱియు ఱేనినిసుగు మ్రందించెను పెద్ద
రవ్వగలుగు నాదు బ్రదుకుకంటెఁ
జావుమేలుగాన సందియ మొందక
సామిపనుపుఁ జేయఁ జాలుమయ్య॥ 205

కం॥ సామిముదలఁ దప్పక పెం
డ్లామునయిన నఱికెనని చెలంగు నసము ని
న్నోమెదు, నీచేఁజచ్చుట
నోములు నా వెల్లఁబండు నుసుఁగరుసుయ్యా॥ 206

కం॥ ఇచ్చుట నచ్చుటఁబోఁగడిక
హెచ్చఁగ దిటవూని నఱుకు మిప్పుడన"న్నం
చచ్చాన మగని చుట్టున్
ముచ్చట ముమ్మారుఁ దిరిగి మ్రొక్కుచు బత్తిన్॥ 207

కం॥ చెడునెకి మీఁదుల కీరితి
వడుపునఁ గడునల్లచుక్క వర్గదనర స
క్కుడఁ జంపఁబడెడి వారలఁ
బడనేయఁగనేరు పరుషఁబడు చట్టు పయిన్॥ 208

ఉ॥ బాసిక పట్టువేసికొని పైకిఁ దలన్ నిగుడించి వేడ్కమై
దోసిలి యొగ్గి "యోయి తొగదోర్పరి? చైవులనాకిరి? యితం
డే సత మెన్నిపుట్టువుల నేనియు నామగఁ డౌచునుండు మే
ల్వాసి నొసంగి ప్రోవు"మని బత్తిని మ్రొక్కుచుఁ గూరుచుండఁగాన్॥
సీ॥ కని వేఁడిమినుకు వేల్పుని నెన్ని కూర్చున్న
మగనాలిపాడికిఁ దెగువ కలరి
ముజ్జగంబులు నబ్రమును బొందనెద లేని
దిటము బీరము దెంపుఁ దెచ్చికొనుచుఁ
గలికిఁ జంపఁగవచ్చుకొలకంటె సామిప
న్పునఁబోమి పెనుదోసమనుచునమ్మి

పుడమినంతయు నేలఁ గడిమిగల్గిన కుడి
కేలఁ బగలజంపు వాలుఁ బూని
తే॥ గీ॥ పడఁతిమెడఁ దెగ వేయఁగఁ బైకి నెత్తు
నంతఁ దనవెంగ్గ దెసలెల్ల నలుము మాఱు
కావిగోచులసామియై కేల్దివట్టి
వచ్చి యారాయఁడెత్తిన వాలుఁబట్టె॥ 210
ఆ॥ వె॥ అలుక ముప్పిరిఁగొన నాతనిఁగన్గొని
యిట్టులనియె "బళిరె? యేలయిట్టి
చోఱవఁజేసి బేలఁ దెఱవను నఱికెదు
జాలి వలపు విడిచి మాలపగిది॥ 211
ఉ॥ ఏమియుఁ జేయ లేనిచెలి నేమట గొప్పయె, నాయమా నె, నీ
కీమెయిఁ బిచ్చియెత్తెనె, బళీ? నెన రించుక పుట్టకున్న దే
నిమది రాయియే, యిటులనే విరిబోఁడులఁజంపుచుండు బల్
నేమముఁబూనఁగా గఱపెనే చెవినూఁదెడియొజ్జ తెల్పుమా॥ 212
కం॥ రాకాసివె యెఱచికినై । యీకలికిం జంపుచుంటివే, యిటుచేయన్
నీకాలఁపుఁగట్టుబాటే । యేకడమగలకును బాడియేయిది, చెపుమా॥
కం॥ తాౘ్రిగతి వే, మైదెలియుము । నీగోలయె లేడియనుచు నేయుచునుంటే
చీ? గొంటరి? మాబోంట్లు గనం। గాఁగొమ్మలనఱుక నొప్పఁగలమే చెడుగా॥
ఉ॥ నీవొక తేఁడనంచు బువినిక్కముమన్నఁగ నేలబాసి ము
న్నీవరివెంచు నీకొనినదీయఁగ నాలిసి బట్టి నమ్మి నీ
వావల మాలకమ్మఁబడి యాతనియానతినుంటివంచుఁ జాల్
చావఁగఁగాటి మాడనిడఁ జాలని నీ చెలిఁ బన్నుఁ దెమ్మనన్॥ 215
కం॥ మాడకునై నీచేడియ । యీడగలుగుతేనినిసువనీల్గించి పగల్
పాడిదొలఁగి కొనిపోఁగని । తోడనతలవర్లుపట్టిదొంగయటంచున్॥
కం॥ తేనికడనుంప నతఁడే
చానను జంపుమని నీదుసామికి ముదలన్

దానిడ నతఁడే మొనయుక
నానతి నీకిడినఁ జంపు దాలిననుచున్ 217

మ॥ ఇటు లేఁ గంటిని లోనిచూడ్కి, వినుమీ యింకొక్క బల్వింత, నేఁ
కటమైఁ జెప్పిన గాధిపట్టినుడి వీఁకన్ దాటి మాలన్నులన్
దిట వైపారఁగఁ బెండ్లియాడమి నతండే నిన్ను నీమాద్రినా
రటము ల్వెట్టుచునున్న వాఁడనుచు, నౌరా? కానఁగావచ్చెడిన్॥ 218

కం॥ సామిపనిఁ జేయమిమె కొల
గా మదిఁదలపోసి యాలి గరితఁ గెడపనెం
తేమి తెలివికాఁడవో బలె?
యో మదిలేనట్టి వెఱ్ఱియుక్కిరితేఁజా?॥ 219

ఆ॥ వె॥ ఒప్పుమాని యుసురు నుక్కడగించినఁ
బార్ల బోంట్లఁ జంపవలదటంచుఁ
జాటఁబంతుమున్ను సామితనముఁ వ్రోఁగ
మఱచినావె యట్టిమాటపాడి॥ 220

మ॥ ఇపు డేమైనను మించలేను వినుమా యీ నానుడిన్, నీను గా
రఁపుఁబట్టిన్ బ్రదికించి సీయుడిగ మారాటంబు లేకుండ మా
నిపి యీ నీచెలి మన్పి మున్నువలె నిన్నే జేనిఁ జేయింతు మా
ల పువ్వుంబోఁడుల గాధపట్టియను నాలా గీవు పెండ్లాడినన్॥ 221

తే॥ గీ॥ గాధికొమరుఁడు నామాటఁ గడవకుండి
వినును, లేకున్న నెట్లో విన్పింతు నతని
నతఁడు గాఁక తలసి, యాతఁడనినయట్లు
గావలెను, గానిచో ముజ్జగముల నేర్చు॥ 222

మ॥ మును నీతండ్రికిఁగాను మాఱువినుప్రోల్పుట్టించియుఁ లేదె, యా
తనితో వేరము మంచిగాగు, సిక చేతన్ బెట్టి పాఱంగఁజూ
చిన వాఁనింబలెఁ జేసినాఁడ, విక గాసింబొందకేఁ జెప్పునే
ర్పును గైకొ, న్నగు లగ్గులెప్పు, సిరిరా మోకాలి నడ్డుంతురే" 223

చం॥ అనవుడుఁ గ్రొత్తజోగివలె నచ్చటనుండినగాధిపట్టి కి
ట్లను బుధిసామి యోగ్యమెం తసత్యమటా? పెదలు మీరుఁగూడ ని
ట్లనఁదగనట్టిమాటఁదగునా? కొలపుంబెనుపాడిసేఁడవ
చ్చునె? వెలిబోంట్లపెండిలికిఁ జొచ్చునెనామది యొప్పనేర్చునే॥ 224

కం॥ కాఁపురపుఁగడపఁదాఁటియు
నేపునడఁచుకొలఁదిఁ బెండ్లి యొంచఁగ నంటే
? పెఱవెలిచేడెబహాం
దపగిదిని దోసముసకయి యాతఁదొప్పింద్రో॥ 225

కం॥ దోసము గలిగినవారల
దోసంబులఁబాపు యోగిసారసలోచను
ల్గోసడిఁగఁజూపిన మిమ్ముల
వేసముఁదాలిచిన తపసిపోఁడుములనరే?॥ 226

కం॥ వినునో వినఁడో చెప్పఁగ
ననువగునో కాదొ నాయమానుడుసాకేత
యని యొంచక పల్కినయో
దనరును నగుబాటు చింతతగనదికైనన్॥ 227

కం॥ ఇపుడగు నుడివినన్నము
నుపుచెప్పెను గాధిపట్టి, సుచరిత్రకుటీనే, మా
నుపఁగలదే నాచేఁతల
నెపము లతాంగుఫలాలె నెనకె నమ్ముకు గాతర॥ 228

ఆ॥వె॥ నాకుఁబుట్టు గోసము నాకెమో రోసము
అలదు రాతిమీఁది బ్రాలు నాఁడె
పుత్త్రుఁబుట్టుగోసము పుడకల పోఁగాక
పోను చింతచావఁ బుట్టువున నాఁటె॥ 229

ఉ॥ కావున మీరు చెప్పినది కాదనినందురుఁ దానికఁజూపక
తావున మిథ్యమొదల్ నెనగుఁదాళ్ళులు నిల్వఁగ గాక చెచ్చెరన్

బోవుఁడు, మీరుగూడనను బొంకరిఁజేయఁగ గాధిపట్టిచే
సీవడి వచ్చినట్లయిన నీరయినన్ నను నింకఁ బ్రోవుఁడీ"॥ 230

చం॥ అనవుడు తేనిపట్టుదల కబ్రము నొందుచు గాధిపట్టి యా
తనిదిట మింకఁ జేయుటకు దారి యెుకించుక లేమి "నోడిపో
తిని నిఁకఁ బ్రొద్దువంగడము వెల్వని బొందును దాని వేలుసేఁ
తను దలవంపులుంగలుగుఁ దప్పకు నా"కను చేగెఁ బిమ్మటన్॥231

చం॥ పలుదెఱగంటు లెక్కుడులపైఁ దమయన్నులఁ గూడి క్రిందిచూ
డ్కులు నిగుడింపఁ జంద్రమతి కుత్తుక మీఁదికి నెత్తినట్టివాల్
బలిమిని తేఁడు వ్రేయుటయు వాలును బూవులదండవ్రాలె నా
చెలిమెడఁజుట్టుకొన్నఁ గని చెల్లబో?యంచును నెత్తి నూఁచుచున్॥

ఉ॥ ఔర? యిదేటివింత? పొగరందిన గంటులనెల్లఁ జంపుచోఁ
దేరకుఁబోదె నాసురియ, తేజుసురింగెనె దీనికిప్డు, నా
బీరమువయాడెనే, యువిదపేరిమినీల్గన నేటుదప్పెనే
పోరెడిగాధిపట్టి గుఱివోవఁగఁదిట్టెనె యక్కటక్కటా?॥ 233

కం॥ నాయమెటనైనఁదప్పితి। నే,యువిదలఁజంపరాద నెడిదమ్మంబే
యీయెడనడ్డెనె,వేల్పుల। సాయము నాయందుసడలసాగెనెయకటా!

మ॥ అయినన్ వెండియు వ్రేసిచూచెదనుగా"కంచప్డు రాయండు దాఁ
బయికిన్ గత్తినియెత్తి "నిక్కమగు తొత్రివన్ దప్పకే నుందునే
నియు నిప్డీచెలి దొంగయేనిసురి యింతిన్ జంపుఁగాకంచు వె
న్కయుముం దెంచక హుమ్మటంచుఁ మెడఁ దున్కల్వేయఁగాఁ
వ్రేయుచో॥235

లయవిభాతి॥ తెల్లచెలిసామిమెద తెల్లతెఱగంటులును
ముల్లముగఁజేరి తమ యుల్లముల నెన్నన్
అల్ల విరిబోఁడిసగ మల్లనను గైకొనుటఁ
దెల్లముగ జోడగు నోడ ళ్లగుపడన్ జా
బిల్లివిను నేల్లు జడ మొల్లమిని గ్రాలఁగను

వెల్లనగు నెద్దుపయిఁ గప్పెమును గొంచుఁ
జల్లనగు చూడ్కిఁ దిగికన్నుగలమిన్ను సిక
బల్లిమఁగనిప్పడియె నల్లదారచెంతఁ॥ 236

సీ॥ సౌరైనతలపైని జల్వాకోతియు మిన్ను
వాఁకయు మగలాలకోకలీన
సామేనఁ గుత్తుక జానవిసంగంబు
గిపనాగాని గ్గలగిమాలసింహ
జడలమొత్తంబును సవిమానన్నుసు దన్ను
కరాలు లదిసెల నొసంగి
మెడలోనిపేర్లు పా గిడుగనగ పుప్పొడులు
ప యాపస్పుకాలతెగ్గలును సన
తే॥ గీ॥ జగమునాతను పెద్దినగ జన్నిగములు
నెఱపి నదులకు నిలువుగాల్గ సేసిచేయ
నెంతకాలెనసుపు తరగచ్చుండి నోనగని
బ్రవోలను నకిస్తుని బొగి ॥ 237

ఉ॥ తత్తగపా టుపొంకునయఁ రాల్పుడు నంబ మొక్కలేదుగా
సాత్తఁగి దైవం గిసుగెప్పుగన నాఁగికి కిప్పన నెమ్మి సరిగా
త్రా పిడిపొచ్చిలంగి మాయి గొప్పగి సంతియు నేలమోపి బ
ల్బపని మొక్కి లేచి సగ సం చేతులు చూప్పు వెంటయుఁ॥238

ఆ॥ వె॥ (అబ్బురంబుగినారి) నగ్రంబు రాయని
వెన్నుదట్టి కపలిపన్నతాల్పు
నెనరు నర్మిలియును నెక్కొన నాతని
యుచ్చలీయఁదలఁచి యుట్టులనియె॥ 239

ఉ॥ "ఓబువిఁదాల్ప ? నిక్కువము నోమితి, అందులకిక్క చాలులో
జాబిలిసోలె వెల్గునుస్స, చాలును మేనినిదాల్చినందుకుఁ
ఈబగిగాకయుంట నగదే, పదునాల్గుజగాల మేలిగా
రాబముఁగాంచె సీయుసముద్రా తెను వేల్పులు గోగు లెన్నఁగాఁ॥

ఉ॥ మెచ్చితి, నీయెడన్ గల తమిన్ నెరవేర్చెదఁ గోరు మిచ్చమై
గ్రచ్చుల నెల్ల"నంచుఁ దనప్రక్కకు రాయనిఁ జేర్చి చేతితో
హెచ్చుగ వాని మైనిమిరి యింపగు డాపలికంటి చూడ్కులన్
బుచ్చుచు వానిఁగాంచుటయు మ్రొక్కుచు రాయఁడు మోము
వాంచియున్ ॥241

కం॥ ఏమియుఁ గోరకసిచ్చితి
తో మిన్నకయుంటఁ గాంచి తోల్దాలుపు బల్
ప్రేముడి నతనికి లోమది
శ్రామించినదానిఁ దెలిసి పలికె నగుచిటుల్॥ 242

శా॥ మేనన్ బూది నలంది బూతముల చాల్ మేకొంచు నిన్నెల్వ ని
కాక్కనన్ గౌడు తలారఁ దోఁటి మొఱపైఁ గ్రాలంగ నన్బ్రోలియుం
టే, నీకిమ్మొయి నిచ్చితిన్ దగులలో టేముండెఁ గుండేలయో
యీ నీకిచ్చితి వేల్పుచూపుఁ గనుమీఁయిం కంతయుం దెల్లమా॥

సీ॥ కను మిది మసనంబుగాదు జన్నముసేఁతకుఁ
బడుచోటుగాని యోపుడమిమగఁడ?
యెముకప్రోవులుగా వివెల్లను జెల్లుపో
చలవిండ్లుగాని యోసామిమిన్న?
పుఱియలుగా వివి పున్నెంబుజన్నాన
కై కూర్చు పనఁటులుగాని ఱేఁడ?
యొట్టియేరులుగా వివెల్ల నచ్చఁపుటావు
నేతికాల్వలుగాని నేలతాల్ప?

తే॥ గీ॥ కొట్టులివిగావు జన్నంబుకొఱకుఁ బాతఁ
బడిన కంబాలుగాని యోయొడయలగని?
వెండ్రుకలుగా వివెల్లను వేలిమికయి
గడనఁబడు గఱికిపోచలుగాని ఱేఁడ? 244

కం॥ ఇది విశ్వామిత్రునిచేఁ
బొదలుపఁబడినట్టిమఱుఁగుపోడిమియే, యి
ట్లదటుగలిగించి చూడ్కుల
కొదవెను జెఱురకముగ్రాలె నొప్పిదనయ్యున్॥ 245

కం॥ నినుఁగొని వరవునిగా మ
న్ననయాతఁడు మాలగాఁడు విను జముఁడుసుమీ
గొనములగని నీచేడియఁ
గొని యేలినవాఁడు పొద్దుకొడుకుసుమి దొరా?॥ 246

వ॥ అనుటయు. 247

శా॥ "ఓ లింగ్రపోలుఁబూఁటి నేరిచినజోదూ? నీ నెనర్సంద్రమం
దీ లోచూపను పుస్తమర్మమునిఁగి, తా నిండాఁకనున్నట్టి దో
సాలన్ జిడ్డును బాసితిన్ మఱపు రోసంబుల్ మొదల్ లోపగల్
తూలన్ నేఁటికి నాదుజబ్బునకు మందున్ గంటి నిన్ గాంచుటన్॥

తే॥ గీ॥ ముజ్జగంబుల నాసాటిపుడమితాల్పు
లందు వన్నెయు వాసియు నగ్గలముగ
నీదునిక్కంపురూపు గంటి నిఁకఁ గోర
వలసినదియెద్దిగలుగు నో మలనెలవరి?॥ 249

ఉ॥ ఐనను గోరుకొందు సత మాఁటడివొందక పుట్టుపుట్టులన్
బూనికనిన్నుఁగొల్చునెద వోవనిబత్తినొసంగి ప్రోవుమ
య్యా? నిజమేలుముండి కనులారఁగ నెప్పుడు నిట్లనే నినున్
గానఁగఁజేయుమయ్య యిది గాదన కింతియు వేనవేలసూ"॥ 250

వ॥ అనుచుహరిశ్చంద్రుఁడు మున్మొనవాలుదాలుపు నగ్గించు
చున్నతఱి బంగారుపేర్మితోఁ జల్లనిచూడ్కు లెల్లెడల నల్లుకొన మంచు
కొండకూఁతురు చంద్రమతింగాంచి యిట్లనియె॥ 251

ఉ॥ "ఓమగనాలిమిన్న? కడునోపికనూపితి వన్నెఁగంటిసూ

నీమడియుల్లమందెనయు నిక్కఁపుటీలువుచే జగాలలో
నేమముగల్గు క్రొత్తడుల నెట్టితి నీ బొగడంగఁజాలునే
మోములు వేయిఁదాల్చు బువిమోపరియైనను బూవుఁబోఁడిరో?॥

కం॥ నీమెసఁగలతాళినలరు
నేమముచేఁగాదె తనదునెగుళుల నెల్లన్
నీమగఁడువాసివఱలెను
నీమగనాలితన మెన్న నేర్తురె యొరుల్॥ 253

ఉ॥ పెద్దయుఁబ్రొద్దు నీమగనిఁ బేర్మియు లగ్గుల పెంపు మించఁగా
నొద్దికమీఱ నీపుడమి నూకొనుపాడిని నేలి వెండి నా
వద్దకు నీవు రాఁగలుగువాసినొసంగితి నింకఁ గోరఁగా
నెద్ది యొదల్ జెలంగు నదియిచ్చెద వేడుము వాలుగంటిరో?"॥ 254

కం॥ అన నప్డు చంద్రమతి కొను
రునఁ తల్లికి మ్రొక్కి "యమ్మరో! యిప్రోలన్
మనుచున్నాఁడ సుఁగు నసుఁడిడి
మునునాపయిఁబడినవన్వాఁ బోగొట్టిన లెల్॥ 255

తే॥ గీ॥ ఇంతియేకాని యమ్మరో యెనుగోరు
కొనఁగవలసినదది లేదు, కొండబిడ్డ!
నియమముగఁదానములుజంట నిలుపుమమ్మ
నా మొదలఁ పుకొలను సాంతపదివేలు"॥ 256

కం॥ అనుచంద్రమతికి నిట్లని
యెను గిట్లుకొనగా గ్రొబ్బెతికె సిడివరకే సి
వను రాకం,దిక సెకొమ
గునియుసుఖుంగూడనిచ్చి ప్రోచితిఁగొనుమా॥" 257

తే॥గీ॥ అనుచు మలపట్టి సెలవిచ్చినంత నిదుర
నుండి లేచినటులఁ గండ్లనులిమికొనుచు

లోహితాస్యుఁ డడుగుగజ్జెలు జెలఁగంగఁ
జిరునగవులొలయఁగను లేచి చనుదెంచె॥ 258

తే॥గీ॥ అటులఁజనుదెంచుపట్టి నెయ్యంబుమీఱఁ
గౌఁగిలిడి యక్కునను జేర్చి కదియ నెత్తి
కొనియుఁ గన్నులఁ దమి నీరుజనఁగఁ జంద్ర
మతి కొమారు ముద్దులాడుచుండుతఱి నటకు॥ 259

ఆ॥వె॥ గాధిపట్టి మిగులఁ గలఁకవాఱిన మోము
దమ్మితోడ సిగ్గుదనరి యడఁగు
కాఁకతోడఁ దనదుకట్టిడి నెఱవేర
కునికి నెదను గుందుబొనరుచుండ॥ 260

మ॥ "అకటా? కన్నులచే గడించిన తబంబాబీఱు; పాల్పేదిఱుం
తకు నేనోడుట వేల్పురాకొలువులోనా దూఱు; నాయొక్కయు
చ్చకముల్ మెచ్చని గామురాకొలఁపుటోజ్జా కేఱు; నాటక్కలం
దక నిక్కంబు నెనమ్మియున్న యొడయుండామాఱు;నయ్యయ్యయో॥

ఉ॥ వేలుపురాయఁ డేలడిగె వింతగుకోరిక, యెల్లజోగులుం
జాలమిఁదెల్ప నేఁ బగఁటిసామికొలంపుటొయారియొజ్జతో
నేలొకొ క్రిందుమీఁదెఱుఁగ కిట్టులఁ బోరొనరించి యోడఁగాఁ
జాలిక లేనివార లెదిసల్పిన నిట్టులె బీఱువోఁగదా?॥ 262

తే॥ గీ॥ నలువ కెదిరిగ జగమునంతఁ గలిగింపఁ
జాలు నే నోడిపోయినసరణిఁజూడ
నల్వవ్రాతఁకు మార్లేదనంగఁదగును
గాక యేరికిఁ జెఱుపనంగఁదగు నెపుడు॥ 263

తే॥ గీ॥ సత్తెఱుంగక రచ్చలోఁ జాలుదునని
పలుకునాతఁడు నవ్వులె వంచుఁ దలను

మింటి తెరువరిఁ బండని మ్రింగఁబోవ
హనుమనికి మూఁతిగాలుట వినవె కద?" ॥ 264

కం॥ అనియిటులఁగుందు మనుజుఁ
తనముందటఁ గొమరుసామి తలిదండ్రుల చెం
తను మొఱయుచుండు తేసి స
తనియొలిసఁ బట్టిఁ జూచి తపిసియు నాసన్ ॥ 265

తే॥ గీ॥ తేనిచేయివట్టి "యేనొనర్పించిన
బన్నములకునోర్చి బంటుతనము
దలఁగిపోక నిజముని లిపినదిట్టపు
నిన్ జగాలు వొగడు నేల తోఁడ?॥ 266

తే॥ గీ॥ నీదుదిటవునను నిక్కంబు నెగడు బతము
జూడఁగాఁగోరి పిన్నల్లు పోలఁ జేసి
నాఁడఁ, బెక్కులు నేరాలొనర్చినాఁడ
నోడితిని నాపి మదినుంచ కోర్చుమయ్య॥ 267

కం॥ ఒప్పుమిని నీకు నెన్నిరియొ తప్పుల నొనరించినాఁడఁ, దలఁకకుమింకన్
యిప్పాడేనికిచ్చితిఁబువి నెప్పటివలెఁ బ్రోవ నెగడుమీ నీ ప్రోలన్"॥

చ॥ అనవుడు జోగి కిట్లనియెనా బువిఱాలుపుసామి? "మీర లి
ట్లనఁదగునే తబాపుఁబులలో దమరే యిటు లానతీయ వ
చ్చునె, తమవంటి వారలకుఁ జొప్పదునే యొకఁడైనఁదప్పు, మీ
నెనరునఁగాదె నాయుసము నిక్కను నాఁడులఁ బిక్కటిల్లుచున్ ॥ 269

కం॥ ఓయడవి నెలవరీ? విను
వేయిపలుకులేల నన్ను వెండియు తేనిం
జేయుకు మొగ్గిక్కడ నిదె నీ
సాయ మెపుడుఁగలిగినటులె సంతసపడుదున్॥ 270

కం॥ తాను నోరునకిడినది యిం
తేనియయిన ముట్టుటకుఁ దెగించినవానిన్
బోనీక జముని లెంకలు
వేవిధముధుగాదె బిడ్డ వేధుక కెపుడున్॥ 271

ఆ॥ వె॥ కాన నీకు నచ్చఁగాఁ బను వేఁ బోక
యొడయ చందురునకుఁ బుడమి నెల్ల
నిచ్చి నీవు ముదల యొసఁగఁగ నేలింపు
మయ్య యనుచు బుధు లలరుచుండ"॥ 272

తే॥ గీ॥ నాఁడు పుడిట్ల నెజోగ "నీ నాల్క యొకటి
యైనఁ దప్పకుమయ్య నీ వన్న యటుల
నాకు నచ్చిన తేఁడ ఏ వెకొను మిదె
నేలనంత నొసంగితి నేలియుడిగి॥ 273

కం॥ ఏ నాన తిచ్చినట్టులఁ
బూనిక మైఁ జేయవేని బొంకితి వని పో
తేని యెడల నేను డివిన
చో నిలఁబడు కలుము లసమఁ జొప్పడు నెపుడున్॥ 274

మ॥ మునునే పేళ్ళలరచ్చలోఁ బ్రతినకై మోమాటమున్ మాని ప
ల్కినపందెంబు గమించి మాచుమలయున్ క్షేసల్పి గైకొన్న స
త్తున రెండేడుల వేలయేండ్ల తబమందున్ సాము నీకిచ్చితిన్
గొను, మీ నొప్పినదీమి దోసమగు, లగ్గుల్ వ్వేను గాదే యెటన్॥ 275

మ॥ మఱియున్ విన్ దొరగద్దె సామువయి నిన్ మన్నింపు పైనుంతు నే
యడుపుల్ లేకయటంటఁ గాన వినుమయ్యా యెన్ని యో యేడు లి
ట్లో అపున్ బొందుచు నేల యేలి వినుప్రోలొందంగ నీకోరు నాఁ
డఆ యొక్కింతయు లేని నాదునుడి తేఁడా! తీర్చెదన్ నమ్ముమీ॥

ఆ॥ వె॥ బదులు సెప్పు దేని వప్పను జూ"యను

జోగినుదుల కఱపుసాఱఁగఁబడిన
నేమివచ్చెనొయని తా మిన్నకుండెఁజేఁ
డింగలంపుఁగంటి నెన్నుకొనుచు॥ 277

కం॥ అంతట వచ్చెను జోగుల। బంతుల కేల్బ్రంతి కెలువపగ కొలమునకున్
మంత్రోజ్జయూవసిష్ఠుం। డెంతయుఁదన తేజు కడల నెసఁగుచునుండన్॥

వ॥ వచ్చి విశ్వామిత్రునకును హరిశ్చంద్రునకును నడిమితలంబున గట్టుకొమరితెఱఁగూడి యెద్దుత త్తడిపైఁగ్రాలు నడిమికట వేల్పు నెదుట నిలువంబడుటయు ఱేఁడు బత్తినిగుడ నత్తఱిసి యడుగుఁదామరలు దననెత్తిసోఁక నేలకువ్రాలి సాగిలఁబడి మఱల లేచి చేతులు జోడించి జడదాల్పు రాయలమిన్నయు ముక్కాఱుల నెఱింగెడి లోచూడ్కి చేవఱలు కావిగోచులదారియు దిక్కులలోఁ జందురుండునుం బోలె జానగు తనవంగడపుటొజ్జయయునగు వసిష్ఠున కిట్లనియె॥ 279

కం॥ "ఓయొజ్జా? నినెయ్యమి। నీయక్కసితబిసినెనరు నిట్టలమునసె
నేయఁజిక లేక నె మరు। దాయంగన్గొంటెఁ బెంపుఁదాల్చితి నెందున్"

వ॥ అని రాయం డింకను నెద్దియో చెప్పంబోవునపు డత్తని పలుకులకడ్డంబుగా బసవవిరౌతు వసిష్ఠుంగాంచి తగు మాటలపొందిక తో నిట్లనియె॥ 281

తే॥ గీ॥ పరుసమునురాసి యినుము బంగరుగఁజేసి
నటుల గాధికొమారుని యగడు కాఁక
నొఱపి యీఁతేనివన్నెయు నుక్కు గ్రాలఁ
జేసితివి యోవసిష్ఠ? నీవాసివలన॥ 282

కం॥ పుడమిఁగలఱేండ్లలోపలఁ
గడుకీరితివడసె నీదుకనికరమున నీ
యొడయఁడువసిష్ఠ? నిన్నుఁబో
గడఁదగదే, నిన్నుఁదలఁపఁగాఁ గొలుచున్నే॥ 283

మ॥ విను నీయొజ్జరికంపుఁబాడివల ♦ జేరొందె నీకేఁడు, నీ
పును బల్మార్గ్మిని గాధిపట్టియును నింపుల్గుల్కఁగా నీని రా
యనిగాఁజేయుఁడి నేలకంతకును, నాయుం బేమొనర్పింతు మం
చను నాబూమిలజేనికిట్లనియె రాయం డోర్మిమూనిత్తఁగా ♦ 284

ఆ॥ వె॥ "ఈవసిష్ఠుండు భోగులకెల్లఁ బెద్ద
మాకొలంబునకొజ్జయై మనుకులమంచి
కాచుటనుగాదె యిచట నీకరణి వన్నె
నాసియును మిమ్ముఁగనుటయుఁ బడసె నాకు" 285

వ॥ అనుటయు నప్పు డవ్వసిష్ఠుండు హరిశ్చంద్రుని సతిని యాలి
యగు చంద్రమతిం గాంచి యిట్లనియె॥ 286

తే॥ గీ॥ యొజ్జయని నా దుమాటల బుజ్జగించి
వెలపునొందక నన్నలిపించితీవు
గాథ కొడుకొగవించిన కలఁతలన్ని
యీయువిద యీయొవఁ బునఁ బాసె నింత నిజము॥ 287

కం॥ ఈజగమునన్ స్త్రీ తబిసుల! లోజయ్యొలుతె యనిన లోనొదవనియా
రోజ వెతఁబెట్టఁ గాని నీజఁడఁదాలుపరిగెలప నేనోకలకే?

తే॥ గీ॥ నీమాపంగిడఁపుం బేర్మి నిల్లనుండ
కాడుకానట్టిచోట నీకాఁపుఁదనము
వలల నీపట్టి యసుఅులఁబాయకుండ
నితఁడచేసెను లేకున్న నెట్లులగును॥ 289

తే॥ గీ॥ ఇతఁడు నిన్నుఁగన్న యేలికఁ గాచిన
వాఁడు గాన నీకు వాసిజేఁగఁ
దలఁచి నన్ను వేల్పుకొలువునఁ దలఁపడి
నీకునసమునింపె నెనరుమిగుల॥ 290

కం॥ కావున నీతనియానతి
యేవడువుననడుపునటుల నీవు నడువఁగా

సేవియుఁ గీర్తిపెంపును
జేవయు నీకబ్బునటులఁ జేఁతయ లగ్గా"॥ 291

ఆ॥ వె॥ అనుడు నొజ్జ సెప్పినట్టులఁ జేయంగఁ
దలఁచి రాయఁ డొప్పుదలను బూప
వానిఁజేనిఁజేయు పనులనొనర్పంగఁ
జవ్వకంటి మొదలయిచ్చుటయును॥ 292

ఉ॥ అంతకుమున్న వేల్పుదొర యందఱి వేల్పులతోడవచ్చి బల్
సంతసమొంది బంటులకు సైగలొసంగుచు గాఢపట్టి యా
వంతయుఁ గాకనొందఁడని వారికిఁదెల్పిన విన్న వాకనీ
రెంతయుగల్గుకాంబనఁటు లింపుగఁ దెచ్చిరివారు గూరిమిన్॥ 293

సీ॥ అనిటితో జలసిఁ దానంబుఁ జేయించి
గందంబు మొదలుగాఁగలుగు తావు
లెల్ల రాయనిమేన నింపుగానల్కఁదియు
మైనిండ విన్నాకుమంచివిరుల
పేరులునైచి సింగారంబుగావించి
బంగరుకొండనాఁబరఁగు మేలి
గద్దెపైనునిచి చక్కఁగ నిండ్లుదాల్చెడి
మగవాలపొమ్ములు తెగువలుపలు

తే॥ గీ॥ తాల్పఁగానిచ్చి కాశి నందమునగొలువ
నలవశిష్ఠుఁడు పెట్టినయట్టి మూరు
తంబునను దామరపగంటవాల్పు మొదల
నేలవేల్పులు నేసలునింపుచుండ॥ 294

ఆ॥ వె॥ గాఢకోపమునిని మొగమునఁ గళుకుదలుగ
నలవశిష్ఠుని మొగమునఁ దళుకు నెగడ
చూపఱులమోముదమ్ములు సొగసుగాంచ
నాహరిశ్చంద్రుఁడదిసి రాయనికి నుదుట॥ 295

ఇఁకఁ బుడమినెల్ల నెప్పటి
కముగ నేలు మినుమంత రాంబుడిపాలొం
క" యనుచు వసిష్ఠుఁడు బా
కము నుదుటఁగట్టి యతనిఁ జేసెఁ బబువుఁగాఁ॥ 297
నిక్కము నాయము నేరుపుఁ
దక్కొండక నిన్నుఁ జెంది తనరెడుగా" కం
చక్కడి వేల్పులుఁ తబిసులు
నొక్కట దీవింపసాగి రొగిఁ బాజులునుఁ॥ 298

సీ॥ అప్పుడు పైవేల్పు చప్పుడుల్ మ్రోగెను
నాడని పూవుల వాన కురిసె
మావుమోములనొప్పు మగువల పాటలు
నచ్చరయాటలుఁ బెచ్చుపెరిగె
గమ్మని తావులఁ గలయఁజల్లఁగఁ దెమ్మె
రలు వీవసాగె నాడులు సెలంగె
పుడమిని మోయు పామును గొరులును గట్లు
తమ బర్వతగ్గ నంతయుని కులికె
తే॥గీ॥ తనదు కాలమునఁ బుట్టినదనియటంచు
దనదు పేరుఁ జివరఁ దాల్చు దంటయనుచు
బ్రొద్దుచందురు లుబ్బిరాఁ బొద్దునను ది
శంకు కొమరుఁడు మగుడ రాచాలికఁగన॥ 229

క॥ "పలుకుల పాడియు సిరియును
గెలుపును సొకగును గనెదు కీరితి" యని పూ
విలుతుపగఱ తేనికిఁ బె
క్కులు దీవనలిచ్చి వెండికొండకు నేగెన్॥ 300

క॥ "మేలగు రాయఁడ? నెనరున
నోలిఁ బజలనోమె దగడు నుమ్మలికము సె

జోలికి రా"వని దీవన
చాలునిడుచు వేల్పుమూక చనె వినుత్రోవన్॥ 301

క॥ అప్పుడు విశ్వామిత్రుడు
నప్పొద్దుకొలంపుటాజ్ఞ యాదారతోన్ "ర
మ్మిప్పుడ ప్రోలికిఁబోదము
చప్పున"నని వెడలునట్టిసాదిని యటకున్॥ 302

సీ॥ అనువొందఁగను వారణాశినాఁబరఁగెడి
కాశినేలెడుతేఁడు గడచినట్టి
కతనంతయును దనకందు వ్రబ్బుబుగా
బ్రదుకుటయును బంట్లవలనఁదెలిసి
యక్కజంబునుబొంది "యక్కటా వితగ రా
రాయనిచెలియఁ జంద్రమతి నేర
మేమిసేయకయున్న నెంచితి నాయంబు
నారయలేనైతి" ననివగచుచుఁ
తే॥ గీ॥ దనకుఁదాఁదూలుకొనుచును దగినవారి
తోడఁ బెన్మసనముకడఁదోడరు కాటి
వద్దకును జని యచట నల్వదుగఁబోలి
చెలఁగుగాధికొమారువశిష్ఠులదరి॥ 303

చ॥ వినుసికజోదునానతిని వేల్పులచేతను వెండి తేండ్లరా
యనిగనొనర్పఁబడ్డ దొరమైన త్రిశంకునిపట్టి వానియా
లినిఁగని సిగ్గుతోడ నొకలెంకగ వారికిఁ గేలుమోడ్పుచున్
దనమెయి నేలసోకఁగను దండములప్పన సేసియిట్లనున్॥ 304

తే॥ గీ॥ "ఓతబిసులార? యీతేనియువిద చంద్ర
మతియ దొంగగఁ జంపఁ గొమారుచావు
వలన నాయముగనక ముదలయొసఁగిన
చెట్టఁడను నన్నుఁజంపింప నెలవొసఁగుడు॥ 305

వే॥ పాడిఁగనక ముదలఁబఱపిన రాయఁడు
జముని దెబ్బఁబడు నిజంబు దాని
కంటె నిచటి తేనికడ వాత మేలగుఁ
గాన నాకు బుద్ధిఁగఱపవలయు" 306

క॥ అనవుడు వారాణసి దొరఁ
గని విశ్వామిత్రుఁడనియెఁ "గాసిఁబడకు నా
యొనరించిన తక్కిడిన
య్యోనటుల, నది నీదు దోసమౌ ఱెట్లు దొరా?॥ 307

ఉ॥ కావున వంత నొందకుము కాశిదొరా? యిది నిదుచైదఁపుం
ద్రోవనుగల్గు తప్పిదఁపు దొట్రిని యెంచఁగఁబోకు" నాఁగ "న
య్యా? వినుఁ డింక నట్లయిన నాదటమీఱఁ ద్రిశంకుపట్టి పే
రి వెడవీట నెన్నఁబడు ఱెట్టులో యట్టులు చేయ వేడుదున్"॥ 308

క॥ అను కాశితేనిపలుకులు
విని విశ్వామిత్రుఁడనియె, "విను కా (దునఁ దాఁ)
గనఁబడియెడిని హరిశ్చం
ద్రుని మననంబనుచుఁ గొలలఁదొలఁగించునదై॥ 389

తే॥ గీ॥ మఱియు విను మీతఁ డెచటనమ్మంగఁబడియె
నట్టివాడ హరిశ్చంద్రునంగడియని
పిలువఁబడు, దానిలోఁజచ్చు పిట్టయైన
విన్ను ద్రిమ్మరితనమున వెలయు నింక"॥ 310

క॥ అను విశ్వామిత్రునిప
లుకు "నిజంబగుఁగాక" యనియెఁ గుల్కి వసిష్ఠుం
డు "నిజంబగుఁ గాత"మనుచు
వినఁబడియె జగాల విన్ను వెలఁదుకపలుకుల్॥ 311

సీ॥ అంతటఁ గాశిరాయనికోర్కెపై వార
లందఱుఁ బ్రోలికినరుగు దెంచు

చుంచుటఁగని నీటియువిదలందఱుఁ బూలు
సేసలు వారిపైఁ జెలఁగఁజల్లి
దివ్యాశులిచ్చిరి "నెలఁతలార వినుండి
మనతేనికంచుఁ జగపెననుచేత
యూనోనేయఁట యూతఁ శ్రీమోనుగంతఁట
సత్యంబు నిల్పెను సాకిరంట

ఆ॥ వె॥ వారిచ్ఛైదములకు వగలి జగముసామి
హరి నెట్టకంటి హీరమసచె
నంట మనమొడయని యర్బంపుఁగొమరుఁడు
బిడ్డబ్రతికెనంట చోద్దెమొకద?"॥ 312

చం॥ అనుచును వారిజాక్షిఁగల యన్నువ లెంచుచునుండఁగాఁ ద్రిశం
కుసికొమరుండుఁ జేడియయుఁ గొన్క వసిష్ఠుఁడు గాధిపట్టియు౯
మునుకొనఁ గాశిరానగరు పొల్పుగఁగాంచియుఁ జచ్చిపోయి క్రొ
న్ననఁబ్రతుకొందునాఁక్ష్మిదారసుతాళిఁగాంచి కుల్కుచు౯॥ 313

ఆ॥ వె॥ కాశిరాయఁడొసఁగఁగాఁ గ్రొంత నరదంబు
పైని దంబుమీరు వాయిదంబు
లును జెలంగఁ బుడమి వినుతిఁబ్రమ్మరిండ్లు దీ
వనలఁగొని నయోధ్యకునుజనియెను॥ 314

ఉ॥ అంతట నిచ్చట౯ జరిగినట్టికతంతయు సత్యకీర్తి౯ కి౯
మంత్రిమొసఁగ జోసునకు మాటలవేగరి నారదుండుబల్
సంతసమొంది చెప్పుటయుఁ జయ్యన నాతఁడు కుల్కునొంది నీ
దంతటఁ జాటఁబంచె కొడయుండగు రాయని రాకఁ జెల్వుగా౯॥ 315

తే॥ గీ॥ అట్టిచాటింపువిని యయోధ్యఁగలయట్టి
పిల్లలును బెద్దవార్లాద లెల్లవారు
నాడుబాసను గుల్కిరి, నాఁడు వారు
పడినసంతస మింతని నుడువఁదరమె॥ 316

సీ॥ పాడవాకిళులెల్ల బాగుగానూడ్చియుఁ
జల్లసికలఁ జిమ్మి జల్లువాఁడు
పెంటిగోడలకు నప్పుడంటికి వెల్లవే
యించి రిత్తగాఁ జేసి లిడుచువాఁడు
ముత్తెముల్ కెంపులు మున్నుగా ముగ్గులు
వెలయఁ బట్టెడుఁ గూలిఁ బెట్టువాఁడు
పచ్చలు నీలాలు బంతిపూల్ తోరణాల్
కడుఁ బేర్మిఁ దోరణాల్ గట్టువాఁడు
తే॥ గీ॥ పౌర్ణమనెల వెలుఁగులసరిఁబోలికాంతులు
దివ్వెలును చాలరంగుల దివ్వెయలును
వాడ కిరుప్రక్కలను జెలువారునట్లు
నిల్పువాఁడును నైరుప్త మగలుబోఁటు॥ 317
సీ॥ మగలు తెచ్చిన యుస్తిఁబుగ డిగఁ దాల్చుచున్న వాఁడు
పోతెత్తై యూగె చేసి యూగువాండు
పుట్టిన నగరమ్ము పోరిడి వెలయాండు
నెల్లప్పుడుఁ గులికెడి పిల్లవాండు
చెలమల నీళ్ల పెట్టి చెలువంపు జవికాండు
వేలుపులకు మొక్కు బీదవాండు
నప్పంటుగడిఁ దేరి యమరినపసివాండు
వేగ ద్రిమ్మరుచున్న వేఁగువాండు
తే॥ గీ॥ కడిమిఁదప్పని మొనగాండు గట్టివాండు
కదియను బ్బెడిపసివాండు గైతగాండు
గాఁగఁ గీర్బడి లేక రకాలకాలు
గాఁగఁ బజయెల్ల నలఁకునఁ గనిగియుండె॥ 318
తే॥ గీ॥ అట్టి మొదను హరిశ్చంద్రుఁ డతివగోడును
లాలి తో రాఁగఁ దనపెగ్గడైన సత్య

కీర్తి యెదురుగఁ దెచ్చిసఁ గిరలు తేరి
పై వసిష్ఠుడు సగ్గాధిపట్టిఁగ్రాలి॥ 319

తే॥ గీ॥ మంతురుల్ లోనుగాఁగలమంది కొలువ
ల్లవేల్పులదీవనల్ నెలకొనంగఁ
బ్రోలిపౌరులందఱెల్ల నివ్వాళులీయ
గ మును బాజాబజంత్రిమేళములు సెలఁగ॥ 320

మ॥ అరదంబెక్కి యయోధ్యవాడగములం దాసత్తి నూరేగి య
బ్బురమౌ సొంతనగళ్లలో నడుమఁ బెంపౌకొల్వుకూటంబులో
నరుదారసింగపుగద్దెపై నలరి రాయండొప్పె విన్ వీటిలో
నరిదిననింపెడి వేల్పుకొల్వునఁ బసందైనట్టి వేగంటినా॥ 321

తే॥ గీ॥ అపుడు కొలువెల్ల సంతసంబందుచుండ
గాధికొమరుఁడు లేచి నిక్కంబు మనుప
వెతలనొందియుఁ బతఘునువీడకున్న
దొర హరిశ్చంద్రు నతనిమంతురులఁ గనుచు॥ 322

కం॥ "వినుఁడీ మును నాకు నితఁడి
చ్చిన నేలను మగుడ నితనిచేఁబడితిని సీ
తని సత్యహరిశ్చంద్రుం
డనిపిలుచుచు వీనిముదల నడఁగిమసలుఁడీ"॥ 323

క॥ అనవుడు "విశ్వామిత్రుం
డనినట్టులనౌత"మనియె నపుడు వసిష్ఠుం
డును నంత హరిశ్చంద్రుం
డును నాజోగిదుఃగఁగని యిట్టులనె వడిగాన్॥ 316

క॥ "మీరిరువురుఁ బోరాడుట
చే రాపిళ్ళొంది కడకుఁ జెందితి సుకమున్
గారాముఁ గావున నా
కోరికలిడి నన్ను మనుపఁ గొనకొనుఁడీరల్॥ 317

తే॥ గీ॥ అనుచు నాతేని కిట్లనియనిరి వారు
"కోరు మీ వెద్ది గోరినదీరుతు"మనఁ
గను హరిశ్చంద్రుఁ డలరి నిక్కంపుఁ దోవ
గూడనిట్లని వారలఁ గోరికొనియె॥ 318

సీ॥ "ఉసురులెల్లను సత్తె మొనగూడుకల్ముల
నొంది మేళులఁ గనుచుండుఁ గాత
పుడమి యెల్లప్పుడు బోషించు దప్పక
పాడిపంటలచేతఁ బరగుఁ గాత
ముప్పదియేడులు నప్పదినెలలుగాఁ
బొద్దుచూల్కిలు వగము దగుఁగాత
యెవ్వరికిఁగల యెల్లరి బిడ్డలఁ
బోలెఁజూచుచు నేఁడు లేలుఁగాత

తే॥ గీ॥ ఆవువారెల్ల గింజప సలరుఁగాత
వెలిపుకల్మి నొనలు చెట్లు లోఁగుఁగాత
సతి నెల్లప్పు నేల్బడి సాకుఁగాత
నానుకత విన నన లోపునలగుఁగాత॥" 319

తే॥ గీ॥ అపుడు సత్యహరిశ్చంద్రుఁ డడిగినట్లు
యగునుగాతని యటనున్నయంద లోక
కరణి గ్రైచలపుల వేయ గాధపట్టి
యును వసిష్ఠుఁడునట్లగుననిరి కూర్మి॥ 320

కం॥ వినుమిట్లు జోగిదుగ చే
తను గోరికలంది వేడ్కదము లలరఁగ నే
లను సత్యహరిశ్చంద్రుడు
మనుపఁదొడఁగెఁ గులుకు పజలమదులకు నెసఁగన్"॥ 321

కం॥ అని సత్యహరిశ్చంద్రిక
తను మార్కండేయుతెలిసి తెలివిసనగఁ జె

ప్పిన ధర్మరాజు కుతుకము
బెనయఁగ సంతసిలుచుండె బెగ్గిలక యటన్॥ 322

చ॥ కొలిచెడివారలందఱును గోర్కెలుదీరెనటంచుఁ బొంగఁగాఁ
దలఁపున వెన్నునెన్నుటయు దప్పకయుండఁగ మంచిప్రోవనే
చెలఁగుచు సొంతబంధుగులఁ జేరువఁజేరిచి బుజ్జగించుచున్
జెలిమియు యెల్లవారలకుఁ జెందఁగఁద్రిమ్మరు వీరరాఘవా!॥ 223

కం॥ మంతురులలోన నెక్కుఁడు
మంతిరియని పేఁడు లెన్న మసలుచుఁ బేర్మిన్
సంతసమును బజలకు నీడు
చెంతయొ కీరితిసిగాంచు చెసఁగుదిటవరి?॥ 324

ఉత్సాహ॥ వేల్పులందు బత్తిమోడు వేడ్కనుంచి వారలన్
గొల్పులందుఁ బేర్మి నిండుకొల్వులం బొగడ్తఁలన్
పొల్పు నేస్తులందుఁ బొందిపొంగుచుండునట్లుగాఁ
సల్పుచుండునట్టి గొప్పజాణ వీరరాఘవా?॥ 225

గద్య.

ఇది శ్రీమజ్జగదంబా కరుణాకటాక్షసంపాదిత కవితావృక్షసంజనిత
గద్యపద్యాత్మక సత్పుష్పసంసేవిత శ్రీజగన్నాథపాదారవిం
దాలంకృత మనఃపద్మ శ్రీమద్గౌతమసగోత్రపవిత్ర రాజ
వరవంశకలశార్ణవ సంపూర్ణ తారాకళత్ర వీరరాఘవపుత్ర
వెంకమాంబాగర్భశుక్తిస్వాతీశంబరసూత్ర శ్రీజగన్నా
థశతకాది శుద్ధాంధ్రరచనాబంధురచరిత్ర గౌరిరాజ
నామకప్రణీతంబైన శుద్ధాంధ్రహరిశ్చంద్రచరిత్రం
బునం బంచమాశ్వాసము
సంపూర్ణము.

